# మార్క్సిస్టు రాజకీయ అర్ధశాస్త్రం

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | రాజకీయ అర్థశాస్త్ర అధ్యయనాంశం | 7 |
| 2 | విలువ సిద్ధాంతం | 12 |
| 3 | పెట్టుబడి - అదనపు విలువ - వేతనాలు | 38 |
| 4 | పెట్టుబడి సంచయనం - కార్మిక వర్గపు స్థితిగతులు దిగజారిపోయే ధోరణి | 71 |
| 5. | పెట్టుబడి చక్రీయ చలనం - సామాజిక పెట్టుబడి పునరుత్పత్తి | 86 |
| 6. | అదనపు విలువ పంపకం | 100 |
| 7 | పెట్టుబడిదారీ ఉత్పత్తిలోని అంతర్గత వైరుధ్యాల నుండి ఆర్థిక సంక్షోభాలు పుట్టుకొస్తాయి | 110 |
| 8. | సామ్రాజ్యవాదం-పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ, ఆఖరి దశ | 115 |
| 9. | సామ్రాజ్యవాద దశలోని సాధారణ సంక్షోభం | 127 |


**అనుబంధాలు**


| | | |
|---|---|---|
| I. | సాంప్రదాయక రాజకీయ అర్థశాస్త్రం | 133 |
| II. | ద్రవ్యోల్బణం | 141 |
| III. | షేర్ మార్కెట్ స్పెక్యులేషన్ | 146 |

స్వభావాన్ని నిర్ణయించేదేమిటి? **ఉత్పత్తి సాధనాలపైన వుండే యాజమాన్యమే ఏసమాజంలోనైనా ఉత్పత్తి సంబంధాల స్వభావాన్ని నిర్ణయిస్తుంది.** ఉత్పత్తి సాధనాలపైన (భూమిపైన) భూస్వామ్య యాజమాన్య పద్ధతి భూస్వామి-రైతు అనే ఉత్పత్తి సంబంధాలకు కారణమౌతుంది. పెట్టుబడిదారీ యాజమాన్య పద్ధతి పెట్టుబడిదారుడు-కార్మికుడు అనే ఉత్పత్తి సంబంధాలు ఏర్పడడానికి కారణమౌతుంది. అలాగే, ఉత్పత్తి సాధనాలపైన సమిష్టి యాజమాన్యం సమిష్టి ఉత్పత్తి సంబంధాలకు కారణమౌతుంది.

ఒక నిర్దిష్ట ఉత్పత్తి సంబంధంలో ఎవరి స్థానం ఏదో నిర్ణయించేది ఉత్పత్తి సాధనాలతో ఆయా వ్యక్తులకుండే సంబంధమే. అంటే ఒక నిర్దిష్ట ఉత్పత్తి సాధనాల యాజమాన్య పద్ధతిపై ఆధారపడిన నిర్దిష్ట ఉత్పత్తి సంబంధాలలో ఎవరు ఏ స్థానంలో వుండాలనేది నిర్ణయించేది వ్యక్తుల యిష్టాయిష్టాలు కావు. ఉదాహరణకు పెట్టుబడిదారుడు-కార్మికుడు అనే ఉత్పత్తి సంబంధాలు అమలులో వున్నాయనుకుందాం. ఎవడు పెట్టుబడిదారుడవుతాడు, ఎవరు కార్మికులవుతారు అనేది వ్యక్తుల యిష్టాయిష్టాల వలన నిర్ణయింపబడదు. ఉత్పత్తి సాధనాలతో ఎవరు ఎలాంటి సంబంధం కలిగివున్నారనేదే ఎవరు ఏ స్థానంలో వుంటారనేదాన్ని నిర్ణయిస్తుంది. ఉత్పత్తి సాధనాలకు యజమానిగా వున్నవాడు పెట్టుబడిదారుడవుతాడు, ఏ ఉత్పత్తి సాధనాలూ లేక శ్రమశక్తిని అమ్ముకునే వారు కార్మికులవుతారు. అంటే ఉత్పత్తి క్రమంలో ఎవరు ఎలాంటి పాత్ర నిర్వహిస్తారు, ఒకరితో ఒకరు ఎలాంటి సంబంధాలను కలిగి వుంటారనేదాన్ని నిర్ణయించేది ఉత్ప త్తి సాధనాల యాజమాన్య పద్ధతే.

నిర్దిష్ట ఉత్పత్తి సంబంధాలలో జరిగిన ఉత్పాదితాల (ఉత్పత్తయిన వస్తువుల) పంపిణీ కూడా ఉత్పత్తి సాధనాల యాజమాన్యపద్ధతిపైనే ఆధారపడి వుంటుంది. అంటే ఉత్పత్తి అయిన వస్తువులలో ఎవరి వాటా ఎంత (పెట్టుబడిదారుడి వాటాఎంత కార్మికుల వాటాఎంత లేదా భూస్వామి పాలెంత రైతుల పాలెంత) అనేదాన్ని నిర్ణయించేది కూడా ఉత్పత్తి సాధనాల యాజమాన్య పద్ధతే.

ఉత్పత్తి సంబంధాలంటే 1. ఉత్పత్తి సాధనాల యాజమాన్య పద్ధతి 2. ఉత్పత్తి క్రమంలో పాల్గొనే మానవులు నిర్వహించే భిన్నపాత్ర, వారి మధ్య వుండే పరస్పర సంబంధాలు 3. ఉత్పాదితాల (ఉత్పత్తయిన వస్తువుల) పంపిణీ అనే పై మూడు అంశాల సమాహారంగానే అర్థం చేసుకోవాలి, అధ్యయనం చేయాలి.

ఉత్పత్తి సంబంధాలే మొత్తంగా ఉత్పత్తి విధానపు స్వభావాన్ని నిర్ణయిస్తాయి. ఉత్పత్తి సంబంధాలు మారిపోవడమంటే మొత్తంగా సమాజానికి పునాది అయిన ఉత్పత్తి విధానమే మారిపోవడం, అని అర్థం. అందువలన **మానవ సమాజ చరిత్ర అంటే ఉత్పత్తి సంబంధాల చరిత్రే** అని కూడా అనవచ్చు. వర్గ సంబంధాలంటే అంతిమంగా ఉత్పత్తి సంబంధాలే కాబట్టి వర్గాలేర్పడిన నాటి నుండి మానవ సమాజ చరిత్రంటే వర్గపోరాటాల చరిత్రేనని మార్క్స్ పేర్కొన్నాడు.





## మొదటి అధ్యాయం

# రాజకీయ అర్థశాస్త్ర అధ్యయనాంశం

మానవుని కార్యకలాపాలన్నింటిలోకీ అత్యంత ప్రాథమికమైనవి ఉత్పత్తి కార్యకలాపాలే. జీవితావసర వస్తువులను ఉత్పత్తి చేసుకోవడం అనే లక్షణమే మానవుణ్ణి యితర జంతుజాలం నుండి ప్రాథమికంగా వేరుచేస్తున్నది. జంతు దశనుండి వేరుపడిన మానవుడు శ్రమసాధనాల సహాయంతో ప్రకృతి పైన శ్రమ చేయడం ద్వారా తనకవసరమైన వస్తువులను తయారు చేసుకోవడం ప్రారంభించాడు. ఆదిమానవుడు శ్రమ సాధనాలను తయారు చేసుకోవడం నేర్చుకోవడంతో ఉత్పత్తి ప్రారంభమైంది. ఒక జీవితావసర వస్తువును తయారు చేయాలన్న నిర్దిష్ట లక్ష్యంతో, శ్రమ సాధనాలను వుపయోగించి ప్రకృతిపైన లేదా శ్రమలక్ష్యాలపైన శ్రమచేసి వస్తువును తయారు చేయడాన్ని ఉత్పత్తి అంటాము. ఆదిమానవుడు మొట్టమొదటి శ్రమసాధనాలైన రాతి ఆయుధాలను (అవి ఎంత మొరటువి అయినప్పటికీ) తయారు చేయడం నేర్చుకోవడంతో **శ్రమ, ఉత్పత్తి** మొదలయ్యాయి. ఉత్పత్తి కార్యకలాపాల ప్రాతిపదికపైనే మానవుని యితర సామాజిక కార్యకలాపాలన్నీ వృద్ధిచెందాయి. మానవ సమాజపు ఈ ఆర్థిక పునాదిని అధ్యయనం చేసే సామాజిక శాస్త్రమే రాజకీయ అర్థశాస్త్రం.

మానవుడు తన బుద్ధినీ, కండరాలనూ వుపయోగించి నిర్దిష్ట జీవితావసర వస్తువును తయారుచేయడం కోసం చేసే కృషినే **శ్రమ (labour)** అంటాము. శ్రమ అనే మానవ జీవన కార్యకలాపం మానవుణ్ణి సంఘజీవిని చేసింది. అంతేకాదు, అది అతడి శారీరక, మానసిక శక్తుల అభివృద్ధిలో అత్యంత కీలకమైన పాత్ర నిర్వహించింది. అందువల్లనే ఎంగెల్స్ ***"ఒక అర్థంలో చెప్పాలంటే మానవుణ్ణి సృష్టించింది శ్రమే"***నని అన్నాడు.

శ్రమ చేసే క్రమంలో, ఉత్పత్తి చేసే క్రమంలో మానవులు పరస్పరం ఒకరిపై ఒకరు ఆధారపడి వుండటం, సంబంధాలు కలిగి వుండటం అనివార్యం. ఉత్పత్తి క్రమంలో మానవుల మధ్య ఏర్పడే సంబంధాలే మానవ సమాజ నిర్మాణానికి పునాది అయ్యాయి.

తత్వశాస్త్రంలో వలెనే రాజకీయ అర్థశాస్త్రంలో కూడా వర్గప్రయోజనాలు బలంగా వ్యక్తమౌతాయి. బూర్జువా రాజకీయ అర్థశాస్త్రం పెట్టుబడిదారీ విధానం శాశ్వతమైనదన్న అచారిత్రక వైఖరి తీసుకుని ఉత్పత్తి విధానపు పరిణామశీలతను గుర్తించ నిరాకరిస్తుంది. పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానపు(సమాజపు) శాశ్వతత్వాన్ని నిరాకరించడమంటే మానవ సమాజ అస్థిత్వాన్ని నిరాకరించడమేనని వాదిస్తుంది. అదనపు విలువ దోపిడీని కప్పిపుచ్చి పెట్టుబడిదారీ విధానాన్ని అత్యంత న్యాయమైన ఉత్పత్తి విధానంగా చిత్రించ ప్రయత్నిస్తుంది. కాగా, కార్మికవర్గ ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించే మార్క్సిస్టు రాజకీయ అర్థశాస్త్రం ఉత్పత్తి విధానాన్ని నిరంతర చలనశీలమైనదిగానూ, మార్పు చెందేదిగానూ, అభివృద్ధి చెందేదిగానూ గుర్తిస్తుంది. ఉత్పత్తి విధానపు చలన సూత్రాలను

తెలుసుకోవడం ద్వారా, చైతన్యయుతంగా ప్రస్తుత ఉత్పత్తి విధానాన్ని(సమాజాన్ని) మార్చాలన్న లక్ష్యంతో అది ఉత్పత్తి విధానాన్ని అధ్యయనం చేస్తుంది. అదనపు విలువ దోపిడీని బట్టబయలు చేయడం ద్వారా పెట్టుబడిదారీ విధానమంటే వేతన బానిసత్వమేనని మార్క్సిస్టు రాజకీయ అర్థశాస్త్రం రుజువు చేస్తుంది.

## ఉత్పత్తిశక్తులు ఉత్పత్తి సంబంధాల మధ్య వైరుధ్యమే సమాజానికి చోదకశక్తి

మొట్టమొదటి సామాజిక వ్యవస్థ అయిన ఆదిమ సమాజం నుండి నేటి పెట్టుబడిదారీ విధానం వరకూ మానవ సమాజం వివిధ దశల గుండా అభివృద్ధి చెందుతూ వచ్చింది. మానవ సమాజ చరిత్రలోని దశలన్నీ నిజానికి ఉత్పత్తి విధానపు అభివృద్ధి దశలేనని చెప్పవచ్చు. సామాజిక అభివృద్ధిస్థాయి ననుసరించి వివిధ రకాలైన ఉత్పత్తి విధానాలేర్పడుతూ సమాజం అభివృద్ధి చెందుతూ వచ్చింది. అందువలన మానవ సమాజ చరిత్ర అంటే ఉత్పత్తి విధానాల చరిత్రేనని చెప్పుకోవచ్చును. మరి మానవ సమాజ చరిత్రకు చోదకశక్తిగా పనిచేసేది ఏమిటి?

ఉత్పత్తి విధానపు రెండు పార్శ్వాలైన **ఉత్పత్తి శక్తులు (Productive forces) ఉత్పత్తి సంబంధాల (Production relations) మధ్యవుండే వైరుధ్యమే మానవ సమాజానికి చోదకశక్తి.** ఈ విరుద్ధాంశాల ఘర్షణ మూలంగానే సమాజం వివిధ దశలగుండా పురోగమిస్తూ వస్తున్నది.

### ఉత్పత్తిశక్తులు

ఉత్పత్తి అంటే, ఒకవిధంగా చెప్పాలంటే మానవుడు ప్రకృతిపై సాగించే పోరాటం. ఉత్పత్తి అనేది ప్రాథమికంగా ప్రకృతి వనరులను మానవ జీవితావసర వస్తువులుగా మలచుకోవడానికి జరిగేకృషి. (రైతు ధాన్యం పండించడమైనా, కుమ్మరి కుండను చేయడమైనా, మిల్లుకార్మికులు బట్టను నేయడమైనా, రైలింజను లేదా రాకెట్ తయారీ ఏదైనాగానీ ప్రకృతి ప్రసాదించిన వనరులను మానవుని కవసరమైన వస్తువులుగా మార్చే ప్రక్రియలే). ఉత్పత్తిశక్తులంటే ఉత్పత్తి చేయడంకోసం మానవుడుపయోగించే సకల శక్తులేనని చెప్పవచ్చు.

ఉత్పత్తి శక్తులను స్థూలంగా ఉత్పత్తి సాధనాలు (means of production), మానవ శ్రమ (labour power) అని రెండుగా విభజించవచ్చును. మానవ శ్రమ అంటే శ్రామికులే లేదా శ్రమచేసే మానవులే (రైతులు, కార్మికులు, చేతివృత్తులవారు). ఉత్పత్తి సాధనాల సహాయంతో శ్రమచేసి శ్రామికులు ఉత్పత్తి చేస్తారు.

### ఉత్పత్తి సాధనాలు

ఉత్పత్తి సాధనాలంటే ఉత్పత్తి శక్తులలోని **పాదార్థిక అంశాలు.** భూములు, గనులు, అడవులు, ముడిపదార్థాలు నాగళ్ళు, గొడ్డళ్ళు, మగ్గాలు, యంత్రాలు మొదలైన ఉత్పత్తికి



అవసరమైన పాదార్థిక అంశాలన్నీ ఉత్పత్తి సాధనాలే. వీటిలో నాగళ్ళు, గొడ్డళ్ళు, మగ్గాలు, యంత్రాలు వంటివి శ్రమ సాధనాలు (means of labour). కాగా, భూములు, గనులు, అడవులు, ముడిపదార్థాలు మొదలైనవి శ్రమ లక్ష్యాలు (objects of labour).

ఉత్పత్తి సాధనాలు = శ్రమ లక్ష్యాలు + శ్రమ సాధనాలు

శ్రమ సాధనాల సహాయంతో శ్రామికులు తమ శ్రమశక్తిని శ్రమ లక్ష్యాలపైన ప్రయోగిస్తారు. ఫలితంగా శ్రమ లక్ష్యాలు జీవితావసర వస్తువులుగా మారుతాయి. అంటే శ్రామికులు శ్రమ సాధనాల సహాయంతో శ్రమ చేస్తారు.

కుమ్మరి సారె శ్రమ సాధనం. బంకమన్ను శ్రమ లక్ష్యం. శ్రామికుని (కుమ్మరి) శ్రమశక్తి సారెద్వారా (శ్రమ సాధనం ద్వారా) బంకమన్ను పైన ప్రయోగించబడుతుంది. ఫలితంగా బంకమన్ను (శ్రమ లక్ష్యం) కుండగా మారుతుంది. మగ్గం సహాయంతో నేతపనివాడు శ్రమచేయడం వలన దారం బట్టగా మారుతుంది. అలాగే రైతు నాగలి, ఎడ్లు, కొడవలి, పారవంటి శ్రమ సాధనాల సహాయంతో భూమి అనే శ్రమలక్ష్యం పైన తన శ్రమను ప్రయోగిస్తాడు, పంట తీస్తాడు.

ఏ వస్తువును ఉత్పత్తి చేయాలన్నా మానవ శ్రమ, ఉత్పత్తి సాధనాలు (శ్రమ సాధనాలు + శ్రమ లక్ష్యాలు) రెండూ తప్పనిసరిగా అవసరం. వీటిలో ఏది లోపించినా ఉత్పత్తి జరగడం అసంభవం. అంటే ఉత్పత్తి శక్తులలోని పాదార్థిక, మానవ అంశాలు రెండూ కూడా ఉత్పత్తికి తప్పనిసరిగా అవసరం.

**ఉత్పత్తి శక్తులు = ఉత్పత్తి సాధనాలు** + మానవశ్రమ

**లేదా**

**ఉత్పత్తి శక్తులు** = [శ్రమ లక్ష్యాలు + శ్రమ సాధనాలు] + మానవ శ్రమ

### ఉత్పత్తి సంబంధాలు

ఉత్పత్తి శక్తులు ఉత్పత్తి విధానానికి సంబంధించిన ఒక పార్శ్వానికి మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తాయి. ఉత్పత్తి జరిగే క్రమంలో మానవుల మధ్య ఏర్పడే సంబంధ బాంధవ్యాలను ఉత్పత్తి సంబంధాలు లేదా ఆర్థిక సంబంధాలు అని అంటారు. ఉత్పత్తి శక్తుల వల్లనే ఉత్పత్తి జరిగేమాట నిజమేగానీ, ఉత్పత్తిలో పాల్గొనే మానవుల మధ్య సంబంధ బాంధవ్యాలు లేనిదే ఉత్పత్తి శక్తులు ఒకటిగా కలసి పనిచేయలేవనేది దృష్టిలో వుంచుకోవాలి. ఏ సమాజంలోనైనా ఏ అభివృద్ధి దశలోనైనా నిర్దిష్ట ఉత్పత్తి సంబంధాలలోనే ఉత్పత్తి శక్తులు పనిచేస్తాయి, అభివృద్ధి చెందుతాయి. ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాలు అనేవి వేటికవి విడిగా స్వతంత్రంగా వుండవనీ, అవి ఒకే ఉత్పత్తి విధానపు రెండు పార్శ్వాలనీ గుర్తుంచుకోవాలి.

**ఉత్పత్తి సంబంధాలు – ఉత్పత్తి సాధనాల యాజమాన్యం:** ఉత్పత్తి సంబంధాల

## రెండవ అధ్యాయం

# విలువ సిద్ధాంతం

అమ్మకం కోసం లేదా మారకం కోసం ఉత్పత్తిచేసే మానవ జీవితావసర వస్తువులను **సరుకులు** అంటారు. మార్క్స్ సరుకును పెట్టుబడిదారీ విధానపు ఆర్థిక జీవకణంగా పేర్కొన్నాడు. ఒక నీటిబిందువులో ఏవిధంగా అయితే దానిచుట్టూవున్న ప్రపంచమంతా సూక్ష్మరూపంలో ప్రతిఫలిస్తుందో, అదే విధంగా పెట్టుబడిదారీ విధానంలోని మౌలిక వైరుధ్యాలన్నీ సరుకులో ప్రతిఫలిస్తాయి. అందువల్లనే మార్క్స్ పెట్టుబడిదారీ విధానపు విశ్లేషణను సరుకులతో ప్రారంభించాడు.

ఆదిమ సమాజం చివరిదశలో సరుకుల ఉత్పత్తి ప్రారంభమై, బానిస, భూస్వామ్య సమాజాలలో క్రమంగా వృద్ధి చెందింది. అయితే పెట్టుబడిదారీ సమాజంలో సరుకుల ఉత్పత్తి సార్వత్రికమైనదిగా మారిపోయింది. సరుకుల ఉత్పత్తి ఒక ఉత్పత్తి విధానంగా మారింది పెట్టుబడిదారీ సమాజంలోనే. పెట్టుబడిదారీ పూర్వసమాజాల్లో సరుకుల ఉత్పత్తి వుండినా అది ఉత్పత్తి విధానంగా లేదని గుర్తుంచుకోవాలి. పెట్టుబడిదారీ పూర్వ ఉత్పత్తి విధానాలను **సహజ ఆర్థిక వ్యవస్థ** (Natural Economy) గా వ్యవహరిస్తారు. ఆ సామాజిక వ్యవస్థలలో వివిధ ఆర్థిక యూనిట్లు వేటికవి వాటికవసరమైన వస్తువులన్నింటినీ దాదాపుగా తామే తయారుచేసుకునేవి. ఆ సమాజాలలో సరుకుల ఉత్పత్తి, అవి నిర్వహించేపాత్ర పరిమితమైనవిగా వుండేవి. (మనదేశంలో బ్రిటీషుపాలనకు ముందుండిన స్వయం సంపూర్ణ గ్రామాలూ, నేటికీ ఆదిమ సమాజ లక్షణాలతో కనిపించే వెనుకబడిన ఆదివాసీల గ్రామాలూ సహజ ఆర్థిక వ్యవస్థలే.)

పెట్టుబడిదారీ పూర్వసమాజాలలోని సరుకుల ఉత్పత్తి ప్రధానంగా **సాధారణ సరుకుల ఉత్పత్తి.** (Simple Commodity Production) స్వంత ఉత్పత్తి సాధనాలను కలిగిన చిన్నచిన్న ఉత్పత్తిదారులు ప్రధానంగా తమ స్వంత శ్రమతోచేసే చిన్నతరహా ఉత్పత్తిని సాధారణ సరుకుల ఉత్పత్తి అంటారు. చిన్నరైతులూ, కమ్మరి, కుమ్మరి, నేతపనివారూ, వడ్రంగి వంటి వారంతా సాధారణ సరుకుల ఉత్పత్తిదారులే.

పెట్టుబడిదారీ సమాజంలో జరిగే సరుకుల ఉత్పత్తి ప్రధానంగా **పెట్టుబడిదారీ సరుకుల ఉత్పత్తి** (Capitalist Commodity Production) గా వుంటుంది. ఇది సాధారణ సరుకుల ఉత్పత్తికన్నా భిన్నమైనది. పెట్టుబడిదారీ సరుకుల ఉత్పత్తి అంటే ఉత్పత్తి సాధనాల యజమాని అయిన పెట్టుబడిదారుడు ఏ ఉత్పత్తి సాధనాలూలేని కార్మికుల శ్రమశక్తిని కొనిచేసే భారీఉత్పత్తి. పెట్టుబడిదారీ సరుకుల ఉత్పత్తిలో కార్మికులు ప్రతిరోజూ తమ శ్రమశక్తిని పెట్టుబడిదారునికి అమ్ముకునే వేతన బానిసలుగా వుంటారు. ఈ పెట్టుబడిదారీ సరుకుల ఉత్పత్తి సాధారణ సరుకుల ఉత్పత్తినుండే పుట్టి పెరిగిందనే విషయాన్ని మరవరాదు.

మార్క్స్ సాధారణ సరుకుల ఉత్పత్తి పరిస్థితులనుండి సరుకుల ఉత్పత్తి సాధారణ





## ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాలు ఉత్పత్తి విధానంలోని విరుద్ధాంశాలు

ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాల మధ్య ఐక్యత మాత్రమేకాదు ఘర్షణకూడా వుంది. ఇవి రెండూ ఉత్పత్తి విధానంలోని రెండు విరుద్ధాంశాలు. ఈ రెండు విరుద్ధాంశాల మధ్య ఘర్షణ కారణంగానే ఉత్పత్తి విధానం ఒక దశనుండి మరో దశకు గంతు వేస్తుంది, సమాజం ఒక దశనుండి మరోదశకు పురోగమిస్తుంది, అందువల్లనే ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాల మధ్య వైరుధ్యాన్ని సమాజానికి చోదకశక్తిగా పేర్కొంటారు.

ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాలలో ఉత్పత్తి శక్తులు నిరంతర చలనశీలమైనవి. నిరంతరమూ మార్పుచెందే, అభివృద్ధిచెందే స్వభావం కలిగినవి. ప్రత్యేకించి ఉత్పత్తి శక్తులలోని శ్రమ సాధనాలు మరింత చురుకైనవి. కొత్త శ్రమ సాధనాలు రావడంతో మొత్తంగా ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందుతుంటాయి. ఉత్పత్తి శక్తులతో పోలిస్తే ఉత్పత్తి సంబంధాలు సాపేక్షికంగా నిలకడగా వుంటాయి. ఒక సామాజిక దశ అంతటా అవి నిలకడగా వుంటాయి. ఒక అభివృద్ధి దశకు అనుగుణమైన ఉత్పత్తి సంబంధాలు ఏర్పడడంతోనే అవి ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందడానికి అనువైన పరిస్థితిని కల్పిస్తాయి. ఫలితంగా ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందుతూ వుంటాయి. మరోవంక ఆ ఉత్పత్తి సంబంధాలు ఆ సామాజిక దశ అంతటా మౌలికంగా మారకుండా వుంటాయి. ఉత్పత్తి శక్తులకూ, సాపేక్షికంగా నిలకడగా వుండే ఉత్పత్తి సంబంధాలకూ మధ్యవున్న వైరుధ్యం ఉత్పత్తి శక్తుల అభివృద్ధి ఒకస్థాయికి చేరిన తర్వాత విషమిస్తుంది. ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి అంతవరకూ దోహదం చేస్తూవచ్చిన ఆ ఉత్పత్తి సంబంధాలే వాటి అభివృద్ధికి ప్రతిబంధకాలుగా మారుతాయి. ఆ ఉత్పత్తి సంబంధాల చట్రంలో యిక ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందజాలని, యిమడజాలని పరిస్థితి ఏర్పడుతుంది. ఫలితంగా పాత ఉత్పత్తి సంబంధాలస్థానే ఉత్పత్తిశక్తుల అభివృద్ధి స్థాయికి అనుగుణంగా వున్నవీ, కొత్తవీ అయిన ఉత్పత్తి సంబంధాలు ఏర్పడతాయి. పాత ఉత్పత్తి సంబంధాలస్థానే కొత్త ఉత్పత్తి సంబంధాలేర్పడడం సామాజిక విప్లవం ద్వారానే జరుగుతుంది. ఎందువల్లనంటే పాత ఉత్పత్తి సంబంధాలకు ప్రాతినిధ్యం వహించే సామాజిక శక్తులు ఉత్పత్తి సంబంధాలు మారడాన్ని ప్రతిఘటిస్తాయి. కొత్త సామాజిక శక్తులు బలప్రయోగంతో పాత ఉత్పత్తి సంబంధాలను ధ్వంసంచేసి కొత్త ఉత్పత్తి సంబంధాలను తేవలసి వుంటుంది. ఈ కొత్త ఉత్పత్తి సంబంధాలు ఆనాటి ఉత్పత్తిశక్తుల అభివృద్ధికి తగినవిగా వుండి అవి అభివృద్ధి చెందడానికి దోహదం చేస్తాయి. కానీ, కొత్త ఉత్పత్తి సంబంధాలేర్పడినప్పటికీ ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాల మధ్య వైరుధ్యం అంతరించిపోదు. తిరిగి కొంతకాలం తరువాత యీకొత్త ఉత్పత్తి సంబంధాలు సైతం ఉత్పత్తిశక్తుల అభివృద్ధికి ప్రతిబంధకమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. సమాజం తిరిగి సామాజిక విప్లవదశలోకి ప్రవేశిస్తుంది.

ఆర్థిక పునాదిలో యిలా సంభవించే విప్లవం వలన మొత్తంగా సమాజమే మరొక

ఉన్నత దశకు చేరుకుంటుంది. మొత్తంగా ఉపరితల నిర్మాణమంతా కూడా మారిపోతుంది.

ఉత్పత్తిశక్తులు, ఉత్పత్తి సంబంధాల వైరుధ్యం ద్వారా జరిగే సామాజికాభివృద్ధి క్రమాన్ని మార్క్స్ యిలా వర్ణించాడు:

***"మానవులు తాముచేసే సామాజిక ఉత్పత్తిలో తమ యిష్టా యిష్టాలకు అతీతమైన, ఆవశ్యకమైన నిర్దిష్ట ఉత్పత్తి సంబంధాలను ఏర్పరచుకుంటారు; యీ ఉత్పత్తి సంబంధాలు వారి భౌతిక ఉత్పత్తి శక్తుల అభివృద్ధి యొక్క నిర్దిష్ట దశకు అనుగుణంగా వుంటాయి. ఈ ఉత్పత్తి సంబంధాల మొత్తమే సమాజపు ఆర్థిక నిర్మాణంగా వుంటుంది. అదే దాని నిజమైన పునాది. దానిపైనే చట్టపరమైన, రాజకీయపరమైన ఉపరితల నిర్మాణం తలెత్తుతుంది. సామాజిక చైతన్యపు నిర్దిష్టరూపాలు దాని కనుగుణంగానే వుంటాయి. భౌతిక జీవితంలోని ఉత్పత్తి విధానమే సామాజిక, రాజకీయ, బౌద్ధిక జీవ క్రమాల యొక్క సాధారణ స్వభావాన్ని నిర్ణయిస్తుంది. మానవుల అస్థిత్వాన్ని నిర్ణయించేది వారి చైతన్యం కాదు, తద్విరుద్ధంగా, వారి సామాజిక అస్థిత్వమే వారి చైతన్యాన్ని నిర్ణయిస్తుంది. సమాజపు భౌతిక ఉత్పత్తి శక్తులు వాటి అభివృద్ధిలోని ఒక నిర్దిష్ట దశలో అస్థిత్వంలో వున్న ఉత్పత్తి సంబంధాలతో లేదా ఉత్పత్తి సంబంధాలకు చట్టపరమైన వ్యక్తీకరణ తప్ప వేరేమీ కాని ఆస్థి సంబంధాలతో – ఏ ఆస్థి సంబంధాలలో అయితే అవి అంతకుముందు వరకూ పనిచేస్తూ వచ్చాయో ఆ ఆస్థి సంబంధాలతో ఘర్షణలోకి వస్తాయి. ఉత్పత్తి శక్తుల అభివృద్ధి యొక్క రూపాలుగా వుండిన యీ సంబంధాలు కాస్తా వాటికి సంకెళ్ళుగా పరిణమిస్తాయి. అప్పుడిక సామాజిక విప్లవదశ ప్రారంభమవుతుంది. ఆర్థిక పునాది మారడంతో బ్రహ్మాండమైన ఉపరితల నిర్మాణం మొత్తం కొద్దోగొప్పో వేగంగా పరివర్తన చెందుతుంది."***

**పునాది-ఉపరితలం:** మానవుని సామాజిక కార్యకలాపాలలో ఉత్పత్తి కార్యకలాపాలే అత్యంత ప్రాథమికమైనవి. కానీ అవే సర్వస్వమూ కాదు. రాజకీయ, నైతిక, ధార్మిక, తాత్విక, సాహిత్య, కళా సాంస్కృతిక రంగాలవంటి ఆర్థికేతర సామాజిక కార్యకలాపాలు కూడా మానవుని సామాజిక జీవితంలో ముఖ్యమైనవే. వీటన్నింటినీ ఉపరితలాంశాలుగా పేర్కొంటారు. ఎందువలనంటే ఉత్పత్తి విధానమనే ఆర్థిక పునాదిపైన (economic basis) ఆధారపడే తాత్విక, రాజకీయ, నైతిక, ధార్మిక, సాహిత్య, కళా సాంస్కృతిక రంగాలతో కూడిన ఉపరితల నిర్మాణం (super structure) అంతా నిర్మించబడుతుంది. ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాలతో కూడిన ఉత్పత్తి విధానమూ, దానికనుగుణంగా నిర్మితమైన ఉపరితలమూ కలిసి ఒక సామాజిక – ఆర్థిక వ్యవస్థ (Socio-economic formation) తయారవుతుంది.

ఉపరితలాంశాలు ఆర్థిక పునాదినుండి పుట్టడమేకాదు, తాము ఏ ఆర్థిక పునాదినుండి పట్టుకొచ్చాయో ఆ ఆర్థికపునాదిని బలవత్తరం చేయడానికీ, పరిరక్షించడానికీ దోహదం చేస్తాయి. అయితే, పునాది ఉపరితలాల మధ్యవుండే సంబంధం గతితార్కికమైనదనే విషయాన్ని విస్మరించరాదు. ఉపరితలాన్ని నిర్ణయించేది పునాది అంటున్నామంటే ఉపరితలాంశాలు సామాజికాభివృద్ధి క్రమంలో ఎలాంటి పాత్ర నిర్వహించవని





ఎంతమాత్రమూ కాదు. ఉపరితలాంశాలు ఒకదానిని మరొకటి ప్రభావితం చేసుకుంటూ పునాదితో నిరంతరమూ చర్యా ప్రతిచర్యలు జరుపుతూ వుంటాయి, అనేది దృష్టిలో వుంచుకోవాలి. ఆర్థిక నిర్ణాయకవాదం లేదా ఎకనమిక్ డిటర్మినిజం, పునాది ఉపరితలాల మధ్య వుండే ఈ గతితార్కిక సంబంధాన్ని విస్మరిస్తుంది. బూర్జువా మేధావులు మార్క్సిజంపైన దాడిచేయడం కోసం తరచుగా మార్క్సిజాన్ని ఆర్థిక నిర్ణాయకవాదమని వక్రీకరిస్తుంటారు.

పాత ఉత్పత్తి సంబంధాలు సమాజాభివృద్ధికి (ఉత్పత్తిశక్తుల అభివృద్ధికి) సంకెళ్ళుగా మారినప్పుడు ఆ ఉత్పత్తి సంబంధాలపైన, ఉత్పత్తి విధానంపైన ఆధారపడి నిర్మితమైన ఉపరితల నిర్మాణం అభివృద్ధి నిరోధకపాత్ర నిర్వహిస్తుంది. కాలంచెల్లిన ఉత్పత్తి సంబంధాలను కూలదోయడం కోసం జరిగే పోరాటం కాలంచెల్లిన ఉపరితలనిర్మాణానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంగా కూడా వుంటుంది. కొత్త ఉత్పత్తి సంబంధాలతోపాటే కొత్త ఉపరితల నిర్మాణంకూడా అభివృద్ధి చెందుతూ వస్తుంది.

మార్క్సిస్టు రాజకీయ, అర్థశాస్త్రం ఒక చారిత్రక శాస్త్రం. అట్టడుగు స్థాయి నుండి వున్నత దిశగా వివిధ దశల గుండా సమాజం యొక్క చారిత్రకాభివృద్ధిని అది అధ్యయనం చేస్తుంది. ఆ చారిత్రకాభివృద్ధి క్రమం వెనుకనున్న ఆర్థిక చలన సూత్రాలనది విశ్లేషిస్తుంది. ఆ చలన సూత్రాలనాధారం చేసుకొని కార్మిక వర్గం చైతన్యయుతంగా సమాజ పరివర్తనకై చేసే కృషికి దోహదం చేస్తుంది. అందువలన అది విప్లవకరమైనది. రాజకీయ అర్థశాస్త్రం కార్మిక వర్గ పార్టీ రాజకీయపంథాకు పునాదిగా వుంటుంది. అందువల్లనే మార్క్సిస్టు మహోపాధ్యాయులు రాజకీయార్థశాస్త్ర అధ్యయనానికి విశేష ప్రాధాన్యతనిచ్చారు.

బూర్జువా వర్గపు క్షుద్ర ఆర్థిక శాస్త్రవేత్తలు భౌతిక సంపద లేదా వస్తువుల వుత్పత్తిని అధ్యయనం చేయడమే అర్థశాస్త్రం పనిగా భావిస్తారు. ఆ భౌతిక సంపద ఉత్పత్తిని సాధ్యంచేసే ఉత్పత్తి సంబంధాలను మాత్రం విస్మరిస్తారు. తద్వారా పెట్టుబడిదారీ సమాజంలోని వర్గ వైరుధ్యాలను కప్పిపుచ్చ యత్నిస్తారు. వీరికి భిన్నంగా, మార్క్సిస్టు రాజకీయార్థశాస్త్రం మానవుల మధ్య వుండే సామాజికోత్పత్తి సంబంధాల లేదా ఆర్థిక సంబంధాల అభివృద్ధిని అధ్యయనం చేసే శాస్త్రం. మానవ సమాజపు వివిధ చారిత్రికాభివృద్ధి దశలలోని భౌతిక సంపద యొక్క ఉత్పత్తి, పంపిణీలను నియంత్రించే నియమాలను అది వివరిస్తుంది.

***"అర్థశాస్త్రం ఉత్పత్తిని గురించిగాక, ఉత్పత్తి క్రమంలో మానవుల మధ్య ఏర్పడే సంబంధాలను గురించీ, సామాజికోత్పత్తి విధానం గురించి తెలియజేస్తుంది."*** (లెనిన్, కలెక్టెడ్ వర్క్స్ సంపుటి - 3, 1960, పేజీ -62)

***"అర్థశాస్త్రం పరిశీలించేది వస్తువులను కాదు. మానవుల మధ్య సంబంధాలను, అంతిమంగా వర్గ సంబంధాలను."*** (ఏంగెల్స్, మార్క్స్ ఏంగెల్స్ సెలెక్టెడ్ వర్క్స్ సం.2)

ఈ విధంగా మారకం జరగాల్సిన రెండు వస్తువుల విలువలను సమానం చేసే నిర్దిష్ట పరిమాణాత్మక నిష్పత్తిలోనే మారకం జరుగుతుంది. **సరుకుల మారకానికి విలువల సమానత్వం అత్యావశ్యకం.**

ఇంతకూ సరుకుల విలువలలో తేడాలెందుకుంటున్నాయి (బియ్యం ఉప్పు కన్నా ఎక్కువ విలువను ఎందుకు కలిగివుంది)? సరుకు విలువ 'యింత'అని నిర్ణయించేదేమిటి? అసలు విలువ అంటే ఏమిటి?

### *విలువ (Value)*

ఒక సరుకు విలువను నిర్ణయించేది ఆసరుకు ఉపయోగపు విలువ అని చెప్పుకోవచ్చునా? అంటే మనకు ఎక్కువగా వుపయోగపడే వస్తువుకు ఎక్కువ విలువ, తక్కువగా వుపయోగపడే వస్తువుకు తక్కువ విలువ వుంటుందని చెప్పవచ్చునా? ఇదే నిజమైతే బంగారంకన్నా తిండిగింజలు ఎక్కువ విలువను కలిగివుండాలి. కానీ, బతకడానికి అవసరమైన తిండిగింజలు బంగారంకన్నా చాలాతక్కువ విలువను కలిగినవిగా వుంటున్నాయి. ఇక మన మనుగడకే అత్యావశ్యకమైన గాలి, సూర్యరశ్మి వంటివాటికి అసలు విలువనే లేదు. కాబట్టి సరుకు విలువను నిర్ణయించేది దాని ఉపయోగం కానేకాదు.

సప్లయికన్నా డిమాండు తక్కువగావున్న వస్తువుల ధరలు తగ్గడమూ, సప్లయికన్నా డిమాండు ఎక్కువగావున్న వస్తువుల ధరలు పెరగడమూ మనం చూస్తూనే వున్నాం. కాబట్టి డిమాండు ఎక్కువగావున్న వస్తువుల విలువ ఎక్కువగానూ, డిమాండు తక్కువగావున్న వస్తువుల విలువ తక్కువగానూ వుంటుందని చెప్పవచ్చునా? ఇదే నిజమయితే, సప్లయి డిమాండులు రెండూ సమానంగా వున్న పరిస్థితుల్లో వివిధ సరుకుల విలువలలో తేడాలు వుండకూడదు. సప్లయి డిమాండులు సమానంగా వున్నపుడు కూడా బంగారం విలువ, ఇనుము విలువ కన్నా ఎక్కువగానే వుంటుందికదా! అందువలన సప్లయి డిమాండులు విలువను నిర్ణయిస్తాయని చెప్పడం సరికాదు.

మరి యింతకూ విలువను నిర్ణయించేదేమిటి? భిన్నలక్షణాలు కలిగిన బియ్యం, ఉప్పు, కుర్చీలు, చెప్పులు, గొడ్డళ్ళు, బట్టలు, సబ్బులు లాంటి సరుకులు ఒకదానితో ఒకటి మారకం జరుగుతున్నాయంటే వాటన్నింటికీ ఏదోఒక సామాన్య లక్షణం వుండి వుండాలికదా! అన్ని సరుకులలోనూ వుండే సామాన్య లక్షణం ఏది? మానవ శ్రమచేత తయారై వుండడమనేదే సరుకులన్నింటిలోనూ వుండే ఏకైక సామాన్యలక్షణం. వివిధ రకాలైన సరుకులను తయరుచేయడానికి పట్టే శ్రమ పరిమాణంలో వుండే తేడాలే సరుకుల విలువలలోని తేడాలకు కారణం (ఒక క్వింటాలు బియ్యం ఉత్పత్తి కావడానికి పట్టే శ్రమ ఒక క్వింటాలు ఉప్పు ఉత్పత్తి చేయడానికి అవసరమయ్యే శ్రమకన్నా ఎక్కువ). అంటే సరుకు విలువను నిర్ణయించేది ఆసరుకును ఉత్పత్తి చేయడానికి పట్టే శ్రమ పరిమాణమే.

ప్రకృతిలో మనకు వుచితంగా లభించే వస్తువులకు విలువ ఎలా ఏర్పడుతున్నదన్న





చలన సూత్రాలను వివరిస్తాడు. కాబట్టి మనంకూడా అదే పద్ధతిననుసరించి విలువ సిద్ధాంతాన్ని మొదట సాధారణ సరుకుల ఉత్పత్తి పరిస్థితులలో అధ్యయనం చేద్దాం.

నేడు సరుకుల మారకం డబ్బుసహాయంతో, అమ్మడం కొనడం అనే రూపంలో జరుగుతున్నది. కానీ మొదట మారకం **వస్తుమార్పిడి పద్ధతి** (Barter System) లో జరిగేది. ముందుగా మనం వస్తుమార్పిడి పద్ధతిలో మారకం జరిగే పరిస్థితులలో సరుకుల మారకాన్ని విశ్లేషిద్దాం, ఆతరువాత డబ్బు సహాయంతో మారకాన్ని చూద్దాం.

### *సరుకు రెండు లక్షణాలు*

ఏ వస్తువైనా సరుకు కావాలంటే దానికి రెండు లక్షణాలు వుండాలి. 1.ఉపయోగపు విలువ(use-value), 2.మారకపు విలువ (Exchange-value).

**ఉపయోగపు విలువ:** వస్తువుకు వుండే ఏదైనా మానవ జీవితావసరాన్ని తీర్చగలిగే గుణాన్ని **ఉపయోగపు విలువ** అంటారు. నీటికి దాహాన్ని తీర్చగల గుణంవుంది. ఆహారానికి ఆకలిని తీర్చగలిగే గుణంవుంది. అంటే వాటికి మానవ జీవితావసరాలను తీర్చేగుణం లేదా ఉపయోగపు విలువ వుంది.

**మారకపు విలువ:** సరుకుకు వుండే, మారకంద్వారా తనకు బదులుగా వేరొక ఉపయోగపు విలువ కలిగిన వస్తువును సంపాదించగలిగే గుణాన్ని మారకపు విలువ అంటాము. ఉపయోగపు విలువ కలిగినంత మాత్రానే ఒకవస్తువు సరుకు కాజాలదు. ఉపయోగపు విలువతో పాటూ దానికి మారకపు విలువ కూడా వుండాలి. అంటే దానిని మారకం వేస్తే దానికి బదులుగా వేరొక వస్తువు లభించగలగాలి. అప్పుడే అది సరుకవుతుంది. మారకపు విలువను విలువ అనికూడా వ్యవహరిస్తుంటాము. (ఖచ్చితంగా చెప్పాలంటే రెంటికీ తేడావుంది. ఆ తేడాను తరువాత చూద్దాం.)

రైతు పండించే ధాన్యానికి ఉపయోగపు విలువ వున్నదనడంలో ఎలాంటి సందేహమూ లేదు. అయితే రైతు తన స్వంతానికి ఉపయోగించే ధాన్యం సరుకవుతుందా? కాదు. ఎందువలనంటే ఉపయోగపు విలువ వున్నంత మాత్రానే ఒక వస్తువు సరుకు కాదు; దానికి మారకపు విలువ కూడా వుంటేనే (మారకం వేస్తేనే) అది సరుకవుతుంది. రైతు ధాన్యం వినియోగిస్తున్నాడంటే దానిని మారకం వేయడం లేదు దాని ఉపయోగపు విలువను పొందుతున్నాడని అర్థం. అందువలన దానికి మారకపు విలువ లేదు. రైతు వినియోగించే ధాన్యం సరుకుగాదు. అయితే రైతు తాను పండించే ధాన్యంలోని కొంతభాగాన్ని వినియోగిస్తాడు, మరికొంత భాగాన్ని అమ్ముతాడు లేదా మారకం వేస్తాడనుకుందాం. ఎంత ధాన్యాన్ని అతడు మారకం వేస్తాడో ఆ ధాన్యానికి మారకపు విలువ వుంటుంది. అది సరుకవుతుంది.

ఏదైనా ఒక వస్తువుకు మారకపు విలువ వుందీ అంటే దానికి ఉపయోగపు విలువ కూడా వుందనే అర్థం. (ఏ వస్తువయినాగానీ మారకం వేయబడుతున్నదంటే అది ఎవరో ఒకరికి ఏదోవిధంగా ఉపయోగ పడుతుందనే కదా!) అలా అని ఒక వస్తువుకు ఉపయోగపు విలువ వుందీ అంటే మారకపు విలువ కూడా వుందని

అర్ధంకాదు. సూర్యరశ్మి, గాలి వంటి మానవుని మనుగడకు అత్యావశ్యకమైన వస్తువులకు ఉపయోగపు విలువ వున్నా ఎలాంటి మారకపు విలువ లేదు. అలాగే రైతు తాను స్వంతానికి వుపయోగించే ధాన్యానికి కూడా ఉపయోగపు విలువ వుందిగానీ, మారకపు విలువ లేదనే విషయాన్ని యింతకుముందే గమనించాం. అందువలన **ఉపయోగపు విలువ కలిగిన వస్తువులన్నీ సరుకులు కావు. మారకపు విలువను కూడా కలిగిన (లేదా మారకం కోసం ఉత్పత్తి చేయబడిన) వస్తువులు మాత్రమే సరుకులవుతాయి. సరుకులన్నీ ఉపయోగపు విలువ కలిగిన వస్తువులే అయివుంటాయి.** ఉపయోగపు విలువ, మారకపు విలువలు సరుకులోని విరుద్ధాంశాలు. అవి ఒకదానికొకటి పూర్తి వ్యతిరేక స్వభావాన్ని కలిగివుంటాయి.

| ఉపయోగపు విలువ | మారకపు విలువ |
|---|---|
| **1**. ఉపయోగపు విలువ సరుకుయొక్క అంతర్గత లక్షణం. అది వస్తువు యొక్క భౌతిక లక్షణాలపైనే పూర్తిగా ఆధారపడి వుంటుంది. దాహాన్ని తీర్చేగుణం నీటి అంతర్గత లక్షణం. అది పూర్తిగా నీటియొక్క భౌతిక, రసాయనిక ధర్మాలచేతనే నిర్ణయమౌతుంది. అలాగే ధాన్యం, బట్ట, గొడ్డలి ఏ వస్తువైనాసరే. | **1**. మారకపువిలువ సరుకుయొక్క బహిర్గత లక్షణం. ధాన్యం మారకపు విలువ ధాన్యంలో వుండదు. ధాన్యాన్ని మారకం వేస్తే వచ్చే కుండ లేదా గొడ్డలి లేదా చెప్పులలో వుంటుంది. సరుకుయొక్క భౌతిక ధర్మాలకూ దాని మారకపు విలువకూ ఎలాంటి సంబంధమూ లేదు. |
| **2.** సరుకు ఉపయోగపు విలువను పొందాలంటే దానిని ఉపయోగించాలి. నీటి ఉపయోగపు విలువను పొందాలంటే నీటిని తాగాలి. ఆహారం ఉపయోగపు విలువను పొందాలంటే ఆహారాన్ని తినాలి. | **2.** సరుకు మారకపు విలువను పొందాలంటే దానిని ఉపయోగించరాదు. మారకం వేయాలి. కుండ మారకపు విలువను పొందాలంటే కుండను వాడుకోగూడదు. గొడ్డలితోనో, ధాన్యంతోనో మారకం వేయాలి. |
| **3.** సరుకు ఉపయోగపు విలువకు దాని యాజమాన్యంతో ఏసంబంధమూ లేదు. దానిని ఎవరు ఉపయోగిస్తే వారే దాని ఉపయోగపు విలువను పొందవచ్చు. పెన్నును దాని యజమానే కాదు, ఎవరుపయోగించినా రాస్తుంది. రొట్టె ఎవరిదైనా తిన్నవాడి ఆకలిని తీరుస్తుంది. | **3.** సరుకు మారకం విలువ దాని యజమానికే చెందుతుంది. కుండ యజమాని అయిన కుమ్మరే దాన్ని మారకం వేస్తాడు; దాని మారకపు విలువను (గొడ్డలినో, ధాన్యాన్నో) పొందుతాడు. |
| **4.** వేరు వేరు వస్తువులకు వేరువేరు ఉపయోగపు విలువలుంటాయి. ఒకదానికి బదులుగా మరొకదాన్ని ఉపయోగించలేం. రొట్టె ఆకలిని తీరుస్తుంది. చద్దరు కప్పుకోడానికి పనికి వస్తుంది. పెన్ను రాయడానికి ఉపయోగ పడుతుంది. ఒకదానికి బదులుగా మరొకటి వాడలేం. | **4**. ఎంత భిన్నమైన సరుకులైనా అన్ని సరుకుల మారకపు విలువా ఒకటే. ధాన్యం మారకపు విలువగా గొడ్డలి, కొడవలి, బట్ట, ఏదైనా లభిస్తుంది. ఎందువల్లనంటే అన్ని సరుకులలోనూ ఉండే సామాన్య లక్షణమైన శ్రమ పరిమాణాన్ని వ్యక్తం చేసేదే మారకపు విలువ. (నేడు ఏ సరుకును అమ్మినా లభించేది డబ్బేనన్న విషయాన్ని దృష్టిలో వుంచుకుంటే అన్ని సరుకుల మారకపు విలువ ఒక్కటేనని గుర్తించవచ్చు.) |





మారకం ఏ పరిస్థితులలో జరుగుతుంది? సరుకుల గురించి యింతవరకూ చెప్పుకున్న అంశాలనుండి మారకం క్రమంలో ప్రవేశించడం వలన వస్తువులు సరుకులవుతాయి అనేది స్పష్టమవుతున్నది. అయితే, రెండు సరుకులు మారకం జరగాలంటే క్రింది మూడు పరిస్థితులుండడం తప్పనిసరి:

1. మారకం జరగవలసిన రెండు వస్తువులూ రెండు వేరువేరు ఉపయోగపు విలువలను కలిగిన వస్తువులై వుండాలి. ధాన్యం-కుండ; గొడ్డలి-బట్ట; ఉప్పు-చింతపండు యిలా వేరువేరు ఉపయోగపు విలువలు గలిగిన వస్తువుల మధ్యే మారకం జరుగుతుంది. ధాన్యానికి బదులుగా ధాన్యం, గొడ్డలికి బదులుగా గొడ్డలి, ఉప్పుకు బదులుగా ఉప్పు మారకం అంటే అర్ధరహితం.
2. మారకం జరగవలసిన రెండు వస్తువులూ వేరువేరు యజమానులకు చెందినవై వుండాలి. ధాన్యమూ గొడ్డలీ రెండూ రైతువే అయితే వాటిని మారకం వేసుకోవడమనే ప్రశ్నే తలెత్తదు. తనదగ్గర లేని వస్తువుకోసమే కదా ఎవరైనాసరే మారకం జరిపేది!
3. మారకం జరగవలసిన రెండు వస్తువుల విలువలూ సమానమయ్యేటటువంటి పరిమాణాత్మక నిష్పత్తిలోనే రెండు వస్తువుల మారకం జరుగుతుంది. ఈ అంశాన్ని కొంత వివరంగా పరిశీలిద్దాం.

ఉప్పు యజమాని ఒక బస్తా (క్వింటాలు) ఉప్పుకు బదులుగా ఒక బస్తా బియ్యాన్ని కోరితే మారకం జరుగుతుందా? జరగదు. బియ్యం యజమాని యిలాంటి మారకానికి అంగీకరించడు. అలాగే ఒక కుర్చీకి ఒక చెప్పుల జతకూ, ఒక పెన్సిల్‌కీ ఒక వాచీకీ, ఒక గొడ్డలికీ ఒక బర్రెకూ మధ్య మారకాలు జరగవు. ఎందువలన? మారకం జరగాల్సిన రెండు సరుకుల విలువలు సమానం కావుగాబట్టి. ఒక క్వింటాలు బియ్యం, ఒక క్వింటాలు ఉప్పు బరువురీత్యా సమానమే గానీ, వాటివిలువలు సమానంకావు. ఒక బస్తా బియ్యం విలువ ఒక బస్తా ఉప్పు విలువకన్నా ఎక్కువ. కాబట్టి బియ్యం యజమాని ఒక క్వింటాలు (బస్తా) బియ్యానికి ఒక క్వింటాలు ఉప్పు అనే మారకానికి అంగీకరించడు, మారకం జరగదు. మరి, ఎక్కువ విలువ కలిగిన ఒక వస్తువుకూ (బియ్యానికీ) తక్కువ విలువ కలిగిన వస్తువుకూ (ఉప్పుకూ) మధ్య మరి మారకం ఎలా జరగాలి? ఆ రెండు సరుకుల విలువలూ సమానమయ్యే పరిమాణాత్మక నిష్పత్తిలో మాత్రమే మారకం జరుగుతుంది.

| | | |
|---|---|---|
| **1** క్వింటాలు బియ్యం | = | **4** క్వింటాళ్ళ ఉప్పు |
| **1** మీటరు బట్ట | = | **3** కుండలు |
| **1** కుర్చీ | = | **5** చెప్పులజతలు |
| **2** గొడ్డళ్ళు | = | **1** బర్రె |

క్రమంలో వ్యక్తిగతంగా జరిగిన ఉత్పత్తులన్నీ తిరిగి మొత్తం సమాజపు ఉత్పత్తులుగా మారుతాయి. సమాన విలువల మారకం ప్రాతిపదికన మొత్తం సమాజసభ్యుల అవసరాలను తీరుస్తాయి. అంటే విలువ పైకి చూడడానికి రెండు సరుకులు మారకమయ్యే పరిమాణాత్మక నిష్పత్తిగా కనిపిస్తుంది కానీ, నిజానికి **విలువ ఉత్పత్తిదారుల మధ్య లేదా సరుకుల యజమానుల మధ్య వుండే సామాజిక సంబంధాలను వ్యక్తంచేస్తుంది.**

రైతు, తాను పండించే ధాన్యాన్ని కుమ్మరి, కమ్మరి, నేతపనివాడు తదితర ఉత్పత్తిదారులు తయారుచేసే కుండ, కొడవలి, బట్ట వంటి యితర జీవితావసర వస్తువులతో మారకం వేయక తప్పదు. లేనిపక్షంలో అతడి జీవితావసరాలు తీరవు. అలాగే కుమ్మరి, కమ్మరి, నేతపనివాడు వంటి యితర ఉత్పత్తిదారులు కూడా తాము తయారుచేసే వస్తువులను మారకం వేయడం ద్వారానే తమ జీవితావసరాలను తీర్చుకోగలుగుతారు. ఉత్పత్తి వ్యక్తిగతంగా జరుగుతున్నందువలన ఉత్పత్తి అవుతున్న వస్తువులకు వారు యజమానులుగా వున్నారు. కానీ యీ వ్యక్తిగత ఉత్పత్తిదారులు ఉత్పత్తిని చేస్తున్నది సమాజ అవసరాల కోసం. రైతు ధాన్యం పండించేదీ, కుమ్మరి కుండలు చేసేదీ తమస్వంత వినియోగం కోసమేకాదు, ప్రధానంగా మారకం వేయడంకోసం. అంటే వారు ఉత్పత్తిచేసేది ఆ సరుకులతో అవసరమున్న యితరుల కోసం – సమాజంకోసం. అంటే, ఉత్పత్తి జరుగుతున్నది వ్యక్తిగతంగా (వ్యక్తిగత యాజమాన్యంతో) కాగా ఆ ఉత్పత్తిని వినియోగించవలసినది సమాజం.

ఈ వైరుధ్యం మారకం ద్వారా పరిష్కారమౌతుంది. మారకం క్రమంలో ఉత్పత్తిదారులు వ్యక్తిగతంగా చేసిన ఉత్పత్తులన్నీ మొత్తం సమాజపు ఉత్పత్తిగానూ, వ్యక్తిగత శ్రమలన్నీ మొత్తం సమాజపు శ్రమగానూ మారుతాయి. విలువ మొత్తం సమాజపు శ్రమలో ఒకభాగాన్ని వ్యక్తం చేస్తుంది. సమాన విలువల మధ్య జరిగే మారకం ద్వారా మొత్తం సామాజిక శ్రమ ఉత్పాదిత వస్తువులన్నింటినుండి వ్యక్తిగత ఉత్పత్తిదారులు తమ సరుకుల విలువకు (అంటే తమ వ్యక్తిగత శ్రమకు) సమానమైన వస్తువులను తీసుకుంటారు. ఈ మారకం ద్వారా సమాజ సభ్యులందరి అవసరాలు తీరుతాయి. అంటే మారకం క్రమంలో విడివిడి ఉత్పత్తిదారులందరూ ఒకరితో ఒకరు సంబంధాలలోకి వస్తారు.

అందువలన విలువ రెండు సరుకులు మారకమయ్యే పరిమాణాత్మక నిష్పత్తి మాత్రమేకాదు. అది వ్యక్తిగత ఉత్పత్తిదారుల మధ్య లేదా సరుకుల యజమానుల మధ్యవుండే సామాజిక సంబంధాలను వ్యక్తం చేస్తుంది. సరుకుల మధ్య సంబంధాలుగా కనిపించే ఈ సామాజిక సంబంధాలపైనే మార్క్స్ ప్రధానంగా కేంద్రీకరిస్తాడు. శ్రమజన్య విలువ సిద్ధాంతం ప్రాతిపదికగా చేసుకుని బూర్జువా సాంప్రదాయిక అర్థశాస్త్రవేత్తలు చేసిన విలువ విశ్లేషణ, విలువ వెనుక దాగిన యీ సామాజిక సంబంధాలను గుర్తించడంలో పూర్తిగా విఫలమైంది.





విషయాన్ని పరిశీలిస్తే విలువకు మూలం శ్రమేనని నిస్సందేహంగా విశదమవుతుంది. చెరువులోని బంకమన్నుకు ఏ విలువా వుండదు. అదే బంకమన్నుకు దానిని తవ్వి, తట్టకెత్తుకుని మోసుకొచ్చి, కసాబిసా తొక్కి, సారెనుపయోగించి కుండను చేసి, వామిలోపెట్టి కాలిస్తే విలువ ఏర్పడుతున్నది. విలువలేని బంకమన్నుకు విలువను కల్పించేది మానవశ్రమే (శ్రమచేసే క్రమంలో వుపయోగించే శ్రమ పరికరాలు కూడా మానవ శ్రమచేత తయారైనవేనని గుర్తుంచుకోవాలి). అలాగే ఏటిలోని ఇసుకను శ్రమచేసి ఊర్లోకి తరలిస్తే, అడవిలోని కట్టెలను ఏరుకుని ఊర్లోకి మోసుకొస్తే విలువ ఏర్పడుతుండడాన్ని మనం రోజూ చూస్తూనే వున్నాం. అందువలన సకల సంపదలకూ (విలువలకూ) మూలం శ్రమే.

**విలువ-మారకపు విలువ:** మారకపు విలువనే విలువ అనికూడా వ్యవహరించవచ్చని యింతకుముందు చెప్పుకున్నాం. కానీ, ఖచ్చితంగా చెప్పాలంటే విలువ, మారకపు విలువలు రెండూ ఒకటికావు. విలువ అంటే సరుకును తయారుచేయడం కోసం ఉత్పత్తిదారుడు ఖర్చుపెట్టేసిన శ్రమ. ఖర్చయిపోయిన శ్రమను తిరిగి పొందడం అసంభవం. కానీ ఖర్చయిన శ్రమ సరుకుగా రూపొంది వుంటుంది. కాబట్టి ఉత్పత్తిదారుడు తన సరుకు విలువను రాబట్టుకోవాలంటే ఆ సరుకును మారకం వేయాలి. తన సరుకును తయారుచేయడం కోసం తాను ఎంత శ్రమను వెచ్చించాడో అంతే శ్రమను వెచ్చించి తయారుచేసిన వేరొక సరుకు రూపంలో (మారకపు విలువ రూపంలో) అతడు తన సరుకు విలువను పొందగలుగుతాడు. అంటే అతడు తన సరుకు విలువను మారకపు విలువ రూపంలో పొందగలుగుతాడు. అందువల్లనే **మారకపు విలువ, విలువకు భౌతిక వాహకం** అని పేర్కొన్నారు. విలువ-మారకపు విలువల మధ్య సంబంధాన్ని ఒక ఉదాహరణ ద్వారా చూద్దాం:

ఒక గొడ్డలి విలువ 6 గంటల శ్రమకాలం అనుకుందాం. విలువగా చెప్పబడుతున్న 6 గంటల శ్రమ ఖర్చయిపోయిన శ్రమ. ఖర్చయిపోయిన యీ శ్రమను చూడడంగానీ, తిరిగి రాబట్టుకోవడంగానీ అసాధ్యం. కానీ 6 గంటల శ్రమతో తయారైన గొడ్డలి మనముందుంది. అంటే ఖర్చయిపోయిన 6 గంటల శ్రమకాలం లేదా విలువ గొడ్డలిగా రూపొందివుంది. ఈ గొడ్డలిని అంతే శ్రమకాలంతో తయారైన చెప్పుల జతతో కమ్మరి మారకం వేసాడనుకుందాం. అప్పుడు కమ్మరికి తన గొడ్డలికి బదులుగా అంతే విలువకలిగిన వేరొక వస్తువు (చెప్పుల జత అనుకుందాం) లభిస్తుంది. అంటే కమ్మరి తనగొడ్డలి విలువను మారకపు విలువ (చెప్పులజత) రూపంలో రాబట్టుకో గలుగుతాడు. గొడ్డలి విలువ అంటే గొడ్డలిని తయారుచేయడానికి గానూ ఖర్చయిన శ్రమకాలం కాగా, మారకపు విలువఅంటే గొడ్డలి విలువకు బదులుగా వచ్చిన చెప్పులజత. విలువకు రూపంలేదు. విలువ ఎప్పుడూ మారకపు విలువ రూపంలోనే (వేరొక సరుకు రూపంలో లేదా డబ్బు రూపంలో) వ్యక్తమౌతుంది. గొడ్డలి విలువను చెప్పులజతగానో, నాలుగుశేర్ల ధాన్యంగానో, మీటరు బట్టగానో లేదా 30 రూపాయలుగానో మాత్రమే చూడగలం. అందువల్లనే మారకపు విలువను విలువయొక్క భౌతిక వాహకమని అంటారు.

## *శ్రమ - విలువ*

**నిర్దిష్ట శ్రమ (Concrete Labour):** మారకపు విలువ అంటే విలువయొక్క వ్యక్తీకరణ అనీ, విలువ అంటే సరుకును ఉత్పత్తి చేయడానికి వెచ్చించిన శ్రమేననీ చెప్పుకున్నాం. సరుకులన్నీ మానవ శ్రమచేత తయారుచేయబడినవై వుండడం అనే సాధారణ లక్షణం వల్లనే గుణాత్మకంగా పూర్తిగా భిన్నమైనవిగా వుండే సరుకులు ఒకదానితో ఒకటి సరిపోల్చ బడుతున్నాయి, మారకం వేయబడుతున్నాయని తెలుసుకున్నాం.

అయితే, రకరకాల ఉపయోగపు విలువలను కలిగిన సరుకులను ఉత్పత్తిచేయడానికి వుపయోగపడే శ్రమలు భిన్నమైనవనడంలో ఎలాంటి సందేహమూ వుండనవసరం లేదు. కుమ్మరిపని అంటే ఒక ప్రత్యేకమైన ఉపయోగపు విలువ కలిగిన వస్తువును ఉత్పత్తిచేసే ప్రత్యేకమైన శ్రమ. నేతపని అంటే బట్టఅనే ఒక ప్రత్యేకమైన ఉయోగపు విలువను సృష్టించే శ్రమ. అలాగే టైలరింగు, కమ్మరిపని, వ్యవసాయం, వడ్రంగం మొదలైన సకల శ్రమలూ ప్రత్యేకమైన ఉపయోగపు విలువలను(అంటే ఉపయోగపు విలువ కలిగిన వస్తువులను) సృష్టించే శ్రమలు. అసలు శ్రమ అంటేనే ఏదో ఒక నిర్దిష్ట వస్తువును తయారుచేయడానికి లేదా ఉపయోగపు విలువను సృష్టించడానికి వుపయోగపడే నిర్దిష్ట శ్రమై వుంటుంది. కమ్మరి, కుమ్మరి, నేతపనివాడు, టైలరు, వడ్రంగి మొదలైనవారంతా చేసే శ్రమలన్నీ నిర్దిష్ట శ్రమలే; ఏదో ఒక ప్రత్యేక ఉపయోగపు విలువను సృష్టించేవే. ఆ శ్రమలు చేయడానికి అవసరమయ్యే నైపుణ్యం, పరికరాలు సైతం భిన్నమైనవిగానే వుంటాయి. ఇలా ఏదోఒక ప్రత్యేక వస్తువును తయారుచేసేదిగా వుండడంవలన శ్రమ అంటే నిర్దిష్టశ్రమ అని అర్థమౌతున్నది.

**అనిర్దిష్ట శ్రమ లేదా సాధారణ శ్రమ (Abstract Labour):** కానీ, రైతు, కమ్మరి, కుమ్మరి, నేతపనివాడు, వడ్రంగి తదితరులందరూ శ్రామికులేననీ, వీరందరు చేసేది కష్టమేననీ (శ్రమేననీ) మనం నిత్యమూ వ్యవహరిస్తూనే వున్నాం. అంటే భిన్నమైనవిగా వున్న యీనిర్దిష్ట శ్రమలన్నింటికీ వున్న సాధారణ స్వభావాన్ని మనం గుర్తిస్తున్నామనే అర్థంకదా! భిన్నమైన యీ నిర్దిష్ట శ్రమలన్నింటిలోనూ వున్న సాధారణ స్వభావం ఏమిటి? ఏరకం శ్రమనైనా లేదా ఏ నిర్దిష్ట శ్రమైనాగానీ శ్రామికుడు తన బుద్ధినీ, కండరాలనూ, నరాలనూ వుపయోగించి చేసే ఉత్పాదక కార్యకలాపమే. అందువల్లనే యీ రకరకాల నిర్దిష్ట శ్రమలన్నింటినీ కలిపి మనం శ్రమ అని పిలుస్తున్నాం. అంటే, రకరకాల నిర్దిష్ట శ్రమల ప్రత్యేక లక్షణాలన్నింటినీ విడిచి, యీ సాధారణాంశాన్ని(ఏరకం శ్రమైనా మానవుడు బుద్ధినీ, కండరాలను, నరాలను ఉపయోగించి చేసే ఉత్పాదక కార్యకలాపమే కావడం అనే అంశాన్ని) దృష్టిలో వుంచుకుంటున్నామని అర్థం; శ్రమయొక్క సాధారణ స్వభావాన్ని గుర్తిస్తున్నామని అర్థం. సరుకుల విలువలను నిర్ణయించేది యీ సాధారణ శ్రమే. సరుకుల యజమానులు మారకం వేసుకునేటప్పుడు సరిపోల్చుకునే శ్రమ పరిమాణాలు (సరుకును తయారుచేయడానికి అవసరమైన శ్రమ పరిమాణాలు) యివే.





*"టైలరింగ్, నేతపని గుణాత్మకంగా భిన్నమైన ఉత్పాదక కార్యకలాపాలే అయినప్పటికీ, అవి రెండు కూడా మానవుని మెదడు, నరాలు, కండరాలను వెచ్చించడమే, ఈ అర్థంలో అవి రెండూ మానవశ్రమే....... సరుకు విలువ మానవ శ్రమకి అనిర్దిష్టంగా ప్రాతినిధ్యం వహిస్తుంది. అంటే సాధారణ మానవ శ్రమ వ్యయానికి ప్రాతినిధ్యం వహిస్తుంది."* (కాపిటల్ I, పేజీ-51)

దీనినిబట్టి ఏం తెలుస్తున్నది? మానవ శ్రమకు నిర్దిష్ట స్వభావం, సాధారణ(లేదా అనిర్దిష్ట) స్వభావం రెండూ వుంటున్నాయి అని స్పష్టమౌతున్నది. శ్రమయొక్క నిర్దిష్ట స్వభావం లేదా నిర్దిష్ట శ్రమ సరుకులలోని ఉపయోగపు విలువను సృష్టించేది. కాగా, సాధారణ శ్రమ విలువను సృష్టించేది. సరుకులోని విరుద్ధాంశాలైన ఉపయోగపు విలువ, విలువలు రెండూ నిర్దిష్టశ్రమ, సాధారణశ్రమ అనే శ్రమయొక్క ద్వంద్వ స్వభావం నుండి ఏర్పడుతున్నాయి.

*"ఒకవంక, శరీరధర్మ శాస్త్ర పరంగా చెప్పాలంటే, శ్రమేదైనాగానీ మానవ శ్రమ శక్తి వ్యయమే. ఒకే విధమైన* ***(Identical)*** *అనిర్దిష్ట మానవ శ్రమగా వుండడమనే మానవ శ్రమశక్తియొక్క ఈ స్వభావం సరుకుల విలువను సృష్టించింది, విలువలుగా రూపొందుతుంది. మరోవంక, మానవ శ్రమేదైనాగానీ ఒక ప్రత్యేక రూపంలో, ఒక నిర్దిష్ట లక్ష్యంతో జరిగే మానవ శ్రమశక్తి వ్యయం. నిర్దిష్టమైన ఉపయోగకర శ్రమగా వుండడమనే మానవ శ్రమ శక్తియొక్క ఈ స్వభావం ఉపయోగపు విలువలను సృష్టిస్తుంది".* (అదే గ్రంథం, పేజీ - 54)

## విలువలు సామాజిక సంబంధాలను వ్యక్తంచేస్తాయి

శ్రమ విభజన అభివృద్ధి చెందివుండడం, ఉత్పత్తి సాధనాలపైన వ్యక్తిగత యాజమాన్యం వుండడం (లేదా ఉత్పత్తి వ్యక్తిగతంగా జరగడం) అనే పరిస్థితులలోనే సరుకుల ఉత్పత్తి జరుగుతుంది.

ఆదిమ సమాజంలో శ్రమ విభజన వృద్ధిచెంది, స్వంతాస్థి ఏర్పడిన పరిస్థితులలోనే మొట్టమొదట సరుకుల ఉత్పత్తి తలెత్తింది. శ్రమ విభజన కారణంగా వేట, వ్యవసాయం, పశుపోషణ, చేపలు పట్టడం యిలా వివిధరకాల వస్తువుల ఉత్పత్తిలో ప్రత్యేకీకరణ(specialisation) చేసే ఉత్పత్తిదారులు ఏర్పడ్డారు. శ్రమవిభజనే సరుకుల ఉత్పత్తికి కారణమని భావించరాదు. ఎందుకంటే స్వంతాస్థి ఏర్పడడానికి ముందు శ్రమ విభజన జరిగినా ఉత్పత్తి సమాజపు ఉత్పత్తిగానే వుండింది. ఎవరు ఏ వస్తువును తయారుచేసినా అన్నీ సమాజపు ఉత్పత్తిగానే వుండేవి, సమాజ సభ్యులందరి మధ్యా పంపిణీ అయ్యేవి. కానీ ఆ తరువాతి కాలంలో ఉత్పత్తి సాధనాలపై వ్యక్తిగత యాజమాన్యం(స్వంత ఆస్థి) అభివృద్ధి చెందడంతో ఉత్పత్తి వ్యక్తిగతమైనదిగా మారిపోయింది. ఉత్పత్తిఅయ్యే వస్తువులు ఉత్పత్తిదారుల స్వంతం. ఉత్పత్తిదారులు తమస్వంత వస్తువులను యితరుల స్వంత వస్తువులతో మారకం వేయడం ప్రారంభించడంతో వస్తువుల ఉత్పత్తి సరుకుల ఉత్పత్తిగా మారిపోయింది. మారకం

శ్రామికుడు చేసేశ్రమ, నైపుణ్యంలేని శ్రామికుడు చేసే శ్రమకన్నా ఎక్కువ విలువను సృష్టించ గలుగుతుంది. అంటే నైపుణ్యంగల శ్రామికుని ఉత్పాదకత, నైపుణ్యంలేని శ్రామికుని ఉత్పాదకత కన్నా ఎక్కువగా వుంటుంది. అందువలన నైపుణ్యంగల శ్రమ నైపుణ్యంలేని శ్రమకన్నా కొన్నిరెట్లు ఎక్కువ ఉత్పాదకత కలిగినదై వుంటుంది లేదా కొన్నిరెట్లు ఎక్కువ విలువను సృష్టించేదై వుంటుంది.

విలువ సిద్ధాంతం, శ్రమ యిలా నైపుణ్య శ్రమ, నైపుణ్యంలేని శ్రమ అని రెండు విధాలుగా వుంటుందన్న వాస్తవాన్ని విస్మరించిందా? లేదు, విస్మరించలేదు. అయితే విలువను లెక్కించేటప్పుడు మనం నైపుణ్య శ్రమ కాలాన్ని నైపుణ్యంలేని శ్రమకాలంగా మార్చుకుంటాం. అంటే ఒక నిర్దిష్టమైన సరుకు తయారీకి లేదా శ్రమ ప్రక్రియకు సంబంధించి నైపుణ్యంగల, నైపుణ్యంలేని శ్రామికుల ఉత్పాదకతను లెక్కించి, వాటి నిష్పత్తిననుసరించి నైపుణ్య శ్రమను నైపుణ్యంలేని శ్రమలోకి మారుస్తాం. అంటే విలువను మనం నైపుణ్యంలేని శ్రమ లెక్కన లెక్కగడతాం.

*"నిర్దిష్ట పరిమాణంలోని నైపుణ్య శ్రమ, అంతకన్నా ఎక్కువ పరిమాణంలోని సరళ శ్రమగా పరిగణించబడుతుంది. కాబట్టి, నైపుణ్య శ్రమను తీవ్రమైన సరళ శ్రమగా లేదా గుణీకరించబడిన సరళ శ్రమగా మాత్రమే లెక్కిస్తారు."* (అదే పుస్తకం, పేజీ. 51)

*"నైపుణ్యం లేని శ్రమను ప్రామాణికంగా చేసుకొని వివిధ రకాలైన శ్రమను నైపుణ్యంలేని శ్రమగా కుదించే వివిధ నిష్పత్తులు ఏర్పడే క్రమం, ఉత్పత్తిదారుల ప్రమేయం లేకుండానే జరిగిపోతుంది, తత్పర్యవసానంగా ఆ క్రమం వాడుకగా నిర్ణయమయ్యేదిగా అనిపిస్తుంది."* (అదే పుస్తకం, పేజీ. 52)

మారకపు క్రమంలో నైపుణ్యంగల శ్రమను నైపుణ్యంలేని శ్రమలోనికి మార్చుకోవడం యాదృచ్ఛికంగానే జరిగిపోతూ వుంటుంది. నైపుణ్య శ్రమ, నైపుణ్యంలేని శ్రమగా ఎలా కుదించబడుతుందో వివరించిన పిదప మార్క్స్, విశ్లేషణా సౌలభ్యం కోసం సమాజంలోని మొత్తం శ్రమ, నైపుణ్యంలేని శ్రమే అన్న ఊహాత్మక పరిస్థితిపై ఆధారపడి తన విశ్లేషణను కొనసాగించాడు.

*"సులువుగా వుండడం కోసమని యికనుండి ఏ రకమైన శ్రమనైనాసరే మనం నైపుణ్యంలేని, సరళ శ్రమగానే పరిగణిద్దాం. ఇలా చేయడం ద్వారా* ***(నైపుణ్యశ్రమను నైపుణ్యంలేని శ్రమగా)*** *కుదింపు చేయడం అనే ఇబ్బంది మనకు తప్పుతుంది తప్ప మరేం కాదు."* (అదే పుస్తకం, పేజీ. 52)

## *మారకం చారిత్రికాభివృద్ధి క్రమం - విలువరూపాలు*

మనం యింతవరకూ వస్తుమార్పిడి రూపేణా జరిగే మారకం సహాయంతో సరుకుల మారకాన్ని విశ్లేషించాము. ఒక సరుకుకు బదులుగా వేరొక సరుకును సూటిగా మారకం వేయడాన్ని **వస్తుమార్పిడి పద్ధతి** (Barter System) అంటారు. కానీ సరుకుల





## విలువ పరిమాణాన్ని లెక్కగట్టడం

విలువ అంటే సరుకును తయారుచేయడానికై వెచ్చించబడిన మొత్తం శ్రమ పరిమాణమని చెప్పుకున్నాం. శ్రమపరిమాణాన్ని శ్రమకాలాన్ని బట్టి (గంటలలో) కొలుస్తారు. ఒక సరుకు విలువను లెక్కించాలంటే ఆ సరుకు తయారీకి పట్టిన మొత్తం శ్రమ పరిమాణాన్ని లెక్కించాలి.

ముడి పదార్థాలను వస్తువుగా మార్చడానికి పట్టిన శ్రమకాలాన్నీ, ముడిపదార్థాలలో రూపొందివున్న విలువ (నిర్జీవ శ్రమ)నూ, శ్రమ సాధనాల అరుగుదలనూ లెక్కించాలి. ఈ మూడింటి మొత్తమే సరుకు విలువ. ముడిపదార్థాలు సరుకు ఉత్పత్తి క్రమంలో మొత్తంగా ఖర్చయిపోతాయి. అవి వాటి విలువను (లేదా వాటిని తయారుచేయడానికి పట్టిన శ్రమకాలాన్ని) పూర్తిగా సరుకులోకి బదలాయిస్తాయి. ఇక శ్రమ పరికరాలు ఒక్కొక్క సరుకు తయారుచేసే క్రమంలో కొద్దికొద్దిగా అరుగుదలకు గురౌతాయి, విలువను కోల్పోతాయి. శ్రమ సాధనాలు అరుగుదల ద్వారా కోల్పోయే విలువ సరుకుకు వచ్చి చేరుతుంది. కావున దీనిని కూడా సరుకు విలువను లెక్కించేటప్పుడు కలపాల్సి వుంటుంది.

సరుకు విలువ = ముడిపదార్థాలను సరుకుగా మార్చడానికి పట్టే శ్రమకాలం
\+
ముడిపదార్థాలలో నిక్షిప్తమై వున్న శ్రమకాలం
\+
సరుకును తయారుచేసే క్రమంలో శ్రమసాధనాల అరుగుదల ద్వారా సరుకు వచ్చి చేరే విలువ.

ఉదాహరణకు దారాన్ని చీరగా తయారుచేయడానికి పట్టే శ్రమకాలం 10 గంటలు అనుకుందాం. ఆ చీరను తయారుచేయడనికి పట్టిన దారం తదితర ముడిపదార్థాల విలువ లేదా వాటిలో నిక్షిప్తమై వున్న శ్రమకాలం 8 గంటలు అనుకుందాం. శ్రమ పరికరాలన్నింటి విలువ 2000 గంటలనీ, 100 చీరలు నేసేసరికి అవన్నీ పూర్తిగా విలువను కోల్పోతాయని (పనికిరాకుండా పోతాయి) అనుకుందాం. అప్పుడు,

చీర విలువ = దారాన్ని చీరగా మార్చడానికి పట్టిన శ్రమకాలం
\+
దారం తదితర ముడిపదార్థాలలో నిక్షిప్తమై వుండి చీరలోకి బదలాయింపయిన విలువ
\+
అరుగుదల ద్వారా శ్రమ సాధనాల నుండి చీరకు వచ్చిచేరిన విలువ

చీర విలువ = **10 + 8 + 2 = 20** గంటల శ్రమకాలం.

## సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలం (Socially Necessary Labour Time)

ఒక సరుకు విలువను నిర్ణయించేది ఆ సరుకును తయారుచేయడానికి పట్టిన శ్రమకాలం అని అంటున్నామంటే, ఆ సరుకును తయారుచేయడానికి ఉత్పత్తిదారులకు వ్యక్తిగతంగా పట్టే శ్రమకాలం అని అర్థమా? ఎంత మాత్రమూ కాదు. ఒకే రకమైన సరుకును తయారుచేసే ఉత్పత్తిదారుల నైపుణ్యం, చురుకుదనాలలో, వారుపయోగించే ఉత్పత్తి పద్ధతులలో తేడాలుంటాయి. అందువలన వారికి ఆసరుకును తయారుచేయడానికి పట్టే శ్రమకాలాల్లో కూడా తేడాలుంటాయి.

ఒకేరకమైన కుండను తయారుచేసే A B C అనే ముగ్గురు కుమ్మరులు వున్నారనుకుందాం. కుండను తయారుచేయడానికి వారిలోAకి 5గంటలు, Bకి 4గంటలు, Cకి 2 గంటలు శ్రమకాలం పడుతుందనుకోండి. సరుకు విలువను నిర్ణయించేది వ్యక్తిగత శ్రమకాలమే అయితే, ఒకే సరుకుకు ఒకే సమయంలో మూడు విలువలు వుండినట్లవుతుంది. పైగా నైపుణ్యంలేని, చురుకుదనం లేని వెనుకబడిన ఉత్పత్తిదారులు తయారుచేసే సరుకులు ఎక్కువ విలువను కలిగి వుంటాయని అనుకోవాల్సి వస్తుంది.

అందువలన సరుకు విలువను నిర్ణయించేది ఉత్పత్తిదారునికి వ్యక్తిగతంగా పట్టే శ్రమకాలం కాదని అర్థమౌతుంది. సరుకు విలువను నిర్ణయించేది **సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలం.** సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలాన్ని మార్క్స్ యిలా నిర్వచించాడు:

***“సాధారణ ఉత్పత్తి పరిస్థితులలో, ఆనాడు అమలులో వున్న సగటు శ్రామిక నైపుణ్యం, తీవ్రతలతో ఒక వస్తువును తయారు చేయడానికి అవసరమయ్యే శ్రమకాలమే సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలం.”*** (అదే పుస్తకం, పేజీ. 46)

పై ఉదాహరణలో B ఆనాటి సాధారణ పరిస్థితులలో, సగటు చురుకుదనం శ్రమతీవ్రతలతో ఉత్పత్తి చేస్తున్న ఉత్పత్తిదారుడని అనుకుందాం. అప్పుడు కుండ తయారీకి సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలం4 గంటలవుతుంది. A,C ల కుండల విలువకూడా 4 గంటలే అవుతుంది (ఒక సరుకుకు ఒక నిర్దిష్టకాలంలో ఒకే విలువ వుంటుంది). మెరుగయిన ఉత్పత్తి పద్ధతులలో సాధారణ స్థాయికన్నా ఎక్కువ చురుకుదనం, నైపుణ్యాలతో శ్రమచేస్తూండడం వలన C రెండుగంటల శ్రమకాలంలోనే కుండను తయారుచేయ గలుగుతున్నాడు. సరుకు విలువను నిర్ణయించేది సామాజికంగా అవసరమైన శ్రమకాలం కాబట్టి C రెండుగంటల శ్రమను వెచ్చించి చేసిన కుండ విలువకూడా 4 గంటల శ్రమకాలం అవుతుంది. C 2 గంటల శ్రమకాలాన్ని వెచ్చించి చేసిన కుండ 4 గంటల శ్రమకాలం విలువను కలిగిన వేరొక సరుకుతో మారకం కాగలుగుతుంది. అంటే సమాజం C రెండుగంటల శ్రమకాలాన్ని 4 గంటల శ్రమకాలంతో సమనమైనదిగా గుర్తిస్తున్నదని అర్థం.

అదేవిధంగా వెనుకబడిన ఉత్పత్తిదారుడైన Aకి కుండను ఉత్పత్తి చేయడానికి





సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలం కన్నా ఎక్కువ శ్రమకాలం (5గంటలు) పడుతున్నది. కానీ అతడి కుండ విలువ కూడా 4 గంటల శ్రమకాలమే అవుతుంది. అంటే, సమాజం Aచేసే 5 గంటలశ్రమను 4 గంటల శ్రమకాలంతో సమానమైనదిగానే గుర్తిస్తున్నది. ఇక B సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలంలో ఉత్పత్తిచేస్తున్న ఉత్పత్తిదారుడు.

ఒక నిర్దిష్ట కాలంలో సరుకు ఉత్పత్తిలో అత్యధికభాగం ఏ పరిస్థితులలో ఉత్పత్తి అవుతుందో అవే అమలులో వుండే పరిస్థితులు. అలాగే అత్యధికశాతం శ్రామికులు పనిచేసేది సగటు చురుకుదనంతో, సగటు శ్రమతీవ్రతతోనే. అందువలన సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలం సమాజంలోని ప్రబలంగా వుండే ఉత్పత్తి పరిస్థితులచే, శ్రమ పరిస్థితులచే నిర్ణయించబడుతుంది. ఉత్పత్తిశక్తుల అభివృద్ధి వలన తరచుగా సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలాన్ని నిర్ణయించే యీఅంశాలు మారుతుంటాయి. ఫలితంగా సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలం కూడా మారుతూ వుంటుంది. కొత్త ఉత్పత్తి పద్ధతులు, మెరుగైన శ్రమపరికరాలను ప్రవేశపెట్టడం వలన శ్రమ ఉత్పాదకత(labour productivity) పెరుగుతుంది; సరుకు తయారీకి అవసరమయ్యే శ్రమకాలం తగ్గుతుంది. (మనమింతకు ముందు చెప్పుకున్న ఉదాహరణలోని C సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలం కన్నా తక్కువ శ్రమకాలంతోనే కుండను తయరుచేయగలిగాడు) కొత్త ఉత్పత్తి పద్ధతులు, పరికరాలు మొదట కొద్దిమంది ఉత్పత్తిదారులతోనే ప్రారంభమైనా త్వరలోనే మిగిలిన ఉత్పత్తిదారులు కూడా అవే ఉత్పత్తి పద్ధతులను, అవే పరికరాలను వుపయోగించడం మొదలుపెడతారు. అంటే మొదట కొద్దిమంది ఉత్పత్తిదారులు మాత్రమే అనుసరించే కొత్త ఉత్పత్తిపద్ధతులు, పరికరాలు మొత్తం ఉత్పత్తిలోనే ప్రబలమైన ధోరణిగా మారుతాయి. ఇక సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలాన్ని నిర్ణయించేది యీ కొత్త పరిస్థితులే అవుతాయి. అంటే సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలం తగ్గుతుంది (మొదట C మాత్రమే వుపయోగిస్తుండిన ఉత్పత్తి పద్ధతులు లేదా పరికరాలను మిగతా ఉత్పత్తిదారులు కూడా అనుసరిస్తారు. సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలం 2 గంటలే అవుతుంది). అంటే సరుకువిలువ తగ్గుతుంది. **ఉత్పత్తిశక్తులు అభివృద్ధి చెందేకొద్దీ శ్రమ ఉత్పాదకత పెరిగి సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలం లేదా విలువ తగ్గుతూ వుంటుంది.**

## *నైపుణ్యంలేని శ్రమ - నైపుణ్య శ్రమ*

శ్రామికులు నైపుణ్యంలేని శ్రామికులుగానూ, నైపుణ్యంగల శ్రామికులుగానూ వుండడం మనం చూస్తున్నాం. అంటే మానవశ్రమ నైపుణ్యంలేని శ్రమ, నైపుణ్య శ్రమ అనే రెండు విధాలుగా వుంటున్నది. ఆరోగ్యవంతుడైన సాధారణ శ్రామికుడు ప్రత్యేకించి ఎలాంటి శిక్షణా పొందకుండానే చేయగల శ్రమను **నైపుణ్యంలేని శ్రమ** (unskilled labour) లేదా **సరళశ్రమ** (simple labour) అని అంటారు. కొంత శిక్షణ గలిగిన నైపుణ్యం గల శ్రామికుడు చేసే శ్రమను **నైపుణ్య శ్రమ** (skilled labour) లేదా సంక్లిష్ట శ్రమ (complex labour) అని అంటారు. నిర్ణీత కాలంలో నైపుణ్యంగల

form of value)గా వ్యక్తం కాసాగింది.

**50** కిలోల ధాన్యం
లేదా
**20**గజాల బట్ట
లేదా
**10** గొడ్డళ్ళు
లేదా
**1** గొర్రె
లేదా
**10** గ్రాముల వెండి

= **1** గ్రాము బంగారం

సమాజంలో రెండవ పెద్ద సామాజిక శ్రమ విభజన ద్వారా అనగా చేతివృత్తులు వ్యవసాయం నుండి వేరుపడిన పిమ్మట, విలువ డబ్బురూపంలోకి పరిణామం చెందింది. వెండి, బంగారాలు వాటికిగల ప్రత్యేక లక్షణాలను బట్టి (ఏక వస్తుత్వం, ఎంత చిన్నవిగానైనా విభాగింప బడగలిగి యుండటం, చాలాకాలం మన గలిగి యుండడం, చిన్న పరిమాణంలో ఎక్కువ విలువను కలిగియుండటం మొదలగునవి) ద్రవ్యంగా స్థిరపడిపోయాయి. డబ్బు (ద్రవ్యం) అనేది యితర సరుకులన్నిటి యొక్క విలువను తెలియజేయు సామాజిక కర్తవ్యాన్ని నిర్వహించే సరుకు. డబ్బు రంగంలోకి ప్రవేశించడంతో సరుకులన్నీ తమ విలువలను దానిద్వారా కొలుచుకో నారంభించాయి.

## డబ్బు విధులు

సరుకుల ఉత్పత్తి, మారకాల చారిత్రికాభివృద్ధి క్రమంలో డబ్బు ఏర్పడిందని తెలుసుకున్నాం. బంగారం విశ్వజనీన సరిసమాన వస్తువుగా స్థిరపడింది. డబ్బు స్వభావం, దాని ఐదు విధులలో వ్యక్తమౌతుంది.

సరుకుల మారకం క్రమంలో డబ్బుయొక్క ఐదు విధులూ ఒకదాని తరువాత ఒకటిగా రూపొందాయి. డబ్బు ఐదు విధులు: 1. విలువకు కొలమానం; 2. మారకపు సాధనం; 3. చెల్లింపుల ప్రమాణం; 4. విలువను నిలువ చేయడం; 5. ప్రపంచ డబ్బు. వీటిలో విలువకు కొలమానం, మారకపు సాధనం అనే విధులు ప్రాథమికమైనవి.

**1. విలువకు కొలమానం:** డబ్బు యొక్క ప్రాథమిక విధి విలువకు కొలమానం(measure of value) గావడం, సరుకులన్నింటి విలువలను డబ్బుద్వారా కొలవడం యీ విధియొక్క సారాంశం. విలువ యొక్క కొలమానంగా పనిచేయాలంటే డబ్బుకి స్వయంగా ఒక విలువ వుండాలి. కొంత బరువు కలిగిన యినుప తూకం రాయిని వుపయోగించి ఒక వస్తువు బరువు కొలవబడుతుంది. అదే విధంగా ఒక సరుకు విలువ కూడా స్వయంగా విలువను గలిగిన మరొక సరుకు ద్వారానే కొలువబడడం సాధ్యం.





మారకం నేడు వాస్తవంగా జరుగుతున్నది మాత్రం డబ్బురూపంలోనే. మారకం అభివృద్ధి క్రమంలో విలువ ధరించిన రూపాలలో అంతిమరూపం డబ్బు. సరుకుల ఉత్పత్తిదారులు లేదా యజమానులు మారకం సులభం కావడం కోసం డబ్బును కనిపెట్టి ప్రవేశపెట్టారను కోవడం పొరపాటు. సరుకుల ఉత్పత్తి మారకాల చారిత్రికాభివృద్ధి క్రమంలో విలువ డబ్బు రూపాన్ని సంతరించుకుంది. సరుకుల మారకంలో డబ్బు నిర్వహించే పాత్రను అర్థం చేసుకోవాలంటే మారకం అభివృద్ధి క్రమాన్ని పరిశీలించడం అవసరం.

ఆదిమ సమాజం చివరికల్లా ఉత్పత్తిశక్తుల అభివృద్ధివలన సమాజంలో మిగులు ఉత్పత్తి ఏర్పడిందని మనం చెప్పుకున్నాం. రక్త సంబంధీకులైన తెగలు తమ అవసరాలకు సరిపోగా మిగిలిన వస్తువులను (తోళ్ళు, ధాన్యం, ఆయుధాలు వంటివి)యిచ్చి పుచ్చుకోవడం ప్రారంభమైంది. క్రమంగా అది సరుకుల మారకంగా అభివృద్ధి చెందింది.

**విలువ సాపేక్షిక రూపం:** సరుకువిలువ దానికదే వ్యక్తం కాదనీ, మారకపు విలువ రూపంలోనే అంటే, వేరే ఏదైనా సరుకు రూపంలోనే అది వ్యక్తమౌతుందనీ మనకు తెలుసును. వేరొక ఉపయోగపు విలువ కలిగిన వస్తువు రూపంలో వ్యక్తమయ్యే సరుకు విలువను, **విలువ సాపేక్షిక రూపం** (Relative value form) అని అంటారు. అలా విలువను వ్యక్తంచేసే వస్తువును **సరిసమానవస్తువు లేదా సరిసమాన విలువరూపం** (Equivalent value form) అని అంటారు.

**ఒక గొడ్డలి = రెండుగజాల బట్ట**

పై మారకంలో గొడ్డలి విలువ బట్టరూపేణా వ్యక్తమైంది. అంటే గొడ్డలి విలువ, విలువ యొక్క సాపేక్షిక రూపంలో వ్యక్తమైంది. బట్ట గొడ్డలి యొక్క మారకపు విలువను వ్యక్తంచేసింది. అంటే బట్ట గొడ్డలి విలువకు సరిసమాన విలువ రూపంగా లేదా సరిసమాన వస్తువుగా నిలిచింది.

## *విలువ రూపాల అభివృద్ధి*

**విలువ ప్రాథమిక రూపం:** మొదట్లో సరుకుల ఉత్పత్తిని చైతన్యయుతంగా చేపట్టలేదని గుర్తుంచుకోవాలి. ఆదిమ సమాజంలో మిగులుగా వున్న వస్తువులను మాత్రమే మారకం వేసేవారు. ఆ వస్తువులు మారకం వేయాలన్న లక్ష్యంతో తయారుచేసినవి గావు. మిగులుగా వున్నాయి కాబట్టి మారకం వేయబడేవి. మారకం, విలువల సమానత్వం ప్రాతిపదికన ప్రారంభం కాలేదు. మొదట్లో మారకం యాదృచ్ఛికంగా జరిగేది. సరుకులు మారకమయ్యే పరిమాణాత్మక నిష్పత్తులు వాటి విలువలను ఖచ్చితంగా ప్రతిబింబించేవి కావు. ఇలా **యాదృచ్ఛికంగా విలువ వ్యక్తం కావడాన్నే విలువ ప్రాథమిక రూపం** లేదా **యాదృచ్ఛిక రూపం** అంటాం (Elementary and accidntal form). ఈ యాదృచ్ఛిక విలువరూపం ఆనాటి ప్రాథమిక స్థాయి సరుకుల మారకానికి సరిపోయేది. యాదృచ్ఛిక విలువ రూపంలో, విలువ సాపేక్షిక రూపం ఒకేఒక్క యాదృచ్ఛిక సరిసమాన వస్తువును కలిగి వుండేది.

ఒక గొడ్డలి = రెండుగజాల బట్ట

అయితే యాదృచ్ఛిక లేదా ప్రాథమిక విలువరూపం విలువల సమానత్వం దిశగా పయనించడం అనివార్యం. కాలక్రమేణా సరుకుల ఉత్పత్తిని చైతన్యయుతంగా చేపట్టడమూ, పదేపదే జరిగేమారకాలద్వారా సరుకుల ఉత్పత్తిదారులు విలువలను పోల్చుకోవడమూ, విలువల సమానత్వం ప్రాతిపదికన మారకం స్థిరపడడానికి అనివార్యంగా దారితీసాయి.

**విలువ విస్తారిత రూపం :** వ్యవసాయం, పశుపోషణల మధ్యజరిగిన శ్రమవిభజన మొట్టమొదటి అతిపెద్ద సామాజిక శ్రమ విభజన (ఆర్యులు భారతదేశంలో ప్రవేశించేనాటికి పశుపోషక గణాలుగానే వుండేవారు). పశుపోషణ, వ్యవసాయం విడివడిపోయిన తరువాత పశువులు, ధాన్యం తదితర వస్తువులు కూడా మారకం రంగంలోకి ప్రవేశించాయి. మారకం వేయబడే సరుకుల సంఖ్య పెరిగింది. ఇప్పుడిక విలువ యాదృచ్ఛిక రూపం సరిపోదు. విలువ విస్తారిత రూపం సంతరించుకుంది.

ఒక సరుకు విలువ అది మారకం వేయబడగల అన్ని సరుకుల రూపేణా వ్యక్తమైతే అప్పుడు ఆ విలువరూపాన్ని **విలువ పూర్తిరూపం లేదా విస్తారిత రూపం** (Total or Expanded form of Value) అని అంటారు. అంటే ఒకసరుకు సాపేక్షిక విలువరూపం అనేక సరిసమాన వస్తువులద్వారా వ్యక్తమైతుంది. విలువ విస్తారితరూపం (గొర్రె అనే సరుకుయొక్క విలువ విస్తారిత రూపం) యిలా వుంటుంది.

**1** గొర్రె = [ **50** కిలోల ధాన్యం<br>
లేదా<br>
**20** గజాల బట్ట<br>
లేదా<br>
**10** గొడ్డళ్లు ]

పదేపదే మారకాలు జరిగే క్రమంలో ఏదో ఒక సరుకు అందరికీ అవసరమైనదిగా సరుకుల యజమానులందరికీ స్పష్టమైంది. అలా అందరికీ అవసరమైన ఆ సరుకు మిగతా సరుకులన్నింటి విలువలనూ కొలిచేటటువంటి సాధనంగా మారింది. ఆ సరుకులన్నింటి విలువలూ ఆ వస్తువు రూపంలోనే వ్యక్తం కాసాగాయి. అలా అన్ని సరుకుల విలువలనూ వ్యక్తం చేసేదిగా మారిన ఆ వస్తువును **విశ్వజనీన సరి సమాన వస్తువు** (Universal Equivalent) అంటారు. పశువులు, ధాన్యం, లోహాలు, బట్ట, ఉప్పు, ఉన్ని మొదలైనవి వివిధ ప్రాంతాల్లో విశ్వజనీన సరి సమాన వస్తువులుగా పనిచేసాయి. విశ్వజనీనవస్తువు రూపేణా అన్ని సరుకుల విలువలు వ్యక్తం కావడాన్ని విలువ సర్వసాధారణ రూపం (Universal form of Value) అంటారు. అది క్రిందివిధంగా వుంటుంది.





[ **50** కిలోల ధాన్యం<br>
లేదా<br>
**20** గజాల బట్ట<br>
లేదా<br>
**10** గొడ్డళ్ళు<br>
లేదా<br>
**10** గ్రాముల వెండి<br>
లేదా<br>
**1** గ్రాము బంగారం<br>
మొదలైనవి. ] = **1** గొర్రె

విలువ సర్వసాధారణ రూపంలో ఏ సరుకు సాపేక్షిక విలువైనా ఒకేఒక్క వస్తువు రూపంలో, అంటే విశ్వజనీన సరి సమాన వస్తువుగా నిలిచిన వస్తువు రూపంలో వ్యక్తమౌతుంది. అంటే సరుకులన్నీ విశ్వజనీన సరిసమాన వస్తువుగా నిలిచిన సరుకు విలువతో సమానమయ్యే విధంగా తమ విలువలను వ్యక్తం చేసుకుంటాయి. విశ్వజనీన సరి సమాన వస్తువు విలువకు కొలమానంగా మారింది. విశ్వజనీన సరి సమాన వస్తువు రావడంతో మారకం అమ్మడం, కొనడం అనే రెండు దశలుగా విడిపోయింది. అంతవరకూ జరిగిన వస్తుమార్పిడి మారకంలో అమ్మడం అంటే కొనడమే, కొనడం అంటే అమ్మడమే. కుండను యిచ్చి ధాన్యం తీసుకోవడమంటే కుండను అమ్మి ధాన్యం కొనడమని అర్థం. వస్తుమార్పిడిలో ఒకే లావాదేవీ (transaction) ద్వారా మారకం జరుగుతుంది. విశ్వజనీన సరి సమాన వస్తువు ప్రవేశంతో మొదట ఉత్పత్తిదారుడు తన సరుకును విశ్వజనీన సరి సమాన వస్తువుతో మారకం వేసుకోవాలి (అమ్మాలి). పిదప విశ్వజనీన సరి సమాన వస్తువును తనకు కావలసిన వస్తువుతో మారకం వేయాలి (కొనాలి). ఈ రెండు లావాదేవీలతో మారకం పూర్తవుతుంది. అంటే **విశ్వజనీన సరి సమాన వస్తువు విలువకు కొలమానమే గాక, మారకపు సాధనం కూడానని అర్థం.**

మారకం అమ్మడం, కొనడం అనే రెండు దశలుగా విడిపోవడంతో ఈ రెండుదశల మధ్య అంతరాయం ఏర్పడడానికి అవకాశం కూడా ఏర్పడింది. వస్తుమార్పిడిలో అమ్మడం అంటే కొనడం కూడా. కానీ యిప్పుడు సరుకు ఉత్పత్తిదారుడు సరుకుని అమ్మగా వచ్చిన మారకపు విలువను తిరిగి సరుకులను కొనడానికి వెచ్చించితీరాలన్న నిర్బంధమేమీ లేదు. అంటే మారకపు విలువను నిల్వచేసుకోవచ్చును.

**డబ్బురూపంలోని విలువ:** సరుకుల ఉత్పత్తి, మారకం మరింతగా అభివృద్ధి చెందడంతో ఒకే విశ్వజనీన సరి సమాన వస్తువు అవసరమైంది. వివిధ రకాల సరి సమాన వస్తువులుండడం మారకానికి ఆటంకంగా మారింది. బంగారం ఒకే విశ్వజనీన సరి సమాన వస్తువుగా అవతరించడంతో విలువ **డబ్బురూపంలోని విలువ** (Money

ముందుగా చెలామణీలో వుండవలసిన డబ్బు పరిమాణం ఎలా నిర్ణయమౌతుందో చూద్దాం.

**చలామణీలో వుండవలసిన డబ్బు పరిమాణం:** మారకపు సాధనంగా పనిచేయడమే డబ్బు ప్రాథమిక విధి అని మనం చెప్పుకున్నాం. అందువలన ఎంత మొత్తంలో డబ్బును చలామణీలో వుంచాలి లేదా జారీచేయాలి అనే విషయాన్ని చలామణీ కావలసిన సరుకుల మొత్తం విలువే ప్రధానంగా నిర్ణయిస్తుంది. డబ్బురూపంలోనే మారకం జరుగుతుంది కాబట్టి, చలామణీ కావలసిన మొత్తం సరుకుల ధరల మొత్తమే చలామణీలో వుండాల్సిన డబ్బు పరిమాణాన్ని నిర్ణయిస్తుందని చెప్పుకోవచ్చును. అయితే డబ్బు (రూపాయలు) అనేక లావాదేవీలు జరపడానికి పనికివస్తాయి. (ఒకే రూపాయినాణెం లేదా నోటు ఎంతోమంది చేతులుమారుతూ ఎన్నో లావాదేవీలు జరపడానికి వుపయోగపడుతుంది) నిర్ణీతకాలంలో డబ్బుజరిపే లావాదేవీల సంఖ్యను డబ్బు ప్రసారవేగం అంటారు. డబ్బు ప్రసారవేగం పెరిగేకొద్దీ చలామణీకి అవసరమయ్యే డబ్బు పరిమాణం తగ్గుతుంటుంది. నిర్ణీతకాలంలో చలామణీ కావలసిన మొత్తం సరుకుల ధరలమొత్తాన్ని డబ్బు ప్రసారవేగంతో భాగిస్తే చలామణీలో వుండాల్సిన డబ్బు పరిమాణం వస్తుంది.

$$\text{చలామణీలో వుండాల్సిన డబ్బు} = \frac{\text{సరుకులన్నింటి మొత్తం ధర}}{\text{డబ్బు ప్రసారవేగం}}$$

ఉదాహరణకు ఒక ఏడాదికాలంలో చలామణి జరగాల్సివున్న సరుకుల మొత్తం ధర 10,000 కోట్ల రూపాయలు అనుకుందాం. డబ్బు ప్రసారవేగం ఏడాదికి 50 అనుకుందాం. అప్పుడు,

$$\text{చలామణీలో వుండాల్సిన డబ్బు} = \frac{\text{10,000కోట్లు}}{50} = \text{200 కోట్ల రూపాయలు.}$$

**విలువ - ధర :** విలువ, డబ్బురూపాన్ని సంతరించుకోవడంతో విలువలు ధరలుగా వ్యక్తమౌతాయి. నేడు మనం రోజూ సరుకుల మారకంలో (అమ్మడం, కొనడం చేసేటప్పుడు) చూస్తున్నది ధరలనే. ధర అంటే డబ్బు రూపంలో వ్యక్తమయ్యే విలువ అని గుర్తుంచుకోవాలి. విలువ, ధర అనే భావనలను కొంత జాగ్రత్తగా అర్థం చేసుకోవడం అవసరం.

విలువ అంటే సరుకు ఉత్పత్తి క్రమంలో వెచ్చించబడిన శ్రమకాలం. అంటే ఉత్పత్తిక్రమంలో సరుకుకు విలువ ఏర్పడుతుంది. ఉత్పత్తిక్రమం ముగిసాకనే అంటే విలువ ఏర్పడే క్రమం ముగిసిన తరువాతనే సరుకు మారకం క్రమంలోకి ప్రవేశిస్తుంది. అంటే సరుకు మార్కెట్లోకి రాకముందే దాని విలువ నిర్ణయమైపోయి వుంటుంది. విలువ నిర్ణయానికి మారకంతోగానీ, మార్కెట్లోని పరిస్థితులతోగానీ ఎలాంటి సంబంధమూ లేదు.





విలువకు కొలమానంగా పనిచేసే డబ్బు భావనారూపమైన డబ్బు(conceptual money). అంటే దీనర్థం, సరుకుల విలువను లెక్కగట్టడానికి డబ్బు వుపయోగించినప్పుడు మన చేతిలో నిజంగానే డబ్బు వుండనవసరం లేదు. ఉదాహరణకు, ఒక టేబుల్ విలువ పది రూపాయలు అయినట్లయితే,పది రూపాయలు ఆ టేబుల్‌పై వుంచనవసరం లేదు.

**ఒక బస్తా ధాన్యం = 1 గ్రాము బంగారం**

అని అంటున్నామంటే 1బస్తా ధాన్యం ఉత్పత్తి చేయడానికి సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలమూ, 1గ్రాము బంగారం తయారుచేయడానికి అవసరమయ్యే శ్రమకాలమూ సమానమని గుర్తుంచుకోవాలి.

**2. మారకపు సాధనం:** డబ్బు రెండవ విధి, మారకపు సాధనంగా వ్యవహరించడం. దీనినే సరుకుల చలామణీ సాధనంగా పనిచేయడమని అంటారు. సరుకుల చెలామణీ అంటే డబ్బు సహాయంతో జరిగే సరుకుల మారకం. డబ్బు రంగంలోనికి రాకముందు సరుకులను నేరుగా వస్తుమార్పిడి చేయడం జరిగేది. వస్తుమార్పిడిని సమీకరణం రూపంలో చెప్పాలంటే,

**సరుకు = సరుకు**

అని చెప్పవచ్చును. డబ్బు రంగప్రవేశం చేసిన తరువాత సరుకుల మారకమంతా డబ్బు రూపంలోనే జరిగింది. దీనిని సమీకరణం రూపంలో చెప్పాలంటే,

**సరుకు = డబ్బు = సరుకు**

అని చెప్పవచ్చును. సరుకుల చెలామణీ సాధనంగా డబ్బు నిర్వహించే యీ పాత్రే మారకపు సాధనంగా డబ్బు విధి.

నిజానికి విభిన్న పరిమాణాలు, బరువులు కలిగిన వెండి బంగారు ముక్కలే, తొలుత మారకపు సాధనంగా ఉపయోగించిన డబ్బు. తరువాత వాటి స్థానంలో నాణెములు వచ్చాయి. నాణెములు అంటే, ప్రభుత్వంచే నిర్దేశించబడినట్లుగా ఒకే విధమైన ఆకారము, స్వచ్ఛత, బరువులతో ముద్రించిన లోహపు ముక్కలు.

**3. నిలువకు సాధనం:** డబ్బు, మూడవ విధి, నిలువకు సాధనంగా (Means of Hoarding) పని చేయడం. సరుకుల మధ్య డబ్బు సంబంధం అభివృద్ధి చెందడంతో డబ్బు నానాటికీ సామాజిక సంపదకు సంకేతంగా మారింది. సహజ ఆర్థిక వ్యవస్థ ప్రబలమైన పాత్ర నిర్వహించిన కాలంలో ఆహారధాన్యాలు, బట్టలు, సిల్కు వస్తువుల రూపంలో సంపదను పోగుచేయడం జరిగేది. సరుకుల మధ్య డబ్బు సంబంధం అభివృద్ధి చెందిన తరువాత, ఏ వస్తువును కొనడానికైనా డబ్బుని ఉపయోగించడంతో డబ్బు (బంగారం, వెండి) నిల్వల రూపంలో సంపదను పోగుచేయడం పెరిగింది. తాత్కాలికంగా చెలామణీ నుంచి తప్పుకునే యీ డబ్బుని దాని యజమానులు నిల్వచేస్తారు. అదే నిల్వ డబ్బు. డబ్బు యిలా నిలువకు సాధనంగా తన విధిని

నిర్వర్తిస్తుంది.

**4. చెల్లింపుల సాధనం:** డబ్బు నాలుగవ విధి చెల్లింపుల సాధనంగా పనిచేయడం. సరుకుల ఉత్పత్తి, మారకం అభివృద్ధి చెందడంతో అరువు లావాదేవీలు వేగంగా అభివృద్ధి చెందాయి. ఒక అప్పును చెల్లించవలసి వచ్చినప్పుడు ఆ చెల్లింపును డబ్బు రూపంలో చేయవలసి వుంటుంది. కానీ, అప్పటికే సరుకుల మారకం పూర్తయిపోయి వుంటుంది. ఇక్కడ డబ్బు మారకపు సాధనంగా ఎంతమాత్రమూ పనిచేయదు. డబ్బు యిక్కడ చెల్లింపుల సాధనం (Means of Payments). చెల్లింపుల సాధనంగా డబ్బు కౌలు, వడ్డీ, పన్నుల చెల్లింపులకూ కూడా సాధనమైంది.

**5. ప్రపంచ డబ్బు:** డబ్బు ఐదవ విధి, ప్రపంచ డబ్బు (Universal Money) గా పనిచేయడం. సరుకుల మారకం జాతీయ రాజ్యాలను దాటి విస్తరించడంతో అంతర్జాతీయ వ్యాపారం అభివృద్ధి చెందింది. డబ్బుకి ఒక కొత్త విధి ఏర్పడింది. అది, ప్రపంచ వ్యాప్త డబ్బుగా పనిచేయడం. ప్రపంచ డబ్బుగా కేవలం బంగారం, వెండి మాత్రమే పనిచేయగలవు.

ప్రంచ మార్కెట్‌లో, బంగారం తొలుత అంతర్జాతీయ పద్దుల పరిష్కారానికి చెల్లింపుల సాధనంగా మాత్రమే పనిచేసింది. ఇదే ప్రపంచ డబ్బు ప్రధాన విధి. తరువాత, ప్రపంచ మార్కెట్‌లో వివిధ సరుకులను కొనడానికి చెల్లింపుల సాధనంగా కూడా అది వ్యవహరించింది. చివరగా సామాజిక సంపదకు చిహ్నంగా బంగారాన్ని ఒక దేశం నుండి మరొక దేశానికి తరలించడం జరిగింది. ఉదాహరణకు, యుద్ధ వ్యవహారాల చెల్లింపులు, పెట్టుబడి ఎగుమతి, యింకా యితరత్రా ఒక దేశం నుండి మరొక దేశానికి జరిగిన బంగారం, వెండి తరలింపులలో ప్రపంచ డబ్బు యీ విధిని నిర్వర్తించింది.

డబ్బు విధులైన, పైన చెప్పిన ఐదూ నిజానికి ఒకదానితో ఒకటి సంబంధం కలిగినవి. అవి డబ్బు స్వభావం యొక్క విభిన్న వ్యక్తీకరణలు. సరుకుల చెలామణీ అభివృద్ధి చెందే క్రమంలో విశ్వజనీన సరిసమాన వస్తువు ధరించిన విభిన్న పాత్రల వ్యక్తీకరణలివి.

డబ్బుకూడా ఒక సరుకేననీ, యితర సరుకుల నుండి విడివడి పోయి, యితర సరుకులన్నింటి విలువలనూ వ్యక్తంచేసే ఒకేఒక్క విశ్వజనీన సరిసమాన వస్తువనీ మనం చూసాం. బంగారం, వెండి వంటి లోహాలు డబ్బుగా స్థిరపడ్డాయని చెప్పుకున్నాం. నిర్దిష్ట లోహ ప్రమాణంగల నాణేలను జారీచేయడం కాలక్రమేణా అమలులోకి వచ్చింది. మారకం వృద్ధి చెందేకొద్దీ చిన్నచిన్న విలువలను కొలవడానికి రాగినాణేలు కూడా వచ్చాయి. వెండి, బంగారు, రాగి ఏ లోహనాణేలు అయినప్పటికీ అవి స్వయంగా విలువను కలిగివుంటాయని గుర్తుంచుకోవాలి. నాణెం తాను స్వయంగా ఎంత విలువను కలిగివుంటుందో అంతే విలువ కలిగిన సరుకును మారకం వేయగలుగుతుంది.

**ఉదాహరణకు, ఒక బంగారు రూపాయి = 10 బస్తాల ధాన్యం అంటే,**





ఒక బంగారు రూపాయి నాణెంలో వున్నలోహాన్ని ఉత్పత్తి చేయడానికి (సామాజికంగా) అవసరమైన శ్రమకాలం, 10 బస్తాల ధాన్యాన్ని ఉత్పత్తి చేయడానికి అవసరమైన శ్రమకాలం రెండూ సమానమని అర్థం. **విలువ డబ్బు రూపాన్ని సంతరించుకోవడం వలన విలువల సమానత్వం సూత్రం రద్దుకాలేదు. డబ్బు ప్రవేశించాక కూడా విలువల సమానత్వం ప్రాతిపదిక పైనే మారకం జరుగుతుంది.**

కాలక్రమేణా బంగారు, వెండి నాణేల స్థానంలోకి **కాగితం డబ్బు** కూడా ప్రవేశించింది. అయితే కాగితం డబ్బు నిజమైన డబ్బు కాదు. అంటే స్వయంగా విలువను కలిగిన డబ్బుకాదు. కాగితం డబ్బంటే నిజమైన డబ్బయిన బంగారు లేదా వెండి నాణేల స్థానంలో, వాటికి బదులుగా అవిచేసే పనిని చేయడానికి ప్రవేశించిన సంకేతాలు మాత్రమే. అందువలన కాగితం డబ్బు ఎప్పుడూ కూడా తాను ఏ బంగారు లేదా వెండి డబ్బుకు ప్రతినిధిగా లేక సంకేతంగా పనిచేస్తుందో ఆ అసలైన డబ్బు పరిమాణంలోనే వుండవలసి వుంటుంది. కాగితం డబ్బు బంగారానికి బదులుగా అది చేసే పనిని చేస్తుంది అంతే. అందువలన కాగితం డబ్బు ప్రవేశించిన తరువాత కూడా మారకం విలువల సమానత్వం ప్రాతిపదిక పైనే జరుగుతుంది.

**ఒక కాగితం రూపాయి = 10 బస్తాల ధాన్యం అంటే,**

ఒక బంగారు రూపాయి = ఒక కాగితం రూపాయి = 10బస్తాల ధాన్యం అని అర్థం. అంటే కాగితం డబ్బు ప్రవేశించిన తరువాత కూడా బంగారమే విలువలను వ్యక్తీకరించే సాధనమని గుర్తించాలి.

కాగితం డబ్బును ప్రవేశపెట్టినప్పుడు కరెన్సీనోట్లను ఎప్పుడు కావాలంటే అప్పుడు అవి ప్రాతినిధ్యం వహించే లోహంగా (బంగారం లేదా వెండి) మార్చుకునే అవకాశం వుండేది. ఈ హామీ కరెన్సీనోట్ల పైన ముద్రించబడి వుండేది. అందువల్లనే ప్రజలు విలువ లేని కాగితం డబ్బు వాడడానికి అంగీకరించారు. కానీ కాలక్రమేణా కాగితండబ్బుతో లావాదేవీలు అలవాటుగా మారిపోయిన తరువాత ఇక జనం అసలు డబ్బును (కాగితం డబ్బుయే బంగారు లేదా వెండి నాణేలకు ప్రాతినిధ్యం వహిస్తున్నదో దానిని) విస్మరించారు. కాగితం డబ్బుకే స్వయంగా విలువ వున్నట్లు భావించసాగారు.

పెట్టుబడిదారీ ప్రభుత్వాలు మొదటి ప్రపంచ యుద్ధకాలం నుండి స్వర్ణ ప్రమాణాన్ని (Gold Standard) రద్దుచేసాయి. అంటే కాగితండబ్బుకూ, అది ఏ బంగారుడబ్బుకు ప్రాతినిధ్యం వహిస్తున్నదో దానికీ మధ్య సంబంధం తెంచివేయబడింది. ఇక కాగితండబ్బుకు బదులుగా బంగారాన్ని యిస్తామన్న హామీ తొలగించబడింది. కాగితండబ్బును యిష్టానుసారం ముద్రించడం ప్రారంభించారు. సరుకుల చలామణీకి అవసరమయ్యేదానికన్నా ఎక్కువగా కాగితండబ్బును చలామణీలో పెడితే అన్ని సరుకుల ధరలు పెరుగుతాయి. సరుకులన్నింటి ధరలూ పెరిగిపోవడాన్ని ద్రవ్యోల్బణం అంటారు. పాలకవర్గ ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగానే కాగితండబ్బును ఎక్కువగా ప్రవేశపెట్టి ద్రవ్యోల్బణాన్ని పెంచి పోషిస్తున్నాయి. ఈ విషయాలను వివరంగా అర్థం చేసుకోవడానికి

మారుస్తుంది. విడివిడిగా వ్యక్తిగతంగా జరిగే ఉత్పత్తులన్నీ, శ్రమలన్నీ మొత్తం సామాజిక ఉత్పత్తిలోని, శ్రమలోని విడివిడి భాగాలేనన్న వాస్తవం మారకం క్రమంలో వెల్లడవుతుంది. అయితే ఉత్పత్తిదారులమధ్య వుండే సామాజిక సంబంధాలన్నీ సరుకులమధ్యవుండే సంబంధాల (మారకమయ్యే సరుకుల పరిమాణాత్మక నిష్పత్తుల) రూపంలోనే వ్యక్తమౌతాయి. అందువలన ఉత్పత్తిదారులు వాస్తవంగా తమ మధ్యవున్న సంబంధాలను సరుకుల మధ్య సంబంధాలుగా భ్రమిస్తారు. పైగా మారకం క్రమంలో ప్రవేశించాక సరుకులు యిక ఎంత మాత్రమూ ఉత్పత్తిదారుని చెప్పుచేతల్లో వుండవు. వాటి భవితవ్యాన్ని నిర్ణయించేది మార్కెట్లోని పరిస్థితులే. అంటే సరుకులు అమ్ముడు పోతాయా లేదా, అమ్ముడుపోతే ఎంతకు అమ్ముడుపోతాయి (విలువ ధరకన్నా ఎక్కువగా వుంటుందా, తక్కువగా వుంటుందా) ఈ విషయాలన్నీ మార్కెట్ పరిస్థితులనుబట్టి నిర్ణయమౌతాయి. సరుకుల భవితవ్యం అంటే సరుకుల ఉత్పత్తిదారుని భవితవ్యమనే అర్థం. అంటే, ఉత్పత్తిదారుడు స్వయంగా తన చేతులతో ఉత్పత్తిచేసిన సరుకులే ఉత్పత్తిదారుని భవితవ్యాన్ని శాసించేవిగా నిలుస్తాయి. మానవులు తామే స్వయంగా సృష్టించిన (కల్పించిన) దేవతలూ, దేవుళ్ళూ తమ భవితవ్యాన్ని శాసిస్తారని విశ్వసిస్తుంటారు. అలాగే ఉత్పత్తిదారులు తయారు చేసిన సరుకులు, వారి భవితవ్యాన్ని శాసించగలిగేవిగా నిలుస్తాయి. దీనినే మార్క్స్ **సరుకుల మాయాజాలం** లేదా **సరుకుల భూతశక్తి** (Fetishism of commodities) అన్నాడు. ఆయన సరుకుల మాయజాలాన్ని యిలా వివరించాడు. :

*"మార్మికత ఆవరించిన మత ప్రపంచంలో ......... మానవ మేధో వుత్పాదితాలు (దేవతలు, రాక్షసులు-అను.) స్వతంత్రమైన సజీవ వస్తువులు* ***(beings)****గా అగుపిస్తాయి. అవి ఒకదానితో ఒకటి సంబంధాలనేర్పరచుకోవడం మాత్రమే కాదు, మానవ జాతితో కూడా సంబంధాలను ఏర్పరచుకుంటాయి. మానవునిచేతులే సృష్టించిన సరుకుల ప్రపంచంలో కూడా అలాగే జరుగుతుంది. దీనినే నేను మాయాజాలం* ***(fetishism)*** *అని అంటాను. శ్రమ ఉత్పాదిత వస్తువులు సరుకులుగా ఉత్పత్తి చేయబడడంతోనే ఈ మాయాజాలం వాటిని ఆవరిస్తుంది. అందువలన, ఈ సరుకుల మాయాజాలం సరుకుల ఉత్పత్తినుండి విడదీయరానిది.*

*"సరుకుల ప్రపంచపు ఈ మాయాజాల స్వభావానికి జన్మస్థానం ...... సరుకులను ఉత్పత్తి చేసే శ్రమయొక్క ప్రత్యేక సామాజిక స్వభావంలోనే వుంది.*

*"ఒక సాధారణ నియమంగానే, ఒకరి నుండి మరొకరు స్వతంత్రంగా తమ పనిని సాగించే ప్రైవేట్ వ్యక్తుల లేదా వ్యక్తుల సమూహాల ఉత్పాదిత వస్తువులు కావడం వలన మాత్రమే, ప్రయోజనకరమైన వస్తువులు సరుకులుగా మారతాయి. ఈ ప్రైవేట్ వ్యక్తులందరి శ్రమ మొత్తమే సమాజపు మొత్తం శ్రమ అవుతుంది. అయితే ఈ ఉత్పత్తిదారులు ఒకరితో ఒకరు సంబంధంలోకి రారు కాబట్టి, ప్రతి ఉత్పత్తిదారుని శ్రమయొక్క ప్రత్యేకమైన సామాజిక స్వభావం మారకం అనే చర్యలో తప్ప వెల్లడికాదు. మరో విధంగా చెప్పాలంటే, మారకం అనే చర్య ఉత్పాదిత వస్తువుల మధ్య ప్రత్యక్షంగానూ,*





ఉత్పత్తిదారుడు తన సరుకు విలువను రాబట్టుకోవడం కోసం మారకం వేస్తాడు. అంటే విలువ యింత అని ముందే నిర్ణయమైపోయిన సరుకు మారకం క్రమంలోకి లేదా మార్కెట్లోకి ప్రవేశిస్తుంది. అయితే మార్కెట్లోని పరిస్థితులు అంటే సప్లయి, డిమాండు పరిస్థితులు యిక ఆ సరుకు భవితవ్యంపై ప్రభావం చూపుతాయి. అంటే ఆ సరుకు అమ్ముడుపోతుందా లేదా, అమ్ముడుపోతే ఎంతకు అమ్ముడుపోతుంది అనే విషయాలు యిక మార్కెట్లో నిర్ణయం కావలసిందే.

సప్లయి, డిమాండులు రెండూ సమానంగా వుంటే సరుకు మారకం వేయబడి, దాని పూర్తి విలువను ఉత్పత్తిదారుడు పొందగలుగుతాడు. అంటే ఆ పరిస్థితుల్లో ధర విలువకు సమానంగా వుంటుంది. ఒకవేళ మార్కెట్లో సప్లయి డిమాండు కన్నా ఎక్కువగా వుండినట్లయితే సరుకు ధర తగ్గుతుంది. అంటే సరుకు ధర విలువ కన్నా తగ్గుతుంది. ఫలితంగా సరుకు యజమాని దాని విలువను పూర్తిగా రాబట్టుకోలేడు. ఒకవేళ సప్లయి డిమాండుకన్నా తక్కువగా వుంటే ధర విలువ కన్నా పెరుగుతుంది. సరుకు యజమాని తన విలువ కన్నా ఎక్కువ మారకపు విలువను రాబట్టుకోగలుగుతాడు.

విలువలు ఉత్పత్తి క్రమంలో ఏర్పడతాయి, దీనిపైన మార్కెట్ పరిస్థితుల ప్రభావం వుండదు. ధరలు మారకం క్రమంలో ఏర్పడతాయి. ధరలు మార్కెట్ పరిస్థితుల ప్రభావానికి లోనవుతాయి. సప్లయి, డిమాండు పరిస్థితులలోని మార్పుల వలన ధర విలువ కన్నా తగ్గవచ్చు, పెరగవచ్చు లేదా విలువకు సమానంగా వుండవచ్చు. ఏదేమైనా ధర విలువ చుట్టూనే పరిభ్రమిస్తుంటుంది.

## *విలువ నియమం సరుకుల ఉత్పత్తిని నిర్దేశించే ఆర్థిక నియమం*

ఇంతవరకూ మనం సాధారణ సరుకుల ఉత్పత్తి పరిస్థితులలో విలువ సిద్ధాంతాన్ని అధ్యయనం చేసాం. విశ్లేషణ సులువుగా వుంటుందనే దృష్టితో మనం విలువ సిద్ధాంతాన్ని సాధారణ సరుకుల ఉత్పత్తి పరిస్థితులున్నాయని ఊహించి అధ్యయనం చేసాము. అయితే **విలువ నియమం సరుకుల ఉత్పత్తి, మారకాల యొక్క ఆర్థిక నియమం** అని గుర్తుంచుకోవాలి. సరుకుల ఉత్పత్తి ఎక్కడవున్నా విలువ నియమం ఆ ఉత్పత్తియొక్క చలన సూత్రంగానే వుంటుంది.

సరుకు విలువను నిర్ణయించేది సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలం అనీ, విలువల సమానత్వం ప్రాతిపదికపైనే సరుకుల మారకం జరుగుతుందనీ విలువ నియమం చెబుతుంది.

వ్యక్తిగత ఉత్పత్తిదారులు ఎవరికి వారే ఉత్పత్తి సాగించే పరిస్థితులలో మొత్తంగా సమాజంలో ఏ ఏ రంగాలలో ఎంత ఉత్పత్తి జరగాలి, ఏ ఏ రంగాలకు శ్రమ ఎంత కేటాయించబడాలి అనేదాన్ని నిర్ణయించేదీ, వివిధ రంగాలమధ్య సమతుల్యాన్ని సాధించేదీ విలువనియమమే. అయితే విలువ నియమం యీ పనిని పోటీ, అరాచక పరిస్థితులమధ్యేనుండే సాధిస్తుంది.

**ఉత్పత్తిదారుల మధ్య పోటీ, ఉత్పత్తిలోని అరాచకత్వం** అనేవి వ్యక్తిగత యాజమాన్యంలో జరిగే సరుకుల ఉత్పత్తిలో అనివార్యం. ఉత్పత్తిదారులు ఎవరికి వారు తమ సరుకునే ఎక్కువగా అమ్ముకోవాలనీ, ఎక్కువ లాభాలు సంపాదించాలనీ ఆశిస్తారు. అంటే సరుకుల ఉత్పత్తిదారుల మధ్య తీవ్రమైన పోటీ వుంటుంది. సరుకుల భవితవ్యమే సరుకుల ఉత్పత్తిదారుల భవితవ్యాన్ని నిర్ణయిస్తుందని చెప్పుకున్నాం. అందువలన ఈ పోటీ అనివార్యమైనదే కాదు, వస్తుగతమైనది కూడా.

వ్యక్తిగతంగా జరిగే ఉత్పత్తి కాబట్టి మొత్తంగా సమాజానికి ఏ ఏ సరుకులు ఎంతెంత మొత్తాల్లో కావాలి అనే అంచనాలు ఎవరికీ వుండవు. ఉత్పత్తిదారులు ఎవరికివారు తమ స్వంత లాభాలను దృష్టిలో వుంచుకునే ఉత్పత్తిని గుడ్డిగా సాగిస్తారు. ఫలితంగా ఉత్పత్తిలో క్రమబద్ధత లోపిస్తుంది. వివిధ రంగాలమధ్య సప్లయి, డిమాండుల మధ్య సంతులనం దెబ్బతింటుంది. అంటే ఉత్పత్తిలో అరాచకత్వం వుంటుంది.

సప్లయి, డిమాండుల ప్రభావం వలన ధర విలువకన్నా ఎక్కువ లేదా తక్కువగా వుండవచ్చని మనం యింతకుముందు చూసాం. ఉత్పత్తిదారులు ధర విలువకన్నా ఎక్కువగా వుండే సరుకులను ఉత్పత్తి చేయడం లాభదాయకమని భావించి ఆ సరుకులనే ఎక్కువగా ఉత్పత్తిచేస్తారు. ఫలితంగా ఆ సరుకులు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయి. డిమాండును మించిపోయి కూడా ఉత్పత్తయిపోతాయి. మరోవంక సప్లయి ఎక్కువగా వుండి ధరలు తక్కువగా వున్న వస్తువుల ఉత్పత్తిని తగ్గించేస్తారు. ఫలితంగా ఆ సరుకుల సప్లయి తగ్గిపోతుంది. పదేపదే యిలా అవసరమైన దానికన్నా ఎక్కువగా, తక్కువగా ఉత్పత్తి చేసే క్రమంలో యాదృచ్ఛికంగానే ఏ ఏ మొత్తాలలో ఏ ఏ సరుకులు కావాలో ఆవిధంగా ఉత్పత్తి జరగడం సాధ్యమౌతుంది. అంటే మొత్తం సమాజపు డిమాండు కనుగుణంగా సామాజిక ఉత్పత్తి సర్దుబాటవుతుంది. అరాచక ఉత్పత్తి పరిస్థితుల మధ్యనుండే కొంత క్రమబద్ధత ఏర్పడుతుంది. వివిధ రంగాల మధ్య సంతులనం ఏర్పడుతుంది. విలువ నియమం బలవంతంగా మారకంలో సమానత్వాన్ని సాధించే క్రమంలోనే ఉత్పత్తిలో క్రమబద్ధతను కూడా సాధిస్తుంది. ఏ ఏ రంగాలలో ఎంత ఉత్పత్తి జరగాలో, ఏ ఏ రంగాలకు ఎంత శ్రమ కేటాయించబడాలో అది నిర్ణయిస్తుంది. అంటే విలువనియమం పోటీ, అరాచక పరిస్థితుల మధ్యనుండే సరుకుల ఉత్పత్తిని నియంత్రిస్తుంటుంది, క్రమబద్ధం చేస్తుంటుంది. అయితే యిలా ఏర్పడే క్రమబద్ధత తాత్కాలికమైనది మాత్రమేననీ, అరాచకత్వమే సాధారణ పరిస్థితనీ గుర్తుంచుకోవాలి.

విలువల సమానత్వం అనేది మారకంలోని భౌతిక నియమమని పేర్కొంటూ మార్క్స్ విలువనియమం ఎలా బలవంతంగా మారకంలో సమానత్వాన్ని సాధిస్తుందో యిలా చెప్పాడు: ***"ఇంటి కప్పు మన నెత్తిన కూలనున్నప్పుడు, గురుత్వాకర్షణ నియమం ఏ విధంగా అయితే తన దారినది సుగమం చేసుకుంటుందో అలాగే, పూర్తి యాదృచ్ఛికమైనవిగా నిరంతర అస్థిరతలో నుండేటటువంటి ఉత్పాదిత వస్తువుల మారకపు సంబంధాల నడుమ నుండి సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలం తన***





*దారినది బలవంతంగా సుగమం చేసుకుంటుంది."*

*"వ్యక్తిగత పెట్టుబడిదారులు సరుకుల యజమానులుగానే ఒకరినొకరు కలుస్తారు. కాబట్టి, ప్రతి ఒక్కరూ తమ సరుకును సాధ్యమైనంత ఎక్కువ ప్రియంగానే అమ్మాలని కోరుకుంటారు. కాబట్టి (తమ ఉత్పత్తి నియంత్రణను నిర్దేశిస్తున్నది తమ స్వీయాభీష్టమే అన్నట్లుగా అగుపిస్తుండడం వలన) వివిధ ఎగుడు దిగుళ్ళను* ***(Deviations)*** *సమం* ***(Balance)*** *చేసేటటువంటి పోటీ అనే సాధనం ద్వారా మాత్రమే, వారు పరస్పరం ఒకరిపై ఒకరు నెరపే వత్తిడి ద్వారానే అంతరత నియమం (విలువ నియమం - అనువాదకుడు) తనంతట తానుగా అమల్లోకి వస్తుంది. ఒక అంతరత నియమంగా మాత్రమే, వ్యక్తిగత యజమానుల* ***(Individual Agents)*** *దృష్టి నుండి చూస్తే ఒక గుడ్డి నియమంగా మాత్రమే విలువ నియమం యొక్క డ తన ప్రభావాన్ని నెరపుతుంది. సామాజిక ఉత్పత్తి యొక్క యాదృచ్ఛికమైన ఎగుడుదిగుళ అలకల్లోలం నడుమనుండే విలువ నియమం సామాజికోత్పత్తిలో సమతౌల్యాన్ని సాధిస్తుంది."* (క్యాపిటల్ - II, పేజీ. 1026)

సరుకులను పరస్పరం మారకం వేసుకునే ఉత్పత్తిదారులు గల సమాజంలో సరుకుల ఉత్పత్తియొక్క విలువనిర్ణయ సూత్రం పోటీద్వారా అమలులోనికి వస్తుంది. తత్ఫలితంగా సామాజికోత్పత్తికి ఆ పరిస్థితులలో సాధ్యంగాగల ఒకే ఒక నిర్మాణాన్నీ, ఏర్పాటునూ కలిగిస్తుంది. సరుకుల యొక్క ధరలు వాటి విలువలకన్నా తగ్గిపోవడమో లేక హెచ్చడమో చూచినపుడు మాత్రమే సరుకుల ఉత్పత్తిదారులు సమాజానికి ఏ సరుకులవసరమో, ఎంత మొత్తాలవసరమో, ఏ సరుకులవసరం లేదో తెలుసుకోవలసిన ఆగత్యం ఏర్పడుతుంది.

## సరుకుల మాయాజాలం

విలువ సరుకుల మధ్య పరిమాణాత్మక సంబంధంగా కనబడుతుందిగానీ నిజానికి విలువ అంతస్సారం ఉత్పత్తిదారుల మధ్యవుండే సామాజిక సంబంధాలేనని మనం యింతకు ముందు తెలుసుకున్నాం. శ్రమ విభజన వృద్ధిచెంది, ఉత్పత్తి వ్యక్తిగతంగా సాగే సామాజిక వ్యవస్థలో ఉత్పత్తిదారుల మధ్యవుండే సామాజిక సంబంధాలు మారకం క్రమంలో వెల్లడవుతాయి. వ్యక్తిగత ఉత్పత్తిదారులంతా పరస్పరం ఒకరితో ఒకరు సంబంధం కలిగి వున్నారని, పరస్పరం ఆధారపడి వున్నారని మారకం వెల్లడిచేస్తుంది. కానీ, ఉత్పత్తిదారుల మధ్య సామాజిక సంబంధాలు సరుకులమధ్య సంబంధాల రూపంలోనే వ్యక్తమౌతాయి. ఈ సరుకుల మధ్య సంబంధాల రూపం మాటున అసలైన సామాజిక ఉత్పత్తి సంబంధాలు కప్పబడిపోతాయి.

ఉత్పత్తి, శ్రమ ఎప్పుడూ సామాజిక స్వభావం కలిగినవే. అయితే ఉత్పత్తిసాధనాల వ్యక్తిగత యాజమాన్యం క్రింద ఉత్పత్తి వ్యక్తిగతంగా జరుగుతుంది. కానీ వ్యక్తిగతంగా జరిగే విడివిడి ఉత్పత్తులన్నీ మారకం క్రమంలో మొత్తం సామాజిక ఉత్పత్తిగా మారుతాయి. విలువ, వ్యక్తిగత శ్రమను మొత్తం సామాజిక శ్రమలో ఒక చిన్నభాగంగా

*ఏకైక లక్ష్యంగా వుండేంత వరకూ మాత్రమే అతడు పెట్టుబడిదారునిగా పనిచేస్తాడు. అంటే, చైతన్యమూ, సంకల్పమూ కలిగిన వ్యక్తిగా మూర్తీభవించిన పెట్టుబడిగా అతడు పనిచేస్తాడు. అందువలన, ఉపయోగపు విలువలను పెట్టుబడిదారుని నిజమైన లక్ష్యంగా ఎంతమాత్రమూ పరిగణించరాదు. అలాగే ఏ ఒక్క లావాదేవీ నుండో వచ్చే లాభాన్ని కూడా అతడి నిజమైన లక్ష్యంగా ఎంత మాత్రమూ పరిగణించరాదు. అతడు లక్ష్యంగా పెట్టుకునేది, అవిశ్రాంతంగానూ అంతులేకుండానూ సాగే లాభార్జనా క్రమాన్ని మాత్రమే."* (అదే పుస్తకం, పేజీ. 169-170)

అయితే, యింతకూ పెట్టుబడిదారుడు మొదట పెట్టిన డబ్బుకన్నా ఎక్కువడబ్బు అతడికెలా వస్తున్నది? అంటే లాభానికి మూలం ఏమిటి? విలువ సృష్టించబడేది ఉత్పత్తి క్రమంలోనేనని మనకు తెలుసు. కావున లాభానికి లేదా ఉత్పత్తిక్రమంలో విస్తరించిన విలువకు మూలాన్ని ఉత్పత్తిక్రమంలోనే అన్వేషించాలి. ఉత్పత్తి క్రమం అంటే ఉత్పత్తి సాధనాల సహాయంతో శ్రమచేసి విలువను సృష్టించే క్రమమేనని మనకు తెలుసును. ఉత్పత్తి క్రమంలో ఉత్పత్తి సాధనాలు విలువను పెంచుతాయనీ, తన లాభానికి మూలం తన ఉత్పత్తి సాధనాలేనని పెట్టుబడిదారుడు చెబుతుంటాడు. ఇది నిజమేనా? పెట్టుబడిదారుడు ఉత్పత్తి సాధనాలను (ముడిపదార్థాలు, యంత్రాలు వగైరా) వాటి విలువను చెల్లించి కొంటాడు. అందువలన ఉత్పత్తి సాధనాలు అంటే ఉత్పత్తి క్రమం పూర్తయి మారకం క్రమంలో ప్రవేశించిన సరుకులు. వాటికి విలువ ఏర్పడే క్రమం ముగిసిపోయిన తరువాతే అవి మార్కెట్లోకి ప్రవేశించాయి. ఉత్పత్తిసాధనాలు ఉత్పత్తికి అవసరమనడం నిస్సందేహం. కానీ ఉత్పత్తిసాధనాలు తమ విలువకు సమానమైన విలువను మాత్రమే సరుకుకు బదలాయిస్తాయి. ఎందువల్లనంటే సజీవంగా అప్పుడు ఉత్పత్తి క్రమంలో పనిచేస్తుండే శ్రమ మాత్రమే కొత్తగా విలువను సృష్టించ గలుగుతుంది. ఉత్పత్తి సాధనాలలో కూడా మానవ శ్రమ వుంది కదా, అది విలువను సృష్టించదా? ఉత్పత్తిసాధనాలలో శ్రమవున్నది అని అంటున్నామంటే, వాటి ఉత్పత్తికోసం కొంతమొత్తంలో శ్రమ ఖర్చుపెట్టబడింది అనే అర్థంలోనే. ఉత్పత్తి సాధనాలలో గానీ లేదా మరేయితర సరుకులోనైనా గానీ వున్న విలువ అంటే వెచ్చించబడిన శ్రమ అనీ లేదా నిర్జీవమైన శ్రమ అనీ అర్థం. అందువలన ఉత్పత్తి క్రమంలో విలువను విస్తరింపజేసేది శ్రమశక్తేనని అర్థమౌతుంది.

అయితే పెట్టుబడిదారుడు అన్నిసరుకుల వలెనే శ్రమ శక్తిని కూడా విలువను చెల్లించి కొంటున్నాడు కదా! మరి శ్రమ శక్తికి దాని విలువ పూర్తిగా చెల్లించి వేయబడినాక కూడా పెట్టుబడిదారుని చేతిలో కొంత అదనపు విలువ ఎలా మిగులుతున్నది? శ్రమ శక్తి అనే సరుకు యొక్క ప్రత్యేక స్వభావాన్ని అర్థం చేసుకుంటేనే గానీ ఈ ప్రశ్నకు సమాధానం దొరకదు. అందువలన సరుకుగా శ్రమ శక్తిని అధ్యయనం చేద్దాం.

## *సరుకుగా శ్రమశక్తి*





*వాటిద్వారా ఉత్పత్తిదారుల మధ్య పరోక్షంగానూ ఏర్పరచే సంబంధాల ద్వారా మాత్రమే ఒక వ్యక్తిగత శ్రమ సమాజపు శ్రమలో ఒక భాగం అవుతుంది. అందువలన, ప్రైవేట్ వ్యక్తుల మధ్య వుండే సామాజిక సంబంధాలు నిజానికి పనిచేసేటటువంటి వ్యక్తుల మధ్య వుండే సామాజిక సంబంధాలు నిజానికి పనిచేసేటటువంటి వ్యక్తుల మధ్య వుండే ప్రత్యక్ష సామాజిక సంబంధాలే అయినప్పటికీ, ఉత్పత్తిదారులకు అవి అలాకాక, వ్యక్తుల మధ్య వుండే పాదార్థిక సంబంధాలుగానూ, వస్తువుల మధ్య వుండే సామాజిక సంబంధాలుగానూ అగుపిస్తాయి."* (క్యాపిటల్ - I, పేజీ. 83-84)

విశ్వజనీన సరిసమాన వస్తువుగా ఏ సరుకుతోనైనా స్వేచ్ఛగా మారకం జరపగలిగిన డబ్బు ప్రవేశించిన తరువాత, డబ్బుకు దానంతట దానికే ప్రజల భవితవ్యాన్ని ప్రభావితం చేయగల అద్భుతశక్తి వున్నదనే భ్రమ ఏర్పడింది. అంటే, సరుకుల మాయాజాలం డబ్బు మాయాజాలంగా అనివార్యంగానే అభివృద్ధి చెందింది.

## మూడవ అధ్యాయం

# పెట్టుబడి - అదనపువిలువ - వేతనాలు

పెట్టుబడిదారీ ఉత్పత్తివిధానం కూడా వర్గసంబంధాల పునాది పైన నిలిచిన ఉత్పత్తి విధానమే. పెట్టుబడిదారీ సమాజం కూడా ఒక మనిషిని మరోమనిషి దోచుకునే దోపిడీ సమాజమే. అయితే పెట్టుబడిదారీ విధానంలో జరిగే శ్రమ దోపిడీ ధరించే రూపం విలక్షణమైనది; పెట్టుబడిదారీ విధానంలో శ్రమ దోపిడీ అదనపు విలువ దోపిడీ రూపంలో జరుగుతుంది. మార్క్స్ **అదనపు విలువ సిద్ధాంతం** పెట్టుబడిదారీ దోపిడీని నగ్నంగా బయటపెట్టింది. మార్క్స్, తన శ్రమజన్య విలువ సిద్ధాంతం పునాదిపైన అదనపు విలువ సిద్ధాంతాన్ని రూపొందించాడు.

పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం ఆవిర్భావానికి, 1) డబ్బు, ఉత్పత్తి సాధనాలు పెద్దెత్తున కొద్దిమంది చేతుల్లో పోగుబడి వుండడమూ 2) ఎలాంటి ఉత్పత్తి సాధనాలూ లేని, బతకడానికి శ్రమశక్తిని అమ్ముకోవడం తప్ప గత్యంతరంలేని, స్వేచ్ఛగలిగిన కార్మికవర్గం పెద్దసంఖ్యలో వుండడమూ అవసరం. ఈ రెండూ భౌతిక పరిస్థితులూ భూస్వామ్య సమాజంలోనే ఎలా పరిపక్వమయ్యాయో మనం మొదటి అధ్యాయంలో చెప్పుకున్నాం.

### *పెట్టుబడిగా డబ్బు*

పెట్టుబడిదారుని చేతుల్లో పోగుబడిన డబ్బు నిర్వహించే పాత్ర, సాధారణ సరుకుల ఉత్పత్తిలో డబ్బు నిర్వహించే పాత్రకన్నా చాలా భిన్నమైనది. సాధారణ సరుకుల ఉత్పత్తిలో ఉత్పత్తిదారుడు తనకవసరమైన యితర సరుకులను కొనుక్కోవడం కోసం తన సరుకును డబ్బుగా మారుస్తాడు. చిన్నరైతు తనకవసరమైన బట్టవంటి యితర సరుకులను సంపాదించుకోవడం (కొనుక్కోవడం) కోసం తన ధాన్యాన్ని అమ్ముతాడు. సాధారణ సరుకుల ఉత్పత్తిలో డబ్బు కేవలం మారకపు సాధనంగా మధ్యవర్తిపాత్ర నిర్వహిస్తుంది. సాధారణ సరుకుల చలామణీని యిలా చూపవచ్చు :

**సరుకు - డబ్బు - సరుకు**

అంటే సరుకును అమ్మగావచ్చిన డబ్బుతో మరోసరుకును కొనుక్కోవడం. ఈ లావాదేవీ మొదలయ్యేదీ ముగిసేదీ కూడా సరుకుతోనే.

పెట్టుబడిదారీ ఉత్పత్తిలో పెట్టుబడిదారుడు తనవద్ద పోగుబడివున్న డబ్బుతో ఉత్పత్తిసాధనాలు, శ్రమశక్తి అనే సరుకులను కొని ఉత్పత్తికి వినియోగిస్తాడు. ఫలితంగా కొన్ని సరుకులు ఉత్పత్తవుతాయి. ఈ సరుకులేవీ అతడి స్వంత వినియోగంకోసం కాదు. ఈ సరుకులన్నింటిని తిరిగి అతడు డబ్బుగా మారుస్తాడు (అమ్ముతాడు). ఈ లావాదేవీ యిలా వుంటుంది:



**డబ్బు - సరుకు - డబ్బు**

అంటే, పెట్టుబడిదారుడు డబ్బుతో మొదలు పెడతాడు. డబ్బును సరుకులుగా మారుస్తాడు. ఆ సరుకులను తిరిగి డబ్బుగా మారుస్తాడు. ఈ మొత్తం లావాదేవీ డబ్బుతో మొదలై డబ్బుతో అంతమవుతుంది. సాధారణ సరుకుల ఉత్పత్తిదారుడు డబ్బునుపయోగించి తనకవసరమైన సరుకును పొందుతాడు. సాధారణసరుకుల చలామణీలో ఉత్పత్తిదారుడి దగ్గర మొదలువుండే సరుకూ(ధాన్యం), చివరవుండే సరుకు (బట్ట) గుణాత్మకంగా భిన్నమైనవి. కాగా పెట్టుబడిదారీ సరుకుల చలామణీలో పెట్టుబడిదారుని చేతిలో ముందువుండేదీ, చివరవుండేదీ గుణాత్మకంగా ఒకేవిధమైన డబ్బు. మరి అలాంటప్పుడు అసలు పెట్టుబడిదారుడు ఈ వ్యవహారమంతా (సరుకులను కొని సరుకులను ఉత్పత్తి చేయడం) ఎందుకు నడుపుతున్నట్లు?

పెట్టుబడిదారుడు సరుకుల ఉత్పత్తికోసం మొదలుపెట్టిన డబ్బూ, ఉత్పత్తి క్రమంలో శ్రమద్వారా తయారైన సరుకులను అమ్మగా వచ్చిన డబ్బూ గుణాత్మకంగా ఒకే విధమైనవి. కానీ, పరిమాణాత్మకంగా అవి భిన్నమైనవి. అంటే పెట్టుబడిదారుడు మొదట పెట్టిన డబ్బు కన్నా, ఉత్పత్తి అయిన సరుకులను అమ్మగా చివర్లో వచ్చే డబ్బు పరిమాణం ఎక్కువగా వుంటుంది. అంటే పెట్టుబడిదారుడు ఉత్పత్తి క్రమంలో పెట్టే డబ్బు తిరిగి అతని చేతికి వచ్చేసరికి పెరుగుతుంది. అలా పెరుగుతుంది కాబట్టే పెట్టుబడిదారుడు తనడబ్బును వెచ్చించి సరుకులను ఉత్పత్తిచేస్తాడు. లేకుంటే అతడు చేసే పని అర్ధరహితమైనదౌతుంది. పెట్టుబడిదారీ ఉత్పత్తిలో డబ్బు సాధారణ సరుకుల ఉత్పత్తిలోవలే కేవలం మధ్యవర్తిగా మాత్రమే వ్యవహరించడంలేదు; డబ్బు పెట్టుబడిదారునికి లాభాన్ని సంపాదించిపెట్టే సాధనంగా వుంటుంది. (పెట్టుబడిదారుడు సరుకు ఉత్పత్తికోసం మొదటపెట్టిన డబ్బుకన్నా, సరుకును అమ్మగా ఎక్కువగా తిరిగివచ్చిన డబ్బునే లాభం అంటారు). అంటే పెట్టుబడిదారుని చేతిలో డబ్బు పెట్టుబడిగా మారుతుంది.

*"కొనడం కోసం అమ్మడం అనే సాధారణ సరుకుల చలామణి, చలామణితో సంబంధంలేని ఉపయోగపు విలువలను సంపాదించుకోవడం అనే లక్ష్యాన్ని నెరవేర్చే సాధనంగా వుంటుంది. తద్విరుద్ధంగా, పెట్టుబడిగా డబ్బు చలామణి దానికదే లక్ష్యంగా వుంటుంది. ఎందువల్లనంటే పునరావృతమయ్యే ఈ చలనంలో మాత్రమే విలువ విస్తరణ జరుగుతుంది. అందువలన పెట్టుబడి చలామణి (లేదా పెట్టుబడి చక్రీయ చలనానికి -అను) అవధులంటూ వుండవు. ఈ చలనం యొక్క చైతన్యయుత ప్రతినిధి అయిన డబ్బు యజమాని పెట్టుబడిదారుడవుతాడు. ఆ వ్యక్తే లేదా అతడి జేబే డబ్బుకు (పెట్టుబడిగా చలామణి అయ్యే డబ్బుకు-అను) ప్రారంభస్థానం, గమ్యస్థానం కూడా. డ - స - డ (**M - C - M**) అనే చక్రీయ చలనానికి (చలామణికి) వస్తుగతమైన ప్రాతిపదికగా లేదా ప్రధాన కారణంగా వుండే విలువ విస్తరణే అతడి స్వీయాత్మక లక్ష్యం అవుతుంది. అనిర్దిష్ట రూపంలోని సంపద (డబ్బు-అను)ను నానాటికి యింకా యింకా ఎక్కువగా స్వంతం చేసుకోవడమనేది అతడి కార్యకలాపాలకు*

మొత్తం సరుకు విలువలోని ఉత్పత్తి సాధనాల వాటాను తీసివేసి చూడాలి.

సరుకు విలువలోని

ఉత్పత్తి సాధనాల వాటా = ముడిపదార్థాల విలువ + అరుగుదల

= **70,000** + **10,000** = **80,000**రూ.లు.

శ్రమశక్తి సృష్టించిన విలువ = **1,00,000** – **80,000** = **20,000**రూ.లు.

ఈ ఇరవై వేల రూపాయల విలువను సృష్టించినది 1000 మంది కార్మికుల శ్రమశక్తే. ఇప్పుడిక శ్రమశక్తి విలువనూ, శ్రమశక్తి సృష్టించిన విలువనూ పోల్చిచూస్తే అదనపు విలువ వెల్లడవుతుంది.

**1000** మంది కార్మికుల

శ్రమశక్తి సృష్టించిన విలువ = **20,000** రూపాయలు.

రోజుకు ఒక కార్మికుని శ్రమశక్తి సృష్టించే విలువ = $\frac{20{,}000}{1000}$ = **20** రూ.లు.

గంటకు కార్మికుని శ్రమశక్తి సృష్టించే విలువ = రోజుకు శ్రమశక్తి సృష్టించే విలువ / పనిదినం

= $\frac{20}{10}$ = **2** రూపాయలు.

కార్మికుని శ్రమ శక్తి విలువ = **10** రూపాయలు

అదనపు విలువ = శ్రమ శక్తి సృష్టించిన విలువ – శ్రమ శక్తి విలువ

మొత్తం అదనపు విలువ = **20,000** – **10,000** = **10,000**రూ.లు

ఒక్కొక్క కార్మికుని నుండి
రాబట్టే అదనపు విలువ = **20** – **10** = **10** రూ.లు

శ్రమశక్తి విలువకు సమానమైన
విలువను సృష్టించడానికి పట్టే శ్రమకాలం = **5** గంటల శ్రమ

## *అవసర శ్రమకాలం - అదనపు శ్రమకాలం*

కార్మికుడు ప్రతి గంటకూ రెండు రూపాయల విలువను సృష్టించగలడు కాబట్టి కేవలం 5 గంటల పాటు పనిచేస్తేనే అతడు తన శ్రమ శక్తి విలువకు సమానమైన





పెట్టుబడిదారీ ఉత్పత్తివిధానం మొత్తంగా సమాజంలోని అన్ని వస్తువులనూ సరుకులుగా మార్చేసే ధోరణిని కలిగివుంటుంది అని చెప్పుకున్నాం. అన్నిటికీ మించి పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంలో శ్రమ శక్తే సరుకుగా మారిపోతుంది. పెట్టుబడిదారులు ముడిపదార్థాలు తదితర సరుకులను కొన్నట్లే ప్రతిరోజూ కార్మికుల శ్రమ శక్తిని కూడా కొంటారు. పెట్టుబడిదారీ ఉత్పత్తి అంటే, ఉత్పత్తి సాధనాల యజమాని అయిన పెట్టుబడిదారుడు, బతకడానికి రెక్కలకష్టాన్ని (శ్రమశక్తిని) అమ్ముకోవడం తప్ప గత్యంతరంలేని (ఎలాంటి ఉత్పత్తి సాధనాలూ లేని) కార్మికుల శ్రమ శక్తిని కొనిచేసే ఉత్పత్తి. పెట్టుబడిదారీ ఉత్పత్తి ఎప్పుడు ఎక్కడ వున్నా అక్కడ శ్రమ శక్తి సరుకుగానే వుంటుంది.

శ్రమ శక్తి అంటే శ్రామికుని యొక్క శ్రమ చేయగల సామర్థ్యం. ఏ సమాజంలోనైనా ఉత్పత్తికి శ్రమ శక్తి అత్యంతావశ్యకమైనదని మనకు తెలుసును. అయితే, ఒక్క పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంలోనే శ్రమ శక్తి సరుకుగా మారుతుంది. బానిస సమాజంలో శ్రమశక్తి కాదు శ్రామికులు (బానిసలు) సరుకులుగా వుండేవారు. పెట్టుబడిదారీ ఉత్పత్తి పరిస్థితులలో కార్మికుడు తన శ్రమ శక్తిని రోజూ ఒక సరుకుగా అమ్ముకుంటాడు. ఎందువల్లనంటే, అతడికి అంతకుమించి వేరే జీవనాధారం లేదు. కార్మికుడు శ్రమ శక్తి తప్ప మరేదీలేని స్వేచ్ఛాజీవి.

**శ్రమశక్తి విలువ:** అన్ని సరుకుల విలువలనూ నిర్ణయించేది ఆ సరుకుల ఉత్పత్తికి సామాజికంగా అవసరమైన శ్రమకాలమేనని మనం తెలుసుసుకున్నాం. శ్రమ శక్తి విలువను కూడా దాని ఉత్పత్తికీ పునరుత్పత్తికీ సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలమే నిర్ణయిస్తుంది. కార్మికుడు శ్రమ చేయగల స్థితిలో వుండాలంటే, అతడు తిండి, బట్ట, తలదాచుకునేందుకింత నీడ వంటి కనీస జీవనాధార వస్తువులను (means of subsistence) ఉపయోగించడం అవసరం. అందువలన, శ్రమశక్తి విలువలో యీ మూడు అంశాలుంటాయి: 1) కార్మికుడు బతకడానికి అవసరమయ్యే కనీస జీవనాధార వస్తువుల విలువ, 2) కార్మికులు ముసలివారై పోతారు, చనిపోతారు. కాబట్టి పెట్టుబడిదారీ ఉత్పత్తి నిరాటంకంగా కొనసాగాలంటే అరిగిపోయిన యంత్రాలస్థానే కొత్తయంత్రాలు వచ్చినట్లే, పాతకార్మికుల స్థానంలో కొత్తకార్మికులు రావాలి. కార్మికుడికి కుటుంబమూ, పిల్లలూ వుండడం పెట్టుబడిదారీ ఉత్పత్తికి అవసరం. అందువలన కార్మికుడు తనను తాను పోషించుకోవడం మాత్రమే సరిపోదు, తన కుటుంబాన్ని కూడా పోషించాల్సి వుంటుంది. కార్మికుడిపై ఆధారపడివున్న అతడి కుటుంబసభ్యుల పోషణకు అవసరమయ్యే కనీస జీవనాధార వస్తువుల విలువకూడా శ్రమ శక్తి విలువలో తప్పక చేరివుంటుంది. 3) కార్మికుడు విద్య, శిక్షణల ద్వారా లభించే నైపుణ్యాన్ని కలిగి వుండడం పెట్టుబడిదారీ ఉత్పత్తికి చాలా అవసరం. అందువలన విద్య, శిక్షణలపై కార్మికుడు చేసిన వ్యయంకూడా శ్రమ శక్తి విలువలో భాగంగా వుంటుంది. ఈ మూడురకాల జీవనాధార వస్తువులనూ ఉత్పత్తి చేయడానికి సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలమే, శ్రమ శక్తి ఉత్పత్తికి సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలం అవుతుంది. సంక్షిప్తంగా చెప్పాలంటే, కార్మికునికీ,

కార్మికుని కుటుంబానికీ అవసరమయ్యే జీవనాధార వస్తువుల విలువే శ్రమశక్తి విలువ. ఈ అంశాన్ని మార్క్స్ యిలా వివరించాడు:

*"శ్రమ శక్తి విలువ అనేది, అన్ని యితర సరుకుల విషయంలో వలెనే, ప్రత్యేకమైన ఈ వస్తువు ఉత్పత్తికీ, తత్పర్యవసానంగా, దాని పునరుత్పత్తికీ అవసరమయ్యే శ్రమ కాలాన్నిబట్టి నిర్ణయమవుతుంది. ......... నిర్దిష్టమైన ఒక వ్యక్తి యొక్క శ్రమ శక్తి ఉత్పత్తి అనేది అతడు తనను తాను పునరుత్పత్తి గావించు కోవడంగా లేక అతడు తనను తాను పోషించుకోవడంగా వుంటుంది. అందువలన శ్రమ శక్తి ఉత్పత్తికి అవసరమయ్యే శ్రమకాలం అనేది ఆ జీవనాధార సాధనాల ఉత్పత్తికి అవసరమయ్యే శ్రమకాలం అవుతుంది; మరో విధంగా చెప్పాలంటే, శ్రామికుని పోషణకు అవసరమయ్యే జీవనాధార సాధనాల విలువే శ్రమ శక్తి విలువ ....... ఆ జీవనాధార సాధనాలు ....... శ్రమచేసే వ్యక్తిగా అతడు తన సాధారణ స్థితిని కాపాడుకోవడానికి సరిపోయేవిగా వుండాలి. తిండి, బట్ట, ఇంధనం, గృహవసతి వంటి అతడి సహజ వాంఛలు అతడి దేశపు వాతావరణం తదితర భౌతిక పరిస్థితులను బట్టి మారుతుంటాయి. మరోవంక, ఆ అవసర వాంఛలు అనబడే వాటి సంఖ్య, విస్తృతి ...... స్వయంగా చారిత్రకాభివృద్ధి ఫలితాలు. అందువలన, అవి చాలా వరకూ ఒక దేశం యొక్క నాగరిక స్థాయిపై ఆధారపడివుంటాయి."* (అదే పుస్తకం, పేజీ. 189-90)

**శ్రమ శక్తి ధర:** ధర అంటే డబ్బురూపంలోని విలువ అని మనకు తెలుసును. శ్రమ శక్తి ధర అంటే డబ్బురూపంలోని శ్రమ శక్తి విలువ. శ్రమ శక్తి ధరనే, వేతనం లేదా కూలి లేదా జీతం అని అంటాం.

**శ్రమ శక్తి ప్రత్యేక స్వభావం:** శ్రమశక్తి యితర సరుకులన్నింటికన్నా విలక్షణమైనది. శ్రమశక్తిని శ్రమ శక్తి యజమాని అయిన శ్రామికుని నుండి వేరుచేయలేం. **పెట్టుబడిదారుడు సరుకుగా శ్రమ శక్తిని కొనుక్కోవడమంటే, నిర్ణీత కాలంపాటు శ్రమ శక్తి ఉపయోగాన్ని కొనుక్కోవడమని అర్థం.** అంటే శ్రమశక్తి యజమాని అయిన శ్రామికుడే స్వయంగా పెట్టుబడిదారుని ఉత్పత్తి సాధనాల పైన నిర్ణీత కాలంపాటు తన శ్రమ శక్తిని ఉపయోగించి శ్రమ చేయాల్సి వుంటుంది.

ఉత్పత్తి క్రమంలో శ్రమ శక్తి సృష్టించే విలువ స్వయంగా శ్రమ శక్తి విలువ కన్నా ఎక్కువగా వుంటుంది. అంటే కార్మికుడు తన శ్రమశక్తిని ఉత్పత్తి, పునరుత్పత్తి చేయడానికి అవసరమయ్యే జీవితావసర వస్తువుల విలువ కన్నా, అతడి శ్రమ శక్తి సృష్టించే విలువ ఎక్కువగా వుంటుంది. అందువల్లనే ఉత్పత్తి క్రమంలో విలువ విస్తరిస్తుంది.

*"మన ఈనాటి పెట్టుబడిదారీ సమాజంలో శ్రమశక్తి అనేది ఒక సరుకు, ప్రతి యితర సరుకు లాగే ఒక సరుకు, కానీ విశిష్టమైన సరుకు. దాని విశిష్ట గుణం యేమిటంటే, అది విలువను సృష్టించే శక్తి, విలువకు ఒక జన్మస్థానం, అవును, తగిన విధంగా వాడుకుంటే, దానికి స్వయంగా వున్న విలువకంటే ఎక్కువ విలువకు అది*





*జన్మస్థానం. ప్రస్తుత ఉత్పత్తి స్థితిలో, మానవ శ్రమ శక్తి స్వయంగా తనకున్న విలువ కంటె, తాను ఖరీదు చేసే విలువకంటె ఎక్కువ విలువను ఒక్క రోజులో సృష్టించడమే కాదు; ప్రతి కొత్త శాస్త్రీయ ఆవిష్కరణతోనూ, ప్రతి కొత్త సాంకేతిక సృజనతోనూ, దాని దినసరి ఉత్పాదితంలో దాని దినసరి ఖరీదును మించివున్న ఈ అదనపు విలువ పెరుగుతుంది, కనుక కార్మికుడు తన దినసరి వేతనాన్ని భర్తీచేయడానికి పని దినంలో ఎంత భాగం పనిచేస్తాడో ఆ భాగం తగ్గుతుంది; తత్ఫలితంగా, మరొకవైపున, వేతనం పొందకుండా కార్మికుడు పనిదినంలో ఎంత భాగంలో తన శ్రమను పెట్టుబడిదారునికి ఉచితంగా యివ్వవలసి వుందో ఆ భాగం పెరుగుతుంది."*

## అదనపు విలువ

ఒక బట్టల మిల్లును ఉదాహరణగా తీసుకుని అదనపు విలువను విశ్లేషిద్దాం. పెట్టుబడిదారుడు శ్రమశక్తితో సహా అన్ని సరుకులనూ విలువకు సమానమైన ధరలను చెల్లించి కొంటాడనుకుందాం. అలాగే అతడు తన సరుకును కూడా విలువకే అమ్ముతాడనుకుందాం.

ఆ మిల్లులో

| | | |
|---|---|---|
| ఒక రోజులో తయారయ్యే బట్ట విలువ | = | **1,00,000** రూపాయలనీ, |
| ఆ బట్ట తయారీకి అవసరమయ్యే ముడి పదార్థాల విలువ (దారం, విద్యుచ్ఛక్తి, రంగులు, రసాయనాలు వగైరా) | = | **70,000** రూపాయలనీ, |
| బట్ట తయారయ్యే క్రమంలో రోజుకి అరుగుదల (యంత్రాలు, యంత్ర పరికరాలు, ఫ్యాక్టరి బిల్డింగ్ వగైరాల అరుగుదల) | = | **10,000** రూపాయలనీ, |
| కార్మికుల సంఖ్య | = | **1,000** అనీ |
| రోజుకి కార్మికుని శ్రమశక్తి విలువ | = | **10** రూ.లనీ |
| కార్మికుని పనిదినం | = | **10** గంటలనీ అనుకుందాం. |

ఈ పరిస్థితులలో, ఉత్పత్తయ్యే లక్ష రూపాయల విలువ ఆ మిల్లులో పనిచేసే కార్మికుల శ్రమశక్తి, సృష్టించినదే కాదు. ఉత్పత్తి సాధనాల నుండి వచ్చి చేరిన విలువ కూడా అందులో వుంది. ముడి పదార్థాలు ఉత్పత్తి క్రమంలో వాటి విలువను పూర్తిగా ఒకేసారిగా బదలాయిస్తాయి(ఎందుకంటే దారం వగైరాలు వెంట వెంటనే ఖర్చయిపోతాయి). కాగా యంత్రాలు, యంత్ర పరికరాలు, ఫ్యాక్టరీ బిల్డింగ్ వగైరాలు చాలాకాలంపాటు వుంటాయి. ఉత్పత్తి క్రమంలో అవి కొద్ది కొద్దిగా విలువను కోల్పోతుంటాయి. దీనినే అరుగుదల అంటాము. అరుగుదల ద్వారా వాటి విలువ సరుకుకు వచ్చి చేరుతుంది. కాబట్టి శ్రమశక్తి సృష్టించే విలువను లెక్కగట్టాలంటే,

పెట్టుబడిదారుడు - కార్మికుడు అనే ఉత్పత్తి సంబంధాలు ఏమి తెలియజేస్తాయి? ఉత్పత్తి సాధనాలు జీవితావసర వస్తువులు పెట్టుబడిదారుని స్వంత ఆస్తిగా వున్నాయనీ, కార్మికుడు బతకడం కోసం శ్రమశక్తిని అమ్ముకొనడం తప్ప మరే గత్యంతరం లేని స్థితిలోకి నెట్టివేయబడ్డాడని తెలియజేస్తాయి. అందువలన, కూలి శ్రమను (Wage labour) దోపిడీ చేయడం ద్వారా పెట్టుబడిదారునికి అదనపు విలువను ఆర్జించిపెట్టే విలువే పెట్టుబడి అనికూడా చెప్పవచ్చును.

## *పెట్టుబడి - అంతర్భాగాలు*

పెట్టుబడిదారీ ఉత్పత్తి లక్ష్యం అదనపు విలువ దోపిడీయేననీ, పెట్టుబడి అంటే అదనపు విలువను దోచే సాధనమనీ మనం చూసాం. అయితే అదనపు విలువ సృష్టికి సంబంధించి పెట్టుబడియొక్క భిన్నఅంగాలు లేదా అంతర్భాగాలు నిర్వహించే పాత్రను యిప్పుడు చూద్దాం. అదనపు విలువ ఉత్పత్తిలో నిర్వహించే పాత్ర అనే దృష్టినుండి చూస్తే పెట్టుబడిలో రెండుభాగాలు కనబడతాయి. అవి: 1. స్థిరపెట్టుబడి, 2. అస్థిరపెట్టుబడి.

**స్థిర పెట్టుబడి (Constant Capital):** సరుకును ఉత్పత్తిచేసే క్రమంలో ఖర్చుయిపోయే ముడిపదార్థాల విలువా, యంత్రాలు, యంత్ర పరికరాలు వగైరా అరుగుదల ద్వారా కోల్పోయే విలువా సరుకుకు వచ్చి చేరుతాయని మనకు తెలుసును. ఉత్పత్తి సాధనాలు తయారయిన సరుకులు గాబట్టి వాటివిలువ యింత అని వాటి ఉత్పత్తి క్రమంలోనే నిర్ణయమైపోయి వుంటుంది. సరుకును ఉత్పత్తి చేసేక్రమంలో ఉత్పత్తి సాధనాలు తమ విలువకు సమానమైన విలువను మాత్రమే సరుకులోకి బదలాయిస్తాయని కూడా చెప్పుకున్నాం. అంటే సరుకు ఉత్పత్తి క్రమంలో ఉత్పత్తి సాధనాలు విలువను పెంచలేవు. వాటి విలువ స్థిరంగా వుంటుంది. అందువలన ఉత్పత్తి సాధనాల పైన పెట్టిన డబ్బుని లేదా ఉత్పత్తి సాధనాల రూపంలోని పెట్టుబడిని **స్థిర పెట్టుబడి** అని అంటాము.

**అస్థిర పెట్టుబడి (Variable Capital):** ఉత్పత్తి క్రమంలో విలువను విస్తరింపజేసేది శ్రమశక్తేనని మనకు తెలుసును. పెట్టుబడిదారుడు శ్రమశక్తిని కొనడం కోసం వెచ్చించే డబ్బు లేదా శ్రమశక్తిపైన పెట్టిన పెట్టుబడి విలువ ఉత్పత్తి క్రమంలో పెరుగుతుంది; స్థిరపెట్టుబడి విలువ వలె అది స్థిరంగా వుండదు. ఉత్పత్తి క్రమంలో విలువ పెరిగే భాగమైనందువలన శ్రమశక్తి పై వెచ్చించబడే పెట్టుబడి భాగాన్ని **అస్థిర పెట్టుబడి** అంటాము. అదనపు విలువకు మూలం(source)గా వుండేది ఈ అస్థిర పెట్టుబడే. అదనపు విలువ పరిమాణం, అస్థిర పెట్టుబడి పరిమాణంతో నేరుగా ముడిపడి వుంటుంది.

## సరుకు విలువ అంతర్భాగాలు

సరుకు విలువలో స్థిర పెట్టుబడి, అస్థిర పెట్టుబడి, అదనపు విలువ మూడూ చేరివుంటాయి. స్థిర పెట్టుబడి - స్థి.పె. (c) ; అస్థిర పెట్టుబడి - అస్థి.పె. (v) ; అదనపు





విలువను సృష్టించ గలుగుతాడు. కానీ, అతడు మరొక 5 గంటలు కూడా పని చేయవలసి వుంటున్నది. అలా అదనంగా అతడు పనిచేసే శ్రమకాలంలో కూడా అతడు గంటకు 2 రూపాయల విలువను సృష్టిస్తూనే వుంటాడు. కానీ పెట్టుబడిదారుడు ఈ అదనపు శ్రమకాలంలో శ్రమ శక్తి సృష్టించే విలువకు ఎలాంటి ప్రతిఫలమూ చెల్లించకుండా తన స్వంతం చేసుకుంటాడు.

కార్మికుడు తన శ్రమ శక్తికి సమానమైన విలువను సృష్టించడానికి పట్టే శ్రమకాలాన్ని **అవసర శ్రమకాలం** అని అంటారు (మన ఉదాహరణలో 5 గంటలు). అవసర శ్రమకాలంలో కార్మికుడు సృష్టించే విలువకు పెట్టుబడిదారుడు ప్రతిఫలాన్ని (వేతన రూపేణా) చెల్లిస్తాడు. ఈ అవసర శ్రమకాలంలో కార్మికుడు పనిచేసేది తనకోసం, అంటే తనకవసరమైన జీవితావసర వస్తువుల కోసం. కానీ కార్మికుని పనిదినం అవసర శ్రమకాలంతో ముగిసిపోదు. పెట్టుబడిదారుడు కార్మికునితో అవసర శ్రమకాలాన్ని మించి పనిచేయిస్తాడు (మన ఉదాహరణలో పనిదినం 10 గంటలు అంటే అవసర శ్రమకాలం కన్నా 5 గంటలు ఎక్కువగా కార్మికుడు పని చేయవలసి వుంటుంది). కార్మికుడు అవసర శ్రమకాలాన్ని మించి పనిచేసే శ్రమకాలాన్ని **అదనపు శ్రమకాలం** అంటారు. ఈ అదనపు శ్రమకాలంలో కూడా కార్మికుడు అవసర శ్రమకాలంలో వలెనే (గంటకు 2రూపాయల చొప్పున) విలువను సృష్టిస్తాడు. అదనపు శ్రమకాలంలో సృష్టించబడిన విలువను **అదనపు విలువ** అంటాము (అదనపు శ్రమకాలం 5 గంటలు X 2రూపాయలు = 10 రూపాయలు అదనపు విలువ) ఈ అదనపు విలువ కూడా కార్మికుని శ్రమశక్తి సృష్టించిన విలువే. కానీ పెట్టుబడిదారుడు ఈ అదనపు విలువను ఎలాంటి ప్రతిఫలం చెల్లించకుండానే కాజేస్తాడు. దీనినే **అదనపు విలువ దోపిడీ** అంటాము. అదనపు శ్రమకాలంలో కార్మికుడు చేస్తున్న శ్రమకు ఎలాంటి ప్రతిఫలమూ చెల్లించ బడడంలేదు. కాబట్టి యిది కార్మికుడు తనకోసం కాక పెట్టుబడిదారుని కోసం చేస్తున్న శ్రమ.

**శ్రమ శక్తి - శ్రమ:** అయితే పెట్టుబడిదారుడు తాను కొంటున్నది శ్రమ శక్తిని కాదు శ్రమనేననీ, కార్మికుడు చేసిన శ్రమకు వేతనం రూపేణా పూర్తిగా విలువను చెల్లించానని చెబుతుంటాడు. పైకి చూడడానికి యిది సమంజసంగా కూడా అనిపించవచ్చును. కానీ శ్రమను అమ్మడం కొనడం అర్థరహితమైనది. శ్రమశక్తిని వుపయోగించడమంటే శ్రమచేయడమే. ఏదైనా ఒక సరుకు అమ్ముడు పోవాలంటే దానికి అప్పటికే ఉపయోగపు విలువ వుండాలి. శ్రామికుడు మార్కెట్లో ప్రవేశించే సరికి అతడి వద్ద వుండేది శ్రమచేయగల సామర్థ్యం లేదా శ్రమ శక్తి మాత్రమే. ఆ శ్రమ శక్తిని ఉపయోగించి పనిచేస్తేనే లేదా శ్రమచేస్తేనే విలువ సృష్టించ బడుతుంది. కార్మికునికి ఉత్పత్తి సాధనాలు లేకుండా చేయబడ్డాయి కాబట్టి శ్రమ శక్తిని తాను ఉపయోగించుకోలేని పరిస్థితులలో అమ్ముకుంటాడు. ఉత్పత్తి సాధనాల యజమాని అయిన పెట్టుబడిదారుడు శ్రమ శక్తిని కొంటాడు. శ్రమ శక్తి యజమాని అయిన కార్మికుడు పెట్టుబడిదారుని కర్మాగారంలో అతడి ఉత్పత్తి సాధనాల పైన నిర్ణీత

కాలంపాటు తన శ్రమశక్తిని ఉపయోగిస్తాడు లేదా శ్రమచేస్తాడు. అంటే పెట్టుబడిదారుడు శ్రమశక్తిని నిర్ణీత కాలంపాటూ ఉపయోగించు కోవటానికి కొంటున్నాడు. అందువల్లనే పెట్టుబడిదారుడు ఆ నిర్ణీత కాలంలోగా (కార్మికుని పనిదినం లోగా) కార్మికుని శ్రమశక్తిని సాధ్యమైనంత ఎక్కువగా వాడుకోవాలని చూస్తాడు. పెట్టుబడిదారీ ఉత్పత్తిలో సరుకుగా అమ్మబడేది కొనబడేది శ్రమ శక్తేగానీ శ్రమ కాదు.

రోజు పనికి చెల్లించ బడుతున్నదిగా కనిపించే వేతనం అదనపు విలువ దోపిడీని కప్పిపుచ్చుతుంది. శ్రమ దోపిడీ పెట్టుబడిదారీ పూర్వ సమాజాలైన బానిస, భూస్వామ్య సమాజాల్లో కూడా వుండేది. అయితే ఆ ఉత్పత్తి విధానాలలో శ్రమ దోపిడీ స్పష్టంగా తెలుస్తుండేది. కానీ పెట్టుబడిదారీ విధానంలోని సరుకుల మాయాజాలం వలన సామాజిక సంబంధాలు సరుకుల సంబంధాల మాటున కప్పబడి పోతుంటాయి. సరుకులన్నీ వాటివాటి విలువలకు మారకం అవుతూంటాయి. అలాగే శ్రమ శక్తికి కూడా పూర్తి విలువ చెల్లించ బడుతుంది. అయితే యిదంతా పైకి కనిపించేది మాత్రమే. పైన కనిపించే మారకంలోని విలువల సమానత్వం మాటున శ్రమ శక్తికి విలువను మాత్రమే చెల్లించి అంతకన్నా ఎక్కువ విలువను (శ్రమ శక్తి సృష్టించే విలువను) పెట్టుబడిదారుడు స్వంతం చేసుకుంటున్నాడన్న వాస్తవం మరుగున పడిపోతుంది. **అదనపు విలువ దోపిడీయే పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానపు అంతస్సారం. ఈ అంతస్సారం సరుకుల మారకంలోని సమానత్వం మాటున కప్పబడి పోతుంది.** భిన్న సరుకుల యజమానులుగా పెట్టుబడిదారుడు కార్మికుడు సమాన హోదాలోనే వున్నట్లుగా కనిపిస్తుంది. కానీ ఈ సమానత్వం మాటున పెట్టుబడిదారుడు-కార్మికుడు అనే సామాజిక సంబంధపు అంతస్సారమైన అదనపు విలువ దోపిడీ కప్పిపుచ్చ బడుతుంది. మార్క్స్ విలువ సిద్ధాంతం విలువను సామాజిక సంబంధంగా వెల్లడి చేసింది, అదనపు విలువ సిద్ధాంతం సమాన విలువల మారకం మాటున జరిగే అదనపువిలువ దోపిడీని బట్టబయలు చేసింది.

పెట్టుబడిదారీ ఉత్పత్తి లక్ష్యం అదనపువిలువ దోపిడీయే. పెట్టుబడిదారుడు తన సరుకును మారకం వేసేది లేదా అమ్మేది అదనపు విలువను సొమ్ముచేసుకోవడం కోసమే. అందువలన పెట్టుబడిదారీ విధానాన్ని మొత్తంగా నిర్దేశించేది అదనపు విలువేనని చెప్పవచ్చును.

సరుకు ఉత్పత్తిఅయ్యే క్రమంలోనే కార్మికుని శ్రమను దోచుకోవడం లేదా అదనపు విలువ ఉత్పత్తి జరిగిపోతుంది అని గుర్తుంచుకోవాలి. పెట్టుబడిదారుడు ఉత్పత్తి క్రమంలో తాను కొల్లగొట్టిన అదనపు విలువను మారకం క్రమంలోడబ్బురూపంలో రాబట్టుకుంటాడు. అంటే మార్కెట్లోని పరిస్థితులు ప్రభావితం చేసేది అదనపు విలువను డబ్బుగా మార్చుకునే క్రమాన్నేగాని, అదనపు విలువ సృష్టించబడే క్రమాన్ని కాదు (సరుకు అమ్మిన తరువాత పెట్టుబడిదారుని చేతకి వచ్చిన అదనపు విలువను లాభం అని అంటారు)





# పెట్టుబడి - దాని అంతర్భాగాలు

## *పెట్టుబడి అంటే ఏమిటి?*

అదనపు విలువ విశ్లేషణ ద్వారా పెట్టుబడి అంటే పెట్టుబడిదారునికి అదనపు విలువను సంపాదించిపెట్టే సాధనమని స్పష్టమైంది. అసలింతకూ పెట్టుబడి అని దేనిని పిలుస్తాం? పెట్టుబడి అంటే పెట్టుబడిదారుడు ఉత్పత్తి కోసం (ఉత్పత్తి సాధనాలు, శ్రమశక్తి కొనడం కోసం) పెట్టేడబ్బు అని చెప్పుకున్నాం. మరి, పెట్టుబడి అంటే ఉత్పత్తి సాధనాలు, డబ్బు అని చెప్పుకోవచ్చునా? బూర్జువా అర్థశాస్త్రవేత్తలు చెప్పేదయితే అదే. ఉత్పత్తి సాధనాలను పెట్టుబడిగా ఒప్పుకోవడమంటే పెట్టుబడి లేకపోతే మానవ సమాజమే అస్థిత్వాన్ని కోల్పోతుందని అంగీకరించడమే అవుతుంది; అదనపు విలువ దోపిడీ అనివార్యమని చెప్పడమే అవుతుంది. మరి యింతకూ పెట్టుబడి అంటే ఏమిటి?

సరుకుల ఉత్పత్తి విధానంలో సామాజిక సంబంధాలన్నీ సరుకుల మధ్య సంబంధాలచే కప్పివేయ బడతాయని యింతకు ముందు చెప్పుకున్నాం. సరుకుల మాయాజాలానికి మంచి ఉదాహరణ పెట్టుబడే. పైకి చూస్తే, పెట్టుబడి అంటే ఉత్పత్తి సాధనాలు, డబ్బుగానే కనిపిస్తాయి. కానీ పెట్టుబడి అంతస్సారం పెట్టుబడిదారుడు-కార్మికుడు అనే సామాజిక సంబంధమే. పెట్టుబడిదారుడు కార్మికుడు అనే ఉత్పత్తి సంబంధం అమలులో వుండే నిర్దిష్ట చారిత్రిక సామాజిక పరిస్థితులలో ఉత్పత్తి సాధనాలు, డబ్బు పెట్టుబడిగా మారుతాయి లేదా పెట్టుబడిగా వుంటాయి. అంటే అవి పెట్టుబడిదారునికి అదనపు విలువను దోచిపెట్టే సాధనాలుగా వుంటాయి. ఆదిమ సమాజంలో ఉత్పత్తి సాధనాలు వున్నాయి గానీ, అవి పెట్టుబడిగా లేవు. ఎందువలనంటే ఆనాడు అవి అదనపు విలువను దోచే సాధనాలు కావు. అసలు శ్రమదోపిడీ అనేదే ఆనాడు లేదు. నేడు పెట్టుబడిగా పెట్టుబడిదారుని చేతుల్లో వున్న ఉత్పత్తి సాధనాలన్నీ సొషలిజంలో సమాజపరం చేయబడతాయి, పెట్టుబడిగా తమ అస్థిత్వాన్ని కోల్పోతాయి. అంటే సోషలిజంలో ఉత్పత్తి సాధనాలు శ్రమను దోచే సాధనాలుగా వుండవు. అందువలన, ఉత్పత్తి సాధనాలు, డబ్బు ఒక నిర్దిష్ట చారిత్రక పరిస్థితిలో (పెట్టుబడిదారుడు - కార్మికుడు అనే ఉత్పత్తి సంబంధాలలో) పెట్టుబడిగా వుంటాయి; కార్మికుల శ్రమను దోచే సాధనాలుగా వుంటాయి; అదనపు విలువ దోపిడీకి తోడ్పడతాయి. కావున పెట్టుబడి అంతస్సారం పెట్టుబడిదారుడు - కార్మికుడు అనే సామాజిక సంబంధమే. ఈ సామాజిక సంబంధం అంతరించి పోయిననాడు పెట్టుబడికూడా అంతరించి పోతుంది. పెట్టుబడి అంతరించి పోవడమంటే ఉత్పత్తి సాధనాలు, డబ్బు అంతరించి పోవడం కాదు; అవి పెట్టుబడిగా (అదనపు విలువ దోపిడీ సాధనాలుగా) పనిచేయడం అంతరించి పోతుందని అర్థం. పెట్టుబడిదారుడు - కార్మికుడు అనే సామాజిక సంబంధాలలో ఉత్పత్తి సాధనాలు, డబ్బు పెట్టుబడిదారునికి అదనపు విలువను దోచియిచ్చే సాధనాలుగా వుంటాయి, అంటే పెట్టుబడిగా వుంటాయి.

*“శ్రామికునికి, తన కాలమంతా తనకూ, తన జీవితానికి అవసరమయ్యే జీవనాధార సాధనాలను ఉత్పత్తి చేయడానికే కావలసి వచ్చేటట్లయితే యితరుల కోసం వుచితంగా పనిచేయడం కోసం అతడికిక కాలమే మిగలదు. అతడి శ్రమకు ఒక నిర్దిష్టస్థాయి ఉత్పాదకత లేనిదే, అతడికి అలాంటి అధిక* ***(Superfluous)*** *కాలం అందుబాటులో వుండదు; అలాంటి అధిక కాలమే లేకుంటే అదనపు విలువే వుండదు. కావున, పెట్టుబడిదారులూ వుండరు, బానిస యజమానులూ వుండరు, ఫ్యూడల్ ప్రభువులూ వుండరు, ఒక్కమాటగా చెప్పాలంటే పెద్ద యజమానులనే వర్గమే వుండదు.”* (అదే పుస్తకం, పేజీ. 561)

అదనపు శ్రమకాలంలో శ్రామికుడు చేసే శ్రమ అదనపు విలువ రూపంలో కొల్లగొట్ట బడుతుందన్నదే శ్రమ దోపిడీకి సంబంధించి పెట్టుబడిదారీ సమాజపు ప్రత్యేకత.

*“అందువలన పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం (మరీ ముఖ్యంగా అదనపు విలువ ఉత్పత్తి, అదనపు శ్రమను పీల్చేయడం), పని దినాన్ని పొడిగించడం ద్వారా మానవ శ్రమ శక్తి పనిచేయడానికీ అభివృద్ధి చెందడానికీ సంబంధించిన సాధారణ, నైతిక, శారీరక పరిస్థితులను కొల్లగొట్టి మానవ శ్రమ శక్తి దిగజారిపోవడాన్ని ఉత్పత్తి చేస్తుంది. అంతేకాదు, శ్రమ శక్తి అకాలంగానే హరించుకు పోవడం, అకాలంగానే మరణించడం అనే పరిస్థితిని కూడా అది ఉత్పత్తి చేస్తుంది. శ్రామికుని వాస్తవ జీవిత కాలాన్ని తగ్గించివేయడం ద్వారా అది, నిర్ణీత వ్యవధి (పీరియడ్) లో శ్రామికుడు ఉత్పత్తి చేసే కాలాన్ని విస్తరింపజేస్తుంది.”*

*“పెట్టుబడి అంటే నిర్జీవ శ్రమ, అది రక్తపిశాచి లాంటిది, సజీవ శ్రమను పీల్చేయడం ద్వారానే అది జీవనం సాగిస్తుంది. ఎంత ఎక్కువగా అది జీవిస్తే, అంత ఎక్కువగా అది శ్రమను పీల్చేస్తుంది. శ్రామికుడు పనిచేసే కాలమే, పెట్టుబడిదారుడు శ్రామికుని నుండి తాను కొన్న శ్రమశక్తిని వినియోగించుకునే కాలం. ..........”* (అదే పుస్తకం, పేజీ, 257)

పెట్టుబడిదారుడి అదనపు విలువ దాహం ఎంతకూ తీరేది కాదు. పరమ దురాశాపరుడైన పెట్టుబడిదారుడు పనిదినాన్ని ఎంత మేరకు సాధ్యమైతే అంత మేరకు పొడిగిస్తాడు. రెండురోజుల శ్రమను లేదా అంతకన్న ఎక్కువ శ్రమను ఒకేరోజులో పిండేసుకోవాలని చూస్తాడు.

పని దినం ఎంత వుండాలనే విషయమై పెట్టుబడిదారీ వర్గం, కార్మిక వర్గం మధ్య “దీర్ఘకాలిక అంతర్యుద్ధం” జరుగుతూవుంది. ప్రపంచ వ్యాప్తంగా కార్మికవర్గం సాగించిన వీరోచిత పోరాటాల ఫలితంగా పెట్టుబడిదారీ వర్గం నేడు యిష్టంవచ్చినట్లు పనిదినాన్ని పెంచగల స్థితిలో లేదు. భారతదేశం వంటి వెనుకబడిన దేశాలలో అసంఘటిత రంగంలోని కార్మికుల పనిదినం నేటికికూడా 12 - 16 గంటలవరకూ వుంటున్నది. పారిశ్రామిక రంగాలలో కూడా కార్మికచట్టాలను బహిరంగంగానే ఉల్లంఘిస్తూ





విలువ - అ.వి. (s) అనుకుందాం. అప్పుడు,

సరుకు విలువ = స్థి.పె. + అస్థి.పె. + అ.వి. లేదా

సరుకు విలువ = **C + V + S**

**దోపిడీ రేటు లేదా అదనపు విలువ రేటు**

అదనపు విలువను ఉత్పత్తిచేసేది అస్థిర పెట్టుబడే కాబట్టి, అదనపు విలువను అస్థిర పెట్టుబడితో పోల్చిచూస్తే దోపిడీ తీవ్రత ఎంత వుందో అర్థమౌతుంది. (అలాగే అదనపు శ్రమకాలాన్ని అవసర శ్రమకాలంతో పోల్చినా అదనపు విలువ రేటు తెలుస్తుంది.)

**అదనపు విలువ రేటును $S^1$ గా సూచించవచ్చు.**

$$\text{అదనపు విలువ రేటు} = \frac{\text{అదనపు విలువ}}{\text{అస్థిర పెట్టుబడి}} \times 100 = \frac{\text{అ.వి}}{\text{అస్థి.పె.}} \times 100$$

$$s^1 = \frac{s}{v} \times 100$$

లేదా

$$\text{అదనపు విలువ రేటు} = \frac{\text{అదనపు శ్రమకాలం}}{\text{అవసర శ్రమకాలం}} \times 100$$

$$s^1 = \frac{5}{5} \times 100 = 100\,\%$$

మనం అదనపు విలువను గురించి చెప్పుకున్న బట్టలమిల్లు ఉదాహరణనే తీసుకుంటే,

రోజుకి మొత్తం అదనపు విలువ = **10,000** రూపాయలు.

అస్థిర పెట్టుబడి = **10,000** రూపాయలు.

$$\text{అదనపు విలువ రేటు} = s^1 = \frac{10{,}000}{10{,}000} \times 100 = 100\,\%$$

అదనపు విలువ రేటు దోపిడీ తీవ్రతకు అద్దం పడుతుంది. అదనపు విలువ రేటు పెరగడమంటే శ్రమ దోపిడీ తీవ్రత పెరగడమనే అర్థం.

అదనపు విలువకు లేదా లాభానికి మూలం అస్థిర పెట్టుబడే. అయినప్పటికీ

పెట్టుబడిదారుడు మాత్రం మొత్తం లాభాన్ని మొత్తం పెట్టుబడితో పోల్చి లాభం రేటును లెక్కగడతాడు. పెట్టుబడిదారుడు లాభం, మొత్తం పెట్టుబడినుండే వస్తుందని చెబుతాడు. ఈ లాభం రేటే పెట్టుబడిదారుని శాసిస్తుంటుంది. నాలుగవ అధ్యాయంలో లాభం రేటు గురించి కొంత వివరంగా చర్చిద్దాం.

$$\text{లాభంరేటు} = \frac{\text{లాభం}}{\text{స్థి.పె.} + \text{అస్థి.పె}} \quad \text{లేదా} \quad \frac{p}{c + v}$$

## *దోపిడీ తీవ్రతను పెంచే పద్ధతులు*

అదనపు విలువ రేటును యింకాయింకా పెంచడానికే పెట్టుబడిదారుడు ఎల్లవేళలా ప్రయత్నిస్తాడు. అతడనుసరించే ముఖ్యమైన పద్ధతులు: 1) పరమ అదనపు విలువను పెంచుకోవడం 2) సాపేక్షిక అదనపు విలువను పెంచుకోవడం 3) శ్రమ తీవ్రతను పెంచడం 4) అధిక అదనపు విలువను సంపాదించడం.

కార్మికుని పని దినంలో అవసర శ్రమకాలం, అదనపు శ్రమకాలం అనే రెండు భాగాలుంటాయి. అవసర శ్రమకాలంలో కార్మికుడు తన శ్రమ శక్తిని ఉత్పత్తి చేయడానికి, పునరుత్పత్తి చేయడానికి అవసరమయ్యే జీవితావసర వస్తువుల విలువకు సమానమైన విలువను సృష్టిస్తాడు. అదనపు శ్రమకాలంలో అతడు పెట్టుబడిదారునికి అదనపు విలువను సృష్టించి యివ్వడం కోసం పనిచేస్తాడు.

అదనపు విలువ రేటును పెంచుకోవడానికి పెట్టుబడిదారునికి రెండు మార్గాలున్నాయి: 1. పని దినాన్ని పొడిగించి అదనపు శ్రమకాలాన్ని పెంచుకోవడం. 2. అవసర శ్రమకాలాన్ని తగ్గించడం ద్వారా అదనపు శ్రమకాలాన్ని పెంచుకోవడం.

### పరమ అదనపు విలువ

పనిదినాన్ని (రోజుకు కార్మికుడు పనిచేయవలసిన కాలాన్ని) పొడిగించడం ద్వారా అదనపు శ్రమకాలాన్ని పెంచుకుని సంపాదించే అదనపు విలువను **పరమ అదనపు విలువ** (Absoloute Surplus Value) అంటారు.

కార్మికుని పనిదినం 10 గంటలు; అవసర శ్రమకాలం 5 గంటలు; అదనపు శ్రమకాలం 5 గంటలు; గంటకు కార్మికుని శ్రమశక్తి సృష్టించే విలువ 2 రూపాయలని అనుకుందాం. అప్పుడు అదనపు విలువ 10 రూపాయలవుతుంది (అదనపు శ్రమకాలం x 1 గంటలో శ్రమశక్తి సృష్టించే విలువ = 5 గం.లు. x 2 రూ.లు. = 10 రూ.లు.)

| అవసర శ్రమకాలం | అదనపు శ్రమకాలం |
|---|---|
| 5 గంటలు | 5 గంటలు |





$$\text{అదనపు విలువ రేటు} = \frac{\text{అదనపు శ్రమకాలం}}{\text{అవసర శ్రమకాలం}} \times 100 = \frac{5}{5} \times 100 = 100\%$$

లేదా

$$\text{అదనపు విలువ రేటు} = \frac{\text{అదనపు విలువ (s)}}{\text{అస్థిర పెట్టుబడి (v)}} \times 100 = \frac{5 \times 2}{10} \times 100$$

$$= 100\%$$

ఈ పరిస్థితులలో కార్మికుని పనిదినం 12 గంటలుగా పెంచబడిందనుకుందాం. అప్పుడు,

| అవసర శ్రమకాలం | అదనపు శ్రమకాలం |
|---|---|
| 5 గంటలు | 7 గంటలు |

$$\text{అదనపు విలువ రేటు} = \frac{\text{అదనపు శ్రమకాలం}}{\text{అవసర శ్రమకాలం}} \times 100 = \frac{7}{5} \times 100 = 140\%$$

లేదా

$$\text{అదనపు విలువ రేటు} = \frac{\text{అదనపు విలువ (s)}}{\text{అస్థిర పెట్టుబడి (v)}} \times 100 = \frac{14}{10} \times 100 = 140\%$$

అంటే అవసర శ్రమకాలం మారకుండా పనిదినాన్ని పొడిగించడం వలన అదనపు శ్రమకాలం పెరిగింది (7 గంటలయింది), అదనపు విలువ పెరిగింది (7 x 2 = 14 రూ.లు ), అదనపు విలువ రేటు పెరిగింది (140%) అయింది). ఇలా అదనపు శ్రమకాలాన్ని పొడిగించడం ద్వారా వచ్చే అదనపు విలువను పరమ అదనపు విలువ అంటారు.

అదనపు విలువ ప్రధానంగా పరమ అదనపు విలువగా వుండి తీరుతుంది. ఎందువలనంటే పెట్టుబడిదారీ శ్రమ దోపిడీకే కాదు, ఏ రూపంలోని శ్రమ దోపిడీకైనా శ్రమకాలం అవసర శ్రమకాలాన్ని మించి వుండడం అత్యావశ్యకం. లేకుంటే శ్రమదోపిడీ, వర్గదోపిడీ, వర్గాలూ వుండనే వుండవు. ఈ విషయాన్ని మార్క్స్ యిలా చెప్పాడు:

***"శ్రామికుడు తన శ్రమశక్తి విలువకు సమానమైన విలువను ఉత్పత్తి చేయడానికి పట్టే కాలానికి మించి పనిదినాన్ని పొడిగించడమూ, పెట్టుబడి ఆ అదనపు శ్రమను స్వంతం చేసుకోవడమూ, ఇదే పరమ అదనపు విలువ ఉత్పత్తి. ఇదే పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క సాధారణ ప్రాతిపదిక (Ground Work)గా రూపొందుతుంది. ............"***
(కాపిటల్ - I, చాప్టర్ - 16, పేజి - 559)

లేదా

$$\text{అదనపు విలువ రేటు} = \frac{\text{అదనపు విలువ}}{\text{అస్థిర పెట్టుబడి}} \times 100 = \frac{10}{10} \times 100 = 100\%$$

ఈ పరిస్థితులలో కొత్త యంత్రాలు లేదా ఉత్పత్తి పద్ధతుల ప్రవేశం వలన ఆ ఫ్యాక్టరీలో శ్రమ ఉత్పాదకత రెట్టింపయిందనుకుందాం. అంటే కార్మికుడు రోజుకు 10 వస్తువులకు బదులు 20 వస్తువులు యిప్పుడు ఉత్పత్తి చేయగలుగుతున్నాడనుకుందాం. అప్పుడు,

సరుకు విలువ = **20 X 4 = 80** రూపాయలు

**20** వస్తువుల తయారీకి
అవసరమయ్యే స్థిరపెట్టుబడి = **20 X 2 = 40** రూపాయలు

రోజుకి శ్రమశక్తి సృష్టించే విలువ = **80 – 40 = 40** రూపాయలు

$$\text{గంటకి శ్రమశక్తి సృష్టించే విలువ} = \frac{40}{10} = 4 \text{ రూపాయలు}$$

$$\text{అవసర శ్రమకాలం} = \frac{10}{4} = 2\tfrac{1}{2} \text{ గంటలు}$$

అదనపు శ్రమ కాలం = **10 – 2½ = 7½** గంటలు

| అవసర శ్రమకాలం **2½** గం. | అదనపు శ్రమకాలం **7½** గంటలు |
|---|---|

అదనపు విలువ = **7½ X 4 = 30** రూపాయలు

$$\text{అదనపు విలువ రేటు} = \frac{7\tfrac{1}{2}}{2\tfrac{1}{2}} \times 100 = 300\%$$

లేదా

$$\text{అదనపు విలువ రేటు} = \frac{30}{10} \times 100 = 300\%$$





రోజుకి 12-14 గంటల పనిదినం అమలుచేయ బడుతుండడం సర్వసామాన్యంగా వుంది. కార్మికులే స్వయంగా యిష్టపడి ఓవర్‌టైం చేస్తున్నారని సాకు చూపుతూ, నిర్బంధంగా దీర్ఘకాలం పని చేయించడం మనకు కనబడుతుంది (సాధారణంగా చిన్న, మధ్యతరహా పరిశ్రమలలో ఓవర్‌టైం పేరిట పనిదినాన్ని పొడిగించినా ఎలాంటి అధిక వేతనం యివ్వడమూ కనబడదు). శ్రమ తీవ్రత విపరీతంగా పెరిగి పోయినందున 1920 దశాబ్దం చివర్లోనే అంతర్జాతీయ కార్మికోద్యమం 7 గంటల పనిదినాన్ని ఎజెండాపైకి తెచ్చింది. కానీ నేటికీ ప్రపంచంలోని అతిపెద్ద భూభాగమంతటా ఆసియా, ఆఫ్రికా, లాటిన్‌అమెరికా దేశాలలో యింకా 18 వ శతాబ్దంనాటి పరిస్థితులను తలపించే విధంగా శ్రమదినం అతిదీర్ఘంగా వుంటున్నది. పెట్టుబడిదారీ వర్గానికి, కార్మికవర్గానికి మధ్య యిది ఒక ప్రధానమైన యుద్ధరంగంగానే వుంటున్నది. పనిగంటల తగ్గింపుకోసమై కార్మికవర్గం చేసేపోరాటం పనిదినం నిడివిని (అదనపు శ్రమకాలాన్ని) పరిమితం చేయగలదే గానీ అదనపు శ్రమకాలాన్ని రద్దు చేయలేదని గుర్తించాలి. అదనపు శ్రమకాలాన్ని రద్దుచేయడమంటే పెట్టుబడిదారీ దోపిడీనే కాదు సకలరూపాలలోని శ్రమ దోపిడీనీ అంతంచేయడమే.

**సాపేక్షిక అదనపు విలువ**

పనిదినాన్ని పొడిగించకుండానే అవసర శ్రమకాలాన్ని తగ్గించడం ద్వారా దోచే అదనపు విలువను సాపేక్షిక అదనపు విలువ అంటారు.

పనిదినాన్ని పెంచడం పట్ల కార్మికవర్గం నుండి ప్రతిఘటన హెచ్చేకొద్దీ పెట్టుబడిదారీ వర్గం మొత్తం ఈ పద్ధతిని ఎక్కువగా చేపట్టింది. ఈ పద్ధతిని ఒక ఉదాహరణ సహాయంతో పరిశీలిద్దాం.

| అవసర శ్రమకాలం **5** గంటలు | అదనపు శ్రమకాలం **5** గంటలు |
|---|---|

$$\text{అదనపు విలువ రేటు} = \frac{5}{5} \times 100 = 100\%$$

ఇప్పుడు పనిదినంలో ఎలాంటి మార్పు లేకుండానే అవసర శ్రమకాలం 3 గంటలకు తగ్గిందనుకుందాం.

| అవసర శ్రమకాలం **3** గంటలు | అదనపు శ్రమకాలం **7** గంటలు |
|---|---|

$$\text{అదనపు విలువ రేటు} = \frac{7}{3} \times 100 = 233.33\ \%$$

అవసర శ్రమకాలం తగ్గి అదనపు శ్రమకాలం పెరగడం వలన లభించే అదనపు విలువను **సాపేక్షిక అదనపు విలువ** అంటాము. పెట్టుబడిదారుడు ఈ రెండు పద్ధతులను కలిపి ఉపయోగిస్తాడు కాబట్టి మొత్తం అదనపు విలువలో పరమ అదనపు విలువ, సాపేక్షిక అదనపు విలువలు రెండూ వుంటాయి.

ఇంతకూ అవసర శ్రమకాలాన్ని తగ్గించడం ఎలా సాధ్యమౌతుంది? [ వేతనాలను శ్రమ శక్తి విలువకన్నా తగ్గించడం వలన అవసర శ్రమకాలాన్ని తగ్గించవచ్చును. కానీ మనం అదనపు విలువను వివరించడం కోసం శ్రమ శక్తితో సహా అన్ని సరుకులూ విలువలకే అమ్ముడు పోతాయని ఊహించాం. పైగా శ్రమ శక్తికి దాని విలువను పూర్తిగా చెల్లించినప్పటికీ కూడా జరిగే అదనపు విలువ దోపిడీని అధ్యయనం చేయడం పైన మనం యిప్పుడు కేంద్రీకరిస్తున్నాం. కాబట్టి ప్రస్తుతానికి వేతనాల తగ్గుదల వలన అవసర శ్రమకాలాన్ని తగ్గించడం అనే అంశాన్ని వదిలి పెడదాం. వేతనాలు శ్రమ శక్తి విలువకు సమానంగా వుంటాయనే భావిద్దాం. వేతనాల గురించి చర్చించేటప్పుడు వేతనాలను శ్రమ శక్తి విలువ కన్నా తగ్గించడాన్ని చూద్దాం.].

పోటీ పెట్టుబడిదారీ విధానపు లక్షణమని చెప్పుకున్నాం. పెట్టుబడిదారులు ఎవరికి వారు తమ సరుకులనే ఎక్కువగా అమ్ముకోవాలని పోటీ పడతారు. ఆ క్రమంలో తమ ఉత్పత్తి ఖర్చులను తగ్గించుకుని ధరలు తగ్గించి తమ సరుకును ఎక్కువగా అమ్ముకోవాలని ప్రయత్నిస్తారు. ఫలితంగా కొత్తయంత్రాలు, కొత్త ఉత్పత్తి పద్ధతులు తరచుగా ప్రవేశపెట్టబడతాయి. ఉత్పత్తి శక్తుల అభివృద్ధి కారణంగా సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలం తగ్గి సరుకుల విలువలు తగ్గుతాయి. అంటే శ్రమ శక్తి యొక్క ఉత్పాదకత పెరుగుతుంది. కార్మికుని శ్రమ శక్తి విలువను నిర్ణయించే వినియోగ వస్తువుల విలువలు తగ్గడం వలన శ్రమ శక్తి విలువ తగ్గుతుంది. శ్రమశక్తి విలువ తగ్గితే అవసర శ్రమకాలం తగ్గుతుంది. అదనపు శ్రమకాలం పెరుగుతుంది. పెట్టుబడిదారునికి సాపేక్ష అదనపు విలువ లభిస్తుంది.

అయితే యిలా శ్రమ ఉత్పాదకత పెరగడం వలన అవసర శ్రమకాలం తగ్గడమనేది ఎవరికి వారుగా పెట్టుబడిదారులు ఉద్దేశపూర్వకంగా చేపట్టే చర్యకాదు. ఇది పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం అభివృద్ధి క్రమంలో జరిగే దీర్ఘకాలిక పరిణామమని గుర్తుంచుకోవాలి.

**అధిక అదనపు విలువ:** మరి అలాంటప్పుడు పెట్టుబడిదారుణ్ణి నూతన సాంకేతిక పద్ధతులను, యంత్రాలను ప్రవేశపెట్టేందుకు ప్రేరేపించేదేవిటి? అధిక అదనపు విలువ (Extra Surplus Value). సరుకు విలువను నిర్ణయించేది సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలం అని మనకు తెలుసును. నూతన సాంకేతిక పద్ధతులను, యంత్రాలను ప్రవేశపెట్టే పెట్టుబడిదారుడు సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలం కన్నా తక్కువ





శ్రమకాలంలోనే సరుకును ఉత్పత్తి చేయగలుగుతాడు. ఇతర పెట్టుబడిదారుల సరుకులతో సమానమైన విలువ కలిగినదిగానే అది కూడా వ్యవహరించబడుతుంది. కాబట్టి ఆ పెట్టుబడిదారుడు యితరులకన్నా అధికంగా అదనపు విలువను పొందుతాడు.

ఉదాహరణకు సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలంలో ఉత్పత్తిచేసే ఒక ఫ్యాక్టరీలో కార్మికుని వేతనం 10 రూ.లనీ, పనిదినం 10 గంటలనీ, శ్రామిక ఉత్పాదకత గంటకు ఒక వస్తువనీ ఒక్కొక్క వస్తువు తయారీకి ఖర్చయ్యే స్థిరపెట్టుబడి 2 రూపాయలనీ, ఒక్కొక్క వస్తువు విలువ లేదా ధర 4 రూపాయలనీ అనుకుందాం. అప్పుడు,

రోజుకు ఒక కార్మికుడు ఉత్పత్తి చేసే సరుకు విలువ = 10 X 4 = 40 రూపాయలు

10 వస్తువుల తయారీకి అవసరమయ్యే స్థిర పెట్టుబడి = 10 X 2 = 20 రూపాయలు.

రోజుకు శ్రమ శక్తి సృష్టించే విలువ = 40 – 20 = 20 రూపాయలు.

$$\text{గంటకి శ్రమశక్తి సృష్టించే విలువ} = \frac{20}{10} = 2\ \text{రూపాయలు}$$

$$\text{అవసర శ్రమకాలం} = \frac{\text{శ్రమ విలువ}}{\text{గంటకి శ్రమ శక్తి సృష్టించే విలువ}}$$

$$\text{అవసర శ్రమకాలం} = \frac{10}{2} = 5\ \text{గంటలు}$$

అదనపు శ్రమకాలం = 10 – 5 = 5 గంటలు

| అవసరపు శ్రమకాలం | అదనపు శ్రమకాలం |
|---|---|
| 5 గంటలు | 5 గంటలు |

అదనపు విలువ = 5 X 2= 10 రూపాయలు

$$\text{అదనపు విలువ రేటు} = \frac{\text{అదనపు శ్రమకాలం}}{\text{అవసరపు శ్రమకాలం}} \times 100 = \frac{5}{5} \times 100 = 100\%$$

సూటిగా వుండదు. ఇంటిపని పేరిట స్త్రీలుచేసే శ్రమ (వంటవని, బట్టలుతకడం, నీళ్ళు తేవడం, బట్టలు కుట్టడం, ఇల్లు చక్కబెట్టడం, అనారోగ్యానికి గురైనపుడు సేవలు చేయడం మొదలైనవి) కార్మికుని శ్రమ శక్తి రోజువారీ ఉత్పత్తికి చాలా అవసరం. కుటుంబమే లేకపోయి, ఈ అవసరాలన్నింటినీ కార్మికుడు కొనుక్కుని తీర్చుకోవలసివచ్చే పక్షంలో కార్మికుని శ్రమ శక్తి విలువ చాలా ఎక్కువగా వుంటుంది. శ్రమశక్తి విలువ ఏ మేరకు పెరిగితే అవసర శ్రమకాలం ఆ మేరకు పెరుగుతుందనీ, అదనపు శ్రమకాలం ఆ మేరకు కుచించుకు పోతుందనీ మనకు తెలుసు. కార్మికుని కుటుంబపు వ్యక్తిగత వ్యవహారంగా కనిపించే "ఇంటిపని" నేరుగా పెట్టుబడిదారుడు అదనపు శ్రమకాలాన్నీ, అదనపు విలువనూ పెంచుకోవడానికి తోడ్పడుతుంది. "ఇంటిపని" వ్యక్తిగత కుటుంబ వ్యవహారంగా వుండడమూ, "ఇంటిపని" గా పరిగణించే వివిధ పనులను స్త్రీ పైన ప్రకృతి వుంచిన బాధ్యతలుగా పరిగణించడమూ అదనపు విలువను పెంచుకోవడానికి పెట్టుబడిదారీ వర్గానికి అవసరమని గుర్తుంచుకోవాలి.

బానిస, భూస్వామ్య సమాజాలలో వలెనే పెట్టుబడిదారీ విధానంలో కూడా శ్రామికుని భార్యా పిల్లలు కూడా దోపిడీకి గురిచేయబడతారు. అయితే పెట్టుబడిదారీ సమాజంలోని సరుకుల మాయాజాలంతో సామాజిక సంబంధాలన్నీ కప్పబడిపోయినట్లుగానే అదనపు విలువ దోపిడీకీ "ఇంటిపని"కీ మధ్యగల సంబంధం కూడా కప్పబడిపోతుంది. పితృస్వామిక వ్యవస్థ, భావజాలం యిందుకు తోడ్పడతాయని కూడా గుర్తుంచుకోవాలి.

పరిశ్రమలలో యాంత్రీకరణ విస్తృతంగా జరగడంతో శ్రమ క్రమం సులువుగా మారిందని చెప్పుకున్నాం. ఫలితంగా పెట్టుబడిదారునికి యింతవరకూ అందుబాటులోలేని కొత్త శ్రమ శక్తి వనరులు దొరికాయి. పిల్లలతో సహా మొత్తం కార్మికుని కుటుంబమంతా శ్రమ శక్తి మార్కెట్లోకి యీడ్చబడింది.

ఇప్పుడిక కార్మికుని కుటుంబమంతా శ్రమ శక్తిని అమ్ముకుంటేనే గానీ రోజుగడవదు. కార్మికుని శ్రమ శక్తి విలువ అంటే అతడి కుటుంబానికి అవసరమయ్యే జీవితావసర వస్తువుల విలువ అని ముందు చెప్పుకున్నాం. కార్మికుని భార్యా పిల్లలు సైతం వేతన బానిసలుగా మారడంతో శ్రమ శక్తి విలువ బాగా పడిపోయింది. కార్మికుని కుటుంబ జీవితావసర వస్తువుల విలువ మొత్తం యిప్పుడు కార్మికుని శ్రమ శక్తివిలువగా వుండదు. ఇప్పుడది ముగ్గురు లేదా నలుగురు కార్మికుల శ్రమ శక్తి విలువ అవుతుంది. భార్యా, భర్తా, పిల్లలందరి శ్రమశక్తి విలువలనూ కలిపితే అది ఒకప్పటి కార్మికుని శ్రమ శక్తి విలువ కన్నా కొంత ఎక్కువగానే వుండవచ్చును. కానీ ఒకప్పటి ఒక్క కార్మికుని శ్రమ శక్తి విలువ కన్నా కొద్దిగా ఎక్కువ విలువను చెల్లించి ముగ్గురు లేదా నలుగురు కార్మికుల శ్రమ శక్తిని పెట్టుబడిదారుడు వాడుకోగలుగుతున్నాడు; అదనపు విలువను పిండుకోగలుగుతున్నాడు. శ్రమ శక్తి మార్కెట్లోకి మహిళలు, పిల్లల ప్రవేశం శ్రమ శక్తి విలువ పడిపోయి అదనపు విలువ బాగా పెరగడానికి దారితీయడమే కాదు, మొత్తంగా శ్రమ శక్తి మార్కెట్లో కార్మికుల వేతనాలు కుంచించుకుపోయే విధంగా వత్తిడిని పెంచింది కూడా. (పారిశ్రామిక రిజర్వు సైన్యం పెరగడానికి ముఖ్య కారణాల్లో





సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలంలో ఉత్పత్తి చేసే ఉత్పత్తిదారులందరికీ వచ్చే అదనపు విలువ 10 రూపాయలు. కాబట్టి

**అధిక అదనపు విలువ = 30 – 10 = 20 రూపాయలు.**

నూతన సాంకేతిక పద్ధతులను, యంత్రాలను ప్రవేశపెట్టే పెట్టుబడిదారులకు ఈ అధిక అదనపు విలువ ఎక్కడనుండి వస్తున్నది? నూతన యంత్రాలవలన పెరిగిన కార్మిక ఉత్పాదకశక్తే ఈ అధిక అదనపు విలువకు మూలం.

ఈ అధిక అదనపు విలువను ఆర్జించాలన్న ఆశే పెట్టుబడిదారుని నిరంతరమూ నూతన సాంకేతిక పద్ధతులనూ, పరికరాలనూ ప్రవేశపెట్టడానికి ప్రేరేపిస్తుంది. ఒక పెట్టుబడిదారుడు అధిక అదనపు విలువను ఆర్జిస్తున్నాడంటే, ఆ పరిశ్రమలోని మిగతా పెట్టుబడిదారులు కూడా కొంత ముందు వెనుకగా అలాంటి పద్ధతిని లేదా యంత్రాన్ని ప్రవేశపెడతారు. ఫలితంగా మొత్తంగా ఆ పరిశ్రమలోని కార్మికుల సాధారణ ఉత్పాదకత పెరుగుతుంది. ఇది ఆ సరుకు విలువ లేదా సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలం తగ్గడానికి దారితీస్తుంది. అంటే యీ అధిక అదనపు విలువ కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టిన కొత్తల్లో మాత్రమే వుంటుంది. ఆ తరువాత అదృశ్యమౌతుంది. అందువలన అధిక అదనపు విలువ కావాలంటే పెట్టుబడిదారుడు నిరంతరమూ ఉత్పత్తి శక్తులను అభివృద్ధి చేయవలసి వస్తుంది. పెట్టుబడిదారుల మధ్య పోటీలో యిది నిర్ణయాత్మకమైన అంశంగా వుంటుంది. ఉత్పత్తి సాధనాలను, పద్ధతులను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోలేని ఉత్పత్తిదారులు విలువకన్నా ఎక్కువ శ్రమశక్తిని వెచ్చించవలసి వస్తుంది, కొంతకాలానికి దివాళాతీయవలసి వస్తుంది. అధిక అదనపు విలువ వేటలో పెట్టుబడిదారీ వర్గం ఒక వంక ఉత్పత్తి శక్తులను అభివృద్ధి చేస్తూనే మరోవంక చిన్నచిన్న సరుకుల ఉత్పత్తిదారులను, చిన్న పెట్టుబడిదారులను దివాళా తీయిస్తుంది. ఏదేమైనా ఈ పోటీ, అధిక అదనపు లాభాలపై ఆశ పెట్టుబడిదారుడు కొత్త యంత్రాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టక తప్పని పరిస్థితిని కల్పిస్తాయి. అందువల్లనే పెట్టుబడీదారీ విధానంలో మున్నెన్నడూ కనీవినీ ఎరుగనంత వేగంగా ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందాయి, ఉత్పత్తి, శ్రమ క్రమాలు పూర్తిగా మారిపోయాయి.

## *పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం అభివృద్ధి - కార్మిక వర్గం స్థితిగతులు దిగజారిపోయే ధోరణి*

పెట్టుబడిదారీ విధానంలో ఉత్పత్తి శక్తులు మున్నెన్నడూ ఎరుగనంత వేగంగా అభివృద్ధి చెందాయన్నది నిర్వివాదాంశం. అయితే పెట్టుబడిదారీ ఉత్పత్తి అభివృద్ధి మొత్తంగా ఉత్పత్తి, శ్రమక్రమాలను సమూలంగా మార్చేసింది. ఉత్పాదకశక్తి పెరగడం వలన కార్మికవర్గం పైన దోపిడీ తీవ్రత తగ్గకపోగా పెరిగింది. నిజానికి పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి క్రమంతో పాటే కార్మికవర్గం స్థితిగతులు కూడా దిగజారిపోతూ వచ్చాయి.

పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం ఉత్పత్తినీ, శ్రమనూ సామాజికం చేస్తుంది. ఉత్పత్తిని అది, వందల వేల మంది కార్మికులందరి శ్రమశక్తిని సమీకరించి, సమన్వయించి చేసే ఉత్పత్తిగా మారుస్తుంది. ఉత్పత్తిక్రమం పైన వ్యక్తిగత శ్రమయొక్క ముద్రలు చెరిగిపోతాయి. పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందేకొద్దీ ఉత్పత్తి, శ్రమ క్రమాల సామాజిక స్వభావం కూడా విస్తరిస్తూ వుంటుంది. మరోవంక శ్రామిక ఉత్పాదకత కనీవినీ ఎరుగనంతటి స్థాయిలో పెరిగిపోతుంది. అమెరికా స్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరూ ఉపయోగించినట్లయితే, ప్రపంచ ఉత్పత్తినంతటినీ చేయడానికి 2 గంటల పనిదినం సరిపోతుందని ఒక అమెరికన్ అర్థశాస్త్రవేత్త అంచనా వేసాడు (ఇది 1930 ల నాటి అంచనా!) కొత్త ఉత్పత్తి పద్ధతులు, పెట్టుబడిదారీ విధానంలో యంత్రాలు సరుకు తయారీకి పట్టే శ్రమకాలాన్ని తగ్గించి శ్రమ ఉత్పాదకతను పెంచుతాయి అని అంటున్నామంటే కార్మికుని శ్రమభారం తగ్గుతుందని అర్థమా? ఎంతమాత్రమూ కాదు. తద్విరుద్ధంగా శ్రమ ఉత్పాదకత పెరగడంతో పాటూ కార్మికునిపై శ్రమభారం యింకా పెరిగిపోతుంది; కార్మికవర్గం మరింత పేదరికం పాలవుతుంది; కార్మికవర్గపు స్థితిగతులు మొత్తంగా దిగజారిపోతాయి.

**కార్మికుడు యంత్రాలను నడపడం కాదు, యంత్రాలు కార్మికుణ్ణి నడుపుతాయి:** పెట్టుబడిదారీ ఉత్పత్తి అభివృద్ధి క్రమంలో శ్రమవిభజన విస్తరిస్తుంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యున్నత శ్రమవిభజన కలిసి ఉత్పత్తి క్రమాన్ని సులువయిన చిన్న చిన్న శ్రమ క్రమాలుగా మారుస్తాయి. కానీ కార్మికుడి పైన శ్రమభారం విపరీతంగా పెరిగిపోతుంది. అలసటనేది లేకుండా అతివేగంగా పనిచేసే యంత్రాలతో పోటీపడి కార్మికుడు రోజంతా ప్రతిక్షణమూ శ్రమ చేయవలసి వుంటుంది. **తన యిష్టానుసారం శ్రమ సాధనాలను వుపయోగించి శ్రమచేసే శ్రామికుడు కాస్తా, శ్రమ సాధనాల అదుపాజ్ఞలకు లోబడి పనిచేయవలసి వస్తుంది. పెట్టుబడిగా వున్న శ్రమ సాధనాలే కార్మికుణ్ణి శాసిస్తాయి, నిర్బంధిస్తాయి. స్వయంగా కార్మికుడే యంత్రానికి తగిలించబడ్డ ఒక విడి భాగంగా మారిపోతాడు.**

*"ఉత్పత్తి క్రమాన్ని మనం, అది ఒక సామాన్యమైన శ్రమక్రమం అనే దృక్కోణం నుండి పరిశీలించినట్లయితే, శ్రామికునికి ఉత్పత్తి సాధనాలతో వుండే సంబంధం, పెట్టుబడిగా వుండడమనే వాటిలక్షణంతో వుండే సంబంధంకాదు; అవి, తెలివితేటలతో కూడిన తన స్వంత ఉత్పాదక కార్యకలాపానికి సంబంధించిన* పాదార్థిక సాధనాలు కావడమనేదానితో మాత్రమే వుండే సంబంధం. *ఉదాహరణకు తోళ్ళ శుద్ధినే తీసుకుంటే, తోళ్లను అతడు సామాన్యమైన శ్రమలక్ష్యంగానే పరిగణించి వ్యవహరిస్తాడు. అంతేగానీ, తాను శుద్ధి చేస్తున్న తోలు ఎవరిదో ఆ పెట్టుబడిదారునితో వ్యవహరించడు. అయితే, ఉత్పత్తి క్రమాన్ని మనం, అది అదనపు విలువ సృష్టించబడే క్రమం అనే దృక్కోణం నుండి పరిశీలించడం మొదలు పెట్టడంతోనే పరిస్థితి భిన్నంగా మారిపోతుంది. ఉత్పత్తి సాధనాలిక ఒక్కసారిగా యితరుల శ్రమను పీల్చేటటువంటి సాధనాలుగా మారిపోతాయి. ఇప్పుడిక ఉత్పత్తి సాధనాలను ఉపయోగించేది శ్రామికుడెంత మాత్రమూ*





*కాదు, ఉత్పత్తి సాధనాలే కార్మికుణ్ణి ఉపయోగిస్తాయి."* (కాపిటల్ - I, చాప్టర్ - 11, పేజీ. 338-339)

పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధమనేది ఎప్పుడైనా, ఎక్కడైనా సరే ఇటు అదనపు విలువ దోపిడీ సంబంధంగానూ, అటి మొత్తం ఉత్పత్తి క్రమంలో కార్మికుని శాసించే నిర్బంధించే సంబంధంగానూ కూడా వుంటుంది. ఉత్పత్తి క్రమంలో కార్మికునిపై పెట్టుబడి ప్రయోగించే ఈ నిర్బంధమనేది తారస్థాయికి చేరడమే కాదు, అంతకన్నా ముఖ్యంగా అది ఒక సాంకేతికపరమైన నిర్బంధంగా మారిపోతుంది. కార్మికుడు శ్రమ పరికరాలచే అదుపాజ్ఞలకు లొంగివుండే దాసునిగా మార్చివేయబడతాడు.

*"ఫ్యాక్టరీ పని నాడీ వ్యవస్థను పూర్తిగా పీల్చివేస్తుంది. కండరాల బహుముఖ చలనానికి స్వస్తి పలుకుతుంది. శారీరక, భౌద్ధిక కార్యకలాపాల్లో స్వేచ్ఛ రవంతయినా మిగలకుండా లాగేసుకుంటుంది. యంత్రం శ్రామికునికి పని నుండి విడుపే లేకుండా చేస్తుంది. కాబట్టి, శ్రమ సులువు కావడమనేది కూడా ఒక విధమైన చిత్రహింసగానే మారుతుంది, పనిలోని ఆసక్తినంతటినీ హరించివేస్తుంది. ...... ఆటోమేషన్‌కు జరిగే పరివర్తన వలన, సజీవ శ్రమను శాసించేటటువంటి పూర్తిగా పీల్చేసేటటువంటి నిర్జీవ శ్రమ రూపంలో, పెట్టుబడి రూపంలో శ్రమ పరికరం శ్రమక్రమంలో శ్రామికునితో తలపడుతుంది.*

*"శ్రామికుడు శ్రమ పరికరాల ఏకరీతి చలనానికి సాంకేతికంగా విధేయుడు కావడమూ, స్త్రీ పురుషులిరువురితోనూ, అన్ని వయస్సుల వారితోనూ కూడిన శ్రామిక ప్రజారాశి విలక్షణమైన పొందికా బారక్ క్రమశిక్షణకు దారితీస్తాయి. ఈ బారక్ క్రమశిక్షణ, ఫ్యాక్టరీలో ఒక పరిపూర్ణమైన వ్యవస్థగా విస్తరిస్తుంది. ....... పైనుండి చూసే (అజమాయిషీ చేసే) శ్రమను అది పూర్తిగా అభివృద్ధి చేస్తుంది, తద్వారా శ్రామిక ప్రజలను పనిచేసేవాళ్లు పైనుండి చూసే వాళ్లుగానూ, పారిశ్రామిక సైన్యంలోని ప్రైవేట్ సైనికులు, సార్జెంట్లుగానూ విభజిస్తుంది."* (కాపిటల్ - I, చాప్టర్ - 15, పేజీ. 462)

అందువలన, కార్మిక వర్గం విప్లవం ద్వారా పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధాలను రద్దు చేయడమంటే అర్థం, కేవలం ఉత్పత్తి సాధనాలపైన పెట్టుబడిదారీ యాజమాన్యాన్ని రద్దు చేయడం మాత్రమే కాదు. ఉత్పత్తి క్రమంలో కార్మికునికి ఎలాంటి అదుపుగానీ, స్వేచ్ఛగానీ లేకుండా చేసే ఈ పెట్టుబడిదారీ తరహా ఉత్పత్తి క్రమాన్ని రద్దు చేయడం కూడా అని గుర్తుంచుకోవాలి.

**మహిళలు, పిల్లలు కారుచౌకగా లభించే శ్రమశక్తిగా మారుతారు:** పెట్టుబడిదారీ ఉత్పత్తి నిరంతరాయంగా జరగాలంటే శ్రమ శక్తి కూడా నిరంతరాయంగా పునరుత్పత్తి కావాలని యింతకుముందు చెప్పుకున్నాం. కార్మికుడు తన కుటుంబాన్ని (తనపై ఆధారపడివున్న కుటుంబ సభ్యులను) పోషించుకోవడం శ్రమశక్తి పునరుత్పత్తికి అవసరమనేది తేలికగానే అర్థమౌతుంది. అయితే కార్మికుని భార్య, తల్లి, (కొంతవరకూ పిల్లలు) చేసే "ఇంటిపని"కీ అదనపు విలువకూ వున్న సంబంధం మాత్రం అంత

ఈ పద్ధతి మనదేశంలో కూడా విస్తృతంగా వాడుకలో వుంది. "రేషనలైజేషన్" కూడా ప్రధానంగా టేలరిజం యొక్క ఆధునిక రూపమే. "ఇన్‌సెంటివ్" పేరిట, "ప్రొడక్షన్ బేస్‌డ్ బోనస్" పేరిటా యింకా పలు రూపాలలో ఈ పద్ధతి బాగా వాడుకలో వుంది.

**ఫోర్డిజం:** కార్మికుడు పనిచేయవలసి వున్న వస్తువును కన్వేయర్ బెల్ట్‌పై వుంచుతారు. టేలరిజంలో వలె లెక్కలుగట్టి ఆ ప్రకారం నిర్ణీతకాలంలో బెల్ట్ తిరిగేట్లుగా చేస్తారు. కార్మికులు ఆ బెల్ట్ వేగానికి సమానమైన వేగంతో పనిచేయవలసి వుంటుంది. కార్మికులు ఆ వేగానికి అలవాటు పడేకొద్దీ బెల్ట్ వేగం పెంచబడుతుంటుంది.

**రేషనలైజేషన్, రీ ఆర్గనైజేషన్:** రేషనలైజేషన్, రీ ఆర్గనైజేషన్‌ల పేరిట జరిగేది కూడా ప్రధానంగా శ్రమ తీవ్రతను పెంచడమే. అయితే రేషనలైజేషన్‌లో శ్రమ తీవ్రతను **పెంచడంతోపాటూ సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగు పరచడమనేది కూడా వుంటుంది.** ప్రధానమైనది మాత్రం శ్రమ తీవ్రతను పెంచడమే.

ఉత్పత్తిని బట్టి వేతనం, లాభాలలో వాటా వంటి వేతన పద్ధతులుకూడా కార్మికుల శ్రమశక్తిని పీల్చి పిప్పి చేయడానికి వుద్దేశించినవే.

## వేతనాలు

వేతనం లేదా కూలి అంటే డబ్బు రూపంలోని శ్రమశక్తి విలువ అని మనం యిప్పటికే చెప్పుకున్నాం. సరుకుగా అమ్ముడుపోయేది శ్రమ శక్తేగాని శ్రమ కాదని కూడా చెప్పుకున్నాం. కానీ వాస్తవంగా కార్మికునికి వేతనం చెల్లించబడుతున్నప్పుడు అది అతడి శ్రమ శక్తి విలువగా గాక మొత్తం పని దినంలో అతడుచేసిన మొత్తం శ్రమకు ప్రతిఫలంగా చెల్లించబడుతుంది. కార్మికుని పని దినంలోని అదనపు శ్రమకాలానికి పెట్టుబడిదారుడు ఎలాంటి ప్రతిఫలమూ చెల్లించడని మనకు తెలుసు. కానీ పైకి చూడడానికి మాత్రం వేతనం కార్మికుడు పనిచేసిన మొత్తం శ్రమకాలానికి చెల్లించేదిగానే కనబడుతుంది. కార్మికుడు చేసిన మొత్తం శ్రమకు ప్రతిఫలంగానే కనబడుతుంది.

కార్మికుని వేతనం 10 రూ.లనీ, పనిదినం 10 గంటలనీ అనుకుందాం. పెట్టుబడిదారుడు తాను గంటకు 1 రూ. చొప్పున 10 గంటల శ్రమనూ 10 రూ.లు చెల్లించి కొన్నానని చెబుతాడు. పెట్టుబడిదారుడు చెప్పడమే కాదు కార్మికుడు కూడా తాను తన శ్రమను గంటకు 1 రూ. చొప్పున అమ్ముకున్నాననే అనుకుంటాడు. అంటే **వేతనం శ్రమ ధరగా వ్యవహరించబడుతూ వుంది.** వేతనం శ్రమకు చెల్లించే ధర అని అనుకుంటే కార్మికుని శ్రమకు పూర్తి ప్రతిఫలం చెల్లించబడినట్లే అవుతుంది. ఏ సరుకు విలువ నైనా డబ్బు రూపంలో ధర అంటాం. వేతనం అంటే నిజానికి శ్రమశక్తి ధరే అయివుండాల్సింది. కానీ, వేతనం మొత్తం పని దినానికి చెల్లించబడుతున్న వేతనంగా శ్రమ ధరగా వ్యవహరించబడుతూ వుంది. పెట్టుబడిదారుడే కాదు కార్మికులు కూడా వేతనం అంటే రోజులో తాముచేసిన మొత్తం శ్రమకు ప్రతిఫలంగా భావిస్తుంటారు.





యిది కూడా ఒకటి. ఈ అంశాన్ని తరువాత చూద్దాం.)

ఇలా, పెట్టుబడిదారీ విధానం కార్మిక మహిళకు "స్వేచ్ఛ"ను కల్పించింది. భార్యగా, తల్లిగా "విలువ" లేని ఇంటిపని చేస్తూనే, విలువను సృష్టించే వేతన బానిసలుగా సామాజిక శ్రమలో పాల్గొని పెట్టుబడిదారునికి అదనపు విలువను సృష్టించి యిచ్చే "స్వేచ్ఛ" కార్మికవర్గ మహిళకు లభించింది. పెట్టుబడిదారీ సమాజంలో కార్మికవర్గ మహిళకు లభించే "స్వేచ్ఛ" అంటే పితృస్వామ్యపు సంకెళ్ళతో పాటూ వేతన బానిసత్వపు సంకెళ్ళను కూడా మోసే స్వేచ్ఛే.

పసిపిల్లల లేతశరీరాలు సైతం అదనపు విలువ వనరుగా – కారుచౌక వనరుగా పెట్టుబడిదారీవర్గం గుర్తించింది. అత్యంత నాగరికమైనదిగా చెప్పుకునే పెట్టుబడిదారీ విధానం బాలకార్మికుల రక్తాన్ని పీల్చేసే రక్కసి వ్యవస్థగా తన పాశవిక స్వభావాన్ని నగ్నంగా బయటపెట్టుకుంది.

*"యంత్రాలు ఏ మేరకైతే కండరాల శక్తిని అనవసరం చేస్తాయో ఆ మేరకు అవి, కండర బలం తక్కువగా వున్న శ్రామికులనూ, శారీరకమైన అభివృద్ధి యింకా అసంపూర్ణంగానే వుండి అవయవాలు యింకా లేతగానే వున్న శ్రామికులనూ పనిలో పెట్టే సాధనాలు అవుతాయి. అందువలన, యంత్రాలనుపయోగించే పెట్టుబడిదారులు మొట్టమొదటగా కోరుకునేది మహిళల, బాలల శ్రమనే. పెట్టుబడి ప్రత్యక్ష ఆధిపత్యం క్రింద యంత్రాలు లింగ లేదా వయో విచక్షణ లేకుండా శ్రామికుని కుటుంబంలోని ప్రతిఒక్కరినీ వేతన శ్రామికులుగా మారుస్తాయి. తద్వారా శ్రమకూ, శ్రామికులకూ ప్రత్యామ్నాయం కాగల యంత్రాలు, వేతన శ్రామికుల సంఖ్యను పెంచే సాధనంగా మారుతాయి."* (కాపిటల్ - I, చాప్టర్ - 15, పేజీ. 431)

*"శ్రమ శక్తి విలువను నిర్ణయించేది ఒక శ్రామికుని పోషణకు అవసరమయ్యే శ్రమకాలం మాత్రమే కాదు. అతడి కుటుంబ పోషణకు అవసరమయ్యే శ్రమ కాలం కూడా దాన్ని నిర్ణయిస్తుంది. ఆ కుటుంబంలోని ప్రతిఒక్కరినీ శ్రమ మార్కెట్లోకి యీడ్వడం ద్వారా యంత్రాలు, అతడి శ్రమశక్తి విలువను మొత్తం కుటుంబానికి సర్దుబాటు చేస్తాయి. ఇలా యంత్రాలు అతడి శ్రమ శక్తి విలువను తగ్గించివేస్తాయి. నలుగురు శ్రామికులున్న కుటుంబం శ్రమశక్తిని కొనడానికయ్యే వ్యయం, యింతకు ముందు కుటుంబ యజమాని శ్రమశక్తిని కొనడానికయ్యే వ్యయంకన్నా బహుశా ఎక్కువే కావచ్చును. అయితే, ఫలితంగా యిప్పుడు ఒకరోజు శ్రమకు బదులుగా నాలుగు రోజుల శ్రమ లభిస్తుంది. నలుగురి అదనపు శ్రమ ఒకరి అదనపు శ్రమకన్నా ఎంత ఎక్కువగా వుంటుందో దానికనుగుణంగానే వారి (శ్రమశక్తి) ధర కూడా పడిపోతుంది. ఆ కుటుంబం బతకగలగడానికిగానూ యిప్పుడిక ఆ నలుగురూ తప్పనిసరిగా పనిచేయవలసి వుండడమేకాదు, పెట్టుబడిదారుని కోసం వాళ్లు అదనపు శ్రమకాలాన్ని పెంచవలసి వుంటుంది. అందువలన, పెట్టుబడియొక్క దోపిడీ శక్తికి ప్రధాన లక్ష్యంగా వుండేటటువంటి మానవ వనరును* **(Human Material)** *యంత్రాలు*

*విస్తరింపజేస్తాయనీ, అదే సమయంలో అవి దోపిడీ తీవ్రతను పెంచుతాయనీ మనకు విశదమవుతుంది."* (కాపిటల్ - I చాప్టర్ - 15, పేజీ. 431-32)

మొదటి ప్రపంచ యుద్ధం తరువాత అమల్లోకి వచ్చిన "రేషనలైజేషన్", "రీ ఆర్గనైజేషన్" లు శ్రమను మరింత సులువుగా మార్చడమే గాదు, మొత్తంగా శ్రామికశక్తిలోని అత్యధిక భాగాన్ని దాదాపుగా నైపుణ్యంలేని శ్రామికులుగా, లేదా అర్ధనిపుణ శ్రామికులుగా మార్చేసాయి. ఉదాహరణకు, అమెరికాలోని ఫోర్డ్ వర్క్సులో 43% కార్మికులకు ఏ శిక్షణా అవసరంలేదు-ఒకరోజు వారికి పనిని వివరిస్తే సరిపోతుంది; 36% కార్మికులకు ఒకరోజునుండి వారం వరకూ శిక్షణ అవసరం; ఏడాదినుండి ఆరేళ్ళ వరకూ శిక్షణ అవసరమైన నిపుణ కార్మికులు 1% మాత్రమే (ఇదికూడా 1930 ల నాటి అంచనా). ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కార్మికులుగా స్త్రీ పురుషుల మధ్య తేడాలను తుడిచేస్తున్నది. కానీ నేటికీ మహిళా కార్మికుల శ్రమ శక్తికి చెల్లించే ధర పురుషులకు చెల్లించే దానికన్నా ప్రపంచ వ్యాప్తంగా తక్కువగానే వుంది.

**శ్రమతీవ్రత విపరీతంగా పెరిగిపోతుంది:** కార్మికవర్గం సాగించిన వీరోచిత పోరాటాల కారణంగా పనిదినాన్ని పొడిగించే అవకాశాలు పరిమితమైపోయాయి. పనిదినం నిడివి తగ్గించబడడం వలన (10 గంటల పనిదినం, 8 గంటల పనిదినం చట్టబద్ధం కావడంవలన) పెట్టుబడిదారుడు అలా కుదించబడిన శ్రమకాలంలోనే సాధ్యమైనంత ఎక్కువగా శ్రమ శక్తిని పిండేసుకోవడానికి ప్రయత్నించసాగాడు. ఫలితంగా శ్రమ తీవ్రత విపరీతంగా పెరిగిపోయింది. నిర్ణీతకాలంలో వెచ్చించబడే శ్రమ పరిమాణాన్ని పెంచడాన్ని లేదా నిర్ణీత కాలంలో కార్మికుడు చేసే శ్రమ పరిమాణాన్ని పెంచడాన్ని శ్రమ తీవ్రత(Intensity of Labour)ను పెంచడం అని అంటారు. యంత్రాలవేగాన్ని పెంచడం, శ్రమకోటాలను నిర్దేశించడం, ఉత్పత్తినిబట్టి వేతనం(piece wage) మొదలైన పద్ధతులను అనుసరించడం ద్వారా పెట్టుబడిదారుడు నిర్ణీత శ్రమకాలంలోనే కార్మికుని చేత మునుపటికన్నా ఎక్కువ శ్రమ చేయిస్తాడు.

శ్రమతీవ్రత పెరగడం, శ్రమ ఉత్పాదకత పెరగడం రెండింటికీ మధ్య తేడాను గుర్తుంచుకోవడం అవసరం. శ్రమ ఉత్పాదకత పెరగడమనేది సాంకేతికపరమైన ప్రగతివలనా, శ్రమ పరికరాల అభివృద్ధి వలనా సంభవిస్తుంది. సాంకేతిక పరిజ్ఞానంలో ఎలాంటి మార్పు రాకుండానే, వున్న పరిస్థితులలోనే యంత్రాలవేగాన్ని పెంచడం వంటి చర్యలద్వారా కార్మికుడు నిర్ణీతకాలంలో చేసే శ్రమపరిమాణాన్ని పెంచడాన్ని శ్రమతీవ్రత పెంచడం అంటాము. శ్రమతీవ్రత పెరగడం వలన కార్మికుడు మునుపటికన్నా ఎక్కువగా తన శారీరక మానసిక శక్తులను వినియోగించవలసి వుంటుంది. శ్రమతీవ్రత రెట్టింపు కావడమంటే కార్మికుడు రెండురోజుల పనిని ఒకేరోజులో చేస్తున్నాడని అర్థం.

శ్రమతీవ్రత పెంచడం వలన అవసర శ్రమకాలం తగ్గుతుంది; సాపేక్షిక అదనపు విలువ పెరుగుతుంది. ఇంతకుముందు అధిక అదనపు విలువను వివరించడానికి తీసుకున్న ఉదాహరణనే (పేజీ నం. 27) తీసుకుందాం. అయితే కార్మికుడు రోజుకు





ఉత్పత్తిచేసే వస్తువులసంఖ్య రెట్టింపు కావడానికి కారణం, కొత్తయంత్రాలు రావడం కాదు శ్రమతీవ్రత ( పాత యంత్రాలవేగం) రెట్టింపు కావడం అనుకుందాం.

**అవసర శ్రమకాలం = 5 గంటల**

**అదనపు శ్రమకాలం = 5 గంటలు,**

| అవసర శ్రమకాలం 5 గంటలు | అదనపు శ్రమకాలం 5 గంటలు |
|---|---|

**అదనపు విలువ = 10 రూ.**

**అదనపు విలువ రేటు** $= \frac{5}{5} \times 100 = 100\%$

**యంత్రాలవేగం రెట్టింపయ్యాక,**

**అవసర శ్రమకాలం = 2½ గంటలు**

**అదనపు శ్రమకాలం = 7½ గంటలు,**

| అవసర శ్రమకాలం 2½ గం. | అదనపు శ్రమకాలం 7½ గం. |
|---|---|

**అదనపు విలువ = 30 రూ.**

**అదనపు విలువ రేటు** $= \frac{7½}{2½} \times 100 = 300\%$

కార్మికుల శ్రమ శక్తిని పీల్చి పిప్పిచేసే పద్ధతులు (Seveating Systems) కొన్నింటిని చూద్దాం:

**టేలరిజం:** పెట్టుబడిదారుడు తన ఫ్యాక్టరీలోని అత్యంత బలవంతులూ, నిపుణులూ అయిన కార్మికులకు ఒక్కొక్క శ్రమ క్రమాన్ని చేయడానికి ఎంతకాలం పడుతుందనేదాన్ని సెకన్లతో సహా ఖచ్చితంగా కొలుస్తాడు. ఆ లెక్కల ఆధారంగా ఒక్కొక్క విభాగంలోని కార్మికులూ యింత కాలంలో యింత పనిని చేయాలని నిర్ణయిస్తాడు. ఆ పనినిబట్టి వేతనం నిర్ణయిస్తాడు. అంత పనిని చేయలేని కార్మికులకు వేతనాలలో కోత విధిస్తాడు.

ధరను చెల్లించేమాట నిజమే. కానీ "ఓవర్‌టైం" లో వెచ్చించబడే శ్రమ శక్తి విలువతో పోలిస్తే యిలా ఎక్కువగా చెల్లించేది అత్యల్పం. అంటే "ఓవర్‌టైం" కు లభించే అధికవేతనం నిజానికి ఓవర్‌టైంలో వెచ్చించే శ్రమ శక్తి విలువకన్నా కొన్నిరెట్లు తక్కువగా వుంటుంది. "ఓవర్‌టైం" లో కార్మికుడు కోల్పోయే శ్రమ శక్తిని తిరిగి పుంజుకోవడానికి లేదా పునరుత్పత్తి చేయడానికి యీ వేతనం ఎంతమాత్రమూ సరిపోదు. ఫలితంగా, సాధారణంగా దాదాపు 30 ఏళ్ళపాటూ కార్మికునిలో వుండే శ్రమ శక్తి కాస్తా 15 లేదా 20 ఏళ్ళకే హరించుకుపోతుంది. కార్మికుడు అకాల మరణానికీ, అకాల వృద్ధాప్యానికీ, అనారోగ్యాలకూ గురవుతాడు. "ఓవర్‌టైం" వలన శ్రమ శక్తి పీల్చి పిప్పిచేయబడి కార్మికుడు జవసత్వాలు కోల్పోతాడు. అంతే కాదు, "ఓవర్‌టైం" కార్మికవర్గంలో పోటీతత్వాన్ని పెంపొందింపజేస్తుంది, ఐక్యతను దెబ్బతీస్తుంది. అందువలన కార్మికవర్గం "ఓవర్‌టైం" ను వ్యతిరేకించాలి.

మరి యింతకూ కార్మికులు స్వచ్ఛందంగానే "ఓవర్‌టైం" పనిచేయడానికి ఎందుకు సిద్ధపడతారు? వేతనాలు చాలా అల్పస్థాయిలో వుండడం వలన కార్మికవర్గానికి ఓవర్‌టైం పనిచేయడం తప్ప గత్యంతరంలేని పరిస్థితి ఏర్పడుతుంది. మనదేశంలో కార్మికులు తరచుగా రెండు షిఫ్టులు వరుసగా పనిచేయడం, కొన్ని సందర్భాలలో మూడు షిఫ్టులు పనిచేయడం కూడా కనబడుతుంది. మనదేశం వంటి వెనుకబడిన దేశాలలో "ఓవర్‌టైం" కు సాధారణంగా అధిక వేతనాలు చెల్లించడం కూడా వుండదు లేదా చాలా స్వల్పంగా మాత్రమే ఎక్కువ వేతనం చెల్లిస్తుంటారు.

శ్రమ శక్తి సప్లయి పుష్కలంగా వుండగా, పెట్టుబడిదారుడు ఓవర్‌టైం పని ఎందుకు చేయిస్తాడు? డిమాండు పరిస్థితులననుసరించి స్వల్పకాలంలో, పరిమిత కాలంపాటు ఉత్పత్తిని పెంచడానికి సాధారణంగా పెట్టుబడిదారులకు ఓవర్‌టైం పని అవసరమవుతుంది. అయితే, పెట్టుబడిదారులు కార్మికులకు విద్య, వైద్యం, వసతి, తదితర సౌకర్యాలను కల్పించవలసి వుండే సందర్భాలలో, ఓవర్‌టైం, ఉత్పత్తికి అవసరమయ్యే కార్మికుల సంఖ్యను తగ్గించడం ద్వారా ఆ వ్యయాలను కనిష్టం చేస్తుంది; మరో విధంగా చెప్పాలంటే శ్రమ శక్తిని కొనడానికి వెచ్చించవలసిన అస్థిర పెట్టుబడి మొత్తాన్ని తగ్గిస్తుంది.

## ఉత్పత్తినిబట్టి వేతనాలు (Piece Wages)

ఈ పద్ధతిలో ఒక నిర్ణీత కాలప్రమాణంలో (ఒక గంట లేక పనిదినంలో) కార్మికుడు ఉత్పత్తి చేసే సరుకులు లేక సరుకు భాగాల మొత్తాన్నిబట్టి కార్మికుని సంపాదన (చెల్లించబడే వేతనం) ఆధారపడి వుంటుంది. ఈ రూపంలో చెల్లించబడే వేతనాలను ఫలితాన్నిబట్టి చెల్లించబడే వేతనాలు (Payment by results) అంటారు. కాలాన్నిబట్టి వేతనాల రూపం యొక్క మార్పుజేయబడిన మరొక రూపమే ఉత్పత్తినిబట్టి వేతనాలని మార్క్స్ చెప్పాడు. నిజానికి ఒక్కొక్క సరుకు భాగానికి చెల్లించవలసిన రేటును పెట్టుబడిదారుడు, (1) ఒక్కొక్క పని దినానికి కార్మికునికి చెల్లించే కాలాన్నిబట్టి



33

అంటే శ్రమశక్తి ధర, శ్రమశక్తి ధరగా గాక శ్రమధర అన్న ముసుగులో వ్యక్తమౌతుంది.

*"వేతనాలు అంటే శ్రమ విలువ లేదా శ్రమ ధరలాగా కనిపిస్తాయేగానీ, కావు. వేతనాలు శ్రమ శక్తి విలువ లేదా శ్రమ శక్తి ధరయొక్క ప్రచ్ఛన్న రూపం మాత్రమే."* వేతనం యిలా శ్రమ శక్తి ధరగాకాక శ్రమ ధర అనే ముసుగులో వ్యక్తం కావడం వలన అదనపు విలువ దోపిడీ కప్పబడిపోతుంది. కార్మికుడు సైతం తనకు రోజుపనికి ప్రతిఫలం ముట్టిందనే భ్రమిస్తాడు.

*"బానిస శ్రమలో, బానిస తన స్వంత మనుగడకు అవసరమయ్యే సాధనాల (జీవనాధార సాధనాల - అను) విలువను తిరిగి భర్తీ చేయడం కోసం చేసే శ్రమ కూడా, అంటే, వాస్తవానికి పనిదినంలో అతడు కేవలం తన కోసమే పనిచేసే భాగం కూడా అతడికి తన యజమాని కోసం చేసే శ్రమగానే కనిపిస్తుంది. బానిస శ్రమ అంతా ప్రతిఫలం చెల్లించని శ్రమ* ***(Unpaid Labour)*** *గానే కనిపిస్తుంది. తద్విరుద్ధంగా వేతన శ్రమలో, అదనపు శ్రమ లేదా ప్రతిఫలం చెల్లించని శ్రమ కూడా ప్రతిఫలం చెల్లించబడిన శ్రమగానే కనిపిస్తుంది. అక్కడ (బానిస శ్రమలో) యాజమాన్య సంబంధం బానిస తన కోసం చేసే శ్రమను కప్పిపుచ్చుతుంది; యిక్కడ డబ్బు సంబంధం ప్రతిఫలం చెల్లించని శ్రమను కప్పిపుచ్చుతుంది."* (కాపిటల్ -I, పేజీ. 591-92)

**వేతనాలు శ్రమ శక్తి విలువకన్నా తక్కువగానే వుంటాయి:** మనమింతకు ముందు అదనపు విలువను విశ్లేషంచేటప్పుడు శ్రమ శక్తితో సహా అన్ని సరుకులూ విలువలకే అమ్ముడు పోతాయని వూహించాం. అంటే శ్రమ శక్తి సప్లయి, డిమాండు కూడా సమానంగా వుంటాయని భావించాం. కానీ పెట్టుబడిదారీ విధానంలో సాధారణంగా ఎప్పుడూ నిరుద్యోగం వుంటుంది. పైగా అది నానాటికీ పెరిగే ధోరణి వుంటుంది. అంటే శ్రమ శక్తి సప్లయి ఎప్పుడూ డిమాండును మించిపోయి వుంటుంది. ఫలితంగా **వేతనాలు సాధారణంగా శ్రమ శక్తి విలువ కన్నా తక్కువగానే వుంటాయి.**

**వేతనాల రూపాలు:** పెట్టుబడిదారులు కార్మికులకు చెల్లించే వేతనాలు రకరకాల రూపాల్లో వుంటాయి. అయితే అవన్నీ కూడా ప్రాథమికంగా కాలాన్నిబట్టి వేతనం (Time Wage), ఉత్పత్తిని బట్టి వేతనం (Piece Wage) అనే రెండు రూపాలకు చెందినవిగావుంటాయి.

## *వేతనాలు - వేతనరూపాలు*

వేతనం అంటే శ్రమ శక్తి విలువకు గానూ చెల్లించబడే డబ్బు అనీ లేదా డబ్బు రూపంలోని శ్రమ శక్తి విలువ అని మనకు తెలుసును. అయితే వేతనం కార్మికుని శ్రమ శక్తికి చెల్లించే ధరగా కాక, కార్మికుడు చేసిన మొత్తం శ్రమకు చెల్లించే ధరగా వ్యక్తమౌతుందనీ, శ్రమ శక్తి విలువ యిలా శ్రమ ధరగా వ్యక్తం కావడం అదనపు విలువ దోపిడీని కప్పిపుచ్చుతుందనీ యింతకు ముందు చెప్పుకున్నాం. శ్రమ ధర అనే ముసుగులో వ్యక్తమయ్యే శ్రమశక్తి ధర అయిన వేతనాన్ని పెట్టుబడిదారులు వివిధ పద్ధతుల్లో చెల్లిస్తుంటారు. ఇప్పుడు మనం వేతనాల రూపాలను పరిశీలిద్దాం.

వేతన రూపాలను పరిశీలించడానికి ముందుగా మనం ఒక విషయం గుర్తుంచుకోవాలి. కార్మికుడు ఎప్పుడూ పెట్టుబడిదారునికి తన శ్రమ శక్తిని అరువుకే అమ్ముతాడు. పెట్టుబడిదారుడు ఒకరోజుపాటూ, లేదా ఒక వారంపాటూ లేదా ఒక నెలపాటూ కార్మికుని శ్రమ శక్తిని వాడుకున్న తరువాతనే (కార్మికుడు శ్రమ చేసిన తర్వాతనే) వేతనం చెల్లిస్తాడు. మరోవిధంగా చెప్పాలంటే కార్మికుని శ్రమ శక్తి సృష్టించిన విలువలో నుండి ఒకభాగాన్ని పెట్టుబడిదారుడు కార్మికునికి వేతనంగా చెల్లిస్తాడు.

### కాలాన్నిబట్టి వేతనం (Time Wages)

కార్మికుడు పనిచేసే కాలాన్నిబట్టి చెల్లించే వేతనాన్ని టైం వేజ్ లేదా కాలాన్నిబట్టి వేతనం అంటారు. కార్మికుడు ఎంతకాలం (ఒకరోజు లేదా ఒకవారం లేదా ఒకనెల) పనిచేస్తే అంతకాలానికి వేతనం చెల్లించబడుతుంది. (పనిదినం లేదా రోజుకు ఎన్నిగంటలు పనిచేయాలి అనేది కార్మికుణ్ణి పనిలోకి తీసుకోకముందే నిర్ణయించబడివుంటుంది).

ఉదాహరణకు, పెట్టుబడిదారుడు రోజుకు 10 రూపాయల వేతనం చెల్లించి, కార్మికునిచేత 10 గంటలు పనిచేయిస్తాడనుకుందాం. ఈ 10 రూపాయల వేతనం నిజానికి కార్మికుని శ్రమశక్తి విలువకు సమానమైన విలువ మాత్రమే. కానీ వేతనం అంటే రోజుపనికి చెల్లించబడే ప్రతిఫలంగా వ్యవహరించబడుతుందని మనకు తెలుసును. అందువలన పెట్టుబడిదారుడు 10 గంటల శ్రమ ధర 10 రూపాయలనీ, ఒక్కొక్క పనిగంట ధర సగటున 1 రూపాయి అనీ చెబుతాడు. కార్మికులు సైతం యిలాగే భావిస్తారు. ఇలా కాలాన్నిబట్టి చెల్లించే వేతనం అదనపు విలువ దోపిడీని కప్పిపుచ్చుతుంది.

అంతేకాదు కాలాన్నిబట్టి చెల్లించే వేతనం పెట్టుబడిదారుడు శ్రమ శక్తి ధరను దాని విలువకన్నా తగ్గించి వేయడానికి తోడ్పడుతుంది. ఇది రెండు విధాలుగా జరగవచ్చు: 1) పనిగంటల తగ్గింపుతో పాటూ వేతనం తగ్గింపు ; 2) ఓవర్‌టైం పని.

**1) పనిగంటల తగ్గింపుతోపాటూ వేతనం తగ్గింపు :** కాలాన్నిబట్టి వేతనం, ఒక్కొక్క పనిగంటకు గానూ కార్మికునికి చెల్లించబడే ప్రతిఫలంగా (లేదా శ్రమ ధరగా) వ్యక్తం అవుతుందని చూసాం. పెట్టుబడిదారుడు ఏదైనా కారణం వలన రోజుకు ఆరుగంటలే లేదా వారానికి 36 గంటలే పనిచేయించుకునేట్లయితే రోజుకి 10 రూపాయల వేతనం లేదా వారానికి 60 రూపాయల వేతనం చెల్లించడు. రోజుకి (6x1) 6 రూపాయలు వారానికి (36x1) 36 రూపాయలు మాత్రమే చెల్లిస్తాడు. కార్మికుని శ్రమశక్తి విలువ (రోజుకి) 10 రూపాయలు అని మనకు తెలుసును. కానీ రోజు వేతనం మాత్రం 6 రూపాయలు మాత్రమే వుంటుంది. తక్కువ పరిమాణంలో సరుకును (శ్రమను) కొన్నాను కాబట్టి తక్కువ ధర చెల్లిస్తున్నానని పెట్టుబడిదారుడు చెబుతాడు. తక్కువకాలం శ్రమచేసాను కాబట్టి తక్కువ వేతనం పొందుతున్నానని కార్మికుడు భావిస్తాడు

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక ఉత్పత్తి పద్ధతులు శ్రమతీవ్రతను విపరీతంగా పెంచాయని మనకు తెలుసు. 7 గంటల పనిదినాన్ని, వారానికి 36 గంటల పనిని





కార్మికవర్గం డిమాండు చేయసాగింది (సామ్రాజ్యవాద దేశాలలో). పెట్టుబడిదారీ వర్గపు ఏజెంట్లయిన సోషల్ డెమోక్రాటిక్, సంస్కరణవాద ట్రేడ్ యూనియన్ నాయకులు పనిగంటల తగ్గింపుతో పాటూ వేతనం తగ్గింపు కూడా "సహజమైనది" గానే ఆమోదిస్తూ వచ్చారు. పనిభారం తగ్గించుకోవడం కోసం కార్మికుడు శ్రమచేసే కాలాన్ని తగ్గించుకోదలుచుకుంటే, ఆమేరకు వేతనాన్ని కూడా తగ్గించుకోక తప్పదనేది వారి వాదన. (10 గంటల పనికిగానూ 10 రూపాయలు వేతనం చెల్లిస్తున్నారు కాబట్టి, పనిదినాన్ని 8 గంటలకు తగ్గిస్తే గంటపనికి రూపాయిచొప్పున 8 గంటల శ్రమధర లేదా వేతనం 8 రూపాయలు కావడం సహజమేననేది వారి వాదన). ఇలా విద్రోహకర ట్రేడ్ యూనియన్ నాయకత్వం పెరిగిన పనిభారాన్ని తగ్గించుకోవడం కోసం కార్మికవర్గం చేపట్టిన పోరాటాన్ని పెట్టుబడిదారీ వర్గానికే లాభదాయకమైనదిగా మార్చింది. ప్రత్యేకించి ఆర్థిక వ్యవస్థ రిసెషన్‌లో వున్నపుడు పెట్టుబడిదారులు కార్మికులు పనిచేసే గంటలను దానితోపాటూ వేతనాన్ని తగ్గించడం పరిపాటి అయిపోయింది. వేతనం శ్రమ శక్తి పునరుత్పత్తికి గానూ అవసరమయ్యే విలువ అన్న విషయాన్ని మనం దృష్టిలో వుంచుకుంటే "కాలాన్నిబట్టి వేతనం" శ్రమ శక్తి ధరను దాని విలువకన్నా దిగజార్చేయడానికే తోడ్పడుతుందని సులువుగానే స్పష్టమౌతుంది.

**2. ఓవర్ టైం పని:** సాధారణ పనిదినం(Normal Work day)గా పరిగణించబడుతుండే కాలంలో పనిచేస్తున్న క్రమంలోనే కార్మికుల సకల శక్తులూ వుడిగి పోతుండడం మనం చూస్తూనే వున్నాం. కానీ కార్మికులు సాధారణంగా పనిదినాన్ని మించి "ఓవర్‌టైం" పనిచేయడానికి స్వచ్ఛందంగా సిద్ధమౌతుండడం, పోటీ పడుతుండడం మనం తరచుగా చూస్తూంటాం.

శ్రమ శక్తి అంటే సజీవమైన మానవుడు. యంత్రంలాగా రోజుకి 24 గంటలూ అతడు పనిచేయజాలడు. రోజులో కార్మికుడు ఎంతకాలం పనిచేయగలడు అనేది అతడు చేసే పనినిబట్టి, శ్రమ తీవ్రతనుబట్టి నిర్ణయమౌతుంది. ఏదేమైనా ఏవిధమైన శ్రమకైనా ఒక భౌతిక పరిమితి వుంటుంది. ఆ పరిమితిని దాటి పనిచేయాలంటే శ్రామికుడు మునుపటికన్నా అనేకరెట్లు ఎక్కువగా తన శారీరక మానసిక శక్తులను వినియోగించవలసి వుంటుంది. అంటే సాధారణ పనిదినంలో ఒక్కొక్క గంట పనిచేయడం కోసం ఖర్చుపెట్టే శ్రమశక్తి కన్నా, సాధారణ పనిదినాన్ని మించి ఒక్కొక్క గంట పనిచేయడం కోసం ఖర్చుపెట్టే శ్రమశక్తి ఎక్కువగా వుంటుంది. అంతేకాదు పనిదినం యింకాయింకా సుదీర్ఘమయ్యేకొద్దీ ఒక్కొక్కగంట పనిచేయడం కోసం ఖర్చుపెట్టవలసిన శ్రమ శక్తి పరిమాణం ఎక్కువౌతుంటుంది. (శ్రమచేయడమనే కాదు ఏపనిని తీసుకున్నప్పటికీ పనిని చేసేకాలం సుదీర్ఘమయ్యేకొద్దీ ఆపనిభారం యింకాయింకా పెరుగుతుండడమనేది ఎవరికైనా అనుభవంలోకి వచ్చే విషయమే.) అంటే సాధారణ పనిదినాన్ని మించి కార్మికుడు శ్రమ చేయడమంటే అతడు రెండు, మూడు లేదా నాలుగురోజుల శ్రమ శక్తిని ఖర్చు చేసేస్తున్నాడని అర్థం.

"ఓవర్‌టైం" లో పనిచేసే ప్రతిగంటకూ సాధారణంగా పెట్టుబడిదారుడు ఎక్కువ

| | | |
|---|---|---|
| మొదటి సంవత్సరం | } = | **8,00,000** స్థి.పె + **2,00,000** అస్థి.పె + |
| ఉత్పత్తయ్యే సరుకుల విలువ | | **2,00,000** అ.వి. = **12,00,000** రూపాయలు. |

పెట్టుబడిదారుడు అదనపు విలువను మొత్తాన్ని తన స్వంత వినియోగం కోసం ఖర్చు చేసాడనుకుంటే, రెండోయేడాది కూడా పెట్టుబడిదారుని వద్ద 10,00,000 రూపాయల పెట్టుబడే వుంటుంది.

| | | |
|---|---|---|
| రెండవ సంవత్సరం | } = | **8,00,000** స్థి.పె + **2,00,000** అస్థి.పె + |
| ఉత్పత్తయ్యే సరుకుల విలువ | | **2,00,000** అ.వి. = **12,00,000** రూపాయలు. |

అంటే పునరుత్పత్తి క్రమంలో ఉత్పత్తిస్థాయి విస్తరించలేదు, మొదటిస్థాయిలోనే జరిగింది. ఇలా ఒకే స్థాయిలో జరిగే పునరుత్పత్తిని సాధారణ పునరుత్పత్తి అంటారని చెప్పుకున్నాం. పెట్టుబడిదారీ సాధారణ పునరుత్పత్తి క్రమం రెండు ముఖ్యమైన వాస్తవాలను బట్టబయలు చేస్తున్నది:

1. పెట్టుబడి పెట్టి ఉత్పత్తి సాగించడం ద్వారా పెట్టుబడిదారుడు కార్మికునికి బ్రతకడానికి ఆధారం కల్పిస్తున్నాడనేది కట్టుకథ అని యిది తెలియజేస్తున్నది. ఉత్పత్తిక్రమంలో కార్మికుడు తన శ్రమశక్తిని పోషించుకోవడానికి, పునరుత్పత్తి చేయడానికి అవసరమయ్యే విలువ (అస్థి.పె.కి సమానమైన విలువ)ను మాత్రమేగాక, పెట్టుబడిదారుని పోషణకూ, అతడి విలాసవంతమైన జీవనానికి అవసరమయ్యే విలువను కూడా సృష్టిస్తున్నాడు. అందువలన కార్మికుణ్ణి పోషిస్తున్నది పెట్టుబడిదారుడు కాడు సరికదా, కార్మికుడే పెట్టుబడిదారుణ్ణి పోషిస్తున్నాడు.

2. పెట్టుబడిదారుడు పెట్టుబడి పెట్టాడు కాబట్టి అతడికి లాభాలు రావడం సమంజసమేనన్న భావన కార్మికవర్గంలో కూడా ఏదో ఒకమేరకు వుంటుంది. అయితే పెట్టుబడిదారుడు తన లాభాలకు మూలంగా చెప్పే పెట్టుబడంతా అదనపు విలువ రూపంలో కొల్లగొట్టబడిన కార్మికుల శ్రమశక్తి సృష్టించిన విలువేనని పెట్టుబడిదారీ పునరుత్పత్తి క్రమం స్పష్టంగా వెల్లడి చేస్తుంది. మనం పైన చెప్పుకున్న ఉదాహరణలోని పెట్టుబడిదారుడు యేడాదికి 2,00,000 రూపాయల చొప్పున స్వంత వినియోగానికి ఖర్చు చేస్తున్నాడు. అదనపు విలువ దోపిడీయే గాని లేని పక్షంలో ఐదేళ్ళలో అతడు పెట్టిన పెట్టుబడంతా (10,00,000 రూ.లు) ఖర్చయిపోయి వుండేది. కానీ ఆరోయేట కూడా అతడి దగ్గర 10,00,000 రూ.ల పెట్టుబడి వుంటుంది. ఈ పెట్టుబడంతా ఐదేళ్ళలో దోచుకోబడ్డ అదనపు విలువే తప్ప వేరుకాదు.

మార్క్స్ యిలా అంటాడు: ***"సంచయనాన్నంతటినీ వదిలేసి చూసినప్పటికీ, కేవలం ఉత్పత్తిని కొనసాగించడమే, మరోవిధంగా చెప్పాలంటే, సాధారణ పునరుత్పత్తి మాత్రమే, మొత్తం పెట్టుబడినంతటినీ కాస్త ముందూ వెనకగా సంచయనమైన పెట్టుబడిగా లేదా సంచయనమైన అదనపు విలువగా మార్చేస్తుంది."***

అందువలన, కార్మికవర్గం పెట్టుబడిదారీ వర్గం చేతుల్లోనుండి ఉత్పత్తి సాధనాలను





వేతనాల రేటును, (2) ఒక్కొక్క పని దినంలో అందరికన్నా బలవంతుడూ, నిపుణుడూ అయిన కార్మికుడు ఉత్పత్తి చేయగల సరుకు భాగాలను దృష్టిలో పెట్టుకునే నిర్ణయిస్తాడు.

ఒక రోజుకు కాలాన్నిబట్టి వేతనం 10 రూపాయలయితే, కార్మికుడు రోజుకు 20 సరుకు భాగాలను తయారుచేస్తే, అప్పుడు ఒక్కొక్క భాగానికి ఉత్పత్తినిబట్టి వేతనం అర్థ రూపాయి అవుతుంది. ఈ విధమైన లెక్కద్వారా పెట్టుబడిదారుడు ఉత్పత్తినిబట్టి వేతనం, కాలాన్నిబట్టి వేతనాన్ని మించిపోకుండా జాగ్రత్త పడతాడు.

ఈ విధంగా వేతనాలను కార్మికుడు చేసే పనితో ముడిపెట్టటం వలన కార్మికులే స్వయంగా శ్రమతీవ్రతను పెంచుతారు. విపరీతంగా తమ శారీరక మానసిక శక్తులను వ్యయం చేయడానికి సిద్ధపడతారు.

***"ఉత్పత్తిని బట్టి వేతనం ప్రకారం, సహజంగానే శ్రామికుడు స్వీయ ఆసక్తితో తన శ్రమశక్తిని సాధ్యమైనంత తీవ్రంగా వ్యయపరుస్తాడు; పెట్టుబడిదారుడు సాధారణ శ్రమ తీవ్రత రేటును సులువుగా పెంచడానికి యిది దోహదం చేస్తుంది. పనిదినం నిడివితోపాటే శ్రామికుని దినసరి లేదా వారపు వేతనం పెరుగుతుంది కాబట్టి, యిప్పుడిక పనిదినాన్ని పొడిగించడం పట్ల శ్రామికుడు స్వయంగా ఆసక్తి కలిగివుంటాడు."*** (కాపిటల్ I, పేజీ. 606)

అయితే ఈ పద్ధతిని అన్నిచోట్ల ప్రవేశపెట్టే అవకాశం లేదు. ఒక్కొక్క కార్మికుని పనిని ప్రమాణీకరించి లెక్కగట్టడం సాధ్యమయ్యేచోట్ల మాత్రమే ఉత్పత్తిని బట్టి వేతనాన్ని ప్రవేశపెట్టవచ్చు (లోడింగ్, అన్‌లోడింగ్, గనుల తవ్వకం, బీడీలు చుట్టడం వగైరాలు).

అయితే పెట్టుబడిదారీ వర్గం కాలాన్నిబట్టి వేతనాలతో పాటుగా, వివిధ పద్ధతులలో వేతనాన్ని ఉత్పత్తితో ముడిపెట్టడం కూడా చేస్తున్నది. ఉత్పత్తితో ముడిపడిన బోనస్, ఇన్‌సెంటివ్ వంటి పద్ధతులన్నీ కార్మికుడు స్వచ్ఛందంగా శ్రమతీవ్రతను పెంచే విధంగా చేయడానికి వుద్దేశించినవే.

## నామమాత్రపు వేతనాలు - నిజవేతనాలు

కార్మికులకు వేతనాలు డబ్బురూపేణా చెల్లిస్తుంటారు. డబ్బురూపంలో చెల్లించే వేతనాన్ని **నామమాత్రపు వేతనం** (Nominal Wage) అంటారు. ఎందువల్లనంటే **ఈ డబ్బురూపంలోని వేతనాలు కార్మికుని జీవన ప్రమాణాన్ని ప్రతిబింబించవు.** కార్మికుడు నిజానికి తన శ్రమశక్తిని అమ్ముకునేది జీవితావసర వస్తువుల కోసం. డబ్బురూపేణా లభించే నామమాత్రపు వేతనంతో కార్మికుడు కొనుక్కోగల జీవితావసర వస్తువుల పరిమాణమే కార్మికుని జీవన ప్రమాణాన్ని ప్రతిబింబించగలుగుతుంది. అందువలన నామమాత్రపు వేతనంతో కొనుక్కోగల జీవితావసర వస్తువులను లేదా జీవితావసర వస్తువుల రూపేణా చెప్పిన వేతనాన్ని **నిజవేతనం** (Real Wage) అంటారు.

సాధారణంగా వేతనాలు పెరగడం అంటే నామమాత్రపు వేతనాలు పెరగడమనే అర్థం. నామమాత్ర వేతనం పెరిగితే నిజవేతనం కూడా పెరుగుతుందని అనుకోవడానికి

లేదు. పెట్టుబడిదారీ విధానంలో జీవితావసర వస్తువుల ధరలు పెరుగుతూ వుంటాయి, డబ్బు విలువ (కొనుగోలు శక్తి) పడిపోతూ వుంటుంది, పన్నులభారం పెరుగుతుంటుంది. **ఫలితంగా నామమాత్రపు వేతనాలు పెరిగినప్పటికీ తరచుగా నిజవేతనాలు పడిపోతూ వుంటాయి.**

ఉద్యోగులకూ, సంఘటిత పారిశ్రామిక కార్మికవర్గంలో ఒక భాగానికీ డి.ఏ. (కరువుభత్యం) యిస్తుంటారు. డి.ఏ. అంటే వినియోగదారుల ధరలసూచిక (consumer price Index) పెరుగుదల వలన నిజవేతనాలు పడిపోకుండా వుండేందుకై చెల్లించే భత్యం. కానీ, ధరల సూచికను లెక్కగట్టడంలో వుద్దేశపూర్వకంగా ప్రభుత్వం అనుసరించే తప్పుడు పద్ధతుల వలన, యీ వినియోగదారుల ధరల సూచిక ఎప్పుడూ ధరల పెరుగుదలను తక్కువగా చూపిస్తుంటుంది. కాబట్టి డి.ఏ. లభించే ఉద్యోగుల, కార్మికుల నిజవేతనాలు కూడా పడిపోతూనే వుంటాయి.

నిజవేతనాలు పడిపోవడమంటే కార్మికవర్గం పరమ దారిద్ర్యం పాలుకావడమనీ, పేదరికం పెరగడమనీ అర్థం. పెట్టుబడిదారీ అభివృద్ధి క్రమంతో పాటే కార్మికవర్గం నిజవేతనాలు పడిపోయే ధోరణీ, పేదరికం పెరిగేధోరణీ వుంటాయి. కార్మికవర్గం తన జీవనప్రమాణాలను నిలబెట్టు కోవడం, పెంచుకోవడం కోసం అనుదినమూ పోరాడవలసి వుంటుంది. వేతనాల పెంపుదల కోసం లేదా జీవన ప్రమాణాలను నిలబెట్టుకోవడం కోసం, మెరుగుపరచు కోవడం కోసం కార్మికవర్గం పోరాడవలసిందే. కానీ ఈ ఆర్థిక పోరాటాలకుండే పరిమితులను గుర్తుంచుకోవాలి. ఆర్థిక పోరాటాలు కార్మికవర్గం పరిస్థితి నానాటికీ దిగజారిపోయే క్రమాన్ని అడ్డుకోగలవే గానీ, వేతన బానిసత్వాన్ని గానీ, అదనపు విలువ దోపిడీని కానీ అంతం చేయలేవు. వేతన బానిసత్వం, అదనపు విలువ దోపిడీ అంతం కావాలంటే పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానాన్ని అంతం చేయడం తప్ప వేరే మార్గం లేదు.

❖●❖





నాలుగవ అధ్యాయం

# పెట్టుబడి సంచయనం: కార్మికవర్గపు స్థితిగతులు దిగజారిపోయే ధోరణి

## *సాధారణ పునరుత్పత్తి - విస్తృత పునరుత్పత్తి*

ఇంతవరకూ మనం పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానాన్ని ఒక ఉత్పత్తి క్రమాన్ని దృష్టిలో వుంచుకుని పరిశీలించాము. నిజానికి ఉత్పత్తి అంటే నిరంతరాయంగా పదేపదే పునరావృతమయ్యే **పునరుత్పత్తి** (Reproduction) క్రమంలోని ఒక విడదీయరాని భాగం. మానవుని జీవితావసరాలు ఒక్కసారిగా తీరిపోయేవి కావు. అందువలన జీవితావసర వస్తువుల ఉత్పత్తి నిరంతరాయంగా కొనసాగవలసిందే. రైతు ఒక యేడాది పంట పండించడంతో సరిపుచ్చుకోడు, ప్రతియేటా పంటదీస్తాడు. అంటే పునరుత్పత్తి చేస్తాడు. ఏ సమాజంలోనయినా, ఏ వస్తువు ఉత్పత్తి అయినా పునరుత్పత్తి క్రమంలో భాగంగానే సాగుతుంది. పదేపదే సాగే పునరుత్పత్తి క్రమంలో ఉత్పత్తిస్థాయి స్థిరంగా వుంటే దానిని **సాధారణ పునరుత్పత్తి** (Simple Reproduction) అనీ, ఉత్పత్తిస్థాయి విస్తరిస్తుంటే **విస్తృత పునరుత్పత్తి** (Extended Reproduction) అనీ అంటాము.

పెట్టుబడిదారీ ఉత్పత్తిని విశ్లేషించడం ద్వారా అదనపు విలువ దోపిడీ బట్టబయలవుతుంది. కాగా పెట్టుబడిదారీ పునరుత్పత్తి విశ్లేషణ, దోచుకోబడిన అదనపు విలువ పెట్టుబడిగా మారి తిరిగి అదనపు విలువను దోచుకునే క్రమాన్నీ, పెట్టుబడిదారీ ఉత్పత్తి విస్తరించే క్రమంలో కార్మికవర్గం స్థితిగతులు క్రమంగా దిగజారిపోయే క్రమాన్నీ బట్టబయలు చేస్తుంది. పెట్టుబడిదారీ పునరుత్పత్తి ప్రధానంగా విస్తృత పునరుత్పత్తిగానే వుంటుంది. పెట్టుబడిదారుడెప్పుడూ తాను కొల్లగొట్టిన అదనపు విలువను పెట్టుబడిగా మారుస్తుంటాడు. అదనపు విలువను పెట్టుబడిగా మార్చడాన్నే పెట్టుబడి సంచయనం (Capital accumulation) అని అంటారు. పెట్టుబడి సంచయనం ఫలితంగా విస్తృత పునరుత్పత్తి జరుగుతుంది.

**పెట్టుబడిదారీ సాధారణ పునరుత్పత్తి:** ముందుగా సాధారణ పునరుత్పత్తి పరిస్థితులలో సాగే పెట్టుబడిదారీ పునరుత్పత్తిని పరిశీలిద్దాం. ఒక పెట్టుబడిదారుడు ఒక ఫ్యాక్టరీని 10,00,000 రూపాయలతో ప్రారంభించాడనుకుందాము. అందులో 8,00,000 రూపాయలు ఫ్యాక్టరీ భవనం, ముడిపదార్థాలు, యంత్రసామగ్రి కొనడానికీ (విశ్లేషణ సులభం కావడం కోసం 8,00,000 రూపాయల ఉత్పత్తి సాధనాలూ ఒక సంవత్సరకాలం లోనే పూర్తిగా వినియోగమైపోతాయనీ, వాటి విలువ మొత్తం ఉత్పాదిత వస్తువులకు బదిలీ అవుతుందనీ ఊహిద్దాం), 2,00,000 రూపాయలు శ్రమ శక్తిని కొనడానికి ఉపయోగించాడనుకుందాము. అదనపు విలువ రేటు వంద శాతమని కూడా అనుకుందాము. ఈ పరిస్థితులలో,

నెగ్గుకొస్తుండగా, చిన్నచిన్న ఉత్పత్తిదారులు దివాళా తీస్తారు.

ఇలా పెట్టుబడి సంచయనం ద్వారా ఉత్పత్తి స్థాయి (Scale of Production)విస్తరించడాన్ని **పెట్టుబడి కేంద్రీకరణ లేదా కాన్సెంట్రేషన్ ఆఫ్ కాపిటల్** (Concentration of Capital) అని అంటారు. పెట్టుబడి సంచయనం జరిగి పెట్టుబడి కేంద్రీకరణ జరిగే క్రమంలోనే చిన్న పెట్టుబడిదారులు దివాళా తీస్తారు. పోటీ క్రమంలో పెట్టుబడి కొద్దిమంది చేతుల్లో పోగుబడుతుంది. చిన్నచిన్న పెట్టుబడులను దివాళాతీయించడం ద్వారా, కొనేయడం ద్వారా, కలిపేసుకోవడం ద్వారా పెద్ద పెట్టుబడి మరింత పెద్ద పెట్టుబడిగా మారుతుంది. ఇలా చిన్నచిన్న పెట్టుబడులు పెద్ద పెట్టుబడిగా రూపొందే క్రమాన్ని **పెట్టుబడి ఏకీకరణ లేదా సెంట్రలైజేషన్ ఆఫ్ కాపిటల్** (Centralization of Capital) అని అంటారు. పెట్టుబడి ఏకీకరణ, పెట్టుబడి కేంద్రీకరణ కన్నా ఎలా భిన్నమైందో మార్క్స్ యిలా వివరించాడు:

*"మొత్తం సామాజిక పెట్టుబడి అనేక విడివిడి పెట్టుబడులుగా విభజింపబడడంపైన లేదా పెట్టుబడిలోని భాగాలు ఒకదానినొకటి వికర్షించుకోవడంపైన, వాటి మధ్య వుండే ఆకర్షణ ప్రతి చర్య జరుపుతుంది. ఇప్పుడు చెప్పిన ఆకర్షణ అంటే సంచయనంతో సారూప్యత కలిగి వుండే సాధారణమైన ఉత్పత్తి సాధనాల కేంద్రీకరణ అనీ, శ్రమపైన ఆధిపత్యపు కేంద్రీకరణ అనీ అర్థం కాదు. ఇది అప్పటికే ఏర్పడివున్న పెట్టుబడుల కేంద్రీకరణ, వాటి వ్యక్తిగత స్వాతంత్ర్యం నశించిపోవడం, పెట్టుబడిదారున్ని పెట్టుబడిదారుడు కబళించివేయడం, చిన్నవైన చాలా పెట్టుబడులు కొన్ని పెద్ద పెట్టుబడులుగా పరివర్తన చెందడం. అప్పటికే సిద్ధంగా వున్న, పనిచేస్తున్న పెట్టుబడి పంపిణీలో మార్పును మాత్రమే ఈ క్రమం ముందుగా [వుండవలసిన పరిస్థితిగా] ఊహిస్తుందనేది, మొదటిదానికీ [కేంద్రీకరణకూ] దీనికీ మధ్యనున్న తేడా. అందువలన, దీని కార్యక్షేత్రం సామాజిక సంపద పరమ వృద్ధిచేతగానీ, సంచయనానికుండే పరమ పరిమితుల చేతగానీ పరిమితం చేయబడేది కాదు. ఈ క్రమంలో ఒకచోట, ఒకచేతిలో పెట్టుబడి పెద్దెత్తున వృద్ధి చెందడానికి కారణం మరొకచోట ఆ పెట్టుబడిని అనేకమంది కోల్పోవడమే. సంచయనం, కేంద్రీకరణలకన్నా భిన్నమైనదైన ఏకీకరణ అంటే సరిగ్గా యిదే."* (కాపిటల్ - I, పేజీ. 586)

పెట్టుబడి సంచయనం వృద్ధిచెందే క్రమం కార్మికవర్గ స్థితిగతుల పైన ఎలాంటి ప్రభావాన్ని కలగజేస్తుంది? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పుకోవాలంటే మనం ముందుగా పెట్టుబడి అంగ నిర్మాణం (Organic Composition of Capital) అనే భావనను అర్థం చేసుకోవడం అవసరం.

## పెట్టుబడి అంగ నిర్మాణం

విలువను సృష్టించే క్రమంలో పెట్టుబడిలోని వివిధ భాగాలు లేదా అంగాలు నిర్వహించే పాత్రను దృష్టిలోవుంచుకుని మార్క్స్, పెట్టుబడిని స్థిర పెట్టుబడి, అస్థిర పెట్టుబడి అని రెండుగా విభజించాడని మనకు తెలుసును. పెట్టుబడిలోని రెండుభాగాలు





గుంజుకోవడం ఎంతమాత్రమూ అన్యాయం కాదు సరికదా, అలా చేయకపోవడమే అన్యాయమని స్పష్టమౌతున్నది.

**పెట్టుబడిదారీ విస్తృత పునరుత్పత్తి:** పైన సాధారణ పునరుత్పత్తిని విశ్లేషించే సందర్భంగా, పెట్టుబడిదారుడు అదనపు విలువనంతటినీ స్వంత వినియోగానికై ఖర్చు పెట్టేస్తాడని చెప్పుకున్నాం. కానీ, పెట్టుబడిదారుడు తాను దోచుకున్న అదనపు విలువనంతటిని వినియోగానికి ఖర్చు చేయడు. అదనపు విలువలోని కొంతభాగాన్ని అతడు వినియోగానికి కేటాయించి, మిగతాదాన్ని తిరిగి పెట్టుబడిగా పెడతాడు. అంటే తాను దోచుకున్న అదనపు విలువను తిరిగి అదనపు విలువ దోపిడీకి నియమిస్తాడు. అదనపు విలువను యిలా పెట్టుబడిగా పెట్టడాన్నే **పెట్టుబడి సంచయనం** అంటారని మనం ముందు చెప్పుకున్నాం. పెట్టుబడి సంచయనం వలన ఒక్కో యేడాది గడిచేకొద్దీ పెట్టుబడి పరిమాణం పెరుగుతుంటుంది, ఉత్పత్తి విస్తరిస్తుంది. అంటే పెట్టుబడి సంచయనం వలన విస్తృత పునరుత్పత్తి జరుగుతుంది. **పెట్టుబడిదారీ ఉత్పత్తి లక్షణం విస్తృత పునరుత్పత్తే.**

పెట్టుబడిదారీ విస్తృత పునరుత్పత్తిని వివరించడానికి గానూ యింతకుముందు మనం సాధారణ పునరుత్పత్తిని వివరించేటపుడు తీసుకున్న ఉదాహరణనే తీసుకుందాం. అయితే, పెట్టుబడిదారుడు అదనపు విలువలో సగభాగాన్ని స్వంత వినియోగానికి కేటాయించి మిగతా సగాన్ని పెట్టుబడిగా మారుస్తాడని లేదా సంచయనం చేస్తాడని అనుకుందాం. స్థిరపెట్టుబడి, అస్థిర పెట్టుబడుల మధ్య నిష్పత్తి మారదని కూడా అనుకుందాం. ఈ పరిస్థితులలో,

**మొదటి సంవత్సరం ఉత్పత్తయ్యే సరుకుల విలువ** } = **8,00,000** స్థి.పె. + **2,00,000** అస్థి.పె. + **2,00,000** అ.వి. = **12,00,000** రూపాయలు.

2,00,000 రూ.ల అదనపు విలువలో సగాన్ని అంటే లక్ష రూపాయలను పెట్టుబడిదారుడు తిరిగి పెట్టుబడిగా పెడతాడు కాబట్టి, రెండవ సంవత్సరం మొత్తం పెట్టుబడి 11,00,000 రూపాయలు అవుతుంది. స్థిర, అస్థిర పెట్టుబడుల మధ్య నిష్పత్తి మారదని అనుకున్నాం కాబట్టి ఒక లక్ష రూపాయల కొత్త పెట్టుబడిలో 80,000 స్థి.పె (c) గా, 20,000 అస్థి.పె.(v) గా వుంటుంది.

**రెండవ సంవత్సరం ఉత్పత్తయ్యే సరుకుల విలువ** } = **8,80,000** స్థి.పె. + **2,20,000** అస్థి.పె. + **2,20,000** అ.వి. = **13,20,000** రూపాయలు

అంటే, విస్తృత పునరుత్పత్తి జరిగిందన్నమాట. అదనపు విలువలో ఒక భాగాన్ని పెట్టుబడిగా మార్చడం ద్వారానే లేదా పెట్టుబడి సంచయనం ద్వారానే విస్తృత పునరుత్పత్తి సాధ్యమౌతుందని స్పష్టమౌతున్నది.

# పెట్టుబడి సంచయనం

పెట్టుబడిదారుడు ఎప్పుడూ అదనపు విలువను పెట్టుబడిగా మార్చి తన పెట్టుబడినీ, అదనపు విలువనూ విస్తరింపజేసుకోవాలని తహతహలాడుతూ వుంటాడు. ఎప్పటికప్పుడు అదనపు విలువను పెట్టబడిగా మార్చేక్రమంలో పెట్టుబడిదారీ వర్గం ఉత్పత్తిని బ్రహ్మాండంగా విస్తరింపజేస్తుంది. పెట్టుబడిదారుడు అదనపు విలువలో ప్రధాన భాగాన్ని వినియోగానికై వెచ్చించక, పెట్టుబడి సంచయనం చేయాలని ఎందుకు కోరుకుంటాడు? "పొదుపరితనం", "వినియోగవాంఛల పరిత్యాగం", "వినియోగాన్ని వాయిదా వేయడం" మొదలైనటువంటి పెట్టుబడిదారుని వ్యక్తిగత లక్షణాలే పెట్టుబడిని సంచయనం చేయాలన్న అతడి తీవ్ర కాంక్షకు కారణమని బూర్జువా అర్థశాస్త్రవేత్తలు చెబుతుంటారు.

పెట్టుబడిదారునికుండే అదనపు విలువను పోగుచేసుకోవాలనే దురాశకు అంతులేదు. నిరంతరం పెట్టుబడి సంచయనం చేసి ఉత్పత్తి స్థాయిని పెంచుతుంటేనే గానీ, పెట్టుబడిదారుడు అదనపు విలువను నిరంతరం పెంచుకోలేడు. అదే సమయంలో , మరోవంక పెట్టుబడిదారీ పోటీ, పెట్టుబడిదారుణ్ణి పెట్టుబడి సంచయనం చేయకతప్పని స్థితికి నెడుతుంది. ఎక్కువ పెట్టుబడిని కలిగివుండేవారే యంత్రసామగ్రిని పెంచడం, ముడిపదార్థాలు కొనుగోలు చేయడం, కొత్త సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టడం అనే విషయాల్లో లాభదాయకమైన స్థితిలో వుంటారు. అలాంటి పెట్టుబడిదారునికే శ్రమ ఉత్పాదకతను పెంచగలిగే అవకాశాలు, వ్యక్తిగత శ్రమకాలాన్ని సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలంకన్నా తగ్గించుకుని పోటీలో విజయం సాధించగల అవకాశాలు వుంటాయి. లేకపోతే అతడు పోటీలో ఓడిపోతాడు. పెద్ద పెట్టుబడిదారుడు అతడిని మింగేస్తాడు. ప్రతి పెట్టుబడిదారుడూ పెట్టుబడి సంచయనం జరిపే విధంగా ఒత్తిడి చేసేశక్తిగా పోటీ పనిచేస్తుంది. పోటీలో ఓటమి, దివాలాల భయం పెట్టుబడిదారుడు తన పోటీపడే శక్తిని బలవత్తరం చేసుకోవడానికి గానూ పెట్టుబడి సంచయనం చేయక తప్పని పరిస్థితిని కల్పిస్తుంది.

*"పెట్టుబడిదారీ ఉత్పత్తి అభివృద్ధి ఒక నిర్దిష్ట పారిశ్రామిక సంస్థ వుంచవలసిన పెట్టుబడి మొత్తాన్ని పెంచుతూ వుండడాన్ని నిరంతరమూ అవసరం చేస్తుంది. పోటీ, పెట్టుబడిదారీ ఉత్పత్తిలోని అంతర్గత నియమాలను ప్రతి వ్యక్తిగత పెట్టుబడిదారుడు బహిర్గతమైన, నిర్బంధ నియమాలుగా భావించేట్టుగా చేస్తుంది. అది పెట్టుబడిదారుణ్ణి తన పెట్టుబడిని కాపాడుకోవడం కోసం పెట్టుబడిని విస్తరించక తప్పని స్థితికి నెట్టేస్తుంది. సంచయనాన్ని నిరంతరం పెంపొందింపజేయడం ద్వారా తప్ప అతడు తన పెట్టుబడిని విస్తరింపజేయలేడు."*

పెట్టుబడిదారుడు ***"పిసినారివలెనే సంపదగా సంపదపట్ల వ్యామోహం కలిగి వుంటాడు. అయితే, ఆ వ్యామోహం పిసినారి విషయంలో అతని వ్యక్తిగత నైజంకాగా, పెట్టుబడిదారుని విషయంలో అతడు ఏ సామాజిక యంత్రాంగంలో ఒక చక్రంగా వుంటాడో దాని ఫలితం."*** (కాపిటల్ -I, పేజీ. 641)





పెట్టుబడిదారునిగా పెట్టుబడిదారునికి లభించే గుర్తింపు అతడి పెట్టుబడి నుండి లభించేదే. అతడి ఆధీనంలో వున్న పెట్టుబడి పరిమాణమనేదే సమాజంలో పెట్టుబడిదారునిగా అతడి హోదాను నిర్ణయిస్తుంది. పెట్టుబడిదారీ సమాజంలో ఉన్నతి సాధించడమంటే పెట్టుబడిని మరింతగా పోగు చేసుకోవడమే.

పెట్టుబడి సంచయనం అంటే, ***"సామాజిక సంపద అనే ప్రపంచాన్ని జయించడం, తన చేత (పెట్టుబడిదారునిచేత) దోచుకోబడే మానవరాశిని పెంచుకోవడం, అలా పెట్టుబడి యొక్క ప్రత్యక్ష, పరోక్ష ఆధిపత్యాన్ని విస్తరింపజేయడం."*** (కాపిటల్ - I పేజీ. 641)

పెట్టుబడిదారుని అదనపు విలువ దురాశకు అంతులేదనీ, అతడు నిరంతరమూ పెట్టుబడి సంచయనం చేయకతప్పదనీ అంటున్నామంటే దానర్థం పెట్టుబడిదారుడు విలాసాల కోసం ఖర్చు చేయడనా? ఎంతమాత్రమూ కాదు. ఒకవంక పెట్టుబడి సంచయనం చేస్తూనే మరోవంక విలాసాలపైన కూడా పెట్టుబడిదారుడు ఖర్చు పెడతాడు. పెట్టుబడిదారుడు లేదా పెట్టుబడిదారీ సంస్థచేసే జల్సాఖర్చులు లేదా డాబుసరి ఖర్చులు పెట్టుబడి యొక్క ప్రాధాన్యపు ఖర్చులుగా పరిగణించబడుతున్నాయి కూడా. మార్క్స్ యీ విషయాన్ని యిలా వివరించాడు:

***"సంపద బహిరంగ ప్రదర్శనగానూ, తత్పర్యవసానంగా పరపతికి వనరుగానూ కూడా వుండేటటువంటి సాంప్రదాయిక విచ్చలవిడి వ్యయం, అభివృద్ధి ఒక నిర్దిష్ట దశకు చేరినప్పుడు, "దురదృష్టవంతుడైన" పెట్టుబడిదారునికి వ్యాపారపరమైన అవసరంగా మారుతుంది. విలాస వ్యయం పెట్టుబడి ప్రాతినిధ్య వ్యయాల్లో భాగమవుతుంది. పెట్టుబడిదారుని విచ్చలవిడి వ్యయం డబ్బును నీళ్లలా ఖర్చు పెట్టేయడమనే ఫ్యూడల్ ప్రభువు విచ్చలవిడి వినియోగపు అసలు లక్షణాన్ని కలిగి వుండదు. దానివెనుకెప్పుడూ అత్యంత స్వార్థపూరితమైన లోభిత్వమూ, అత్యంత ఆతురతతో కూడిన గణింపూ పొంచి వుంటాయి. అయినప్పటికీ, ఒకటి మరొక దానికి ప్రతిబంధకం కాకుండానే, అతడి సంచయనంతోపాటే అతడి వ్యయం కూడా పెరుగుతుంటుంది."*** (కాపిటల్ - I పేజీ. 654)

అందువలన పెట్టుబడి సంచయనం జరపాలన్న కాంక్ష ప్రధానమైనదే అయినప్పటికీ, పెట్టుబడిదారుడు ఒకవంక పెట్టుబడి సంచయనం సాగిస్తూనే మరోవంక విలాసాల కోసం, డాబుసరి కోసం భారీగా ఖర్చు పెడతాడని విస్మరించరాదు.

## *పెట్టుబడి కేంద్రీకరణ - పెట్టుబడి ఏకీకరణ*

పెట్టుబడి సంచయనం అంటే కేవలం పెట్టుబడి, ఉత్పత్తి విస్తరించే క్రమం మాత్రమే కాదు. కొత్త ఉత్పత్తి పద్ధతులు, పరికరాలు, యంత్రాలు ప్రవేశిస్తాయి, ఉత్పత్తి రోజురోజుకూ భారీగా మారిపోతుంది. వందలు, వేల సంఖ్యలో కార్మికులు కలసి పనిచేసే భారీ కర్మాగారాలు ఏర్పడతాయి. పెద్దెత్తున సంచయనం చేస్తూ ఆధునిక ఉత్పత్త సాధనాలు, పద్ధతులు ఉపయోగించే పెద్ద పెట్టుబడిదారులు పోటీలో

పెట్టుబడిదారులు శ్రమను తగ్గించే (labour saving) యంత్రాలను, పద్ధతులను మరింత ఎక్కువగా ప్రవేశపెడతారనీ, ఫలితంగా అంగనిర్మాణం పెరిగి నిరుద్యోగం మరింత పెరుగుతుందనీ మార్క్సు చెప్పాడు.

శ్రామిక వర్గపు జనాభాను పరిమితం చేయడమనేది, ***"శ్రమ సప్లయిని తగ్గించడం ద్వారానూ, తద్వారా దాని ధరను పెంచడం ద్వారానూ యంత్రాల వాడకాన్నీ, వేలామణి అయ్యే పెట్టుబడి నిశ్చిత పెట్టుబడిగా పరివర్తన చెందడాన్నీ వేగిరం చేస్తుంది. ఈ విధంగా అది కృత్రిమమైన అదనపు జనాభాను సృష్టిస్తుంది. ఈ అదనపు జనాభా, ఒక నియమంగానే, జీవనాధార సాధనాల లేమి వలన ఉత్పన్నమయ్యేది కాదు, శ్రమకు డిమాండ్ ...... లేకపోవడం వలన ఉత్పన్నమయ్యేది."*** (పెట్టుబడి - I, పే. 592)

సమాజపు ఉత్పాదక వనరుల స్థాయికి మించిపోయిన పరమ అదనపు జనాభా కాదిది. ఇది, పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంలో శ్రమ శక్తి డిమాండు కుచించుకు పోవడం వలన కృత్రిమంగా ఏర్పడిన అదనపు జనాభా. అందువల్లనే మార్క్సు దీనిని **"సాపేక్ష అదనపు జనాభా"** అన్నాడు. అంటే యీ అదనపు జనాభా పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం వినియోగించుకో గలిగిన శ్రమ శక్తి పరిమాణంతో పోలిస్తే అధికంగా వున్న జనాభా మాత్రమే. అందువలన యీ అదనపు జనాభా పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానపు సృష్టేనని స్పష్టమౌతున్నది.

**సాపేక్ష అదనపు జనాభా రూపాలు:** పెట్టుబడిదారీ సమాజంలోని సాపేక్షిక అధిక జనాభా మూడు రూపాలలో వుంటుంది.

1. **చలనశీలమైన అదనపు జనాభా (Floating Surplus Population) :** ఉత్పత్తి విస్తరిస్తున్నప్పుడు పనులలోకి తీసుకోబడుతూ, కుచించుకు పోయేటప్పుడు తొలగించబడుతూ వుండే అధికజనాభా.
2. **ప్రచ్ఛన్న అదనపు జనాభా (Disguised Surplus Population) :** గ్రామీణ ప్రాంతంలో చిన్న చిన్న మడిచెక్కలను అంటిపెట్టుకునీ, క్షీణించిపోతున్న చేతివృత్తులను అంటిపెట్టుకునీ వుండే జనాభా. వీరు చూడడానికి నిరుద్యోగులుగా కనబడరు కానీ, గ్రామీణ ప్రాంతంలో ఉత్పత్తికి అవసరమయ్యే శ్రమ పరిమాణాన్ని దృష్టిలో వుంచుకుని చూస్తే వీరు అధిక జనాభాయే.
3. **నిస్తబ్ధ అదనపు జనాభా (Stagnate Surplus Population) :** నిలకడగా ఒకపనంటూ లేకుండా ఏపని దొరికితే ఆపని చేస్తుండే గ్రామీణ పరిశ్రమల్లోని కార్మికులూ, క్యాజువల్‌లేబర్, యింటిపనివారూ యీకోవలోకి వస్తారు. వీరంతా శ్రమశక్తి ప్రవాహంలో భాగమే. కానీ నిలకడైన పనిలేనందున వీరు సాధారణంగా అత్యల్ప వేతనాలతో, సుదీర్ఘమైన పనిగంటలతో పనిచేస్తుంటారు. కార్మికవర్గ సగటుజీవన ప్రమాణంకన్నా వీరి జీవనప్రమాణాలు తక్కువగా వుంటాయి.





లేదా రెండు అంగాలైన స్థిర పెట్టుబడి, అస్థిర పెట్టుబడుల మధ్య నిష్పత్తినే **పెట్టుబడి అంగనిర్మాణం** (Organic Composition of Capital) అని అంటాము.

పెట్టుబడిని మనం పాదార్థిక దృష్టినుండి చూసినట్లయితే, పెట్టుబడి అంగనిర్మాణమంటే ఉత్పత్తి సాధనాలకూ శ్రమ శక్తికీ మధ్యవుండే నిష్పత్తవుతుంది. ఇన్ని యూనిట్ల ఉత్పత్తి సాధనాలకు యిన్ని యూనిట్ల శ్రమ శక్తి అనే యీనిర్దిష్టమైన నిష్పత్తి, ఉపయోగించే సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడి వుంటుంది. ఈ నిష్పత్తి ఒక సాంకేతిక సంబంధం. పెట్టుబడిదారుడు దీనిని తన యిష్టానుసారం మార్చజాలడు. ఉత్పత్తి సాధనాలకూ, శ్రమ శక్తికీ మధ్య పరిమాణాత్మక సంబంధంగా లేక పరిమాణాత్మక నిష్పత్తిగా వ్యక్తమయ్యే పెట్టుబడి నిర్మాణాన్ని (Composition) **పెట్టుబడి సాంకేతిక అంగనిర్మాణం** (Technical Composition of Capital) అని అంటాము.

విలువ దృష్టినుండి చూసినట్లయితే, పెట్టుబడి అంగనిర్మాణమంటే ఉత్పత్తి సాధనాలను కొనడానికి వెచ్చించిన పెట్టుబడికీ, శ్రమశక్తిని కొనడానికి వెచ్చించిన పెట్టుబడికీ మధ్య నిష్పత్తవుతుంది. అంటే స్థిరపెట్టుబడి, అస్థిరపెట్టుబడుల మధ్య నిష్పత్తిగా వ్యక్తమౌతుంది. స్థిర, అస్థిర పెట్టుబడులమధ్య నిష్పత్తిని **పెట్టుబడి విలువ అంగ నిర్మాణం** (Value Composition of Capital) అని అంటాం.

పెట్టుబడి సాంకేతిక నిర్మాణం, విలువ నిర్మాణాల మధ్య సన్నిహిత సంబంధం వుంది. సాధారణంగా, పెట్టుబడి సాంకేతిక నిర్మాణంతో పాటుగా, పెట్టుబడి విలువ నిర్మాణం కూడా మారుతుంది. మార్క్సు యీ రెంటి మధ్యగల సంబంధాన్ని దృష్టిలో వుంచుకుని విలువ నిర్మాణాన్ని యిలా చెప్పాడు: ***"పెట్టుబడి విలువ నిర్మాణాన్ని దాని సాంకేతిక నిర్మాణం నిర్ణయిస్తుంది, సాంకేతిక నిర్మాణంలోని మార్పులకు అది అద్దం పడుతుంది, అనే అర్థంలో నేను దానిని పెట్టుబడి అంగ నిర్మాణం (Organic Composition of Capital) అని అంటాను."*** (పెట్టుబడి I, పే. 574)

పెట్టుబడి సంచయనం జరిగే క్రమంలో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతుందనీ, భారీ యంత్రాలు, పరికరాలూ ప్రవేశిస్తాయనీ, ఉత్పత్తి భారీఉత్పత్తిగా మారుతుందనీ చెప్పుకున్నాం. తత్ఫలితంగా శ్రమ ఉత్పాదకత పెరుగుతుంది. అంటే, సరుకును తయారు చేయడానికి మునుపటికన్నా తక్కువ పరిమాణంలో శ్రమ అవసరమవుతుంది. మరోవిధంగా చెప్పాలంటే మొత్తం పెట్టుబడిలోని అస్థిర పెట్టుబడి వాటా సాపేక్షికంగా తగ్గుతుంది. శ్రమ ఉత్పాదకత పెరగడమనేది నూతనమైన యంత్రాలు లేదా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ప్రవేశపెట్టడం వలన జరిగింది. కాబట్టి, మరోవంక మొత్తం పెట్టుబడిలోని స్థిరపెట్టుబడి భాగం పెరుగుతుంది. అంటే పెట్టుబడి అంగనిర్మాణం మునుపటికన్నా పెరుగుతుంది. పెట్టుబడి సంచయనం జరిగే క్రమంలో పెట్టుబడి అంగనిర్మాణం కూడా సాధారణంగా పెరుగుతుంటుంది. పెట్టుబడి అంగ నిర్మాణం పెరగడమంటే యంత్రాలు కార్మికులను గెంటేసే క్రమం. ఆధునిక యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం శ్రమ శక్తి ఉత్పాదకశక్తిని అనేకరెట్లు పెంచుతూ, సరుకు ఉత్పత్తికి అవసరమయ్యే శ్రమ పరిమాణాన్ని తగ్గిస్తాయి. అంటే, మొత్తంగా సమాజ ఉత్పత్తిని

దృష్టిలో వుంచుకుని చూస్తే, అంగనిర్మాణం పెరుగుదలతో పాటే శ్రమశక్తి డిమాండుకూడా తగ్గుతూ వస్తుంది. అంటే నిరుద్యోగం పెరుగుతూ వుంటుంది.

**ఉదాహరణకు, మొత్తం పెట్టుబడి 1,00,000 రూ.లు. అనీ, అందులో స్థిరపెట్టుబడి 75,000 రూ.లనీ, అస్థిర పెట్టుబడి 25,000 రూ.లనీ అనుకుందాం. అప్పుడు,**

పెట్టుబడి అంగ నిర్మాణం = 75,000 : 25,000 = 3 : 1

లేదా

$$\text{పెట్టుబడి అంగ నిర్మాణం} = \frac{\text{స్థిరపెట్టుబడి}}{(\text{స్థిరపెట్టుబడి} + \text{అస్థిరపెట్టుబడి})} = \frac{(c)}{(c+v)}$$

$$\text{పెట్టుబడి అంగ నిర్మాణం} = \frac{75{,}000}{75{,}000 + 25{,}000} = \frac{3}{4}$$

పెట్టుబడి అంగనిర్మాణం $^3/_4$ (లేదా 3:1) అంటే మొత్తం పెట్టుబడిలో స్థిరపెట్టుబడి మూడుపాళ్ళని అర్ధం. పెట్టుబడి సంచయనం జరిగే క్రమంలో పెట్టుబడి అంగనిర్మాణం $^4/_5$ (లేదా 4:1), $^5/_6$ (లేదా 5:1) గా పెరిగిందనుకుందాం. అంటే మొత్తం పెట్టుబడిలో మూడుపాళ్ళుగా వుండిన స్థిరపెట్టుబడి వాటా 5 పాళ్ళుగా, 6 పాళ్ళుగా పెరిగిందని అర్ధం ; మొత్తం పెట్టుబడిలో అస్థిరపెట్టుబడి వాటా నాలుగింట ఒక పాలు నుండి అయిదింట ఒక పాలుకూ, ఆరింట ఒక పాలుకూ ($^1/_4$ నుండి $^1/_5$ కు, $^1/_6$ కు ) తగ్గిందని అర్ధం.

## పారిశ్రామిక రిజర్వు సైన్యం

నిరుద్యోగం పెట్టుబడిదారీ వ్యవస్థ సాధారణ లక్షణంగా వుంటుంది. పెట్టుబడి సంచయనం జరిగేకొద్దీ పెట్టుబడి అంగ నిర్మాణం కూడా పెరుగుతుందనీ, యంత్రాలు కార్మికులను గెంటేసే క్రమం పుంజుకుంటుందనీ చెప్పుకున్నాం. అందువలన పెట్టుబడిదారీ విధానం అభివృద్ధితో పాటే నిరుద్యోగం పెరిగే ధోరణి కూడా వుంటుంది. పెట్టుబడిదారీ ఉత్పత్తి లక్ష్యం అదనపు విలువ దోపిడీ కావడం వలన పెట్టుబడిదారీ విధానంలో నిరుద్యోగాన్ని నిర్మూలించడం అసాధ్యం. ఈ నిరుద్యోగుల సైన్యాన్ని పారిశ్రామిక రిజర్వు సైన్యం అని అంటారు. పారిశ్రామిక రిజర్వు సైన్యం ఏర్పడడానికి ముఖ్యకారణాలు:

1. పెట్టుబడి అంగ నిర్మాణం పెరిగే ధోరణి పారిశ్రామిక రిజర్వుసైన్యం నిలకడగా పెరుగుతూండడానికి ప్రధాన కారణంగా వుంటుంది.
2. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఉత్పత్తి పద్ధతులు శ్రమ క్రమాన్ని సులువుగానూ, సరళంగానూ మార్చి, స్త్రీలు, పిల్లలను శ్రమ శక్తి మార్కెట్లోకి తెచ్చాయని మనకు తెలుసును. స్త్రీలు, పిల్లలు శ్రమ శక్తి వనరులుగా





మారడం ద్వారా శ్రమ శక్తి సప్లయి బాగా పెరిగింది. పైగా స్త్రీలు, పిల్లల శ్రమ శక్తి కారుచౌకగాబట్టి మునుపు పురుష కార్మికులు చేస్తుండిన పనులలో స్త్రీలను, పిల్లలను నియమించడం తరుచుగా జరుగుతుంది.
3. పెట్టుబడిదారీ విధానం అభివృద్ధిచెందే క్రమంలో చితికిపోయి దివాలాతీసే చిన్న ఉత్పత్తిదారులు, చేతివృత్తులవారు, రైతాంగం శ్రమ శక్తిని అమ్ముకుని బతికే కార్మికులుగా మారిపోతుంటారు.
4. అదనపు విలువను పెంచుకోవడం కోసం పెట్టుబడిదారుడు పనిగంటలను, శ్రమ తీవ్రతను పెంచడానికి వివిధ పద్ధతులను అనుసరిస్తాడని మనకు తెలుసును. ఇది నిరుద్యోగసైన్యం పెరగడానికే దారితీస్తుంది.

పారిశ్రామిక రిజర్వు సైన్యం పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానానికి రెండువిధాల చాలా అవసరం. 1. పనులలో వుండే కార్మికులపై దోపిడీని పెంచడానికి పారిశ్రామిక రిజర్వు సైన్యం పెట్టుబడిదారునికి ఉపయోగపడుతుంది. ఈ రిజర్వు సైన్యాన్ని చూపి బెదిరించి పెట్టుబడిదారుడు వేతనాలను అత్యల్ప స్థాయికి కుదించగలుగుతాడు. పనిగంటలను, శ్రమ తీవ్రతను పెంచగలుగుతాడు. 2. పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం అభివృద్ధి హఠాత్తుగా ఉత్పత్తి విస్తరించడం, కుచించుకుపోవడం అనే విస్ఫోటనాల ద్వారా జరుగుతుంది. అయితే హఠాత్తుగా ఉత్పత్తి విస్తరించేటప్పుడు హఠాత్తుగా పెరిగే శ్రమ శక్తి డిమాండుకు అనుగుణంగా శ్రమ శక్తి సప్లయి పెరగడం సాధారణ జనాభా పెరుగుదల ద్వారా సాధ్యపడదు. అలాంటి సందర్భాలలో పెట్టుబడి సంచయనానికి ఈ పారిశ్రామిక రిజర్వు సైన్యం చాలా అవసరమవుతుంది.

### *సాపేక్షిక అదనపు జనాభా*

పారిశ్రామిక రిజర్వుసైన్యంగా పిలవబడే నిరుద్యోగశ్రేణులు విస్తరించడమంటే శ్రామిక జనాభా దుర్భర దారిద్ర్యం పాలుకావడమని అర్ధం. పారిశ్రామిక రిజర్వుసైన్యం వత్తిడి నాధారం చేసుకుని పెట్టుబడిదారీ వర్గం వేతనాలను కనీస స్థాయికి కుదించగలుగుతుంది. అందువలన పనుల్లోవుండే కార్మికులు సైతం దారిద్ర్యం వాతబడతారు. పెట్టుబడి సంచయనం ద్వారా సంపదంతా ఒకవంక పోగుబడి విస్తరిస్తుండగా మరోవంక శ్రామిక ప్రజానీకం దుర్భర దారిద్ర్యానికి గురవుతుంటుంది. అయితే బూర్జువావర్గమూ, దాని అర్ధశాస్త్రవేత్తలూ శ్రామిక జనాభా శ్రామిక డిమాండుకు మించి వుండడమే లేదా జనాభా వృద్ధిరేటు అధికంగా వుండడమే నిరుద్యోగానికీ, పేదరికానికీ, ఆకలిదప్పులకూ కారణమని చెబుతుంటారు. తద్వారా పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానపు పరమ అమానుష స్వభావాన్ని కప్పిపుచ్చాలని వారు ప్రయత్నిస్తుంటారు. శ్రామికవర్గం తన జనాభాను అదుపు చేసుకోవడంద్వారా శ్రమశక్తి సప్లయిని తగ్గించుకోవాలని, తద్వారా వేతనాలు పెరిగి కార్మికవర్గం జీవన ప్రమాణాలు మెరుగవుతాయని వారు చెబుతుంటారు.

శ్రమ శక్తి సప్లయి తగ్గి వేతనాలు అధికస్థాయికి పెరిగే పరిస్థితే ఏర్పడేట్లయితే,

## పెట్టుబడి సంచయనపు చారిత్రిక ధోరణి

పెట్టుబడి సంచయనం పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం అభివృద్ధికి చోదకశక్తి. అయితే పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం ఏర్పడిన మొదట్లో అదనపు విలువను పెట్టుబడిగా మార్చడమనే యీక్రమం చాల మెల్లగా సాగింది. పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం వేగంగా అభివృద్ధి చెందడానికి **పెట్టుబడి ప్రాథమిక సంచయనం** (Primitive accumulation) తోడ్పడింది. చిన్న ఉత్పత్తిదారుల ఆస్థులను బలవంతంగా గుంజుకుని, వలసలను కొల్లగొట్టి సాగించిన ఆ సంచయనం పెట్టుబడిదారీ ఉత్పత్తివిధానం వేగంగా అభివృద్ధి చెందడానికీ, పారిశ్రామిక విప్లవానికీ దోహదం చేసిందని మనకు తెలుసును. ప్రాథమిక సంచయనం భారీ ఉత్పత్తికి, సంచయనానికీ దారితీసింది.

పెట్టుబడి సంచయనం ఉత్పత్తిని భారీ ఉత్పత్తిగా మార్చింది. వందలు వేలుగా కార్మికులు కలిసి చేసే ఉత్పత్తిగా మార్చింది. అంటే ఉత్పత్తి, శ్రమలను సామాజికం చేసింది. పెట్టుబడి సంచయనం పురోగమించేకొద్దీ, పెట్టుబడిదారీ ఉత్పత్తి అభివృద్ధి చెందేకొద్దీ ఉత్పత్తి, శ్రమల సామాజిక స్వభావం బ్రహ్మాండంగా విస్తరిస్తుంది. అదే సమయంలో చిన్న చిన్న పెట్టుబడులను స్వాహాచేసి పెద్ద పెట్టుబడి మరింత పెద్ద పెట్టుబడిగా రూపొందుతుంది. అంటే ఉత్పత్తి సాధనాలన్నీ కొద్దిమంది చేతుల్లో పోగుబడతాయి. మరోవంక యిదే క్రమంలో కార్మికవర్గం పరిస్థితి రోజురోజుకూ దిగజారుతుంది.

ఫలితంగా ఉత్పత్తి సామాజిక స్వభావానికీ, ఉత్పత్తి సాధనాల వ్యక్తిగత యాజమాన్యానికీ మధ్య వైరుధ్యం తీవ్రరూపం దాలుస్తుంది. అంటే , పెట్టుబడిదారీ విధానం అంతం కావడానికి అవసరమైన భౌతిక పరిస్థితులు (Objective Conditions ) పెట్టుబడి సంచయన క్రమంనుండే పుట్టుకొస్తాయి. అంతేకాదు ఉత్పత్తిని భారీ ఉత్పత్తిగా, శ్రమను సామాజిక శ్రమగా మార్చి అది తనను అంతం చేయగల స్వీయాత్మకశక్తి(Subjective Force) గా కార్మికవర్గాన్ని కూడా సృష్టిస్తుంది. పెట్టుబడి సంచయనపు యీ చారిత్రిక ధోరణిని మార్క్స్ యిలా వివరించాడు:

*“ఈ పెట్టుబడి ఏకీకరణతో పాటుగానే లేదా చాలా మంది పెట్టుబడిదారులను కొద్దిమంది పెట్టుబడిదారులు దోచుకోవడంతో పాటుగానే శ్రమ క్రమపు సహకార రూపమూ, చైతన్యయుతంగా విజ్ఞానశాస్త్రాన్ని సాంకేతిక రంగానికి అన్వయించడమూ, భూమిని క్రమ పద్ధతిలో సాగు చేయడమూ, శ్రమ పరికరాలు ఉమ్మడిగా మాత్రమే వుపయోగించగల శ్రమ పరికరాలుగా పరివర్తన చెందడమూ, ఉత్పత్తి సాధనాలను సంయుక్త, సామాజిక శ్రమకు చెందినవిగా వుపయోగించడం వలన సకల ఉత్పత్తి సాధనాలనూ ఆదా చేయడమూ, ప్రపంచ మార్కెట్ అనే వలలో సకల దేశాల ప్రజలు బంధితులు కావడమూ, దానితోపాటే పెట్టుబడి ఆధిపత్యం యొక్క అంతర్జాతీయ స్వభావమూ కూడా నిరంతరం విస్తరిస్తూ పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుతుంటాయి. ఈ పరివర్తనా క్రమపు ఫలితాలన్నింటినీ చేజిక్కించుకొని వాటిపై గుత్తాధిపత్యం*





సాపేక్షిక అదనపు జనాభాలో ఈ మూడు కోవలకు చెందినవారే గాక, ఏ పనీ దొరకక బిచ్చగాళ్ళుగా నేరస్థులుగా తిరుగుబోతులుగా మారినవాళ్ళూ, శ్రమ శక్తి వుడిగిపోయిన వృద్ధులూ, బలహీనులూ, అంగవికలురూ, అనాథలూ తదితరులతో కూడిన అట్టడుగు పొరకూడా వుంటుంది.

## పెట్టుబడి సంచయనం కార్మిక వర్గాన్ని దుర్భర దారిద్ర్యానికి గురిచేస్తుంది

పెట్టుబడి సంచయనంతో పాటుగానే పారిశ్రామిక రిజర్వుసైన్యం కూడా పెరుగుతుందని చూసాం. అంటే, **పెట్టుబడిదారీ విధానం అభివృద్ధిచెందే క్రమంలో ఒకవంక సంపదంతా కొద్దిమంది పెద్ద పెట్టుబడిదారుల చేతుల్లో పోగుపడుతుండగా, మరోవంక విశాల శ్రామిక జనరాశులు దారిద్ర్యానికి గురవుతారని అర్ధం.** నిరుద్యోగ శ్రేణులే కాదు, పనుల్లోవున్న కార్మికుల జీవనప్రమాణాలు సైతం దిగజారిపోయే ధోరణిని కలిగివుంటాయి. శ్రమతీవ్రత, పనిభారం పెరిగిపోయి పని పరిస్థితులు బాగా దిగజారిపోతాయి. ఇలా కార్మికవర్గం స్థితిగతులు దిగజారిపోవడానికి కారణం పెట్టుబడిదారీ ఉత్పత్తియొక్క అంతర్గత నియమాలే తప్ప వేరుకాదు. **పెట్టుబడిదారీ విధానం అభివృద్ధితో పాటే కార్మికవర్గంలో పేదరికం ప్రబలిపోవడమనేది పెట్టుబడిదారీ సంచయనపు పరమ నియమం** (Absolute law of capitalist accumulation) అని చెబుతూ మార్క్స్ యిలా అన్నాడు:

*“సామాజిక సంపద అధికమయ్యేకొద్దీ, పెట్టుబడి కార్యకలాపాలు అధికమయ్యేకొద్దీ పెట్టుబడి పెరుగుదల యొక్క శక్తీ, విస్తృతీ అధికమయ్యేకొద్దీ, తత్ఫలితంగా మొత్తం కార్మికవర్గపు పరిమాణమూ, దాని ఉత్పాదకతా అధికమయ్యేకొద్దీ పారిశ్రామిక రిజర్వు సైన్యం కూడా అధికమవుతుంది. పెట్టుబడియొక్క విస్తరించే శక్తి అభివృద్ధి చెందడానికి ఏవైతే కారణాలో అవే, పెట్టుబడికి అందుబాటులో వుండే శ్రమ శక్తి అభివృద్ధి చెందడానికి కూడా కారణాలు. అందువలన, సంపదకు వుండగల శక్తితోపాటే పారిశ్రామిక రిజర్వు సైన్యపు సాపేక్షిక పరిమాణం పెరుగుతుంది. అయితే, పనిలో వుండే శ్రామిక సైన్యం నిష్పత్తికన్నా ఈ రిజర్వు సైన్యం ఎంత ఎక్కువగా వుంటే స్థిరమైన అదనపు జనాభా అంత ఎక్కువగా వుంటుంది. ...... కార్మిక వర్గంలోని అట్టడుగు పొరలు* ***(Lazarus Layers)*** *ఎంత విస్తృతంగా వుంటే అధికారికమైన బికారితనం* ***(Official Pauperism)*** *అంత ఎక్కువగా వుంటుంది.* **ఇదే పెట్టుబడిదారీ సంచయనానికి సంబంధించిన పరమ సాధారణ నియమం.”** (కాపిటల్ - I పేజీ. 603)

మరింత అదనపు విలువను ఆర్జించాలన్న పెట్టుబడిదారీ వర్గపు దురాశా, పోటీ, వేగంగా జరిగే పెట్టుబడి సంచయనమూ, పెట్టుబడి అంగనిర్మాణం పెరగడమూ కలిసి సమాజంలో సంపదంతా ఒకవంక పోగుపడుతుండగా మరోవంక దారిద్ర్యం పెరిగిపోయి, కార్మికవర్గపు స్థితిగతులు దిగజారిపోవడం అనే ధోరణికి కారణమౌతాయి. అందువలన పెట్టుబడి సంచయన క్రమమంటే కార్మికవర్గ స్థితిగతులు దిగజారిపోయే

క్రమంకూడా.

## కార్మికవర్గపు సాపేక్షిక పేదరికం (Relative impoverishment )

పెట్టుబడిదారీవ్యవస్థ అభివృద్ధి చెందే క్రమంలో సమాజంలో ఏటా కొత్తగా సృష్టించబడే విలువ(జాతీయాదాయం)లో కార్మికవర్గపు వాటా క్షీణిస్తుంటుంది; పెట్టుబడిదారీవర్గపు లాభాలుగా మారే అదనపు విలువ వాటా విస్తరిస్తుంటుంది. అంటే కార్మికవర్గంలో సాపేక్షికంగా పేదరికం పెరుగుతుంటుంది. జాతీయాదాయంలో వేతనాల వాటా తగ్గి లాభాల వాటా పెరగడమనేది కార్మికవర్గపు సాపేక్షిక పేదరికం పెరిగే ధోరణిని సూచిస్తుంది.

అధికారిక సమాచారం ప్రకారమే, అమెరికా జాతీయాదాయంలో వేతనాల వాటా 1890 లో 56% గా వుండేది. కాగా అది 1923 లో 54% కీ, 1970 లో 40% కీ పడిపోయింది. బ్రిటన్‌లో 1924 - 1954 మధ్యకాలంలో జాతీయాదాయంలో వేతనాల వాటా 45% నుండి 40% కి తగ్గిపోయింది.

అయితే కార్మికవర్గం యిలా సాపేక్షికంగా పేదరికానికి గురికావడమేకాదు, పరమ పేదరికం (Aboslute Impoverishment) కు గురవుతుంది.

## కార్మికవర్గపు పరమ పేదరికం

పెట్టుబడిదారీ విధానం అభివృద్ధిచెందే క్రమంలో కార్మికవర్గం పరమ పేదరికానికి గురవుతుంది. పెట్టుబడిదారీ వ్యవస్థలోని యీ పరమ పేదరికం ప్రధానంగా ఐదు అంశాలద్వారా వ్యక్తమౌతుంది.

**1.** పెద్ద పారిశ్రామిక రిజర్వు సైన్యం పరమ పేదరికాన్ని సూచిస్తుంది. పెట్టుబడిదారీ విధానం పెద్దసంఖ్యలో నిరుద్యోగులను సృష్టిస్తుందని మనకు తెలుసును. నిరుద్యోగులు పెద్దసంఖ్యలో వుండడం పెట్టుబడిదారీ విధానానికి అవసరమని తెలుసుకున్నాం. ఈ నిరుద్యోగ శ్రేణులు దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తాయి. పెట్టుబడి సంచయనం బూర్జువావర్గం, కార్మికవర్గాలలో పూర్తిగా భిన్నమైన ఫలితాలకు దారితీస్తుంది. బూర్జువావర్గానికి పెట్టుబడి సంచయనం అంటే పెట్టుబడిని చేర్చే కేంద్రీకరణ క్రమం, బూర్జువావర్గపు సంపద విస్తరించే క్రమం. ఇక కార్మికవర్గానికి, పెట్టుబడి సంచయన క్రమం అంటే, యంత్రాలు కార్మికులను గెంటేసే క్రమం, నిరుద్యోగశ్రేణులు విస్తరించిపోయి పనిలోవున్న కార్మికులు మరింతగా దోపిడీకి గురయ్యే క్రమం, మొత్తంగా కార్మికవర్గపు జీవన పరిస్థితులు స్థిరంగా దిగజారిపోయే క్రమం. పెట్టుబడి సంచయన క్రమంలో పెట్టుబడిదారీ సమాజం ధనికులు, పేదలు రెండుగా చీలిపోయే క్రమాన్ని (వర్గీకరించబడడాన్ని) మానవుల యిష్టాయిష్టాల ననుసరించి మార్చజాలము. సమాజంలో ఒక చివర సంపద పోగుబడుతుంది, మరోచివర పేదరికం పోగుపడుతుంది. ***"పెట్టుబడి సంచయనపు పరమ సాధారణ నియమం యిదే"*** నని మార్క్స్ చెప్పాడు.

**2.** నిరుద్యోగం పెద్దెత్తున వుండడాన్ని ఆసరాచేసుకుని పెట్టుబడిదారులు, కార్మికుల





వేతనాలను కనీసస్థాయికి కుదిస్తారని చెప్పుకున్నాం. నామమాత్రపు వేతనాలు పెరుగుతున్నా నిజవేతనాలు మాత్రం పడిపోతుంటాయి. అమెరికాలో 1969-1970 మధ్యకాలంలో వస్తుతయారీ పరిశ్రమల కార్మికుల నామమాత్రపు వేతనాలు 2.6% పెరిగాయి. వినియోగదార్ల ధరలసూచి అదేకాలంలో 5.5% పెరిగింది. ఫలితంగా ఆ కార్మికుల నిజవేతనాలు 2.9% తగ్గాయి. పెట్టుబడిదారీ దేశాలలో ధరలెప్పుడూ పెరుగుతూనే వుంటాయి. జీవన వ్యయం (cost of living) పెరిగేకొద్దీ కార్మికవర్గపు జీవన ప్రమాణాలు పడిపోతుంటాయి. అమెరికాలో 1947-1961 మధ్యకాలంలో జీవనవ్యయం (cost of living) 26.4% పెరిగింది. బ్రిటన్‌లో 1938-1955 మధ్యకాలంలో జీవనవ్యయం 250% పెరిగింది. జీవన వ్యయం పెరిగేకొద్దీ శ్రామికప్రజల కొనుగోలుశక్తి పడిపోయి జీవన ప్రమాణాలు పడిపోతాయి. అమెరికా ప్రజలు తమ ఆదాయంలో సగానికిపైగా అప్పులు, వడ్డీలు, పన్నులకే చెల్లించవలసి వస్తున్నది.

**3.** పెట్టుబడిదారీ విధానంలో అరాచక పద్ధతిలో జరిగే పారిశ్రామిక కేంద్రీకరణ వలన అతి పెద్దపెద్ద పారిశ్రామిక నగరాలు గుడ్డిగా అభివృద్ధి చెందుతాయి. జనాభా విపరీతంగా కేంద్రీకృతమౌతుంది. మురికివాడలు విపరీతంగా పెరుగుతాయి. కార్మికవర్గం మురికివాడలలో అత్యంత అమానుషమైన, అనారోగ్యకరమైన పరిస్థితులలో నివసించవలసి వుంటుంది. ఇక విద్య, వైద్యం వంటి సదుపాయాలేవీ అందుబాటులో వుండవు. అభివృద్ధిచెందిన పెట్టుబడిదారీ దేశాలలో నానాటికీ విస్తరిస్తున్న మురికివాడలు ఆదేశాలలో పెరుగుతున్న పరమ పేదరికాన్ని సూచిస్తాయి. అమెరికాలో అతిపెద్ద నగరమైన న్యూయార్క్ నగరంలో, మురికివాడలలో నివశించే ప్రజలసంఖ్య 1950 లో 1.6444 మిలియన్లు. 1957 కు అది 2.572 మిలియన్లకు పెరిగింది. అమెరికా మొత్తం జనాభా 1959 లో దాదాపు 180 మిలియన్లు. ఇందులో 22 మిలియన్లు మురికివాడలలో నివసించే జనాభా. ప్రామాణిక స్థాయికన్నా అధమస్థాయి నివాసాలలో నివసించే జనాభా 44 మిలియన్లు.

**4.** పెట్టుబడిదారీ అభివృద్ధితో పాటే శ్రమతీవ్రత, పనిభారం కూడా పెరిగిపోతున్నాయి. ( శ్రమతీవ్రత పెంచే వివిధ పద్ధతుల గురించి యింతకు ముందు చెప్పుకున్నాం) ఊపిరి సలపకుండా పనిచేయవలసి వుంటున్న కార్మికులు వృత్తిపరమైన వ్యాధులకు, అకాల మరణానికీ గురవుతున్నారు. అమెరికలో 85% మంది కార్మికులు అనుక్షణం ఏదోఒక ప్రమాదానికి గురికావడానికి అవకాశమున్న పరిస్థితుల్లో పనిచేస్తున్నారు. ప్రతి మూడు నిముషాలకూ ఒక కార్మికుడు మరణించడమో లేక వికలాంగుడు కావడమో జరుగుతుంటుంది.

**5.** నేడు పెట్టుబడిదారీ విధానం ప్రపంచవ్యాప్త ఆర్థిక వ్యవస్థగా వున్నది. అందువలన నయావలస అర్ధవలస దేశాలలోని కార్మికుల దుర్భర దారిద్ర్యం, అమానుష జీవన పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకుని చూస్తే కార్మికవర్గం పరమ దారిద్ర్యపు తీవ్రత అర్థమౌతుంది.


కాదు. అందువలన పెట్టుబడి చలనంలోని యీ మూడు దశలూ ఒకదానిపై ఒకటి ఆధారపడి వున్నాయి. పెట్టుబడి యీ మూడు దశల గుండా నిరంతరమూ ప్రవహిస్తూ వుండవలసిందే. ఏ దశలో పెట్టుబడి చలనానికి అంతరాయం వాటిల్లినా మొత్తంగా పెట్టుబడి చక్రీయచలనం స్థంభించి పోతుంది. అందువలన పెట్టుబడిదారుడు ఒకేసమయంలో తన పెట్టుబడి మూడు రూపాలలోనూ, మూడు దశలలోనూ వుండేటట్లుగా చూడాలి. అప్పుడే పెట్టుబడి చక్రీయ చలనం నిరంతరాయంగా సాగుతుంది. పెట్టుబడి చక్రీయ చలనంలోని ఒక పరిభ్రమణం క్రింద చూపబడింది.

**డ — స < (శ్ర.శ. / ఉ.సా) — ఉ.పె. — స$^1$ — డ$^1$**


లేదా

**m — c < (l / mp) — p — c$^1$ — m$^1$**

పారిశ్రామిక పెట్టుబడి ఒకదాని తరువాత ఒకటిగా నిరంతరాయంగా యీ మూడుదశల గుండా పయనిస్తుంది. పారిశ్రామిక పెట్టుబడి నిరంతరాయ చలనాన్ని పరిశీలిస్తే దాని చక్రీయచలనం నిజానికి ఒకే ప్రవాహం కాదని స్పష్టమౌతుంది. అది మూడు చక్రీయ ప్రవాహాలు (Circular flows) గా వుంటుంది. అది 1. డబ్బు పెట్టుబడి ప్రవాహం : డ - డ' (m - m') ; 2. ఉత్పాదక పెట్టుబడి ప్రవాహం : ఉ.పె. ...... ఉ.పె. (p ...... p) ; 3. సరుకు పెట్టుబడి ప్రవాహం : స - స' (c - c'). నిరంతరాయంగా జరిగే పెట్టుబడి చక్రీయ చలనమూ, ఆ చలనక్రమం లోని మూడు రూపాలలోని పెట్టుబడి ప్రవాహలూ క్రింద చూపబడ్డాయి.




లేదా






*వహించే పెట్టుబడి యజమానుల సంఖ్య నానాటికీ క్షీణిస్తుండడంతో పాటుగానే పెద్ద ఎత్తున దారిద్ర్యమూ, పీడనా, బానిసత్వమూ, దిగజారుడుతనమూ, దోపిడీలు వృద్ధి చెందుతాయి. అయితే, సంఖ్యారీత్యా నిరంతరమూ వృద్ధి చెందే వర్గమూ, స్వయంగా పెట్టుబడిదారీ ఉత్పత్తి క్రమం యొక్క యంత్రాంగంలోనే క్రమశిక్షణ పొంది, సమైక్యమై, సంఘటితమైన వర్గమూ అయిన కార్మిక వర్గపు తిరుగుబాటు కూడా దీనితో పాటుగానే వృద్ధి చెందుతుంది. పెట్టుబడి పైన గుత్తాధిపత్యం, అది ఏ ఉత్పత్తి విధానంలో పుట్టిందో, ఏ ఉత్పత్తి విధానంతో పాటే వృద్ధి చెందిందో ఆ ఉత్పత్తి విధానానికే సంకెలగా పరిణమిస్తుంది. చివరికి ఉత్పత్తి సాధనాల ఏకీకరణా, శ్రమ సామాజికీకరణా పెట్టుబడిదారీ కవచంలో యిక యిమడజాలనటువంటి స్థాయికి చేరుకుంటాయి. అందువలన ఆ కవచం బ్రద్దలై తునాతునకలు అవుతుంది. పెట్టుబడిదారీ ప్రైవేట్ యాజమాన్యపు చావు మేళం మోగుతుంది. దోచుకునేవారు దోచుకోబడతారు."* (కాపిటల్ - I, పేజీ. 714-15)

ఐదవ అధ్యాయం

# పెట్టుబడి చక్రీయ చలనం: సామాజిక పెట్టుబడి పునరుత్పత్తి

అదనపు విలువను సంపాదించడమే పెట్టుబడి విధి, అని మనకు తెలుసు. అదనపు విలువ సృష్టించబడేది ఉత్పత్తి రంగంలోనే. కానీ, అదనపు విలువ సృష్టికి కావలసిన ఉత్పత్తి సాధనాలను, శ్రమశక్తిని పెట్టుబడిదారుడు మారకం రంగంనుండి సమకూర్చుకోవాల్సి వుంటుంది (కొనవలసి వుంటుంది). ఉత్పత్తి క్రమంలో సృష్టించబడిన అదనపు విలువ ఉత్పత్తయిన సరుకు విలువలో భాగంగా వుంటుంది. పెట్టుబడిదారుడు ఉత్పత్తిరంగంలో తాను కొల్లగొట్టిన అదనపు విలువను రాబట్టుకునేది (తన సరుకును అమ్మడం ద్వారా ) కూడా మారకపు రంగంలోనే జరుగుతుంది. అందువలన పెట్టుబడి మారకం రంగం నుండి, ఉత్పత్తి రంగానికీ, ఉత్పత్తి రంగం నుండి మారకం రంగానికీ నిరంతరాయంగా ప్రవహిస్తూ వుంటుంది. పెట్టుబడి చక్రీయచలనం (Circulation of Capital) పదేపదే నిరంతరాయంగా సాగుతుంటుంది. పెట్టుబడి యొక్క యీ చక్రీయచలనం లోని అంతర్గత వైరుధ్యాలను యీ అధ్యాయంలో పరిశీలిద్దాం.

## పెట్టుబడి చక్రీయచలనంలోని మూడుదశలు

పెట్టుబడి చక్రీయచలనం లో మూడు దశలుంటాయి. ఈ మూడుదశలలోనూ పెట్టుబడి మూడు భిన్నరూపాలను ధరిస్తుంది.

**మొదటి దశ:** పెట్టుబడి చలనంలోని మొదటి దశలో **ధన పెట్టుబడి**(Money Capital) రూపంలోని పెట్టుబడి ఉత్పాదక **పెట్టుబడి** (Productive Capital) గా మారుతుంది. ఈ దశలో పెట్టుబడిదారుడు ధన రూపంలో వున్న పెట్టుబడితో ఉత్పత్తి సాగించడానికి అవసరమైన ఉత్పత్తి సాధనాలనూ శ్రమశక్తినీ కొంటాడు. అదనపు విలువ సృష్టికి అవసరమైన సకల సన్నాహాలను చేయడమే ధన పెట్టుబడి విధి.

డబ్బుకు బదులుగా **డ** (m), సరుకులకు **స** (c), శ్రమ శక్తికి **శ్ర.శ** (l), ఉత్పత్తి సాధనాలకు **ఉ.సా.** (MP) అనే సంకేతాలను ఉపయోగించి మొదటిదశలోని పెట్టుబడి చలన క్రమాన్ని క్రింది విధంగా చూపవచ్చును.

**డ ....... స < (శ్ర.శ. / ఉ.సా.)**  లేదా  **m ....... c < (l / mp)**

**రెండవ దశ:** ధన పెట్టుబడి ఉత్పాదక పెట్టుబడిగా మారే మారకం క్రమం ముగిసిపోయాక పెట్టుబడి చలనంలోని రెండవ దశ మొదలవుతుంది. **ఇది ఉత్పత్తి క్రమం.** ఈ క్రమంలో శ్రమ శక్తి ఉత్పత్తి సాధనాల సహాయంతో ఉత్పత్తి సాగిస్తుంది. ఉత్పత్తి సాధనాలు, శ్రమ శక్తి ఖర్చవుతాయి. ఉత్పాదక పెట్టుబడి సరుకు పెట్టుబడి (Commodity Capital) గా మారుతుంది. ఈ రెండవ దశలోనే అదనపు విలువ సృష్టి జరుగుతుంది. అదనపు విలువను ఉత్పత్తి చేయడమే ఉత్పాదక పెట్టుబడి విధి. దోచుకోబడిన అదనపు విలువ సరుకు విలువలో భాగంగా వుంటుంది. ఉత్పాదక పెట్టుబడిని **ఉ.పె.** (p) అనీ, ఉత్పత్తి క్రమంలో సృష్టించబడిన అదనపు విలువను కలిగివున్న సరుకులను **స$^1$** అనీ అనుకుందాం. అప్పుడు ఉత్పత్తి క్రమంలోని పెట్టుబడి చలనం యిలా వుంటుంది:

**స < (శ్ర.శ. / ఉ.సా.) -- ఉ.పె. -- స$^1$**

లేదా

**c < (l / mp) -- p -- $c^1$**

**మూడవ దశ:** ఉత్పత్తి క్రమంలో సృష్టించబడిన అదనపు విలువ డబ్బురూపంలో పెట్టుబడిదారుని చేతికి చేరినప్పుడే పెట్టుబడివిధి పూర్తవుతుంది. అంటే ఉత్పత్తి క్రమంలో ఉత్పత్తయిన సరుకులు మారకం క్రమంలో(అమ్మకం ద్వారా) తిరిగి ధనరూప పెట్టుబడిగా మారాలి. పెట్టుబడి చలన క్రమం లోని మూడవ దశలో అదనపు విలువను కలిగివున్న సరుకుల రూపంలోని పెట్టుబడి తిరిగి ధనరూప పెట్టబడిగా మారుతుంది. విలువ పెరిగిన ధన పెట్టుబడిని డ$^1$ ($m^1$) అని అనుకుందాం. అప్పుడు యీ క్రమంలోని పెట్టుబడి చలనాన్ని క్రింది విధంగా చూపవచ్చును.

**స$^1$ -- డ$^1$**  లేదా  **$c^1$ -- $m^1$**

స$^1$ -- డ$^1$ కేవలం సరుకులు డబ్బుగా మారే సాధారణ మారకం మాత్రమే కాదు. ఉత్పత్తి క్రమంలో దోచుకున్న అదనపు విలువను సొమ్ము చేసుకునే క్రమం కూడా. పెట్టుబడిదారుడు మొదట పెట్టిన పెట్టుబడీ, దోచుకున్న అదనపు విలువా రెండూ కూడా సరుకు పెట్టుబడిలో (స') వున్నాయని గుర్తుంచుకోవాలి. అందువలన పెట్టుబడిదారునికి సంబంధించి యీ దశ చాలా కీలకమైనదిగా వుంటుంది.

పెట్టుబడి చలనంలోని ఈ మూడు దశల్లో, రెండవ దశలో మాత్రమే అదనపు విలువ ఉత్పత్తి జరుగుతుంది. కానీ ఒకటి, మూడు మారకపు క్రమాలు లేనిదే అదనపు విలువ ఉత్పత్తి సాధ్యంకాదు, అదనపు విలువను సొమ్ము చేసుకోవడమూ సాధ్యం

అస్థిర పెట్టుబడి 2,000 రూపాయలు అనుకుందాం. ఆ యిద్దరి అదనపు విలువ రేటు 100 శాతం. A పెట్టుబడి ఏడాదికి 12 సార్లు, B పెట్టుబడి ఏడాదికి రెండు సార్లు టర్నోవరు అవుతాయనుకుందాం. అప్పుడు అస్థిరపెట్టుబడి సమానమే అయినా ఏడాదికి A 24,000 రూపాయల అదనపు విలువనూ, B 4,000 అదనపు విలువనూ సంపాదిస్తారు.

**A సాంవత్సరిక అదనపు విలువ రేటు** = $\frac{\text{అదనపు విలువ}}{\text{అస్థిర పెట్టుబడి}} = \frac{24,000}{2,000} = 1,200\%$

**B సాంవత్సరిక అదనపు విలువ రేటు** = $\frac{\text{అదనపు విలువ}}{\text{అస్థిర పెట్టుబడి}} = \frac{4,000}{2,000} = 200\%$

అందువలన పెట్టుబడిదారుడు టర్నోవరు కాలాన్ని తగ్గించడానికి శాయశక్తులా ప్రయత్నిస్తాడు. పెట్టుబడి ఉత్పత్తి కాలాన్ని తగ్గించడం కోసం పనిదినాన్ని పొడిగిస్తాడు, శ్రమ తీవ్రతను పెంచుతాడు, ఉత్పత్తి పద్ధతులను మెరుగుపరుస్తాడు. రవాణా, టెలి కమ్యూనికేషన్ సౌకర్యాలను అభివృద్ధి చేయడం ద్వారా పెట్టుబడి మారకపు కాలాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తాడు.

## మొత్తం సామాజిక పెట్టుబడి పునరుత్పత్తి

ఇంతవరకూ మనం వ్యక్తిగత పెట్టుబడి పునరుత్పత్తి కావడం అనే కోణం నుండి పెట్టుబడి చక్రీయ చలనం, టర్నోవరులను పరిశీలించాం. వ్యక్తిగత పెట్టుబడిదారుడు అదనపు విలువను ఉత్పత్తి చేయడం, సొమ్ముచేసుకోవడం ఎలా జరుగుతుందో తెలుసుకున్నాం. అయితే పెట్టుబడిదారుడు సర్వస్వతంత్రుడు కాడని గుర్తుంచుకోవాలి. ప్రతి పెట్టుబడిదారుడూ తనకవసరమైన ఉత్పత్తి సాధనాల కోసం, జీవితావసర వస్తువుల కోసం యితర పెట్టుబడిదారులపై ఆధారపడి వుంటాడు. మారకం సంబంధాలద్వారా సమాజంలోని వ్యక్తిగత పెట్టుబడులన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి వుంటాయి, ఒకదానిపై ఒకటి ఆధారపడి వుంటాయి. ఉదాహరణకు జౌళి పెట్టుబడిదారుడు, తన పరిశ్రమకవసరమైన యంత్రాలు, యంత్ర పరికరాలు తయారుచేసే పెట్టుబడిదారులతోనూ, దారం, ఇంధనం వగైరాలు ఉత్పత్తి చేసే పెట్టుబడిదారులతోనూ మారకం సంబంధాలు కలిగివుండక తప్పదు. పైగా వినియోగదారులుగా పెట్టుబడిదారులందరూ వినియోగవస్తువులు ఉత్పత్తి చేసే పెట్టుబడిదారులతో మారకం సంబంధాలు కలిగి వుండాలి. అంతేకాదు వినియోగ వస్తుపరిశ్రమలు ఉత్పత్తిచేసే సరుకులలో ప్రధానభాగం కార్మికులు వుపయోగించేవే వుంటాయి. అందువలన వివిధ పరిశ్రమలలో పనిచేసే శ్రామికులు చేసే వినియోగంపైన వినియోగవస్తు పరిశ్రమలు ఆధారపడివుంటాయి. ఇలా సమాజంలోని వ్యక్తిగత పెట్టుబడులన్నీ మారకం సంబంధాలతో





## పెట్టుబడి టర్నోవరు (Turnover of Capital)

పెట్టుబడి ఉత్పత్తిరంగంలో వుండే కాలాన్ని **పెట్టుబడి ఉత్పత్తి కాలం** (Production Time of Capital) అనీ, మారకం రంగంలో వుండే కాలాన్ని **పెట్టుబడి మారకపు కాలం** (Exchange Time of Capital) అనీ అంటారు. పెట్టుబడి ఉత్పత్తి కాలం, మారకపు కాలాలను కలిపితే టర్నోవరు కాలం వస్తుంది. పెట్టుబడి టర్నోవరు కాలం అంటే పెట్టుబడి ఒకసారి చక్రీయ చలనం సాగించడానికి పట్టే కాలమని అర్థం. పెట్టుబడి ఉత్పత్తికాలం, మారకపు కాలాలు. పెట్టుబడి టర్నోవరు వేగాన్ని నిర్ణయిస్తాయి. పెట్టుబడి ఉత్పత్తికాలం, మారకపు కాలాలు భిన్నరంగాలలో, భిన్న సంస్థలలో భిన్నంగా వుంటాయి. అందువలన టర్నోవరు వేగంకూడా భిన్నంగా వుంటుంది. టర్నోవరు వేగమంటే ఒక ఏడాది కాలంలో పెట్టుబడి జరిపే టర్నోవర్ల (పరిభ్రమణాల) సంఖ్య.

## నిశ్చల పెట్టుబడి, చలామణీ అయ్యే పెట్టుబడి

ఇంతవరకూ మనం ఉత్పాదక పెట్టుబడి మొత్తం ఒకేసారిగా ఒక్క ఉత్పత్తి క్రమంలోనే సరుకు పెట్టుబడిగా మారుతుందని భావిస్తూ వచ్చాం. కానీ నిజానికి పెట్టుబడిలోని వివిధ భాగాలు స్వభావ రీత్యా భిన్నమైనవి. కర్మాగారాలు, యంత్రాలు, యంత్రపరికరాలు, సాధన సామగ్రి రూపంలో వుండే ఉత్పాదక పెట్టుబడి ఒకేసారిగా సరుకు పెట్టుబడిగా మారదు. ఒక్కొక్క ఉత్పత్తి క్రమంలో కొంత కొంత చొప్పున అది అరిగి పోతుంటుంది.. అంటే వీటి విలువ క్రమక్రమంగా అరుగుదల ద్వారా సరుకులోకి బదలాయింపవుతుంది. ఉదాహరణకు, 4,000 రూపాయలు ఖరీదుచేసే లేతుమిషను పది సంవత్సరాలు పని చేస్తుందనుకుందాం. అంటే ఏటా 400 రూపాయల పెట్టుబడి విలువ ఏటా ఉత్పత్తయ్యే సరుకులలోకి బదలాయింపవుతుంది. ఆ లేతుమిషను విలువ పూర్తిగా బదలాయింపవడానికి పది సంవత్సరాలు పడుతుంది. ఇలా ఒకే ఉత్పత్తి క్రమంలో కాక క్రమక్రమంగా కొంత కాలంపాటు విలువ బదలయింపు జరిగే పెట్టుబడి భాగాలను (కర్మాగారాలు, యంత్రాలు, యంత్రపరికరాలు వంటివి) **నిశ్చిత పెట్టుబడి** (Fixed Capital) అని అంటారు.

ఇక ముడిపదార్థాలు, ఇంధనము, సహాయక పదార్థాలరూపంలో వుండే పెట్టుబడినీ, శ్రమశక్తిని కొనడానికి వుపయోగించే పెట్టుబడినీ **చలామణీ అయ్యే పెట్టుబడి** (Circulating or Working Capital) అని అంటారు. ముడిపదార్థాలు, ఇంధనము, సహాయక పదార్థాల విలువలు కొత్తగా ఉత్పత్తయ్యే వస్తువులోకి ఒకే ఉత్పత్తి క్రమంలో బదలాయించబడతాయి. అలాగే శ్రమ శక్తి కూడా ఒకే ఉత్పత్తి క్రమంలో తన విలువకు సమానమైన విలువనూ, అదనపు విలువనూ కూడా బదలాయిస్తుంది. ఈ చలామణీ పెట్టుబడి భాగం ఒకే సారిగా తన విలువను సరుకుకు బదలాయించడమే కాదు, ఆ సరుకును అమ్మడంతోనే పెట్టుబడిదారుని చేతికి తిరిగి వచ్చేస్తుంది.

నిశ్చిత పెట్టుబడి, చలామణీ పెట్టుబడి అనే యీ విభజన పెట్టుబడిలోని వివిధ భాగాల స్వభావంపైనా, అవి టర్నోవరు అయ్యే పరిస్థితులపైనా ఆధారపడినది. మూడవ అధ్యాయంలో మనం, మార్క్సు పెట్టుబడిని స్థిరపెట్టుబడి (Constant Capital), అస్థిరపెట్టుబడి (Variable Capital) గా విభజించాడని చెప్పుకున్నాం. ఆ విభజన విలువను సృష్టించే క్రమంలో పెట్టుబడిలోని భిన్నభాగాలు నిర్వర్తించే పాత్రను దృష్టిలో వుంచుకుని చేసినది.

**ఈ రెండు రకాల పెట్టుబడి వర్గీకరణలను క్రిందివిధంగా చూపవచ్చును:**

| అదనపు విలువ ఉత్పత్తిలో నిర్వహించే పాత్ర | | టర్నోవరు స్వభావం, పద్ధతి |
|---|---|---|
| స్థిరపెట్టుబడి | కర్మాగారాలు, యితర భవనాలు | నిశ్చితపెట్టుబడి |
| | యంత్రాలు, సాధనసామగ్రి | |
| | ముడిపదార్ధాలు,ఇంధనము | చలామణీ అయ్యే పెట్టుబడి |
| | సహాయకపదార్ధాలు | |
| అస్థిర పెట్టుబడి | వేతనాలు | |

**కనిపించే అరుగుదల - కనిపించని అరుగుదల:** ఉత్పత్తి క్రమంలో ఉపయోగించడం వలనా, ప్రకృతి చర్యల వలనా (తుప్పు పట్టడం, పుచ్చి పోవడం వగైరాలు) సంభవించే అరుగుదలను కనిపించే అరుగుదల (Visible Depreciation) లేదా పాదార్ధిక అరుగుదల అని అంటారు. ఉత్పత్తి శక్తుల అభివృద్ధి కారణంగా, ఒకేవిధమైన యంత్రాలను తయారుచేయడానికి సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలం తగ్గడం వలన సంభవించే అరుగుదలను **కనిపించని అరుగుదల** (Invisible Depreciation) అని అంటారు. మెరుగైన యంత్రాలు ప్రవేశించడం వలన కూడా నిశ్చిత పెట్టుబడి కనిపించని అరుగుదలకు గురవుతుంటుంది. ఈ కనిపించని అరుగుదలను నివారించుకోవడం కోసమే పెట్టుబడిదారుడు ఒక్కక్షణమైనా యంత్రాలు ఆగకుండా ఉత్పత్తిని సాగించాలని చూస్తాడు, శ్రమ తీవ్రతను పెంచుతాడు. తద్వారా సాధ్యమైనంత త్వరగా (కనిపించని అరుగుదల సంభవించకముందే) నిశ్చిత పెట్టుబడి విలువను రాబట్టుకోవాలని ప్రయత్నిస్తాడు.

## పెట్టుబడి టర్నోవరు వేగాన్ని లెక్కగట్టడం

నిశ్చిత పెట్టుబడి, చలామణీ అయ్యే పెట్టుబడుల టర్నోవరు వేగాలలో తేడాలుండడం వలన, **పెట్టుబడి టర్నోవరు సగటు వేగాన్ని, సాధారణంగా పెట్టుబడి టర్నోవరు వేగమని పిలుస్తారు.** మొదట పెట్టిన పెట్టుబడిలోని వివిధ భాగాల సగటు వేగం, పెట్టుబడి సాధారణ టర్నోవరు వేగాన్ని నిర్ణయిస్తుంది. ఈ పెట్టుబడి సాధారణ





టర్నోవరు వేగాన్ని లెక్కగట్టాలంటే, మొత్తం పెట్టిన పెట్టుబడిని, ఒక సంవత్సరంలోని మొత్తం పెట్టుబడి టర్నోవరుతో భాగించాలి. క్రిందిపట్టిక పెట్టుబడి యొక్క సాధారణ టర్నోవరును తెలియజేస్తుంది. పట్టికలోని సంఖ్యలన్నీ ఊహాత్మకమైనవే.

| ఉత్పాదక పెట్టుబడిలోని వివిధ భాగాలు | విలువ (రూ.లలో) | ఒక సంవత్సరంలో జరిగే టర్నోవర్ల సంఖ్య | సాంవత్సరిక టర్నోవరు మొత్తం |
|---|---|---|---|
| నిశ్చల పెట్టుబడి | 1,00,000 | 1/10 | 10,000 |
| కర్మాగరాలు | 30,000 | 1/30 | 1,000 |
| యంత్రాలు | 60,000 | 1/10 | 6,000 |
| చిన్న పరికరాలు | 10,000 | 3/10 | 3,000 |
| నిర్వహణ లేదా చలామణి అయ్యే పెట్టుబడి | 50,000 | 4 | 2,00,000 |
| మొత్తం పెట్టిన పెట్టుబడి | **1,50,000** | **1.4** | **2,10,000** |

పై పట్టిక ప్రకారం 2,10,000 రూపాయల మొత్తం పెట్టుబడి టర్నోవరును మొత్తం పెట్టిన పెట్టుబడి 1,50,000 రూపాయలతో భాగించడం ద్వారా, పెట్టిన పెట్టుబడి మొత్తపు టర్నోవరు వేగం 1.4 కు సమానమని తెలుసుకోవచ్చును. పెట్టుబడి టర్నోవరు వేగంపైన ఉత్పాదక పెట్టుబడి నిర్మాణపు ప్రభావం వుంటుందని కూడా మనం చూడవచ్చును. నిశ్చిత పెట్టుబడి టర్నోవరు వేగం తక్కువ కాగా చలామణీ అయ్యే పెట్టుబడి టర్నోవరు వేగం ఎక్కువ. నిశ్చిత పెట్టుబడి భాగం ఎక్కువ వున్నట్లయితే, మొత్తం పెట్టుబడి టర్నోవరు వేగం తక్కువగా వుంటుంది. నిర్వహణ పెట్టుబడి భాగం ఎక్కువ వున్నట్లయితే, మొత్తం పెట్టుబడి టర్నోవరు వేగం ఎక్కువగా వుంటుంది.

టర్నోవరు వేగం పెరిగేకొద్దీ పెట్టుబడిగా పెట్టవలసిన మొత్తం తగ్గుతుంది. అంతేకాదు, టర్నోవరు వేగం పెరిగేకొద్దీ, అస్థిర పెట్టుబడి టర్నోవరు వేగం పెరిగి అదనపు విలువ మరింత ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. అదనపు విలువపై టర్నోవరు వేగం ప్రభావాన్ని ఒక ఉదాహరణ ద్వారా చూద్దాం. A, B అనే యిద్దరు పెట్టుబడిదారుల

కానీ విస్తృత పునరుత్పత్తి జరగాలంటే, శాఖ I, రెండు శాఖలలోనూ వున్న స్థిర పెట్టుబడుల మొత్తం కన్నా ఎక్కువ విలువ గల ఉత్పత్తి సాధనాలను ఉత్పత్తి చేయడం తప్పని సరి. అంటే

**I. వి. > I స్థి.పె. + II స్థి.పె** లేదా

**I. W > I C + II C**

( ' > ' గుర్తు ఎడమ చేతివేపున వున్న రాశి కుడివేపున వున్న రాశికన్నా ఎక్కువ విలువగలిగినదని సూచిస్తుంది)

"అంటే

**I. (స్థి.పె. + అస్థి.పె. + అ.వి.) > I. స్థి.పె. + II స్థి.పె.**

**I. (C + v + s > I.c + II. c**

శాఖ I ఉత్పత్తి చేసే సరుకులలో స్థి.పె. విలువ గల సరుకులు ఆ శాఖలోనే అంతర్గతంగా మారకం వేయబడతాయి. కాబట్టి పై సమీకరణంలోని రెండు వేపులావున్న స్థి.పె.ని తొలగించి రెండు శాఖలమధ్యా జరిగే మారకాల పైన కేంద్రీకరించవచ్చు. అందువలన పై సమీకరణాన్ని యిలా రాయవచ్చు :

**I. (అస్థి.పె. + అ.వి.) > II. స్థి.పె.**

అంటే విస్తృత పునరుత్పత్తి జరగాలంటే II. స్థి.పె. కన్నా I. (అస్థి.పె. + అ.వి.) ఎక్కువగా వుండాలని స్పష్టమౌతుంది. ఈ పరిస్థితి కనుగుణంగా వున్న రెండు శాఖల ఉత్పత్తుల విలువలు క్రింద చూపబడ్డాయి.

**I. 4,000** స్థి.పె. + **1,000** అస్థి.పె. + **1,000** అ.వి. = **6,000** వి

**II. 1,500** స్థి.పె. + **750** అస్థి.పె. + **750** అ.వి. = **3,000** వి.

పై ఉదాహరణలో, II. స్థి.పె, I. (అస్థి.పె + అ.వి) కన్నా ఎక్కువగా వుంది కాబట్టి పునరుత్పత్తి సాధ్యమౌతుంది.

**I. (1000** అస్థి.పె. + **1000** అ.వి.**) > II. 1,500** స్థి.పె.

శాఖ I పెట్టుబడిదారుడు అదనపు విలువలో సగభాగాన్ని (500) వినియోగానికి





ఒకదానితో ఒకటి పెనవేసుకపోయి ఏక మొత్తపు సామాజిక పెట్టుబడి (Social Capital as a Whole)గా వుంటాయి. ఈ ఏక మొత్తపు సామాజిక పెట్టుబడిలో భాగాలయిన స్వతంత్ర, వ్యక్తిగత పెట్టుబడులు ఒకదానితో ఒకటి పెనవేసుకపోయి సాగే చలనం ద్వారానే సామాజిక పెట్టుబడి పునరుత్పత్తి జరుగుతుంది.

సామాజిక పెట్టుబడి చలనం, పునరుత్పత్తి సంక్లిష్టమైనది. ఎందువల్లనంటే, సామాజిక పెట్టుబడి పునరుత్పత్తి జరగాలంటే అందులోని భాగాలైన వ్యక్తిగత పెట్టుబడులన్నీ తమతమ సరుకులను అమ్ముకోగలగాలి (సొమ్ము చేసుకోగలగాలి). వివిధ రంగాలలో, భిన్న పరిశ్రమలలో ఉత్పత్తయ్యే రకరకాల సరుకులన్నీ అమ్ముడు పోవాలంటే ఆయా సరుకుల ఉత్పత్తి వివిధ రంగాల, పరిశ్రమల డిమాండ్లకు అనుగుణంగా జరగవలసి వుంటుంది. అంటే సామాజిక పెట్టుబడి వివిధ రంగాల మధ్యా, వివిధ పరిశ్రమల మధ్యా అన్ని పెట్టుబడులూ సరుకులను సొమ్ముచేసుకోగలిగే రీతిలో నిర్దిష్ట నిష్పత్తులలో పంపిణీ అయివుండవలసి వుంటుంది. అప్పుడే వివిధ రంగాలలో ఉత్పత్తి క్రమంలో ఖర్చుయిపోయిన ఉత్పత్తి సాధనాలను సామాజిక ఉత్పాదితం (Social Product) పదార్థ రూపేణా, విలువ రూపేణా భర్తీ చేయగలుగుతుంది. కార్మికులకూ, పెట్టుబడిదారులకూ అవసరమైన వినియోగవస్తువులు లభిస్తాయి; పునరుత్పత్తి సాధ్యమవుతుంది. సామాజిక పెట్టుబడి పునరుత్పత్తికి సంబంధించిన కీలకమైన అంశం యిదే.

***"ఇంతకూ ప్రస్తుత సమస్య యిదీ: పెట్టుబడిదారులకూ కార్మికులకూ వారి జీవితావసర వస్తువులు ఎక్కడినుండి లభిస్తాయి, పెట్టుబడిదారులకు వారి ఉత్పత్తి సాధనాలు ఎక్కడినుండి లభిస్తాయి, తయారైన వస్తువులు ఏ విధంగా ఈ డిమాండులను తీర్చి, ఉత్పత్తిని విస్తరింపజేస్తాయి? అందువలన సమస్య 'విలువ భర్తీకావడానికి సంబంధించినది మాత్రమేకాదు, పాదార్థిక రూపంలోని భర్తీకి సంబంధించినది కూడా' అవుతుంది."*** అందువలన, సామాజిక పెట్టుబడి పునరుత్పత్తిని, విలువ రూపేణా భర్తీకావడమూ వస్తురూపేణా భర్తీకావడమూ అనే రెండు కోణాలనుంచీ పరిశీలించాలి.

వస్తువుల పాదార్థిక రూపాన్ని దృష్టిలో వుంచుకునిచూస్తే మొత్తం సామాజిక ఉత్పత్తి రెండు పెద్ద శాఖలుగా వుంటుంది. అవి : ఉత్పత్తి సాధనాలను (యంత్రాలు, ముడిపదార్థాలు, సాధనసామగ్రి) ఉత్పత్తి చేసే శాఖ I, వినియోగ వస్తువులను (ఆహారం, బట్టలు, సైకిళ్ళు, పెన్నులు, సబ్బులు వగైరాలను) ఉత్పత్తి చేసే శాఖ II.

సామాజిక పెట్టుబడి పునరుత్పత్తి క్రమంలో ఈ రెండు శాఖలలో ఉత్పత్తి అయ్యే సరుకులు ఎలా సొమ్ముచేసుకోబడగలవో యిప్పుడు పరిశీలిద్దాం.

ఒక్కొక్క ఉత్పత్తి పరిభ్రమణానికి (Production cycle) ఏడాది పడుతుందనుకుందాం. అంటే ఏడాది కాలంలో స్థిర పెట్టుబడి విలువంతా ఆ ఏడాదిలో ఉత్పత్తయ్యే వస్తువులలోకి బదలాయించబడుతుంది. సరుకులన్నీ విలువలకే అమ్ముడవుతాయనీ, సమాజంలో కేవలం పెట్టుబడిదారులు, కార్మికులు మాత్రమే వున్నారని

అనుకుందాం. దోపిడీ రేటు 100 శాతమని కూడా అనుకుందాం. ఈ పరిస్థితులలో ముందుగా సాధారణ పునరుత్పత్తి పరిస్థితులలో సరుకులు ఎలా సొమ్ము చేసుకోబడగలవో చూద్దాం.

## *సాధారణ పునరుత్పత్తి - సామాజిక ఉత్పాదితం సొమ్ము కావడం*

క్రింది ఉదాహరణ పైన ఊహించిన పరిస్థితులలో శాఖ I, శాఖ II ల ఉత్పాదితాల విలువలను చూపుతున్నది.

**I. 4000** స్థి.పె. + **1,000** అస్థి.పె. + **1000** అ.వి. = **6,000** వి.

**II. 2000** స్థి.పె. + **500** అస్థి.పె. + **500** అ.వి. = **3,000** వి.

శాఖ I లో ఉత్పత్తయ్యే వస్తువులు ఉత్పత్తి సాధనాలు. శాఖ I, శాఖ II లలో రెండో ఏడాది ఉత్పత్తి కొనసాగడానికి అవసరమైన ఉత్పత్తి సాధనాలను అదిఉత్పత్తి చేయాలి. (స్థిర పెట్టుబడి ఒక్క ఏడాదిలోనే తన విలువను బదలాయించేస్తుందని ఊహించామని గుర్తుంచుకోవాలి). అంటే, శాఖ I ఉత్పత్తిచేసే సరుకుల విలువ రెండు శాఖలలోని స్థిర పెట్టుబడి విలువకు సమానంగా వుండాలి. మనం తీసుకున్న పై ఉదాహరణ ఈ షరతుకు అనుగుణంగా వుంది.

**I.**వి = **I** స్థి.పె. + **II** స్థి.పె.

**6000 = 4,000 + 2,000**

ఇకపోతే, శాఖ II వినియోగ వస్తువులను ఉత్పత్తి చేస్తుంది. అది శాఖ I, II లలోని పెట్టుబడిదారులు, కార్మికులకు అవసరమైన వినియోగవస్తువులను ఉత్పత్తి చేయాలి. సాధారణ పునరుత్పత్తి అనుకున్నాం కాబట్టి పెట్టుబడిదారులు కూడా కార్మికుల వలెనే తమ ఆదాయాన్నంతా వినియోగం చేసేస్తారు. అందువలన శాఖ I, II లలోని అస్థిర పెట్టుబడులు (వేతనాలు), అదనపు విలువల మొత్తానికి సమానమైన విలువను కలిగిన వినియోగ వస్తువులను శాఖII ఉత్పత్తి చేయవలసి వుంటుంది. మన ఉదాహరణ ఈ షరతుకు అనుగుణంగా వుంది.

**II.** వి = **I.** అస్థి.పె. + **II** అస్థి.పె. + **I** అ.వి + **II**అ.వి.

**3000 = 1000 + 500 + 1000 + 500**

ఇప్పుడిక శాఖ I, II ల మధ్య వుండాల్సిన సంబంధాన్ని పరిశీలిద్దాం. శాఖI లో ఉత్పత్తయ్యే ఉత్పత్తి సాధనాలలో 4000 విలువ గల సరుకులు ఆ శాఖలో ఖర్చయిపోయిన స్థి.పెని భర్తీచేయడానికి అవసరమౌతాయి. అంటే 4000 విలువగల సరుకులు శాఖ Iలోనే అంతర్గతంగా మారకం వేయబడి సొమ్ము చేసుకోబడతాయి. ఇక శాఖ Iలో



అస్థి.పె + అ.వి (1000 + 1000) విలువ గల సరుకులు మిగులుతాయి. ఈ 2000 రూపాయల విలువ గల ఉత్పత్తి సాధనాలు శాఖ II తో మారకం వేసుకుంటేనే గానీ సొమ్ముకావు.

అలాగే శాఖ II ఉత్పత్తిచేసే వినియోగ వస్తువులలో అస్థి.పె + అ.వి (500 + 500) విలువ గల వస్తువులను అదే శాఖలోని పెట్టుబడిదారులు, కార్మికులు వినియోగిస్తారు. అంటే అవి ఆ శాఖలోనే అంతరతంగా మారకం జరుగుతాయి. ఇక శాఖ II లో స్థి.పె. (2000) కు సమాన విలువ గలిగిన వినియోగ వస్తువులు మిగులుతాయి. వీటిని అది శాఖ I తో మారకం వేయడం ద్వారానే సొమ్ము చేసుకోగలుగుతుంది. అంటే, శాఖ I, II లలో అంతర్గత మారకాల తరువాత మిగిలే సరుకుల విలువ సమానం కావాల్సి వుంటుంది. లేదా I స్థి.పె., II. (అస్థి.పె + అ.వి) లు సమానం కావాలి.

**II.**స్థి.పె. = **I** అస్థి.పె. + **I** అ.వి.

**2000 = 1,000 + 1,000**

ఇలా సాధారణ పునరుత్పత్తి క్రమంలో రెండు శాఖలలోని సరుకులు సొమ్ము చేసుకోవడమూ, పునరుత్పత్తీ సాధ్యమౌతాయి. సాధారణ సరుకుల పునరుత్పత్తిలో సరుకులు సొమ్ముకావడం, రెండు శాఖల మధ్య సమతౌల్యం క్రింద చూపబడింది.

**I. 4,000** స్థి.పె. + **1,000** అస్థి.పె. + **1,000**అ.వి. = **6,000** వి.

**II. 2,000** స్థి.పె. + **500** అస్థి.పె. + **500** అ.వి. = **3,000** వి.

అందువలన సాధారణ పునరుత్పత్తి పరిస్థితులలో సామాజిక ఉత్పాదితాలు సొమ్ము కావడానికి అవసరమయ్యే షరతులు యివి:

**(1) I.** వి. = **I** స్థి.పె. + **II** స్థి.పె.

**(2) II** వి. = **I** అస్థి.పె. + **II** అస్థి.పె. + **I** అ.వి. + **II** అ.వి.

**(3) II** స్థి.పె. = **I** (అస్థి.పె. + అ.వి)

## *విస్తృత పునరుత్పత్తి - సరుకులు సొమ్ము కావడం*

సామాజిక పెట్టుబడి పునరుత్పత్తిలో రెండు శాఖల మధ్య జరిగే మారకాలు కీలకమైనవని పై విశ్లేషణ ద్వారా స్పష్టమైంది. సాధారణ పునరుత్పత్తి పరిస్థితులలో శాఖI ఉత్పత్తి చేసే సరుకుల విలువ రెండు శాఖలమొత్తం స్థిర పెట్టుబడికి సమానంగా వుండాలని మనం యింతకు ముందు చూసాం.

ఆరవ అధ్యాయం

# అదనపు విలువ పంపకం

ఇంతవరకూ మనం పెట్టుబడిదారులు లేదా పెట్టుబడిదారీ సంస్థలు వేటికవిగా కార్మికుల శ్రమశక్తిని దోచుకోవడం గురించి చర్చించాము. కానీ వాస్తవానికి బూర్జువావర్గం మొత్తంగా కార్మికవర్గాన్ని దోచుకుంటుంది. దోచుకున్న అదనపు విలువను బూర్జువావర్గంలోని వివిధ ముఠాలు, భూస్వామ్యవర్గాలు పంచుకుంటాయి. పారిశ్రామిక లాభం, వర్తకలాభం, బాంకింగ్ లాభం, డివిడెండ్, వడ్డీ, కౌలు యిలా వివిధ రూపాలలో అదనపు విలువ వివిధ దోపిడీవర్గ ముఠాలకు చేరుతుంది.

## లాభం - లాభం రేటు

లాభం అంటే సరుకును అమ్మిన తరువాత పెట్టుబడిదారుని చేతికి వచ్చే అదనపు విలువ అని మనం యింతకుముందు చెప్పుకున్నాం. సరుకు విలువలో స్థిరపెట్టుబడి (c), అస్థిర పెట్టుబడి (v), అదనపు విలువ (s) వుంటాయని మనకు తెలుసును. అయితే పెట్టుబడిదారుడు పెట్టుబడిగా పెట్టే ఖర్చు స్థిరపెట్టుబడి, అస్థిర పెట్టుబడుల మొత్తమే. దీనినే **ఉత్పత్తి ఖర్చు** (cost price) అని అంటారు. ఈ ఉత్పత్తి ఖర్చుపోగా మిగిలే అదనపు విలువనే పెట్టుబడిదారుడు లాభంగా రాబట్టుకుంటాడు. పెట్టుబడిదారుడెప్పుడూ యీలాభాన్ని మొత్తం పెట్టుబడినుండి వచ్చినదిగానే భావిస్తాడు, చెబుతాడు. కానీ, వాస్తవానికి లాభం అంటే మారు రూపంలోని అదనపు విలువే. కాబట్టి లాభానికి మూలం అస్థిర పెట్టుబడే.

పెట్టుబడిదారుడెప్పుడూ అదనపు విలువను, మొత్తంపెట్టుబడితో పోల్చి చూస్తుంటాడు. అదనపు విలువకూ, మొత్తం పెట్టుబడికీ మధ్య నిష్పత్తిని తెలిపేది లాభంరేటు.

$$\text{లాభం రేటు} = \frac{\text{అదనపు విలువ}}{\text{స్థిర పెట్టుబడి} + \text{అస్థిర పెట్టుబడి}} = \frac{s}{c + v}$$

అదనపు విలువ రేటు అంటే అదనపు విలువకూ అస్థిర పెట్టుబడికీ మధ్య నిష్పత్తి. కాబట్టి లాభం రేటు ఎప్పుడూ అదనపు విలువరేటు కన్నా తక్కువగా వుంటుంది. ఉదాహరణకు, స్థిరపెట్టుబడి 8,00,000 ; అస్థిర పెట్టుబడి 2,00,000 ; అదనపు విలువ 2,00,000 అనుకుందాం. అప్పుడు,

$$\text{అదనపు విలువరేటు} \quad s' = \frac{\text{అ.వి (s)}}{\text{అస్థి.పె (v)}} \times 100$$





ఖర్చుచేసి, మిగతా సగభాగం (500) అదనపు విలువను సంచయనం చేస్తాడని అనుకుందాం. అలా అదనపు విలువను పెట్టుబడిగా మార్చేటప్పుడు అతడు, అంతకు ముందున్న అంగ నిర్మాణాన్ననుసరించే (4:1) పెట్టుబడి పెడతాడని కూడా అనుకుందాం.

**I. అ.వి. 1,000** <
- **500** పెట్టుబడిదారుని స్వంత వినియోగం
- **500** సంచయనం <
  - **400** స్థి.పె.
  - **100** అస్థి.పె.

పెట్టుబడి సంచయనం వలన శాఖ Iలో స్థిరపెట్టుబడి 4,400 కు పెరిగింది (4000 + 400) మరోవంక అస్థిర పెట్టుబడి కూడా 1,100 కు పెరిగింది (1000 + 100) పెరిగిన స్థిర పెట్టుబడికి కావల్సిన సరుకులు అదేశాఖ నుండి లభిస్తాయి. శాఖ Iలో పెరిగిన అస్థిర పెట్టుబడికి అనుగుణంగా శాఖ IIలో వినియోగవస్తువుల ఉత్పత్తి విస్తరించాలి. అంటే శాఖ IIలో కూడా విస్తృత పునరుత్పత్తి జరగడం అవసరం. శాఖ IIలో జరిగే ఉత్పత్తి విస్తరణ శాఖ I, IIలలో పెరిగే వినియోగ వస్తు అవసరాల కనుగుణంగా వుండాల్సి వుంటుంది. శాఖ IIలోని అదనపు విలువనుండి 150 సంచయనం చేస్తారనీ, అది పాత అంగనిర్మాణాన్ననుసరించే (2:1) పెట్టుబడిగా మారుతుందనీ అనుకుందాం. అప్పుడు

**II అ.వి. 750.** <
- **600** పెట్టుబడిదారుని సొంత వినియోగం
- **150** సంచయనం <
  - **100** స్థి.పె.
  - **50** అస్థి.పె.

రెండు శాఖలలోనూ జరిగిన పెట్టుబడి సంచయనానికనుగుణంగా రెండు శాఖల ఉత్పదితాల విలువలను క్రింద తిరిగి పేర్కొనడం జరిగింది.

**I. (4,000 స్థి.పె. + 400 స్థి.పె.) + (1000 అస్థి.పె. + 100 అస్థి.పె.) + 500 అ.వి. = 6,000 వి**

**II. (1,500 స్థి.పె. + 100 స్థి.పె.) + ( 750 అస్థి.పె. + 50 అస్థి.పె.) + 600 అ.వి. = 3,000 వి**

శాఖ I లోని 6000 విలువ గల సరుకులలో 4,400 విలువగల సరుకులు (స్థి.పె 4000 + స్థి.పె 400) అదే శాఖలో అంతర్గతంగా మారకం జరుగుతాయి. ఇక మిగిలిన 1600 (1000 అస్థి.పె + 100 అస్థి.పె + 500 అ.వి) విలువగల ఉత్పత్తి సాధనాలను శాఖ II తో మారకం వేయవలసి వుంటుంది. ఇక శాఖ II ఉత్పత్తిచేసే 3000 విలువ గల వినియోగ వస్తువులలో 1400 విలువ గల వస్తువులు (750 అస్థి.పె + 50

అస్థి.పె + 600 అ.వి) అదే శాఖలో మారకం వేయబడతాయి. ఇక ఆశాఖలో 1600 (1500 స్థి.పె + 100 స్థి.పె) విలువగల వినియోగవస్తువులు మిగులుతాయి. రెండు శాఖలు యిలా మిగిలిన సరుకులను మారకం వేసుకోవడం ద్వారా రెండు శాఖలలోనూ సరుకులను సొమ్ముచేసుకోవడం జరుగుతుంది.

విస్తృత పునరుత్పత్తి పరిస్థితులలో రెండు శాఖల మధ్య జరిగే ఉత్పాదితాల మారకం దిగువ చూపబడింది.

**I. (4,000 స్థి.పె. + 400 స్థి.పె.) + (1,000 అస్థి.పె. + 100 అస్థి.పె.) + 500 అ.వి. = 6,000 వి.**

**II. (1,500 స్థి.పె. + 100 స్థి.పె.) + ( 750 అస్థి.పె. + 50 అస్థి.పె.) + 600 అ.వి. = 3,000 వి.**

రెండు శాఖలలోనూ పెట్టుబడి పరిమాణం పెరిగింది (శాఖ I లో 5000 నుండి 5500 కీ, శాఖ II లో 2250 నుండి 2400 కి పెరిగింది) కాబట్టి విస్తృత పునరుత్పత్తి జరుగుతుంది. పై ఏడాది జరిగే విస్తృత పునరుత్పత్తి క్రింద చూపబడింది.

**I. 4,400 స్థి.పె. + 1,100 అస్థి.పె. + 1,100 అ.వి. = 6,600**

**II. 1,600 స్థి.పె. + 800 అస్థి.పె. + 800 అ.వి. = 3,200**

ఆ పై ఏడాది విస్తృత పునరుత్పత్తి జరగడానికి కావలసిన పరిస్థితి కూడా వుంది.

**II. (1100 అస్థి.పె. + 1100 అ.వి.) > I. 1600 స్థి.పె.**

విస్తృత పునరుత్పత్తి పరిస్థితులలో సామాజిక ఉత్పాదితాలు సొమ్ము కావడానికి అవసరమైన మూడు షరతులు యివి:

(1) **I. (అస్థి.పె. + అ.వి.) > II స్థి.పె.**

(2) సాధారణ పునరుత్పత్తిలో వలెనే శాఖ II ఉత్పాదితాల విలువ శాఖ I, IIలలోని అస్థిర పెట్టుబడుల, అదనపు విలువల మొత్తానికి సమానంగా వుండాలి. అంటే,

**II. వి. = I అస్థి.పె. + II అస్థి.పె. + I అ.వి. + II అ.వి.**

(3) **అలాగే,**

**II స్థి.పె. = I (అస్థి.పె. + అ.వి.)**

మరియింతకూ పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంలో వివిధ శాఖల మధ్య సామాజిక పెట్టుబడి పంపిణీ యిలా యీ షరతుల కనుగుణంగా జరుగుతుంటుందా? పెట్టుబడిదారీ





ఉత్పత్తిని శాసించేది సామాజిక అవసరాలూ, ఉపయోగపు విలువలూ కావు, వ్యక్తిగత లాభం మారకపు విలువలే. గుడ్డిపోటీ, ఉత్పత్తిలోని అరాచకత్వం పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానపు స్వాభావిక లక్షణాలు. అందువలన పైన చెప్పిన షరతులు అతి తరచుగా ఉల్లంఘించబడుతూనే వుంటాయి. సామాజిక పెట్టుబడి కొన్ని రంగాల్లో అవసరమైనదానికన్నా ఎక్కువ కావడమూ కొన్ని రంగాల్లో తక్కువ కావడమూ జరుగుతుంటుంది. ఫలితంగా కొన్ని వస్తువులకు కొరత ఏర్పడి ధరలు పెరగడమూ, కొన్ని వస్తువుల అధికోత్పత్తి జరగడమూ సర్వసాధారణంగా వుంటుంది. పెట్టుబడి ఒక రంగం నుండి మరో రంగానికి గుడ్డిగా లాభాలననుసరించి ప్రవహిస్తూ వుంటుంది. పెద్దెత్తున వనరుల వృధా జరుగుతుంది. పూర్తి అరాచక పరిస్థితుల మధ్య నుండే నెలకొనే సమతౌల్యం క్షణికమైనదిగానే వుంటుంది. వివిధశాఖల మధ్య వుండే అసమతౌల్యం సంక్షోభ సమయాల్లో సుస్పష్టంగా వెల్లడవుతుంది, మొత్తంగా సామాజిక పెట్టుబడి పునరుత్పత్తి చక్ర క్రమానికే విఘాతం వాటిల్లుతుంది.

అంగ నిర్మాణంలోని తేడాల వలన మూడు పరిశ్రమలలోనూ పెట్టుబడి (10,000) దోచుకునే అదనపు విలువలు భిన్నంగా వున్నాయి. ఫలితంగా లాభంరేట్లు కూడా భిన్నంగా వున్నాయి. అంగనిర్మాణం తక్కువగా వున్న (2.33:1) చెప్పుల పరిశ్రమలో అదనపు విలువ 3000 ; లాభం రేటు 30%. అంతకన్నా ఎక్కువ అంగనిర్మాణం గల (4:1) వస్త్ర పరిశ్రమలో అదనపు విలువ 3000 ; లాభం రేటు 20% . ఇక మరింత ఎక్కువ అంగనిర్మాణం గల (9:1) యంత్ర పరిశ్రమలో అదనపు విలువ 1000 ; లాభం రేటు 10% . పెట్టుబడిదారుణ్ణి నడిపించేది లాభంరేటే కాబట్టి సహజంగానే యంత్ర పరిశ్రమ, వస్త్ర పరిశ్రమల నుండి కొందరు పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ఎక్కువ లాభంరేటు వున్న చెప్పుల పరిశ్రమకు తరలిస్తారు. ఫలితంగా యిటు చెప్పుల పరిశ్రమలో, లాభాల రేటు తగ్గుతుంది, అటు వస్త్ర, యంత్ర పరిశ్రమల్లో లాభాలరేట్లు పెరుగుతాయి. లాభం రేటుననుసరించి పెట్టుబడి వివిధ రంగాల మధ్య తిరుగాడే క్రమంలో ఈ మూడు పరిశ్రమల్లోనూ సగటు లాభం అమల్లోకి వస్తుంది. మూడు పరిశ్రమల్లో సమానపెట్టుబడికి (10000) సమానలాభం (2000) - సగటు లాభం లభిస్తుంది. మూడు పరిశ్రమల్లోనూ సగటు లాభంరేటు 20% అమల్లోకి వస్తుంది. చెప్పుల పరిశ్రమలోని కార్మికుల నుండి దోచుకోబడ్డ 1000 రూ. అదనపు విలువ, తక్కువ అంగ నిర్మాణమున్న యంత్రనిర్మాణ పరిశ్రమ పెట్టుబడిదారులకు చేరింది. అంటే సగటు లాభం రేటు మొత్తం సామాజిక అదనపు విలువను వివిధ రంగాలమధ్య, పరిశ్రమల మధ్య, శాఖలమధ్య సమాన పెట్టుబడికి సమాన లాభం ప్రాతిపదికన పున:పంపకం చేస్తుంది.

సగటు లాభం రేటు ఏర్పడిన తరువాత యిక సరుకులు వాటి విలువల ననుసరించి గాక, ఉత్పత్తి, ధరల ననుసరించి అమ్ముడు పోతాయి. చెప్పుల పరిశ్రమలో సరుకు ఉత్పత్తి ధర దాని విలువ కన్నా 1000 తక్కువగా వుంది. కాగా యంత్రనిర్మాణ పరిశ్రమలో సరుకు ఉత్పత్తి ధర దాని విలువ కన్నా 1000 ఎక్కువగా వుండడం గమనించవచ్చు.

సగటు లాభం ఏర్పడి, విలువలు ఉత్పత్తి ధరలుగా మారాయంటే విలువ సూత్రానికి యిక ఎలాంటి ప్రాముఖ్యత లేదని అర్థమా ? కాదు. విడివిడిగా చూస్తే ఉత్పత్తి ధరలు విలువలకు భిన్నంగా వుండేమాట నిజమే. కానీ మొత్తంగా సమాజంలోని సరుకుల విలువల మొత్తం, ఉత్పత్తి ధరల మొత్తం రెండూ ఎప్పుడూ సమానంగానే వుంటాయి. అందువలన ఉత్పత్తి ధర విలువ యొక్క మారు రూపం తప్ప వేరు కాదు.

### *లాభంరేటు పడిపోయే ధోరణి*

సగటు లాభం ఏర్పడే క్రమాన్ని చర్చించే సందర్భంగా మనం, అంగనిర్మాణం ఎక్కువగా వున్న పరిశ్రమల్లో లాభంరేటు తక్కువగా వుంటుందనీ, అంగనిర్మాణం తక్కువగా వున్న పరిశ్రమల్లో లాభంరేటు ఎక్కువగా వుంటుందనీ గమనించాము.





$$\text{అదనపు విలువరేటు} = \frac{2,00,000}{2,00,000} \times 100 = 100\%$$

$$\text{లాభంరేటు} = \frac{\text{అ.వి (s)}}{\text{స్థి.పె (c) + అస్థి.పె (v)}} \times 100$$

$$\text{లాభంరేటు} = \frac{2,00,000}{8,00,000 + 2,00,000} \times 100 = 20\%$$

లాభం రేటు 20% కాగా అదనపు విలువ రేటు 100% గా వుంది. లాభంరేటు దోపిడీ తీవ్రతను వ్యక్తంచేయదు. అదనపు విలువరేటు దోపిడీ తీవ్రతను సరిగ్గా వ్యక్తం చేస్తుంది. అందువల్లనే అదనపు విలువ రేటును దోపిడీ రేటు అనికూడా అంటాం.

అయితే, పెట్టుబడిదారునికి మాత్రం లాభం రేటే ముఖ్యమైనది. మొత్తంగా పెట్టుబడిదారీ ఉత్పత్తికి ప్రేరణనిచ్చేది యీ లాభంరేటే. పెట్టుబడిదారీ విధానంలో లాభంరేటు నిర్వహించే పాత్రను గురించి మార్క్స్ ఒక బ్రిటీష్ ట్రేడ్ యూనియన్ నాయకుడు చెప్పిన ఈ విషయాన్ని ఉల్లేఖించాడు: ***"లాభం రేటు ఖాయంగా 10% వస్తుందనుకుంటే ఎక్కడైనా ఫర్వాలేదని పిస్తుంది ; 20% వస్తుందనుకంటే ఆతురుత ఎక్కువవుతుంది ; 50% వస్తుందనుకుంటే ఖచ్చితంగా ధైర్యాన్నిస్తుంది ; 100% వస్తుందనుకుంటే అన్ని మానవ సూత్రాలను కాలరాచేందుకు సిద్ధమవుతుంది. 300% వస్తుందనుకుంటే అది ఎట్టి నేరమైనా ఎదుర్కొనుటకు తయారు, తుదకు తన యజమాని ఉరి తీయబడే పరిస్థితి ఏర్పడినా సరే."*** (కాపిటల్ I, పే. 712)

## సగటు లాభం - ఉత్పత్తి ధర

### సగటు లాభం (Average Profit)

లాభం రేటును పెట్టుబడిదారుడు గుడ్డిగా అనుసరిస్తాడని చెప్పుకున్నాం. ప్రతి పెట్టుబడిదారుడూ అధిక లాభం రేటునే కోరుకుంటాడు. అంటే సాధ్యమైనంత తక్కువ పెట్టుబడిపై సాధ్యమైనంత ఎక్కువ లాభం రావాలని వాంఛిస్తాడు. ఒకే పరిశ్రమలోని (ఒకే సరుకును ఉత్పత్తి చేసే ) వేరువేరు పెట్టుబడిదారీ సంస్థల ఉత్పత్తి పరిస్థితులలో తేడాలుంటాయి. నూతన ఉత్పత్తి పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం వుపయోగించే సంస్థలలో శ్రామిక ఉత్పాదకత ఎక్కువగా వుంటుంది. అలాంటి సంస్థలలో సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలం కన్నా వ్యక్తిగత శ్రమకాలం తక్కువగా వుంటుందనీ, అవి అధిక అదనపు విలువను లేదా అధిక లాభాలను ఆర్జిస్తాయనీ మనం తెలుసుకున్నాం.

వ్యక్తిగత పెట్టుబడిదారుల మధ్య పోటీవున్నట్లే వివిధ రంగాలలోని పెట్టుబడిదారుల

మధ్య కూడా పోటీ వుంటుంది. వివిధ పరిశ్రమల, ఒకే పరిశ్రమలోని వివిధ శాఖల ఉత్పత్తి పరిస్థితులు భిన్నమైనవిగా వుంటాయి. అంటే వాటి పెట్టుబడి అంగనిర్మాణాలు భిన్నమైనవిగా వుంటాయి (పెట్టుబడి అంగనిర్మాణాన్ని సాంకేతిక అంగనిర్మాణం నిర్ణయిస్తుందని గుర్తుంచుకోవాలి). అదనపు విలువ రేటు వివిధ పరిశ్రమలలో సమానంగా వుండేటట్లయితే, ఎక్కువ అంగనిర్మాణం వుండే పరిశ్రమల్లో కన్నా, తక్కువ అంగ నిర్మాణం వుండే పరిశ్రమల్లో లాభం రేటు ఎక్కువగా వుంటుంది. అదనపు విలువను సృష్టించేది అస్థిర పెట్టుబడే కాబట్టి, సాపేక్షికంగా అస్థిర పెట్టుబడి కన్నా స్థిరపెట్టుబడి వాటా ఎక్కువగా వుండే పరిశ్రమలలో అంటే పెట్టుబడి అంగనిర్మాణం ఎక్కువగా వుండే పరిశ్రమల్లో లాభం రేటు తక్కువగా వుంటుంది. అలాగే సాపేక్షంగా స్థిర పెట్టుబడి కన్నా అస్థిర పెట్టుబడి వాటా ఎక్కువగా వుండే పరిశ్రమల్లో అంటే పెట్టుబడి అంగనిర్మాణం తక్కువగా వుండే పరిశ్రమల్లో లాభం రేటు ఎక్కువగా వుంటుంది. అంటే ఒకే మొత్తం పెట్టుబడి వేరువేరు పరిశ్రమల్లో లేదా రంగాలలో వేరువేరు లాభం రేట్లను కలిగివుంటుంది.

అయితే యిలాంటి పరిస్థితి ఎంతోకాలం నిలిచేది కాదు. పెట్టుబడిదారులంతా గుడ్డిగా లాభం రేటు వెంటబడి పోతారని చెప్పుకున్నాం. లాభం రేటు తక్కువగా వున్న పరిశ్రమలనుండి కొందరు పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను లాభం రేటు ఎక్కువగా వున్న పరిశ్రమలకు తరలి వస్తారు. ఫలితంగా లాభం రేటు ఎక్కువగా వుండిన పరిశ్రమల్లో ఉత్పత్తి డిమాండును మించిపోయి సాగుతుంది. ఆ సరుకుల ధరలు తగ్గుతాయి. ఆ పరిశ్రమల్లోని లాభంరేట్లు కూడా తగ్గుతాయి. అదేవిధంగా పెట్టుబడి తరలి పోవడం వలన లాభంరేటు తక్కువగా (అంగ నిర్మాణం ఎక్కువగా) వున్న పరిశ్రమల్లో ఉత్పత్తి డిమాండు కన్నా తగ్గిపోతుంది, ఆ సరుకుల ధరలు పెరుగుతాయి. ఆ పరిశ్రమల్లో లాభంరేటు పెరుగుతుంది. ఇలా పెట్టుబడి ఒక పరిశ్రమ నుండి మరో పరిశ్రమకు తరలిపోతూ మొత్తంగా అన్ని పరిశ్రమలలోనూ, అన్ని రంగాలలోనూ లాభంరేట్లు యించుమించు సమానమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. అలా ఏర్పడే సమాన లాభంరేటునే **సగటు లాభం రేటు**(Average Profit Rate) అని అంటారు. సగటు లాభంరేటును బట్టి వచ్చేలాభాన్ని **సగటు లాభం** అంటారు. మొత్తంగా కార్మికవర్గం సృష్టించిన అదనపు విలువ వివిధరంగాలలోని లేదా పరిశ్రమలలోని పెట్టుబడిదారులకు సమాన పెట్టుబడికి సమాన లాభం అన్న పద్ధతిలో పంపిణీ అయ్యే క్రమంలో సగటు లాభం రూపొందుతుంది. ***“సగటు లాభమంటే, వివిధ ఉత్పత్తి రంగాలలోని పెట్టుబడులకు వాటి పెట్టుబడుల వాటాల నిష్పత్తులకు అనుగుణంగా పంపకమయ్యే మొత్తం అదనపు విలువ తప్ప మరొకటి కాదు,”*** (పెట్టుబడి - III, పే. 104) అని మార్క్స్ చెప్పాడు.

అదనపు విలువ లాభంగా మారడం వలన మొత్తం పెట్టుబడి నుండే అదనపు విలువ లేదా లాభం పుట్టుకొస్తుందన్న భ్రమ కలిగే పరిస్థితి ఏర్పడింది. సగటు లాభం ఏర్పడడంతో యిక పెట్టుబడిదారుడికి లభించే అదనపు విలువ అతడు తన సంస్థలో





దోచుకున్న అదనపు విలువకు సమానంగా వుండదు; పెట్టుబడిదారుడు తాను పెట్టిన పెట్టుబడి పరిమాణానికి అనుగుణంగా అదనపు విలువను పొందుతాడు. అంటే సమాన మొత్తం పెట్టుబడికి సమాన మొత్తం అదనపు విలువ లభిస్తుంది. దీంతో మొత్తం పెట్టుబడినుండే లాభం పుట్టుకొస్తుందన్న భ్రమ మరింత బలపడుతుంది.

## ఉత్పత్తి ధర (Price of Production)

స్థిరపెట్టుబడి, అస్థిర పెట్టుబడుల మొత్తాన్ని ఉత్పత్తి ధర అంటారని మనం ముందు చెప్పుకున్నాం. ఉత్పత్తి ఖర్చు (cost price) కు సగటు లాభాన్ని కలిపితే వచ్చేదే ఉత్పత్తి ధర(price production).

**ఉత్పత్తి ధర = స్థి.పె. + అస్థి.పె. + సగటు లాభం**

వివిధ శాఖలమధ్య లాభంరేట్లు సమానమై సగటు లాభం ఏర్పడడమూ, ఉత్పత్తి ధర ఏర్పడడమూ క్రింది పట్టికలో చూపబడింది. ఈ పట్టికలో చూపిన మూడు పరిశ్రమలే మొత్తం ఆర్థిక వ్యవస్థకు ప్రాతినిధ్యం వహిస్తాయని అనుకుందాం. ఒక్కొక్క రంగంలోనూ 10,000 పెట్టుబడి వుంది. చెప్పుల పరిశ్రమలో అంగ నిర్మాణం తక్కువగా అంటే 2.33:1గా వుంది. వస్త్ర పరిశ్రమలో అంగ నిర్మాణం 4:1 కాగా యంత్ర పరిశ్రమలో 9:1గా వుంది. మూడు పరిశ్రమలలోనూ పెట్టుబడి టర్నోవరు రేటు ఏడాదికి ఒకటనీ, స్థిరపెట్టుబడి ఏడదిలోనే తన విలువను పూర్తిగా ఉత్పత్తయ్యే సరుకులకు బదలాయించేస్తుందనీ, అదనపు విలువరేటు 100 శాతమనీ అనుకుందాం.

| ఉత్పత్తి రంగం | స్థిర పెట్టుబడి | అస్థిర పెట్టుబడి | అదనపు విలువ | సరుకు విలువ | పెట్టుబడి అంగ నిర్మాణం | సగటు లాభం రేటు | సగటు లాభం | సరుకు ఉత్పత్తి ధర | ఉత్పత్తి ధర — విలువ |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 [1+2+3] | 5 | 6 | 7 [1+2 x6 ÷ 100] | 8 [1+2+6] | 9 [7– 6] |
| చెప్పుల పరిశ్రమ | 7,000 | 3,000 | 3,000 | 13,000 | 2.33:1 | 20% | 2,000 | 12,000 | -1,000 |
| వస్త్ర పరిశ్రమ | 8,000 | 2,000 | 2,000 | 12,000 | 4.00:1 | 20% | 2,000 | 12,000 | 0 |
| యంత్ర పరిశ్రమ | 9,000 | 1,000 | 1,000 | 11,000 | 9.00:1 | 20% | 2,000 | 12,000 | +1,000 |
| **మొత్తం** | **24,000** | **6,000** | **6,000** | **36,000** | **4.00:1** | **20%** | **6,000** | **36,000** | **0** |

మారకం వ్యయాలు ఎక్కువవుతాయి కూడా. సరుకు పెట్టుబడి అమ్ముడు పోయి డబ్బుగా మారకముందే పారిశ్రామిక పెట్టుబడిదారునికి వర్తక పెట్టుబడిదారుడు డబ్బు చెల్లిస్తాడు. అందుకుగానూ అదనపు విలువలో కొంతభాగం వర్తకలాభంగా వర్తక పెట్టుబడిదారునికి ముడుతుంది. ఇలా త్వరగా తనచేతికి వచ్చిన ధన పెట్టుబడిని పారిశ్రామిక పెట్టుబడిదారుడు ఉత్పాదక పెట్టుబడిగా మార్చి మరింత అదనపు విలువను దోచుకోగలుగుతాడు.

వర్తక పెట్టుబడి కూడా సగటు లాభం ఏర్పడే క్రమంలో పాల్గొంటుంది. పారిశ్రామిక పెట్టుబడితో సమంగానే వర్తక పెట్టుబడి కూడా సగటు లాభం పొందుతుంది.

## రుణ పెట్టుబడి - వడ్డీ

ఇంతవరకూ మనం పారిశ్రామిక పెట్టుబడిదారుడు పెట్టిన పెట్టుబడంతా అతడి స్వంతమనే అనుకుంటూ వచ్చాం. కానీ పెట్టుబడిదారుడు వాస్తవానికి తన పెట్టుబడి అవసరాల కోసం డబ్బును అరువుకు తీసుకుంటాడు. ఇలా అప్పుగా యిచ్చిన పెట్టుబడిని **రుణ పెట్టుబడి** (Loan Capital) అనీ, అప్పు యిచ్చిన పెట్టుబడిదారుణ్ణి రుణపెట్టుబడిదారుడనీ అంటారు. పారిశ్రామిక పెట్టుబడిదారుడు అదనపు విలువలో ఒక భాగాన్ని వడ్డీ రూపేణా రుణ పెట్టుబడిదారునికి చెల్లిస్తాడు. రుణ పెట్టుబడి, వడ్డీల మధ్య నిష్పత్తినే **వడ్డీ రేటు** అంటాము. వడ్డీ రేటు సగటు లాభం రేటు కన్నా తక్కువగానే వుంటుంది. వడ్డీ రేటు మరీ ఎక్కువగా వుంటే పారిశ్రామిక పెట్టుబడిదారులు రుణం తీసుకోవడానికి సిద్ధపడరు.

**బాంకు లాభం:** బాంకులు సమాజంలో నిరుపయోగంగా వున్న డబ్బును డిపాజిట్ల రూపంలో సేకరించి రుణ పెట్టుబడిగా పారిశ్రామిక పెట్టుబడిదారులకు అందిస్తాయి. డిపాజిటర్లకు లేదా రుణ పెట్టుబడిదారులకు చెల్లించే వడ్డీకన్నా బ్యాంకు తాను యిచ్చే రుణాలపై వసూలుచేసే వడ్డీ రేటు ఎక్కువగా వుంటుంది. రుణం ఇచ్చేటప్పటి, తీసుకున్నప్పటి వడ్డీల మధ్యతేడానే **బాంకు లాభం** అవుతుంది. పారిశ్రామిక పెట్టుబడి ప్రధానంగా తన పెట్టుబడి అవసరాల కోసం బాంకులపై ఆధారపడి వుంటుంది. అందువలన బాంకు పెట్టుబడి పారిశ్రామిక రంగంపై బలమైన ప్రభావాన్ని చూపగలుగుతుంది. గుత్తాధిపత్య దశలోని పెట్టుబడిదారీ విధానంలో బాంకులు మొత్తంగా పారిశ్రామిక, వాణిజ్యరంగాల పైన గట్టిపట్టును సంపాదిస్తాయి.

## భూమి కౌలు

భూస్వామ్య వ్యవస్థలో భూమికౌలు భూస్వామికీ రైతుకూ మధ్య ఫ్యూడల్ సంబంధాలను వ్యక్తంచేస్తుంది. కానీ పెట్టుబడిదారీ విధానంలో భూమి కౌలు భూస్వామి, వ్యవసాయ పెట్టుబడిదారుడు, వ్యవసాయ కార్మికుల మధ్య సంబంధాలను తెలియజేస్తుంది. వ్యవసాయ కార్మికులు సృష్టించిన అదనపు విలువను వ్యవసాయ పెట్టుబడిదారుడు,





పెట్టుబడి సంచయనం జరుగుతూ పోయే క్రమంలో పెట్టుబడి అంగనిర్మాణం కూడా పెరుగుతుందనే విషయాన్ని గత అధ్యాయంలో తెలుసుకున్నాం. అంటే పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందేక్రమంలో అంగనిర్మాణం పెరగడం అనివార్యమని అర్థం. అంగనిర్మాణం పెరుగుతూ వుండే ధోరణి లాభంరేటు పడిపోయే ధోరణికి కారణమౌతుంది. అందువలన పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం అభివృద్ధి క్రమంలో క్రమంగా లభంరేటు పడిపోయే ధోరణి వుంటుందని మార్క్స్ చెప్పాడు. లాభంరేటు పడిపోవడమంటే మొత్తం లాభం తగ్గడమని అర్థంగాదు. క్రింది పట్టికలో పెట్టుబడి అంగనిర్మాణం పెరుగుతుండగా, లాభంరేటు పడిపోవడం చూడవచ్చు. లాభంరేటు పడిపోతున్నా మొత్తం లాభం మాత్రం పెరుగుతుండడాన్ని గమనించవచ్చు.

| మొత్తం పెట్టుబడి | స్థిర పెట్టుబడి | అస్థిర పెట్టుబడి | అదనపు విలువ/ లాభం | లాభం రేటు (లాభం ÷ మొత్తం పెట్టుబడి) | పెట్టుబడి అంగ నిర్మాణం |
|---|---|---|---|---|---|
| 3,000 | 1,000 | 2,000 | 2,000 | 66.60% | 1:2 |
| 40,000 | 20,000 | 20,000 | 20,000 | 50.00% | 1:1 |
| 1,00,000 | 75,000 | 25,000 | 25,000 | 33.33% | 3:1 |
| 30,00,000 | 25,00,000 | 5,00,000 | 5,00,000 | 16.66% | 5:1 |
| 90,00,000 | 80,00,000 | 10,00,000 | 10,00,000 | 11.11% | 8:1 |
| 10,00,00,000 | 9,60,00,000 | 40,00,000 | 40,00,000 | 4.00 % | 24:1 |

లాభంరేటే పెట్టుబడిదారీ ఉత్పత్తికి ప్రేరణ అని చెప్పుకున్నాం. లాభంరేటు పడిపోయే యీధోరణి పెట్టుబడిదారీ ఉత్పత్తి అభివృద్ధిలోని అంతర్గత వైరుధ్యాన్ని వెల్లడిచేస్తుంది. అధిక లాభాల కోసమే పెట్టుబడిదరుడు ఉత్పత్తి శక్తులను అభివృద్ధి చేస్తాడు. ఉత్పత్తిశక్తుల అభివృద్ధి లాభంరేటు పడిపోవడానికి కారణమౌతుంది. పెట్టుబడిదారీ ఉత్పత్తి నిరంతర సంచయనం ద్వారా అవధుల్లేకుండా విస్తరించే ధోరణిని కలిగివుంటుందని మనం యింతకుముందు చెప్పుకున్నాం. పెట్టుబడిదారీ ఉత్పత్తి అభివృద్ధికి లాభంరేటు పరిమితులను నిర్ణయిస్తుంది. లాభంరేటు పడిపోయే ధోరణి ఉత్పత్తి అభివృద్ధికి ఆటంకంగా పరిణమిస్తుంటుంది.

*"...... మొత్తం పెట్టుబడి యొక్క స్వీయ విస్తరణ* ***(Self-expansion)*** *రేటుకి సంబంధించినంత వరకు, లాభం రేటు, పెట్టుబడిదారీ ఉత్పత్తికి ప్రోత్సాహకంగా వుంటుంది. (పెట్టుబడి యొక్క ఈ స్వీయ విస్తరణే పెట్టుబడిదారీ ఉత్పత్తి లక్ష్యమన్నట్లుగా) లాభం రేటు పడిపోవడం నూతనమైన స్వతంత్ర పెట్టుబడులు రూపొందడాన్ని అడ్డగిస్తుంది. అలా అది పెట్టుబడిదారీ ఉత్పత్తి క్రమం అభివృద్ధికే ముప్పుగా అనిపిస్తుంది. లాభం రేటు పడిపోవడం అధికోత్పత్తినీ, స్పెక్యులేషన్‌నూ, సంక్షోభాలనూ అదనపు పెట్టుబడితోపాటూ అదనపు జనాభాను పెంపొందింప జేస్తుంది."* (కాపిటల్ - III, పేజీ. 283)

## లాభంరేటు పడిపోయే ధోరణికి ప్రతికూలంగా పనిచేసే శక్తులు (Counteracting forces)

అయితే లాభంరేటు పడిపోయే యీధోరణికి ప్రతికూలంగా పనిచేసే శక్తులను కూడా మార్క్స్ గుర్తించాడు.

1. శ్రామిక ఉత్పాదకత పెరిగి స్థిర పెట్టుబడి విలువ తగ్గడమనేది అంగనిర్మాణం పెరుగుదలను మందగింపజేస్తుంది. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో అసలు అంగ నిర్మాణంలోని పెరుగుదలను పూర్తిగా కూడా యిది పరిహరింప (compensate) జేయవచ్చును.
2. పనిదినాన్ని పొడిగించడం ద్వారా యంత్రాల వేగాన్ని పెంచడం, టేలరిజం, ఫోర్డిజం, రేషనలైజేషన్ వంటి వివిధ పద్ధతుల ద్వారా శ్రమతీవ్రతను పెంచి పెట్టుబడిదారులు

   పడిపోయే లాభం రేటును నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తారు. అంటే లాభం రేటు పడిపోయే ధోరణి కార్మికవర్గం పైన దోపిడీ, పీడనలను మరింత పెంచుతుంది.
3. శ్రమ శక్తి విలువ కన్నా వేతనాలను దిగజార్చడం ద్వారా కూడా పెట్టుబడిదారులు లాభం రేటు పడిపోయే ధోరణిని అడ్డుకోవాలని ప్రయత్నిస్తారు.
4. పారిశ్రామిక రిజర్వు సైన్యం వత్తిడి వలన పనుల్లో వుండే కార్మికుల వేతనాలు తగ్గుతాయనీ, పని భారం పెరుగుతుందనీ మనమింతకు ముందు చెప్పుకున్నాం. అందువలన పారిశ్రామిక రిజర్వు సైన్యం కూడా లాభాల రేటు పడిపోయే ధోరణిని కొంతవరకు అడ్డుకుంటుంది.
5. విదేశీ వాణిజ్యం ద్వారా ముడిపదార్థాలు, జీవితావసర వస్తువులు తరచూ చౌకగా లభిస్తుంటాయి. అలాంటి సందర్భాలలో విదేశీ వాణిజ్యం వలన స్థిర పెట్టుబడి విలువ తగ్గుతుంది. ఫలితంగా లాభం రేటు పెరుగుతుంది.

అయితే ఈ అంశాలన్నీ పనిచేసినప్పటికీ కూడా మొత్తంగాచూస్తే పెట్టుబడిదారీ





విధానం అభివృద్ధి క్రమంలో లాభంరేటు పడిపోయే ధోరణి కొనసాగుతుంది.

*"పెట్టుబడిదారీ ఉత్పత్తి, అంతర్గతమైన ఈ అడ్డంకులను అధిగమించే ప్రయత్నంలో నిరంతరం తలమునకలై వుంటుంది. అయితే, యివే అడ్డంకులను మరింతగా భీతిగొలిపేటంతటి పరిమాణంలో తిరిగి తెచ్చిపెట్టేటటువంటి పద్ధతులలో మాత్రమే, అది వీటిని అధిగమిస్తుంది."* (కాపిటల్ - III, పేజీ. 293)

పెట్టుబడి ఎగుమతి, గుత్తసంస్థలు ఏర్పడడం, పెట్టుబడిదారులకు అధిక ధరలు చెల్లించే ప్రభుత్వ వ్యయ విధానాలు కూడా లాభంరేటు పడిపోయే ధోరణిని అడ్డుకుంటాయని గుర్తుంచుకోవాలి. లాభంరేటు పడిపోయేధోరణి పెట్టుబడిదారీ విధానంలో అనివార్యంగా తలెత్తే అధికోత్పత్తి సంక్షోభాలకు ఒక ప్రధాన కారణం. అంతేకాదు పెట్టుబడిదారీ విధానం స్వేచ్ఛాయుత వాణిజ్యం దశ నుండి గుత్తాధిపత్య దశకు జరిగిన పరిణామంలో యిదొక ప్రధాన చోదకశక్తిగా పనిచేసింది.

అమెరికాలో మాన్యుఫ్యాక్చరింగ్ పరిశ్రమలలోని లాభాలరేట్లు క్రింద యివ్వబడ్డాయి.


| | | |
|---|---|---|
| 1899 | ... | 24.0 per cent. |
| 1904 | ... | 19.9 per cent. |
| 1909 | ... | 18.7 per cent. |
| 1914 | ... | 16.5 per cent. |

## వర్తక పెట్టుబడి - వర్తక లాభం

ఇంతవరకూ మనం అదనపు విలువ నంతటినీ పారిశ్రామిక పెట్టుబడిదారీ వర్గమే చేజిక్కించుకుంటుందని చెప్పుకుంటూ వస్తున్నాము. కానీ వాస్తవానికి పారిశ్రామిక పెట్టుబడిదారీవర్గం తను దోచుకున్న అదనపు విలువను వర్తక పెట్టుబడిదారులతో, రుణ పెట్టుబడిదారులతో, భూస్వాములతో పంచుకోవలసి వుంటుంది. ముందుగా వర్తక లాభాన్ని చూద్దాం.

పెట్టుబడి ఉత్పత్తి కాలంలోనే అదనపు విలువ ఉత్పత్తి జరుగుతుందని మనకు తెలుసు. పెట్టుబడిదారుడు మారకపు కాలాన్ని సాధ్యమైనంత తగ్గించుకోవాలని చూస్తాడని చెప్పుకున్నాం. అలాగే టర్నోవరు వేగం ఎక్కువగా వుంటే తక్కువ పెట్టుబడి అవసరమౌతుందని చూసాం. అందువలన పారిశ్రామిక పెట్టుబడిదారుడు తన పెట్టుబడి టర్నోవరు వేగాన్ని పెంచుకోవడానికి, మారకపు కాలాన్ని తగ్గించుకోవడానికీ మొత్తంగా తాను పెట్టవలసిన పెట్టుబడిని పరిమితం చేసుకోవడానికి గానూ వర్తక పెట్టుబడిదారునిపై ఆధారపడతాడు, తన సరుకులను అమ్మే పనిని అతనికి అప్పగిస్తాడు. ఇలా చేయడం ద్వారా పారిశ్రామిక పెట్టుబడిదారుడు తన సరుకు పెట్టుబడిని అతి త్వరితగతిని ధన పెట్టుబడిగా మార్చుకోగలుగుతాడు. తానే తన సరుకును అమ్ముకోదలిస్తే అతడికి

క్రమానుగత సంక్షోభ చక్ర క్రమం (cycle) నాలుగు దశల గుండా పునరావృతమవుతుండేది: 1. సంక్షోభం (Crisis); 2. మాంద్యం (Depression); 3. కోలుకోవడం (Recovery). 4 వికాసం లేదా సౌభాగ్యం (Prosperity or Boom).




**సంక్షోభం:** ఇది చక్రక్రమం యొక్క ప్రాథమిక దశ. సరుకుల అధికోత్పత్తి, ధరలు తీవ్రంగా పడిపోవడం, అసంఖ్యాకమైన దివాళాలు, ఉత్పత్తిలో గమనించదగినంత కోత, నిరోద్యోగం పెరుగుదల, వేతనాలలో కోత, సరుకులను యంత్రాలను పరిశ్రమలను ఉద్దేశ పూర్వకంగా ధ్వంసం చేయడం, దేశీయ విదేశీ వ్యాపారాలలో కోత మొదలైన వాటిద్వారా యిది వ్యక్తమవుతుంది. ఈ దశలో ఒక వైపున ఉత్పత్తి పెరుగుదలకు గల అవకాశాలకూ, మరొకవైపున సాపేక్షంగా తగ్గిపోతున్న గిరాకీకి (ఆచరణలో ఆనాడున్న డిమాండుకు) మధ్య వైరుధ్యం దౌర్జన్యపూరితమైన, వినాశకరమైన రూపాలలో విశదమౌతుంది. బాగా అభివృద్ధి చెందిన ఉత్పత్తి శక్తుల స్థాయికీ, సంకుచిత చట్రంలో యిమడ్చబడి ఉత్పత్తి శక్తుల పురోభివృద్ధికి ఆటంకంగా తయారయిన ఉత్పత్తి సంబంధాలకూ మధ్య ఘర్షణ ఏర్పడుతుంది.

సంక్షోభ సమయంలో ఆనాటికున్న డిమాండ్ స్థాయికి ఉత్పత్తి స్థాయిని బలవంతాన తగ్గించవలసివస్తుంది. ఇలా తగ్గించాలంటే దివాళా తీయడం, అనేక పరిశ్రమలు నాశనం గావడం, ఉత్పత్తి శక్తులలో కొంత భాగాన్ని ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేయడం మినహా మరొక మార్గంలేదు. అప్పుడు సంక్షోభం నుండి మాంద్యం దశలోనికి పరివర్తన ప్రారంభమవుతుంది.

**మాంద్యం :** పెట్టుబడిదారీ చక్రక్రమంలోని రెండవదశ. ఈ దశలో సంక్షోభం తీవ్రతరం కాకుండా అదుపులో పెట్టబడుతుంది. కాని పారిశ్రామికోత్పత్తి యింకా నిస్తబ్దతలోనే వుంటుంది. సరుకుల ధరలు తగ్గే వుంటాయి. వ్యాపారం మందకొడిగా సాగుతుంది. లాభం రేటు తక్కువగా వుంటుంది. నిరుద్యోగం, వేతనాలు సంక్షోభకాలంలో వలెనే యధాతథంగా వుంటాయి. ప్రోగుపడిన సరుకులలో కొంత భాగం ధ్వంసం చేయబడుతుంది. మరికొంత భాగం తక్కువ ధంలకు అమ్మివేయబడుతుంది. తిరిగి





భూస్వామి పంచుకుంటారు. వ్యవసాయ పెట్టుబడిదారుడు భూస్వామికి చెల్లించే అదనపు విలువను కౌలు అంటారు. పెట్టుబడిదారీ కౌలు రెండు రకాలుగా వుంటుంది. 1. తారతమ్య కౌలు (Differential Rent) 2. పరమ కౌలు (Absolute Rent).

తారతమ్యకౌలులో కూడా రెండు రకాలున్నాయి. వాటిని తారతమ్యకౌలు - I, తారతమ్యకౌలు - II అందాము.

**తారతమ్య కౌలు - I:** భూసారంలో తేడావలన భూమి ఉత్పాదకత వివిధ భూముల్లో భిన్నంగా వుంటుంది. మేలు రకం, మధ్య రకం, నాసి రకం అని మూడు రకాల భూములుంటాయి. అతి నాసిరకం భూమికి కౌలు వుండదు. అతి నాసి రకం భూమిలోని ఉత్పత్తి ధరే మార్కెట్టును నియంత్రించేదిగా వుంటుందని మార్క్స్ చెప్పాడు. మేలు రకం, మధ్య రకం భూముల్లో సాగుచేసే వాళ్ళు అధిక లాభం పొందుతారు. ఈ అధిక లాభమే తారతమ్య కౌలు- I. భూసారం, స్థానాలలోని (location) వ్యత్యాసాలనుండి యిది ఉత్పన్నమౌతుంది.

**తారతమ్య కౌలు - II :** ఒకే సేద్యపు భూమిలో వరుసగా పెట్టుబడి పెడుతూ వుండడం వలన ఉత్పాదకత పెరుగుతుంది. ఫలితంగా సగటు లాభం కన్నా అధికలాభం వస్తుంది. ఈ అధిక లాభమే తారతమ్య కౌలు-II. ఈ అధిక లాభం వ్యవసాయ పెట్టుబడిదారునికే చెందుతుంది. అయితే కౌలు ఒప్పందం ముగిసిన తరువాత మాత్రం అది భూ యజమానికి బదలాయింపవుతుంది. ఈ అధిక లాభం కోసమే భూ యజమాని ఎప్పుడూ తక్కువ కాలం కౌలుకు యివ్వాలని కోరుకుంటాడు. వ్యవసాయ పెట్టుబడిదారుడు ఎప్పుడూ సాధ్యమైనంత దీర్ఘకాలం కౌలు ఒప్పందం కోసం ప్రయత్నిస్తాడు.

**పరమ కౌలు :** ఇంతకు ముందు నాసి రకపు భూమికి కౌలు వుండదని అనుకున్నాం. అదే నిజమైతే ఆ భూమిని భూయజమాని పాడు పెడతాడు తప్ప ఉచితంగా సేద్యానికి మాత్రం యివ్వడు. వాస్తవానికి నాసి రకపు భూమిపైన కూడా కౌలు వస్తుంది. దీనినే **పరమ కౌలు** అంటారు. పరమ కౌలు భూమిపైన గుత్తాధిపత్యం నుండి వస్తుంది. వ్యవసాయ రంగంలో అంగ నిర్మాణం తక్కువ కాబట్టి లాభం రేటు ఎక్కువగా వుంటుంది. కానీ భూమిపైన గుత్తాధిపత్యం వలన యితర రంగాల నుండి పెట్టుబడి స్వేచ్ఛగా వ్యవసాయ రంగంలోకి ప్రవేశించలేదు. అందువలన వ్యవసాయ రంగంలోని అధిక అదనపు విలువ అదే రంగంలో వుండిపోతుంది. అంటే వ్యవసాయ రంగంలో సరుకులు విలువకు అమ్ముడుపోతాయి (ఉత్పత్తి ధరకన్నా ఎక్కువకు). విలువకూ ఉత్పత్తి ధరకూ మధ్యనున్న తేడాయే **పరమ కౌలు** అవుతుంది.

## ఏడవ అధ్యాయం

# పెట్టుబడిదారీ ఉత్పత్తిలోని అంతర్గత వైరుధ్యాలనుండి ఆర్థిక సంక్షోభాలు పుట్టుకొస్తాయి

ఆర్థిక సంక్షోభాలు పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానపు స్వాభావిక లక్షణం. పెట్టుబడిదారీ ఉత్పత్తివిధానం అభివృద్ధి సూటిగా సాఫీగా జరిగేది కాదు. పదే పదే సంభవించే తీవ్ర ఆర్థిక సంక్షోభాల నడుమనుండే అది అభివృద్ధి చెందింది. పదే పదే అధికోత్పత్తి సంక్షోభాలు సంభవించడమనేది పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానపు స్వాభావిక లక్షణం. పెట్టుబడిదారీ విధానపు తొలి దశ అయిన స్వేచ్ఛాయుత వ్యాపార దశలో ఈ సంక్షోభాలు కొంత కాలవ్యవధితో పునరావృతమయ్యే కాలానుగత సంక్షోభాలుగా వుండేవి. కాగా నేటి సామ్రాజ్యవాద దశలోని సంక్షోభాలు సార్వత్రిక సంక్షోభాలు. ఏదేమైనప్పటికీ ఈ ఆర్థిక సంక్షోభాలు పెట్టుబడిదారీ విధానంలోని మౌలిక వైరుధ్యమైన ఉత్పత్తి సామాజిక స్వభావానికి, ఉత్పత్తి సాధనాల వ్యక్తిగత యాజమాన్యానికి మధ్యనుండే వైరుధ్యం నుండే పుట్టుకొస్తాయనేది గుర్తుంచుకోవాలి.

పెట్టుబడిదారీ పునరుత్పత్తి ఎలాంటి సంక్లిష్టమైన షరతులలో సాధ్యమౌతుందో మనం ఐదవ అధ్యాయంలో చూసాం. వాస్తవానికి మనం పరిశీలించిన రెండు శాఖల మధ్యనే గాక, ప్రతి శాఖలోనూ వుండే వివిధ పరిశ్రమల మధ్యా, ప్రతి పరిశ్రమలోనూ వుండే వివిధ విభాగాల మధ్యా కూడా సమతుల్యం నెలకొనడం అవసరం. కానీ పెట్టుబడిదారీ విధానంలో ఉత్పత్తి అరాచక పరిస్థితుల మధ్య జరుగుతుందనీ, అందువలన అతి తరచుగా పునరుత్పత్తికవసరమైన షరతులు ఉల్లంఘించబడుతూ వుంటాయనీ మనం చెప్పుకున్నాం. పోటీ, అరాచక పరిస్థితుల మధ్య జరిగే ఉత్పత్తిలో అధికోత్పత్తి సంక్షోభాలు అనివార్యం.

*"....సరుకుల ఉత్పత్తి విధానంపై ఆధారపడిన ప్రతి సమాజంయొక్క ప్రత్యేక లక్షణం ఏమిటంటే, ఉత్పత్తిదారులకు వారి స్వంత సామాజిక సంబంధాలపైనే అదుపు లేకుండా పోతున్నది. ప్రతి ఉత్పత్తిదారుడు తన దగ్గర వున్న ఉత్పత్తి సాధనాలతో సరుకుల మారకం ద్వారా తన అవసరాలను సంతృప్తి పరుచుకొందామనే ఉద్దేశంతో, సరుకులను ఉత్పత్తి గావిస్తున్నాడు. తాను ఉత్పత్తి గావించే సరుకు బజారులో అమ్ముడు అవుతూందో, లేదో దానికి డిమాండు వున్నదో లేదో ఎవడికీ తెలియదు. తన సరుకు ఎవరికైనా నిజంగా అవసరం వుందో లేదో, తనకు ఉత్పత్తి ఖర్చులయినా గిట్టుబాటు అవుతాయో లేదో, ఆఖరుకు తన సరుకు అమ్ముడు అవుతుందో లేదో కూడా ఎవరికి తెలియదు. సామాజికోత్పత్తిలో అరాచకం ప్రబలియుంటుంది",* అని ఎంగెల్స్ చెప్పాడు. ఆయన యింకా యిలా చెప్పాడు:

*"ఆధునిక ఉత్పత్తిలోని, ఉత్పాదితాల పంపకంలోని అరాచక పరిస్థితులూ,*





*అవసరాలను లాభంచేత నియంత్రితమయ్యే ఉత్పత్తి పద్ధతులూ, తనమట్టుకు తాను సంపన్నుడు కావాలన్న వుబలాటంతో ఎవరికి వారు తమ సొంత మార్గంలో కృషిచేసేటటువంటి పరిస్థితులూ ఆర్థిక ప్రతిష్టంభనకు (స్టాగ్నేషన్) దారి తీయకుండా వుండజాలవు. పారిశ్రామిక అభివృద్ధి శకం ప్రారంభంలో, ఆర్థిక ప్రతిష్టంభన పరిశ్రమలోని ఏదో ఒక శాఖకు, ఒక మార్కెట్‌కు పరిమితమై వుండేది. కానీ, పోటీదారుల కార్యకలాపాలు కేంద్రీకృతం కావడంతో, పరిశ్రమలోని ఒక శాఖలో పని కోల్పోయిన శ్రామికులు మరో శాఖపైకి ఎగబడతారు. తేలికగా నేర్చుకోగలిగిన పనులకు ప్రాధాన్యత యిచ్చి ఎంచుకుంటారు. అందువలన ఒక మార్కెట్‌లో కొనుగోలుదారులు కరువైన సరుకులు మరో మార్కెట్‌కు చేరతాయి. ఈ చిన్నచిన్న సంక్షోభాలు క్రమక్రమంగా పేరుకొనిపోయి పెద్దస్థాయి సంక్షోభాలుగా మారుతాయి."*

*"ఈ శతాబ్ది పొడవునా పారిశ్రామిక జీవితం వికాసం, సంక్షోభాల మధ్య ఊగిసలాడుతూనే సాగింది. ఐదు నుండి ఏడేళ్ళ విరామంలో అదే విధమైన సంక్షోభం పునరావృతమవుతూ వచ్చింది. అలా వచ్చిన ప్రతి సంక్షోభమూ కార్మికులకు దుర్భరదారిద్ర్యాన్నీ, సాధారణ విప్లవ వెల్లువనూ, అమలులో వున్న సామాజిక వ్యవస్థకు అత్యంత తీవ్ర ప్రమాదాన్ని కొనితెచ్చింది."*

అధికోత్పత్తి సంక్షోభాలంటే, మొత్తంగా సమాజం వినియోగించుకోగలిగిన వాటికన్నా ఎక్కువగా సరుకులు ఉత్పత్తి కావడమని అర్థంకాదు. ఉత్పత్తి అయిన వస్తువులను తగు ధరకు అమ్ముకోలేక పోవడమని అర్థం. పరిమితమైన ప్రజల కొనుగోలుశక్తిని మించి జరిగిన అధికోత్పత్తి అని అర్థం. పెట్టుబడిదారుడు నిరంతరాయంగా సంచయనం జరుపుతాడు, నూతన యంత్రాలు, పద్ధతులు ప్రవేశపెడతాడు. ఫలితంగా ఒక వంక సరుకుల ఉత్పత్తి బ్రహ్మాండమైన భారీ ఉత్పత్తిగా విస్తరిస్తూ వుంటుంది, మరోవంక పెట్టుబడి అంగ నిర్మాణం పెరిగి పారిశ్రామిక రిజర్వు సైన్యం పెరుగుతుంది. పెట్టుబడిదారీ అబివృద్ధి క్రమమంటే సమాజంలోని సంపదంతా ఒకవంక, పేదరికం మరో వంక పేరుకుపోవడం, కార్మికవర్గం పరమ పేదరికంపాలు కావడం. అందువలన అదనపు విలువ దోపిడీ వున్నంతకాలం అధికోత్పత్తి సంక్షోభాలు వుంటాయి. ప్రజలు ఆకలిదప్పులతో అలమటిస్తుండగా, జీవితావసర వస్తువులు నిరుపయోగంగా గుట్టలుగా పేరుకుపోయి వుండడమూ, పెద్ద యెత్తున నాశనం చేయబడడమూ అనే విచిత్రమైన, అమానుషమైన పరిస్థితిని పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం పదే పదే సృష్టిస్తుంది. ముందుగా స్వేచ్ఛాయుత పోటీ దశలో వచ్చిన క్రమానుగత సంక్షోభాలను చూద్దాం.

## క్రమానుగత సంక్షోభాలు (Periodical Crises)

స్వేచ్ఛాయుత వ్యాపారదశలో 19వ శతాబ్దం చివరివరకూ అధికోత్పత్తి సంక్షోభాలు క్రమం తప్పకుండా ఒక క్రమ పద్ధతిలో పునరావృతమవుతూవుండేవి. అందువల్లనే వాటిని పీరియాడికల్ సంక్షోభాలు లేదా క్రమానుగత సంక్షోభాలు అనేవారు. ఒక సంక్షోభం నుండి మరో సంక్షోభానికి ఒక క్రమ పద్ధతిలో ఆర్థిక వ్యవస్థ చేరుతుండేది.

సొంత ఆస్తిగా మారసాగాయి. పెట్టుబడిదారీ అభివృద్ధి సమాజంలోని నూటికి 90 మందిగా వున్న ప్రజల స్వంత ఆస్తిని హరించివేసింది. పెరిగే అంగ నిర్మాణం పారిశ్రామిక రిజర్వు సేనల శ్రేణులను విస్తరింపజేసింది. శ్రామిక ప్రజల పేదరికం పెరగసాగింది. అరాచక ఉత్పత్తి పరిస్థితులలో జరిగే పెట్టుబడిదారీ అభివృద్ధిలోని యీ పరస్పర విరుద్ధ ధోరణులు అధికోత్పత్తి సంక్షోభాలకు దారితీసాయి. పదే పదే పునరావృతమయ్యే కాలానుగత సంక్షోభాల నడుమ నుండే పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం అభివృద్ధి చెందుతూవచ్చింది. అయితే పెట్టుబడి సంచయనానికీ, పెట్టుబడిదారీ ఉత్పత్తి విస్తరణకూ పెట్టుబడే సంకెల కాసాగింది. సంక్షోభానికీ - సంక్షోభానికీ మధ్య వ్యవధి తగ్గుతూవచ్చింది. సంక్షోభం దీర్ఘకాలిక స్వభావం సంతరించుకోసాగింది.

1870ల నాటి అతి తీవ్ర సంక్షోభం తరువాత గుత్త సంస్థలు అవతరించడం పెరిగింది. గుత్తాధిపత్యం బలమైన ధోరణికాసాగింది. గుత్తసంస్థల గుత్త లాభాలు, లాభం రేటు పడిపోయే ధోరణిని కొంతవరకూ అడ్డుకోగలిగాయి. గుత్తాధిపత్యమే సామ్రాజ్యవాద దశలోని పెట్టుబడి సారమని లెనిన్ పేర్కొన్నాడు. ఇదే క్రమంలో పెట్టుబడిదారీ విధానం అంతర్జాతీయ వ్యవస్థగా మారింది. ముడిపదార్థాలకోసం, మార్కెట కోసం, వలసల కోసం పోటీ తీవ్రతరమైంది. 20వ శతాబ్దం ప్రారంభానికల్లా పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాద దశలోకి పరివర్తన పూర్తయిందని చెప్పవచ్చును.

## సామ్రాజ్యవాదపు ప్రాథమిక ఆర్థిక లక్షణాలు

సామ్రాజ్యవాద దశలోని పెట్టుబడిదారీ విధానపు ప్రాథమిక ఆర్థిక లక్షణాలను లెనిన్ యిలా వివరించాడు:

**“1.** *పెట్టుబడి, ఉత్పత్తుల కేంద్రీకరణ అత్యున్నత స్థాయికి చేరుకుని ఆర్థిక జీవితంలో నిర్ణాయక పాత్రను వహించే గుత్త సంస్థల నిర్మాణానికి దారితీయుట.*

**2.** *బ్యాంకు పెట్టుబడి, పారిశ్రామిక పెట్టుబడి మిళితమైపోయి ‘ఫైనాన్స్ పెట్టుబడి’గా రూపొంది, ఆ పునాదిపైన ‘కొద్దిమంది ద్రవ్య పెట్టుబడి ప్రభువుల ఆర్థికాధిపత్యం’***(Financial oligarchy)** *ఏర్పడుట.*

**3.** *గతంలోవలె సరుకుల ఎగుమతిగాక పెట్టుబడి ఎగుమతి ప్రముఖపాత్ర వహించుట.*

**4.** *ప్రపంచాన్ని తమ మధ్య పంచుకునే అంతర్జాతీయ గుత్త సంస్థలు ఏర్పడుట.*

**5.** *అతి పెద్ద పెట్టుబడిదారీ రాజ్యాల మధ్య ప్రపంచాన్ని భౌగోళికంగా పంచుకోవడం పూర్తి చేయబడుట.”*





పోటీ తలయెత్తి మార్కెట్లకూ, ముడిపదార్థాల వనరులకూ పోరాటం ప్రారంభమై పెట్టుబడిదారులకు తమ పరిశ్రమలను పునరుద్ధరించి, స్థిర పెట్టుబడిని పునర్నిర్మాణం చేసుకునేందుకు ప్రోత్సాహం కలిగేవరకూ యీ మాంద్యపు దశ కొనసాగుతుంది. సరుకులను చౌకగా ఉత్పత్తిచేసి సంక్షోభ ఫలితంగా తగ్గిపోయిన ధరలతోనే లాభం సంపాదించేందుకుగాను పెట్టుబడిదారులు అన్నిరకాలైన సాంకేతికాభివృద్ధినీ వినియోగించుకుంటారు. ఉత్పత్తిని విస్తరింపజేయాలనే ప్రోత్సాహంతోపాటు యంత్రాలకు గిరాకీ ప్రారంభిస్తుంది. క్రమంగా చక్రక్రమం లోని తరువాత దశయైన కోలుకునే దశలోనికి పరివర్తన చెందుటకు అవసరమైన పరిస్థితులేర్పడతాయి.

కోలుకొనే దశలో సంక్షోభంయొక్క తాకిడికి తట్టుకుని నిలబడగలిగిన సంస్థలు తమ నిశ్చల పెట్టుబడి పునరుద్ధరణను కొనసాగించి క్రమేపీ ఉత్పత్తిని విస్తరింపనారంభిస్తాయి. క్రమంగా ఉత్పత్తి పరిమాణం సంక్షోభానికి పూర్వమున్న స్థాయికి చేరుకుని, తరువాత ఆ స్థాయిని కూడా మించిపోతుంది. వ్యాపారం పెంపొందుతుంది. సరుకుల ధరలు పెరుగుతాయి. లాభాలు ఎక్కువవుతాయి. క్రమంగా నిరుద్యోగం తగ్గిపోతూంటుంది.

ఎప్పుడైతే సంక్షోభానికి పూర్వమున్న గరిష్ట పరిమాణం కంటే పెట్టుబడిదారీ ఉత్పత్తి మించిపోతుందో అప్పుడు ఉచ్ఛదశకు పరివర్తన ప్రారంభిస్తుంది.

**వికాస దశ:** చక్ర క్రమంలోని ఆఖరుదశ. ఈ దశలో ఉత్పత్తి అవధులు లేకుండా వృద్ధి చెందే వైఖరి ప్రదర్శితమవుతుంది. తిరిగి పెట్టుబడిదారులు ఒకరినొకరు మించిపోవాలనే తాపత్రయంతో ఉత్పత్తిని విస్తరింపజేస్తారు. కొత్త పరిశ్రమలను నిర్మిస్తారు. రోజు రోజుకూ ఎక్కువ సంఖ్యలో సరుకులను మార్కెట్‌లోనికి దిపుతారు. ఆనాటికున్న డిమాండును మించిన వేగంతో ఉత్పత్తి యొక్క అభివృద్ధి త్వరత్వరగా ముందుకు సాగుతుంది. అధికోత్పత్తి అదృశ్యంగా ప్రారంభించి క్రమంగా హెచ్చుతూంటుంది. రానురాను సరుకులు అదనంగా పోగుపడనారంభిస్తాయి. సుభిక్ష యొక్క ఈ ఉచ్ఛదశలో అకస్మాత్తుగా గిరాకీ తగినంత లేకుండానే మార్కెట్‌లో సరుకులు నిల్వ వుండిపోతున్నాయని గుర్తించబడుతుంది. ధరలు పడిపోతాయి. సంక్షోభం ప్రారంభిస్తుంది. తిరిగి మరొకసారి చక్ర క్రమం పునరావృతమవుతుంది.

ఈ విధంగా పెట్టుబడిదారీ ఉత్పత్తి సాఫీగా వృద్ధి చెందదు. తీవ్రమైన ఒడిదుడుకులతో, హెచ్చుతగ్గులతో సాగుతుంది. ఉత్పత్తి శక్తులకు, ఉత్పత్తి సంబంధాలకు మధ్యగల వైరుధ్యం తీవ్రతరం కావడం ఫలితంగానే దానికి నిదర్శనంగానే పెట్టుబడిదారీ ఉత్పత్తియొక్క అభివృద్ధి వలయాకారంలో తిరగడం సంభవిస్తుంది. ఈ పరిభ్రమణం పెట్టుబడిదారీ వ్యవస్థ తనకు తానే తన అభివృద్ధి పథంలో ఆటంకాలను సృష్టించుకుంటుందనీ, తన వినాశనం వైపుకు అనివార్యంగా నడుస్తుందనీ స్పష్టంచేస్తుంది.

క్రమానుగత సంక్షోభాలు తీవ్రమైన, విధ్వంసకరమైన పద్ధతులద్వారా పెట్టుబడిదారీ ఆర్థికవ్యవస్థలోని వైరుధ్యాలను పరిష్కరించి, సమతుల్యాన్ని పునరుద్ధరించేవి. ***“అయితే***

*అవి, అస్థిత్వంలో వున్న వైరుధ్యాల సంక్షుభితమైన బలవంతపు పరిష్కారాలు, తీవ్రమైన విస్ఫోటనాలు, చెదిరిపోయిన సమతుల్యాన్ని కొంతకాలంపాటు పునరుద్ధరించేవి"* అని, మార్క్స్ చెప్పాడు.

సంక్షోభాలు పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంలోని ముఖ్యమైన వైరుధ్యాలన్నింటినీ తీవ్ర స్థాయిలో వెల్లడిచేస్తాయి. ఉత్పత్తి సామాజిక స్వభావం, ఉత్పత్తి సాధనాల వ్యక్తిగత యాజమాన్యం అనే మౌలిక వైరుధ్యం తీవ్రస్థాయిలో వెల్లడవుతుంది. అభివృద్ధి చెందిన ఉత్పత్తి శక్తులు పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధాల చట్రంలో యిమడడంలేదని స్పష్టమవుతుంది.

పెట్టుబడిదారీ వర్గం కార్మికవర్గాల మధ్య వైరుధ్యం తీవ్రస్థాయికి చేరుతుంది. సరుకుల ఉత్పత్తిలోని వైరుధ్యమైన ఉపయోగపు విలువకూ, మారకపు విలువకూ మధ్య గల వైరుధ్యమూ, అమ్మడానికీ కొనడానికీ మధ్య వైరుధ్యమూ సంక్షోభ కాలంలో స్పష్టంగా వెల్లడవుతాయి. అంతేకాదు సంక్షోభ కాలంలో పెట్టుబడిదారీ వర్గానికీ యితర దోపిడీ వర్గాలకూ మధ్య వుండే వైరుధ్యమూ, వివిధ పెట్టుబడిదారీ వర్గ ముఠాల మధ్య వైరుధ్యమూ కూడా తీవ్ర స్థాయికి చేరుతాయి.

1828 నుండి ప్రారంభించి 1836, 1847, 1857, 1872, 1890, 1900లలో క్రమానుగత సంక్షోభాలు బద్ధలయ్యాయి. మొదట పదేళ్ళకొకసారి చొప్పున పునరావృతమైన సంక్షోభాల కాలవ్యవధి క్రమంగా తగ్గిపోతూవచ్చింది. ఇదే కాలంలో పెట్టుబడిదారీవిధానం సామ్రాజ్యవాద దశకు పరివర్తన చెందింది. సామ్రాజ్యవాద దశలోని సంక్షోభాలను **సాధారణ సంక్షోభం** అంటారు. సాధారణ సంక్షోభంలో పీరియాడికల్ సంక్షోభాలలో వలె క్రమానుగతంగా సంక్షోభ చక్రం పరిభ్రమించడం కనబడదు. పీరియాడికల్ సంక్షోభాలు సాధారణ సంక్షోభంగా పరిణమించడం సామ్రాజ్యవాద దశకు జరిగిన పరిణామంలో భాగం కనుక దాన్ని తరువాతి అధ్యాయంలో చర్చిద్దాం.





ఎనిమిదవ అధ్యాయం

# సామ్రాజ్యవాదం - పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ, ఆఖరిదశ

పెట్టుబడిదారీ విధానం తొలి రోజుల్లో స్వేచ్ఛాయుత వాణిజ్య దశ లేదా స్వేచ్ఛాయుత పోటీ దశలో వుండింది. 20వ శతాబ్దం ప్రారంభానికల్లా పెట్టుబడిదారీ విధానం దాని అత్యున్నత దశ, ఆఖరి దశ అయిన గుత్తాధిపత్య దశకు లేదా సామ్రాజ్యవాద దశకు చేరింది. మార్క్స్, ఎంగెల్స్‌లు చేసిన పెట్టుబడి విశ్లేషణ స్వేచ్ఛాయుత వ్యాపార దశలోని పెట్టుబడిదారీ విధానాన్ని దృష్టిలో వుంచుకుని చేసినది. అయితే పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానపు మౌలిక నియమాలన్నీ సామ్రాజ్యవాద దశలోని పెట్టుబడిదారీ విధానానికి కూడా వర్తిస్తాయి. ఎందువల్లనంటే సామ్రాజ్యవాద దశ పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంలోని ఏ ఒక్క ప్రముఖ వైరుధ్యాన్నీ పరిష్కరించలేదు. పైగా ఆ వైరుధ్యాలు తీవ్రతరం కావడం ఫలితంగానే పెట్టుబడిదారీ విధానం గుత్తాధిపత్యంగా లేక సామ్రాజ్యవాదంగా పరిణమించింది. లెనిన్ మార్క్స్ పెట్టుబడి విశ్లేషణను కొనసాగించాడు. సామ్రాజ్యవాద దశలోని పెట్టుబడి చలన సూత్రాల ప్రత్యేకతను అధ్యయనం చేశాడు. సామ్రాజ్యవాదం గురించిన లెనిన్ సిద్ధాంతాన్ని అధ్యయనం చేయడానికి ముందుగా మనం, స్వేచ్ఛాయుత వ్యాపారదశనుండి సామ్రాజ్యవాద దశకు జరిగిన పరిణామాన్ని సంక్షిప్తంగా తెలుసుకుందాం.

## స్వేచ్ఛాయుత వాణిజ్య దశ

పెట్టుబడిదారీ విధానపు యీ తొలి దశలో అసంఖ్యాకంగా వుండే చిన్న చిన్న పెట్టుబడిదారీ సంస్థలుండేవి. ఏ ఒక్క పెట్టుబడిదారుడూ లేదా సంస్థ మార్కెట్టును లేదా ధరను నియంత్రించగలిగి వుండేవి కావు. పోటీ, అరాచక పరిస్థితుల మధ్య నుండే పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందింది. ప్రాథమిక సంచయనం, పెద్ద యెత్తున ఉత్పత్తి శక్తులలో విప్లవకరమైన మార్పులను ప్రవేశపెట్టడానికి అవసరమైన పెట్టుబడిని సమకూర్చింది. పారిశ్రామిక విప్లవానంతరం పెద్దయెత్తున యాంత్రీకరణ జరిగింది. పెట్టుబడి సంచయనం వేగంగా పెరిగింది. పెట్టుబడి కేంద్రీకరణ వేగంగా సాగింది. ఉత్పత్తి సామాజిక స్వభావం విస్తరించింది. ఉత్పత్తి భారీ ఉత్పత్తిగా మారిపోయింది. పెట్టుబడి అంగ నిర్మాణం పెరగ సాగింది. మరొకవంక యిదే క్రమంలో పోటీలో అత్యధిక సంఖ్యలోని చిన్న చిన్న ఉత్పత్తిదారులు నశించిపోయారు. చిన్న చిన్న పెట్టుబడులు దివాళా తీసాయి. చిన్న పెట్టుబడులను పెద్ద పెట్టుబడి కబళించసాగింది. పెట్టుబడి ఏకీకరణ క్రమం వేగం పుంజుకుంది. మరోవంక పెట్టుబడిదారీ విధానంలోని మౌలిక వైరుధ్యం తీవ్రం కాసాగింది. ఉత్పత్తి సామాజిక స్వభావం ఒకవంక బ్రహ్మాండంగా విస్తరిస్తుండగా, ఉత్పత్తి సాధనాలు నానాటికీ అతి కొద్దిమంది

రెండు రంగాలపైనా ఆధిపత్యం వహించడం కనపడుతుంది.

ఫైనాన్స్ పెట్టుబడిని లెనిన్ యిలా నిర్వచించాడు:

***"ఉత్పత్తి కేంద్రీకరించబడుట, దాని ఫలితంగా గుత్త సంస్థలు ఏర్పడుట, బాంకులు పారిశ్రామిక సంస్థలతో మిళితమైపోవుట- యిదే ఫైనాన్స్ పెట్టుబడి చరిత్ర, యిదే ఆ పదానికి అర్థం."***

ద్రవ్యపెట్టుబడి ఆవిర్భవించడంతో పెట్టుబడి యాజమాన్యం ఉత్పత్తి నిర్వహణ నుండి పూర్తిగా వేరుపడి పోయింది. ఉత్పత్తి నిర్వహణలో ఏ పాత్రాలేని కోటీశ్వరులైన ద్రవ్య పెట్టుబడిదారులు పారిశ్రామిక, ఉత్పత్తి రంగాలపై అదుపు సాధించారు. పారిశ్రామిక పెట్టుబడిపై బాంకు పెట్టుబడి ఆధిపత్యంతో ఆవిర్భవించిన ద్రవ్య పెట్టుబడి గుత్తాధిపత్య దశలోని పెట్టుబడి సాధారణ రూపంగా మారిపోయింది. పెట్టుబడిదారీ వర్గం, లెనిన్ మాటల్లో చెప్పాలంటే "కూపన్లు కత్తిరించుకుని బతికే "సోమరిపోతుల" వర్గంగా మారిపోయింది.

స్టాక్ ఎక్చేంజి ద్రవ్య పెట్టుబడి ప్రధాన కార్యక్షేత్రంగా మారింది. పోగుబడిన అదనపు విలువను పారిశ్రామిక పెట్టుబడిగా పెట్టలేక ఉక్కిరిబిక్కిరవుతున్న ద్రవ్య పెట్టుబడి "స్పెక్యులేషన్" పైన కేంద్రీకరించింది. "స్పెక్యులేషన్" అత్యంత లాభదాయకమైన రంగంగా పెట్టుబడి పరిగణిస్తున్నది. స్పెక్యులేషన్ నేడు ద్రవ్య, వాణిజ్య, పరపతి రంగాలకు కూడా విస్తరించిపోయింది. మొత్తంగా ఆర్థిక వ్యవస్థను జూదగృహంగా మారుస్తున్నది.

పెట్టుబడియొక్క ఈ ద్రవ్య పెట్టుబడి అవతారం వలసలు, అర్ధవలసల దోపిడీ పీడనలకు అత్యంత అనువైన రూపంకూడా.

***"పెట్టుబడిని ఉత్పత్తిలో ఉపయోగించడం (ఉత్పత్తిక్రమం-అను) నుండి పెట్టుబడి యాజమాన్యం వేరుపడిపోవడమూ, పారిశ్రామిక పెట్టుబడినుండి ద్రవ్య పెట్టుబడి వేరుపడిపోవడమూ, ఉత్పత్తి నిర్వాహకుని నుండి పెట్టుబడి నిర్వహణతో నేరుగా సంబంధమున్న వారందరినుండీ ద్రవ్య పెట్టుబడి ద్వారా లభించే ఆదాయంపైనే పూర్తిగా ఆధారపడి జీవించే రెంటియరు వేరుపడి పోవడమూ పెట్టుబడిదారీ విధానపు సాధారణ స్వాభావిక లక్షణం. ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యం వహించడం లేదా సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ. ఈ దశలో పైన చెప్పిన వేరుపడి పోవడమనేది బ్రహ్మాండమైన ప్రమాణాలకు చేరుకుంది. మిగిలిన అన్ని పెట్టుబడి రూపాలపైనా ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యం వహించడమంటే రెంటియరు ఆధిపత్యమని అర్థం. అతి కొద్దిమంది ద్రవ్య కుబేరుల (Financial Oligarchy) ఆధిపత్యమని అర్థం. అంటే, ద్రవ్యపరంగా శక్తివంతమైన స్వల్ప సంఖ్యలోని రాజ్యాలు మిగతావాటికన్నా ప్రముఖంగా నిలుస్తాయి."*** (సామ్రాజ్యవాదం - పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ)





## 1. పెద్ద పెద్ద గుత్త సంస్థలు ఆర్థిక వ్యవస్థపైన పట్టుసాధిస్తాయి

పెట్టుబడి కేంద్రీకరణ, ఏకీకరణల ఫలితంగా అతి పెద్ద పెట్టుబడిదారీ సంస్థలు రూపొందాయి. ఒక్కొక్క పరిశ్రమలోని మొత్తం ఉత్పత్తిపైన ఈ అతి పెద్ద పెట్టుబడిదారులు పట్టు కలిగి వుంటారు. పోటీ ద్వారా ఒకరినొకరు నిర్మూలించడం సాధ్యంకాదు కాబట్టి ఈ అతి పెద్ద పెట్టుబడిదారులు గుత్త ఒప్పందాల ద్వారా, కలిసి పోవడం ద్వారా ఆయా పరిశ్రమలపై గుత్తాధిపత్యం సాధిస్తారు.

"కార్టెల్స్", "సిండికేట్లు" వంటి ఒప్పందాల ద్వారా బడా పెట్టుబడిదారీ సంస్థలు గుత్తాధిపత్యం సాధిస్తాయి. ట్రస్టులు అంటే సంస్థలు ఒకటిగా కలిసిపోయే రూపం. ఈ మెర్జర్స్ లేదా విలీనాలు స్వచ్ఛందంగానూ జరగవచ్చు లేదా బడా సంస్థలు బలవంతంగా చిన్న సంస్థలను విలీనం చేసుకోవచ్చును. ఇలా ఏర్పడే గుత్త సంస్థలు తమ సరుకు ధరలను నిర్ణయించగలుగుతాయి (అంటే విలువతో సంబంధం లేకుండా అని అర్థంకాదు). విలువకన్నా ఎక్కువకు సరుకులను అమ్ముకుని "గుత్త లాభాలు" ఆర్జించగలుగుతాయి. ఇలా ఏర్పడ్డ అతి పెద్ద పెద్ద గుత్తసంస్థలు మొత్తంగా ఆర్థిక వ్యవస్థను శాసించగలుగుతాయని లెనిన్ చెప్పాడు.

ఇలా అతి పెద్ద పెద్ద గుత్త సంస్థలు ఏర్పడి మార్కెట్టుపైన పట్టును కలిగివుండడం వలన పోటీ అంతరించిపోతుందని అర్థమా? ఎంత మాత్రమూ కాదు. పోటీ అంతరించిపోదు సరికదా, నూతనమైన, తీవ్రమైన దశకు పోటీ చేరుకుంటుంది. వివిధ గుత్తసంస్థల మధ్య పోటీ వుంటుంది. ముడిపదార్థాల వనరుల కోసం, మార్కెట్లు కోసం జరిగే యీ పోటీ అతి తీవ్రస్థాయిలో సాగుతుంది. మరోవంక గుత్త సంస్థలోనే ఆ సంస్థపై ఆధిపత్యం కోసం పోటీ వుంటుంది. గుత్తసంస్థకూ యితర సంస్థలకూ మధ్య కూడా పోటీవుంటుంది.

అతి పెద్ద పెద్ద గుత్త సంస్థలు ఏర్పడడం వలన పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంలోని అరాచకత్వం అంతరించిపోదు. మార్కెట్‌పైన, సప్లయి, డిమాండు పరిస్థితులపైనా నేటి గుత్త సంస్థలకు అంచనా వుండేమాట నిజమే. కానీ, వివిధ గుత్త సంస్థలు వేటికవే ఉత్పత్తి సాగిస్తాయి కాబట్టి అరాచక పరిస్థితులు తొలగిపోవు.

గుత్త సంస్థలు తమ గుత్త లాభాలను కాపాడుకోవడంకోసం ఉత్పత్తి విస్తరణను, నూతన సాంకేతిక పరిజ్ఞానం ప్రవేశపెట్టడాన్ని అడ్డుకుంటుంటాయి. గుత్తాధిపత్యం ఎంత ఎక్కువగా వుంటే యీ ధోరణి అంత ఎక్కువగా వుంటుంది. సంస్థ గుత్తాధిపత్య శక్తి పెరిగే కొద్దీ గుత్త లాభాలు పెరిగేమాట నిజమేగానీ, ఆ రంగంలో పెట్టుబడి సంచయనం, ఉత్పత్తి విస్తరణలకు ఆ గుత్తాధిపత్యమే తరచుగా ఆటంకంగా పరిణమిస్తుటుంది. గుత్త లాభాలద్వారా పోగుబడ్డ అదనపు విలువను పెట్టుబడిగా పెట్టడానికి లాభసాటియైన రంగాలను వెతుక్కోవలసి వుంటుంది. తరచుగా యింకా గుత్తాధిపత్యం నెలకొనని రంగాలలో కొత్తగా పెట్టుబడిని విస్తరింపజేయాల్సి వస్తుంది. అలాంటి అవకాశాలన్నీ పూర్తయిపోతే యితర సంస్థల గుత్తాధిపత్యం క్రింద వున్న

రంగాల్లోకి బలవంతంగా ప్రవేశించవలసి వస్తుంది. అందువలన గుత్తాధి పత్యం పెరిగేకొద్దీ పెట్టుబడి పెట్టడానికి మార్గాలు వెతుక్కోవలసి వస్తుంది. ఈ ధోరణి సామ్రాజ్యవాదపు యితర ప్రాథమిక ఆర్థిక లక్షణాలైన పెట్టుబడి ఎగుమతి, అంతర్జాతీయ గుత్తసంస్థల ఏర్పాటు, సామ్రాజ్యవాద యుద్ధాలకు కారణమవుతుంది.

గుత్తపెట్టుబడి ఆవిర్భావమూ, అది బ్రహ్మాండంగా విస్తరించడమూ ఉత్పత్తి సామాజిక స్వభావం, ఉత్పత్తి సాధనాల వ్యక్తిగత యాజమాన్యం అనే మౌలిక వైరుధ్యాన్ని తుదకంటా లాగుతాయి. ఉత్పత్తి సాధనాల సామాజిక యాజమాన్యానికి వస్తుగత పరిస్థితులను సిద్ధంచేస్తాయి.

**గుత్త సంస్థల ఆర్థిక ప్రాబల్యం:** నేడు అమెరికా, జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి సామ్రాజ్యవాద దేశాల ఆర్థిక వ్యవస్థలన్నీ వేళ్ళమీద లెక్కించదగిన అతి కొన్ని గుత్తసంస్థల పట్టులో వున్నాయి. సామ్రాజ్యవాద దశలో పెట్టుబడిదారీ రాజ్యం ఈ గుత్త సంస్థల కార్యనిర్వాహక విభాగంగా మారిపోయింది.

ప్రపంచంలోని కొన్ని వందల అతి పెద్ద గుత్త కార్పొరేషన్లు మొత్తం ప్రపంచ ఆర్థికవ్య వస్థపైన పట్టును కలిగివున్నాయి. ప్రపంచ GDPలో 200 గుత్త కార్పొరేషన్ల అమ్మకాలు 1982లో 29.2% కాగా అది 1992లో 26.8%కు పెరిగింది. ఇది గుత్త సంస్థల ప్రాబల్యాన్ని తెలియజేస్తుంది. వీటిలో 176 లేదా 86% కార్పొరేషన్లు అమెరికా, జర్మనీ, జపాన్, బ్రిటన్, ఫ్రాన్స్‌లకు చెందినవే. ఒకవంక ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుంచించుకుపోతున్న కాలంలో కూడా ఈ సంస్థలు ఆస్తులు పెంచుకోవడం విశేషం. ఈ గుత్త సంస్థలలో 5% లేదా 10% కార్పోరేషన్లు వీటి మొత్తం లాభాలలో 47% శాతాన్ని చేజిక్కించుకుంటున్నాయి.

బ్రిటన్ మొత్తం పారిశ్రామికోత్పత్తిలో ఆ దేశంలోని 100 అతిపెద్ద గుత్త సంస్థల వాటా 1907లో 16% కాగా, అది 1935లో 24%నికీ, 1958లో 32%నికీ, 1970లో 46% నికీ చేరింది.

అమెరికా మొత్తం ఆస్తులలో ఆ దేశంలోని 100 అతి పెద్ద సంస్థల వాటా 1925లో 34%. అది 1968 నాటికి 48.4%నికి చేరింది. అలాగే రెండు వందల పెద్ద సంస్థలు 1929లో మొత్తం ఆస్థులలో 45.8%పై అదుపును కలిగివుండగా, అది 1968 నాటికి 60.4%నికి పెరిగింది.

1970ల మధ్య నాటికి గుత్త సంస్థల ప్రాబల్యం ఎలా పెరిగిపోయిందంటే, ప్రపంచంలోని అతి శక్తివంతమైన 100 ఆర్థిక శక్తులలో 43 గుత్త సంస్థలే (మిగతా 57 దేశాలు). 50 అతి పెద్ద గుత్త సంస్థలలో 21 అమెరికావే.

రెండవ ప్రపంచయుద్ధానంతర కాలంలో వాణిజ్య రంగంలో కూడా బ్రహ్మాండమైన కేంద్రీకరణ జరిగింది. జపాన్‌లో 9 సోగోషోషాలు (వాణిజ్య గుత్తసంస్థలు) ఆ దేశపు జి.ఎన్.పి.లో మూడో వంతుకు పైగా స్వంతం చేసుకున్నాయి. ఆ దేశపు ఎగుమతులలో





52% దిగుమతులలో 63% నియంత్రిస్తున్నాయి.

ఫైనాన్స్, సర్వీసులు, వ్యవసాయం, పారిశ్రామిక అధీన సంస్థలు సర్వాన్నీ ఆవరించిన "కంగ్లామరేట్లు అనే బ్రహ్మాండమైన గుత్త సంస్థలు ఏర్పడడమనేది 1970, 80 దశాబ్దాలలో ఆవిర్భవించి అభివృద్ధి చెందుతున్న కొత్త గుత్తరూపం.

పెట్టుబడి కేంద్రీకరణ జరిగే క్రమంలో పెట్టుబడిదారీ సంస్థ నిర్మాణం కూడా మారింది. ఈనాటి గుత్త సంస్థ నిర్మాణ స్వరూపం సాధారణంగా జాయింట్ స్టాక్ కంపెనీగా వుంటుంది. ఈ జాయింట్ స్టాక్ కంపెనీలద్వారా గుత్తపెట్టుబడిదారుడు తన స్వంత పెట్టుబడికన్నా అనేకరెట్లు అధిక పెట్టుబడిపైన ఆధిపత్యం వహించగలుగుతాడు. లెనిన్ తన "సామ్రాజ్యవాదం"లో ఒక సంస్థపై అదుపుకు 25% పెట్టుబడి సరిపోతుందని చెప్పాడు. నేడు కేవలం 5%, 10% సొంత పెట్టుబడితో గుత్త పెట్టుబడిదారులు ఆ కార్పోరేషన్లపై ఆధిపత్యం చెలాయించగలుగుతున్నాడు.

జాయింట్ స్టాక్ కంపెనీలపై ఆధిపత్యం వహించే గుత్త పెట్టుబడిదారులు వచ్చే లాభాలలో కొద్ది భాగాన్ని మాత్రమే "డివిడెండ్లుగా చెల్లిస్తారు (షేరు హోల్డరుకు చెల్లించే లాభాన్ని డివిడెండ్ అంటారు). రిజర్వు నిధుల పేరిట వుంచే పెట్టుబడిని సంచయనానికి ఉపయోగిస్తారు (ఆ పెట్టుబడిని అదే సంస్థలో పెట్టవచ్చు లేదా తమ ఆధిపత్యంలోని వేరొక సంస్థలోకి పెట్టవచ్చు. లేదా తమ ఆధిపత్యంలోని బ్యాంకుల్లో వుంచవచ్చు). జాయింట్‌స్టాక్ కంపెనీలు పెట్టుబడి సంచయనాన్ని మరింత ఎక్కువచేసాయి. జాయింట్‌స్టాక్ కంపెనీలకు డైరెక్టర్లుగా, ఎగ్జిక్యూటివ్‌లుగా వుండే గుత్త పెట్టుబడిదారులు పెట్టుబడి విస్తరణకోసం నిరంతరం తపిస్తుంటారు.

## 2. అతి కొద్దిమంది ద్రవ్య పెట్టుబడిదారుల ఆర్థికాధిపత్యం

స్వేచ్ఛాయుత వ్యాపార దశనుండి గుత్తాధిపత్యానికి పరిణామం జరుగుతున్న క్రమంలోనే, ఫైనాన్స్ పెట్టుబడి రూపొంది, ఆర్థిక జీవితంపై తన ఆధిపత్యాన్ని నెలకొల్పింది. బాంక్ పెట్టుబడి పారిశ్రామిక పెట్టుబడి కలగలిసిపోయి ద్రవ్య పెట్టుబడి (Finance Capital) రూపొందింది.

బ్యాంకులు పారిశ్రామిక పెట్టుబడిదారులకోసం రుణ పెట్టుబడిని సేకరించి సమకూరుస్తాయని, వడ్డీరేట్ల మధ్య వ్యత్యాసం వలస బాంకు లాభం వస్తుందని యింతకు ముందు చెప్పుకున్నాం. కానీ సామ్రాజ్యవాద దశలో బాంకులు యిందుకు భిన్నమైన, కీలకమైన పాత్ర నిర్వహిస్తాయి. పెట్టుబడి అంగ నిర్మాణం పెరిగిపోవడంతో భారీ ఎత్తున అవసరమయ్యే పెట్టుబడిని సమకూర్చే బాంకులు కేవలం మధ్యవర్తుల పాత్రకు పరిమితంకాలేదు. పారిశ్రామిక పెట్టుబడిపైన పెత్తనం చెలాయించసాగాయి. పెద పెద్ద గుత్త సంస్థల ఏర్పాటులో బాంకులు చాలా కీలకమైన పాత్ర నిర్వహించాయి. బాంకింగ్ రంగంలో కూడా గుత్త సంస్థలు ఏర్పడ్డాయని గుర్తించుకోవాలి. బాంకు పెట్టుబడి, పారిశ్రామిక పెట్టుబడి కలగలసిపోయాయి. బడా గుత్త సంస్థలు అటు పారిశ్రామిక పెట్టుబడిదారునిగానూ, యిటు బాంకు పెట్టుబడిదారునిగానూ వుంటూ

*"ఇటీవలి వరకు బ్రిటన్ యితర అన్ని సామ్రాజ్యవాద రాజ్యాలకన్నా ముందుండేదని మనకు తెలుసు. తర్వాత జర్మనీ దాన్ని అధిగమించడం ప్రారంభించి, యితర దేశాలకు, అన్నింటికి మించి బ్రిటన్‌కు నష్టం కలిగే విధంగా తన `న్యాయమైనవాటా'ను డిమాండ్ చేసిందని కూడా మనకు తెలుసు. సరిగ్గా ఈ పరిస్థితి ఫలితంగానే* ***1914-18*** *నాటి మొదటి ప్రపంచ యుద్ధం సంభవించిందని మనకు తెలుసు. సామ్రాజ్యవాద యుద్ధం తర్వాత, యిప్పుడు అమెరికా చాలా ముందుకు దూసుకు వచ్చి బ్రిటన్ తదితర యూరోపియన్ దేశాలకన్నా చాలా ముందుకు వెళ్లింది. ఈ పరిస్థితి బ్రహ్మాండమైన ఘర్షణల, యుద్ధాల బీజాలను తనలో కలిగిందనడంలో ఎలాంటి సందేహం లేదు."*
(జార్జి థాంప్సన్, మార్క్స్ టు మావో)

స్టాలిన్ యిచ్చిన ఈ వివరణ ఆనాటి పరిస్థితికే గాక మొత్తంగా సామ్రాజ్యవాద శకమంతటా యీ అసమానాభివృద్ధి సూత్రం పనిచేస్తుందనే విషయాన్ని స్పష్టం చేస్తుంది, సోవియట్ యూనియన్ అగ్రరాజ్యంగా పతనం కావడం, అమెరికా అగ్రరాజ్య శక్తి క్షీణిస్తుండడం, జపాన్ జర్మనీల వంటి సామ్రాజ్యవాద శక్తుల ప్రాబల్యం పెరుగుతుండడం, ప్రపంచ మార్కెట్ పునర్విభజన కోసం సామ్రాజ్యవాద శక్తుల మధ్య ఘర్షణ పెరుగుతుండడం వంటి నేటి పరిణామాలన్నీ ఈ అసమానాభివృద్ధి నియమపు వ్యక్తీకరణలేనని అది స్పష్టం చేస్తుంది.

## సామ్రాజ్యవాదం - స్వభావం

సామ్రాజ్యవాద దశలోని పెట్టుబడిదారీ విధానపు మూడు స్వాభావిక లక్షణాలను లెనిన్ పేర్కొన్నాడు:

1. గుత్తాధిపత్యం
2. పరాన్నభుక్కు పెట్టుబడిదారీ విధానం
3. శిథిలమవుతున్న పెట్టుబడిదారీ విధానం.

**1. గుత్తాధిపత్యం:** సామ్రాజ్యవాద దశలోని పెట్టుబడిదారీవిధానానికి పునాదీ, దాని సారమూ గుత్తాధిపత్యమేనని లెనిన్ పేర్కొన్నాడు. పెట్టుబడిదారీ విధానం గుత్తాధిపత్య దశలోకి ప్రవేశించడమంటే, మౌలిక వైరుధ్యమైన ఉత్పత్తి సామాజిక స్వభావానికి, ఉత్పత్తి సాధనాల వ్యక్తిగత యాజమాన్యానికి మధ్య వైరుధ్యం పూర్తి వైషమ్యస్థాయికి చేరుకున్నదని అర్థం. సమాజం సోషలిస్టు పరివర్తనకు సిద్ధమౌతున్నదని అర్థం. అందువల్లనే **"సామ్రాజ్యవాదం ప్రపంచ సోషలిస్టు విప్లవపు తొలిసంధ్య."**

**2. పరాన్న భుక్కు స్వభావం:** సామ్రాజ్యవాద దశలోని పెట్టుబడిదారీ విధానం పరాన్నభుక్కు స్వభావం కలిగినదిగా లెనిన్ వర్ణించాడు. అంటే అది జీవశక్తిని కోల్పోయిన పెట్టుబడిదారీ విధానమని అర్థం. పరాన్న జీవిగా మాత్రమే అది బ్రతుకు నెట్టుకు రాగలుగుతుంది. సామ్రాజ్యవాద దశలోని పెట్టుబడిదారీ విధానపు పరాన్న





**3. పెట్టుబడి ఎగుమతి**

1870ల నాటికే పెట్టుబడిదారీవిధానం దీర్ఘకాలిక సంక్షోభాలనెదుర్కోసాగిందని చెప్పుకున్నాం. పెద్ద యెత్తున పోగుబడుతున్న అదనపు విలువను మదుపులుగా పెట్టడానికి లాభసాటి రంగాలు కరువు కాసాగాయి. జాతీయ ఆర్థిక వ్యవస్థలోని ప్రజల పరిమితమైన కొనుగోలు శక్తి పెద్ద యెత్తున ఉత్పత్తి విస్తరణకు ఆటంకంగా మారింది. పైగా అంగ నిర్మాణం పెరుగుదల ఫలితంగా లాభం రేటు పడిపోయే ధోరణి బలంగా వ్యక్తం కాసాగింది.

ఈ పరిస్థితులలో పెట్టుబడి ఎగుమతి ప్రాధాన్యత సంతరించుకుంది. సరుకుల ఎగుమతికన్నా పెట్టుబడి ఎగుమతి ప్రాముఖ్యత హెచ్చడాన్ని, సామ్రాజ్యవాద దశలోని పెట్టుబడిదారీ విధానం ప్రముఖ ఆర్థిక లక్షణాలలో ఒకటిగా లెనిన్, పేర్కొన్నాడు. గుత్త పెట్టుబడిదారీ సంస్థల కార్యకలాపాలు అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికీ, అంతర్జాతీయ గుత్త సంస్థలు ఏర్పడడానికీ పెట్టుబడి ఎగుమతి దోహదం చేసింది.

ప్రత్యేకించి వలస, అర్థవలస, వెనుకబడిన దేశాలలోకి పెట్టుబడి ఎగుమతి ప్రాధాన్యత సంతరించుకుంది. వలస, అర్థవలస దేశాలలో కారుచౌకగా లభించే ముడిపదార్థాలు, శ్రమ శక్తి అధిక లాభం రేటుకు హామీ అయ్యాయి. పైగా వెనుకబడిన దేశాలలో సాపేక్షికంగా తక్కువ అంగ నిర్మాణమున్న సాంకేతిక పద్ధతులను ఉత్పత్తి సాగించి తద్వారా అధిక లాభం రేటు పొందే అవకాశం కూడా లభించింది.

అందువలన సామ్రాజ్యవాద దశలో పెట్టుబడి ఎగుమతి వేగంగా పెరిగింది (స్వేచ్ఛాయుత వాణిజ్యదశలో పెట్టుబడి ఎగుమతి వుండినప్పటికీ యిలాంటి ప్రాముఖ్యత దానికి లేదు). వేగంగా పెరిగిన పెట్టుబడి ఎగుమతి ప్రధానంగా మూడు రకాలుగా సాగింది.

1. ప్రభుత్వాలకు, సంస్థలకు యిచ్చే అప్పులుగా, "సహాయం"గా, గ్రాంటులుగా పెట్టే పెట్టుబడి.
2) షేర్లు, సెక్యూరిటీలు, బాండ్లు వగైరాలలో పెట్టే పెట్టుబడి.
3. ప్రత్యక్ష పెట్టుబడి (FDI)

పెట్టుబడి ఎగుమతి వలసలు, అర్థవలసల దోపిడీకి కొత్త ద్వారాలు తెరవడమేగాక నయా వలసవాదానికీ, నయా వలస పద్ధతులకు దారితీసింది. పెట్టుబడి ఎగుమతి వెనుకబడిన దేశాలను కొల్లగొట్టడంలో, వాటిని ఆర్థిక, రాజకీయ దాస్యానికి గురి చేయడంలో కొత్త అధ్యయనాన్ని ప్రారంభించింది.

ప్రత్యక్ష పెట్టుబడుల ఎగుమతి 1970-1980 మధ్యకాలంలో రెండు రెట్లు పెరిగింది. ప్రపంచ FDI మొత్తం 1992లో రెండు ట్రిలియన్ డాలర్లకు చేరింది. 1983-92 మధ్య FDI ప్రపంచ ఉత్పత్తి కన్నా నాలుగు రెట్లు వేగంగానూ ప్రపంచ వాణిజ్యంకన్నా మూడు రెట్లు వేగంగానూ అభివృద్ధి చెందింది.

## 4. అంతర్జాతీయ గుత్త సంస్థల అవతరణ

గుత్త సంస్థలు ఏర్పడే క్రమం మొదట ఒక్కొక్క దేశపు అంతర్గత మార్కెట్‌కు పరిమితమై జరిగింది. పెట్టుబడి ఎగుమతి పుంజుకోవడం, ద్రవ్య పెట్టుబడి ప్రాబల్యం పెరగడం ఫలితంగా గుత్తసంస్థలు తమ ప్రాబల్యాన్ని పెంచుకున్నాయి. అంతర్జాతీయ గుత్త సంస్థలు అవతరించాయి. అంతర్జాతీయ గుత్త సంస్థల ఆవిర్భావం, పెట్టుబడిదారీ విధానంలో మున్నెన్నడూ ఎరుగనంతటి తీవ్రమైన, క్రూరమైన పోటీకి దారితీసింది. అంతర్జాతయ గుత్త సంస్థలు ప్రపంచ మార్కెట్లను, ముడిపదార్థాల వనరులను పంచుకోసాగాయి. అంతర్జాతీయ స్థాయిలో గుత్త సంస్థల పోటీ ఏర్పడింది.

అంతర్జాతీయ గుత్త సంస్థలు (TNCS) ఏర్పడడమేగాక, బహుళజాతి గుత్త సంస్థలు (MNCS) కూడా ఏర్పడ్డాయి. గుత్త సంస్థల, అంతర్జాతీయ గుత్త సంస్థల ప్రాబల్యం విస్తరించడంలో పెట్టుబడిదారీ రాజ్యం (state) కీలక పాత్రవహించింది. అంతర్జాతీయ స్థాయిలో గుత్త సంస్థల మధ్య ఒప్పందాలు, కలయికలుసాగుతుంటాయి. ఈ అంతర్జాతీయ కార్టెల్స్, సిండికేట్లు తరచుగా ప్రభుత్వాల మధ్య వాణిజ్య ఒప్పందాల రూపం ధరిస్తుంటాయి. అంతర్జాతీయ గుత్త సంస్థల మధ్య పోటీ, కలయికలు సామ్రాజ్యవాద దేశాల మధ్య కలయికలకు, బ్లాకులకు ఎలయన్స్‌లకు దారితీస్తుంటాయి.

మొత్తంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తమ గుప్పిట్లో యిముడ్చుకున్న పెద్ద అంతర్జాతీయ గుత్త సంస్థలు 1990ల ప్రారంభానికి 37,000 వున్నాయి. వీటిలో 24,000 సంస్థలు 14 ప్రధాన సామ్రాజ్యవాద దేశాలకు చెందినవే.

## 5. ప్రాంతాల వారీగా ప్రపంచ విభజన  పునర్విభజన కోసం ఘర్షణ

20వ శతాబ్ధం ప్రారంభానికల్లా ప్రధాన సామ్రాజ్యవాద శక్తులు ప్రపంచాన్ని పంచుకోవడం పూర్తయింది. వెనుకబడిన దేశాలన్నింటినీ వలసలుగా, అర్థవలసలుగా, పలుకుబడి ప్రాంతాలుగా అవి విభజించుకున్నాయి. ఇక కొత్తగా మార్కెట్లు కావాలంటే పునర్విభజన జరగవలసిందే. అంటే ఏ సామ్రాజ్యవాద శక్తయినా తన మార్కెట్లను విస్తరింపజేసుకోదలచుకుంటే యితర సామ్రాజ్యవాద శక్తులతో ఘర్షణకు దిగక తప్పని పరిస్థితి తలయెత్తింది. అంటే పోటీ వలసల పునర్విభజన కోసం జరిగే ప్రపంచ యుద్ధాల స్థాయికి చేరుకుంది. మొదటి రెండు ప్రపంచయుద్ధాలు అలా ప్రపంచ మార్కెట్ పునర్విభజన కోసం జరిగినవే. సామ్రాజ్యవాద దశలో పెట్టుబడిదారీ విధానం వినాశకర యుద్ధాల ద్వారా మనుగడసాగించాలని యత్నిస్తుంది. అందువలన సామ్రాజ్యవాదం వున్నంతవరకు యుద్ధాలు, యుద్ధ ప్రమాదాలూ తప్పవు. అందువల్లనె లెనిన్ *"సామ్రాజ్యవాదమంటే యుద్ధం"* అన్నాడు.

# పెట్టుబడిదారీ విధానంలోని అసమానాభివృద్ధి

సామ్రాజ్యవాద దశలోని పెట్టుబడిదారీ విధానంలో అసమానాభివృద్ధి వుంటుందని లెనిన్ వెల్లడిచేశాడు. స్వేచ్ఛాయుత వాణిజ్యదశలో వివిధ దేశాల్లో పెట్టుబడిదారీ



విధానం యించుమించు అభివృద్ధి ఒకేవిధంగా, సమాంతరంగా జరగడం కనబడుతుంది. కానీ సామ్రాజ్యవాద దశలోని పెట్టుబడిదారీ విధానం "పరాన్నభుక్కు" స్వభావం కలిగినదనీ, అందువలన పెట్టుబడిదారీ విధానంలోని అభివృద్ధి అసమానంగా వుంటుందని లెనిన్ చెప్పాడు. ఈ అసమానాభివృద్ధి సూత్రం ఫలితంగా కొన్ని దేశాల్లో పెట్టుబడిదారీ విధానం వేగంగా అభివృద్ధి చెందుతుండగా కొన్నిచోట్ల వెనుకబడిపోతుంది. వలసలను పీడించి బతుకుతున్న పెట్టుబడిదారీ విధానం కాబట్టి ప్రపంచంలోని విశాల ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలుగా వుండిపోవడంపైన ఆధారపడే నేటి పెట్టుబడిదారీ విధానంలో అభివృద్ధి సాధ్యమవుతుంది. వలసల కోసం, మార్కెట్లకోసం యుద్ధాలకు, ప్రపంచ యుద్ధాలకు దిగడం ద్వారానే అభివృద్ధి చెందగలుగుతుంది.

లెనిన్ యొక్క ఈ అసమానాభివృద్ధి సూత్రం సామ్రాజ్యవాద దశలోని పెట్టుబడిదారీ విధానపు పరాన్నభుక్కు స్వభావాన్నీ, శిథిలమయ్యే స్వభావాన్నీ స్పష్టంగా వెల్లడిచేసింది. మరీ ముఖ్యంగా సామ్రాజ్యవాద విప్లవదశలోని ప్రపంచ సోషలిస్టు విప్లవ సిద్ధాంతం అభివృద్ధికి అది ప్రాతిపదిక అయింది. ఈ అసమానాభివృద్ధి సూత్రంపై ఆధారపడే ఆయన సామ్రాజ్యవాద యుగంలో సోషలిస్టు విప్లవం ఒకటి లేదా కొన్ని బలహీనమైన పెట్టుబడిదారీ దేశాల్లో ముందుగా విజయవంతం అయిందన్న నిర్ధారణ చేశాడు.

స్టాలిన్, ఈ అసమానాభివృద్ధి సూత్రాన్ని చక్కగా వివరించాడు :

*"సామ్రాజ్యవాద పరిస్థితులలో పనిచేసి, ఒక దేశంలో సోషలిజం విజయానికి దారి తీసిన పెట్టుబడిదారీ విధానంలోని అసమానాభివృద్ధి సూత్రం అంటే ఏమిటి?*

ఈ సూత్రాన్ని గురించి చెబుతూ లెనిన్ ఈ అభిప్రాయం వ్యక్తం చేశాడు: *"గుత్త పెట్టుబడిదారీ  పూర్వ పెట్టుబడిదారీ విధానం యిప్పటికే సామ్రాజ్యవాదంలోకి ప్రవేశించింది; భూభాగం కోసం, మార్కెట్లకోసం, ముడిపదార్థాలు మొదలైన వాటి కోసం ప్రధాన సామ్రాజ్యవాద ముఠాల మధ్య ఉన్మాదభరితమైన ఘర్షణ జరుగుతున్న పరిస్థితుల నడుమ నుండే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్నది; ప్రపంచం సామ్రాజ్యవాద ముఠాల పలుకుబడి ప్రాంతాలుగా విభజింప బడడం పూర్తయింది; ఒక దేశం తరువాత మరొకటిగా లేక ఒకదానికొకటి సమాంతరంగా పురోగమించే విధంగా పెట్టుబడిదారీ దేశాల అభివృద్ధి సమానంగా జరగదు, మునుపు యితరులనధిగమించిన కొన్ని దేశాలు వెనుకకు నెట్టివేయబడి కొత్త దేశాలు అగ్రశ్రేణిలోకి రావడం ద్వారా క్రమరహితంగా అది జరుగుతుంది; పెట్టుబడిదారీ దేశాలలోని ఈ విధమైన అభివృద్ధి, అప్పటికే విభజింపబడివున్న ప్రపంచపు సరికొత్త పునర్విభజనకొరకై పెట్టుబడిదారీ దేశాల మధ్య ఘర్షణలను, యుద్ధాలను ఉత్పన్నం చేయడం అనివార్యం; ఈ ఘర్షణలూ, యుద్ధాలూ సామ్రాజ్యవాదం బలహీనపడడానికి దారితీస్తాయి; ఈ కారణంగా ప్రపంచ సామ్రాజ్యవాద సంఘటన విడివిడి దేశాలలో బద్దలు కొట్టబడ వచ్చును; అందువలన విడివిడి దేశాలలో సోషలిజం విజయం సాధించడం సాధ్యమవుతుంది.*

సాధారణ సంక్షోభ పరిస్థితులలో తీవ్ర ఆర్థిక సంక్షోభాలు రావడమూ, అవి ప్రపంచయుద్ధాలకు, ప్రపంచవ్యాప్త విప్లవ సంక్షోభాలకు దారితీయడం అనే ధోరణి వ్యక్తం కావడం కనబడుతున్నది. ఈ ధోరణిని దృష్టిలో వుంచుకుని సామ్రాజ్యవాద శకంలోని సాధారణ సంక్షోభంలోని వివిధ పీరియడ్స్‌ను దశలుగా పిలువడం జరుగుతున్నది.

## *సాధారణ సంక్షోభం - దశలు*

**మొదటి దశ (First Stage of General Crisis):** 1914లో మొదటి ప్రపంచయుద్ధం ప్రారంభమైనప్పటి నుండి సాధారణ సంక్షోభంలోని మొదటి దశ ప్రారంభమైంది. ఈ మొదటి దశలో తీవ్ర ఆర్థిక సంక్షోభం నుండి ప్రపంచయుద్ధానికి దిగిన సామ్రాజ్యవాదం సాధారణ సంక్షోభం నుండి బయటపడలేదు సరికదా, మరింత బలహీనపడింది. రష్యాలో సోషలిస్టు విప్లవం విజయవంతమైంది. మరోవంక సామ్రాజ్యవాద శక్తులు బాగా బలహీనపడ్డాయి. యుద్ధానంతర ప్రపంచవ్యాప్త విప్లవ సంక్షోభాన్ని అంతర్జాతీయ కార్మికవర్గ ఉద్యమం ఉపయోగించుకోవడంలో విఫలమైంది. అలా లభించిన వెసులుబాటును సామ్రాజ్యవాదం ఉపయోగించుకుని కోలుకోగలిగింది. అయితే, 1923లో యూరప్‌లో విప్లవాలు ఓటమికి గురైన తరువాత కూడా దీర్ఘకాలిక సంక్షోభ ధోరణి కొనసాగింది.

**1924-29 సాపేక్షిక స్థిరత్వం (Relative Stability):** అయితే సాధారణ సంక్షోభం మొదటి దశలో 1924-1929 మధ్యకాలంలో పెట్టుబడిదారీ విధానం సాపేక్షిక స్థిరత్వాన్ని సంపాదించగలిగింది. ఈ స్థిరీకరణ అర్థాన్ని వివరిస్తూ స్టాలిన్ యిలా అన్నాడు:

*"ఉన్న స్థితిని సంఘటిత పరుచుకోవడం, మరింతగా అభివృద్ధి చెందడమే స్థిరీకరణ. ప్రపంచ పెట్టుబడిదారీ విధానం తన ప్రస్తుత పరిస్థితిని సంఘటితం చేసుకోవడం మాత్రమేకాదు; అది యింకా ముందుకు పోతూ అభివృద్ధి చెందుతున్నది. తన ప్రాబల్య ప్రాంతాన్ని విస్తరింపజేసుకుంటున్నది. తన సంపదను వృద్ధిచేసుకుంటున్నది. లెనిన్ తన సామ్రాజ్యవాదంలో చెప్పినటువంటి పెట్టుబడిదారీ విధానం శిథిలమవుతున్నదన్న సిద్ధాంతం, పెట్టుబడిదారీ విధానంలోని అభివృద్ధిని నిరాకరిస్తుందనీ, పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందజాలదనీ అనడం తప్పు. లెనిన్, తన సామ్రాజ్యవాదం పుస్తకంలో పెట్టుబడిదారీ విధానంలోని వృద్ధి పెట్టుబడిదారీ విధానం శిథిలం కావడాన్ని రద్దుచేయడంకాదు సరికదా, అది శిథిలమవుతుందనే విషయాన్ని ముందుగానే సూచిస్తుందనీ, పెట్టుబడిదారీవిధానం త్వరితగతిని శిథిలంకావడాన్ని సన్నద్ధం చేస్తుందనీ పూర్తిగా రుజువుచేశాడు."* (స్టాలిన్, ఆన్ అపోజిషన్ పేజీ. 192-193, ఎర్రజెండా, జూలై - డిసెంబర్ 1995)

### ఈ సాపేక్షిక స్థిరత్వానికి తోడ్పడ్డ అంశాలు

1. రష్యాలోని అంతర్యుద్ధం, రష్యాకు వ్యతిరేకంగా జరిగిన ప్రతీఘాతుక యుద్ధం, హంగెరీ, పోలెండ్‌లలో ప్రతీఘాతుక బీభత్సం. ముఖ్యంగా



భుక్కు స్వభావం క్రింది అంశాలలో స్పష్టంగా కనబడుతుంది.

(1) ఉత్పత్తి శక్తుల అభివృద్ధిని అది నిరోధిస్తుంది. గుత్త లాభాలకోసం గుత్త పెట్టుబడిదారీ విధానం కొత్త కొత్త శాస్త్రీయ ఆవిష్కరణలను ఉత్పత్తి పద్ధతులను అడ్డుకుంటుంది. స్వేచ్ఛాయుత వాణిజ్య దశలో పెట్టుబడిదారీవిధానం నిరంతరం ఉత్పత్తి శక్తులను అభివృద్ధిచేసి సామాజికంగా అవసరమయ్యే శ్రమ కాలాన్ని తగ్గించడంద్వారా అధిక లాభాలకోసం తాపత్రయపడేది. గుత్తాధిపత్యం ప్రధానంగా గుత్త లాభాలను నిలబెట్టుకోవడంకోసం ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి ఆటంకంగా మారుతుంటుంది.

(2) వలస పీడన సామ్రాజ్యవాద దశలో తారస్థాయికి చేరుకున్నది. వలస పీడన పెట్టుబడిదారీ విధానపు మనుగడకు సంబంధించిన ఒక మౌలికాంశంగా మారిపోయింది. వలస నయావలస పద్ధతులద్వారా వెనుకబడిన ప్రపంచాన్ని కొల్లగొట్టడంపైనే పెట్టుబడిదారీ విధానం నానాటికీ మరింత ఎక్కువగా ఆధారపడుతుండడం దాని పరాన్న జీవి స్వభావం మరింతగా పెరగడాన్ని సూచిస్తుంది.

(3) ద్రవ్య పెట్టుబడి కుబేరులుగా మారిన నేటి గుత్త పెట్టుబడిదారీ వర్గం ఉత్పత్తితో సంబంధం కోల్పోయిన సోమరి వర్గంగా మారింది. వడ్డీలు, డివిడెండ్లపై బతికే "రెంటియర్" వర్గంగా మారింది. స్టాక్ ఎక్చేంజిల్లో, ద్రవ్య, పరపతి, వాణిజ్యరంగాల్లో సర్వత్రా వ్యాప్తి చెందిన "స్పెక్యులేషన్" గుత్త పెట్టుబడి పరాన్నభుక్కు స్వభావం పరాకాష్టకు చేరిందని తెలియజేస్తున్నది.

**3. శిథిలమౌతున్న పెట్టుబడిదారీ విధానం:** సామ్రాజ్యవాద దశలోని పెట్టుబడిదారీ విధానాన్ని శిథిలమైపోతున్న పెట్టుబడిదారీ విధానంగా లెనిన్ వర్ణించాడు. అంటే ఉత్పత్తి శక్తుల అబివృద్ధికి ఆటంకంగామారి సమాజాభివృద్ధికి సంకెలగా మారిన పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధాలు విచ్ఛిన్నమైపోయే దశకు సంబంధించిన పెట్టుబడిదారీ విధానమని అర్థం. పెట్టుబడిదారీ విధానపు శిథిలత్వం (క్షీణించిపోయే తత్వం) క్రింది అంశాలలో వ్యక్తమవుతుంది.

(1) పెట్టుబడిదారీ వర్గం పరమ అభివృద్ధి నిరోధక, ప్రతీఘాతుక రాజకీయ స్వభావాన్ని సంతరించుకున్నది. సామ్రాజ్యవాద దశలోని పెట్టుబడిదారీ వర్గం ఒకనాటి తన "ప్రజాస్వామ్యానికి" స్వస్తి పలుకుతున్నది. సర్వత్రా అది పాత ప్రతీఘాతుక నిరంకుశ రాచరికాన్ని పోలిన రాజకీయ వ్యవస్థను కోరుకుంటున్నది. చారిత్రక రంగస్థలం నుండి నిష్క్రమించనున్న ఏ వర్గమైనా అనుసరించేది రాజకీయ ప్రతీఘాతుకత్వమే. నేటి పెట్టుబడిదారీ వర్గం, మిలిటజం, జాతీయోన్మాదం, ఫాసిజాలను తన రాజకీయ భావజాలంగా

మార్చుకున్నది. పెట్టుబడిదారీ రాజ్యపు ఫాసిజీకరణ, ఫాసిజమూ ఈ రాజకీయ ప్రతీఘాతుకత్వపు వ్యక్తీకరణలే.

(2) వలసవాద, నయావలసవాద దోపిడీనుండి లభిస్తున్న గుత్త లాభాలలో ఒక భాగంతో కార్మికవర్గంలోని ఒక సెక్షన్‌ను గుత్త పెట్టుబడి నేడు కొనేసింది. ఇలా గుత్త పెట్టుబడి గడ్డితిని బతుకుతున్న "కార్మిక ప్రభువుల" సెక్షన్ సోషల్‌డెమోక్రసీకీ, రివిజనిజానికీ పునాదిగా వుపయోగపడుతున్నది.





## తొమ్మిదవ అధ్యాయం

# సామ్రాజ్యవాద దశలోని సాధారణ సంక్షోభం

పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాద దశకు చేరిన నాటి నుండీ అది సాధారణ సంక్షోభంలో పడిందని చెప్పవచ్చును. లెనిన్ సామ్రాజ్యవాద దశలోని పెట్టుబడిదారీ విధానాన్ని పరాన్నభుక్కుగా, శిథిలమవుతున్నదిగా పేర్కొన్నాడని చెప్పాము. పెట్టుబడిదారీ విధానపు పరాన్నభుక్కు స్వభావం, శిథిలమవుతున్న స్వభావమూ అది శాశ్వత సంక్షోభంలో పడిందని తెలియజేస్తాయి.

సామ్రాజ్యవాద దశలోకి ప్రవేశించడంతోనే పెట్టుబడిదారీ విధానం రెండు ప్రపంచ యుద్ధాలూ, అనేక స్థానిక యుద్ధాలూ, ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు జరిపిన వివిధ తిరుగుబాట్లు వంటి హింసాత్మక విస్ఫోటనాల దశలోకి ప్రవేశించింది. సామ్రాజ్యవాద దశలోని సార్వత్రిక సంక్షోభం క్రింది అంశాల ద్వారా వ్యక్తమౌతుంది:

1. పెట్టుబడిదారీ విధానం ప్రపంచ ఆర్థికవిధానంగా మారిపోయింది. నేటి సంక్షోభం ఏ ఒక్క దేశానికీ పరిమితం కావడంలేదు; ప్రపంచాన్నింతటినీ చుట్టేస్తున్నది.
2. నేటి సంక్షోభాలు పారిశ్రామిక సంక్షోభాలు మాత్రమేకావు. పారిశ్రామిక రంగమేకాదు, వ్యవసాయ రంగం, ద్రవ్య, పరపతి రంగాలన్నింటికీ వ్యాపించే సంక్షోభాలు.
3. సాధారణ సంక్షోభ పరిస్థితులలో వచ్చే క్రమానుగత సంక్షోభాల స్వభావం మారిపోయింది. సంక్షోభం, మాంద్యాలకాలం పెరిగిపోయింది. సంక్షోభం, మాంద్యాలను వెన్నంటి కోలుకోవడం, వికాసం రావలసిన అవసరం లేదు. దీర్ఘకాలంపాటు మాంద్యంలో స్టాగ్నేషన్‌లో వుండడమనేది ప్రధాన ధోరణిగామారింది. కోలుకోవడం, వికాసాలు వచ్చినా చాలా స్వల్పకాలికమైనవిగా వుంటున్నాయి. ప్రత్యేకించి వికాసం స్వల్పకాలికమైనదిగానే కాక, కొన్ని రంగాలకు లేదా దేశాలకు మాత్రమే పరిమితమైనదిగా కూడా వుంటున్నది. **ఇలాంటి కోలుకోవడం, వికాసాలు కూడా ప్రధానంగా యుద్ధంవంటి బహిరత ప్రేరణలతో వచ్చేవిగానే వుంటున్నాయి.** ఒకవిధంగా చెప్పాలంటే సంక్షోభాన్ని వెన్నంటి సంక్షోభం వస్తూ సంక్షోభాలు దీర్ఘకాలికమైనవిగా మారాయి. సంక్షోభం, మాంద్యం, స్టాగ్నేషన్‌లే నేటి పెట్టుబడిదారీ విధానంలోని సాధారణ ధోరణులుగా వున్నాయి.

4) సాధారణ సంక్షోభం కేవలం ఆర్థిక రంగానికి మాత్రమే పరిమితమైనది కాదు. పెట్టుబడిదారీ సమాజంలోని పునాది, ఉపరితలాలంతటికీ వ్యాపించి పోయిన సార్వత్రిక సంక్షోభం.

క్రూరమైన దోపిడీ పీడనలు ప్రపంచ వ్యాప్తంగా సామాజిక అశాంతికీ, వర్గపోరాటాలకూ దారి తీస్తున్నాయి. రాజ్యం ఈ ప్రజా పోరాటాల, వర్గపోరాటాల వెల్లువను అడ్డుకోవడానికి మరింతగా ఫాసిజీకరణ చెందుతున్నది.

గ్లోబలైజేషన్ సాధారణ సంక్షోభపు తీవ్రతకు అద్దం పడుతుంది.





రష్యాకు వెలుపల విప్లవాలు ఓటమికి గురికావడం.

2. సోషల్‌డెమోక్రసీ విద్రోహం. సోషల్‌డెమోక్రసీతో కలిసి సామ్రాజ్యవాదం మోసపూరిత విధానలతో శ్రామిక ప్రజలను మోసగించుట.
3. అమెరికా సామ్రాజ్యవాదపు రిజర్వులు వినియోగంలోకి రావడం. యూరప్‌లో పెట్టుబడిదారీ విధానం పునర్నిర్మాణం కోసం అమెరికా యిచ్చిన రుణాలు, అప్పులూ (credits)
4. వలసలపైన పీడన మరింత తీవ్రంకావడం.

**రెండవ దశ:** రెండవ ప్రపంచ యుద్ధం నుండి సామ్రాజ్యవాద శాశ్వత సంక్షోభంలోని రెండవ దశ ప్రారంభమైంది. అయితే రెండు దశలనడుమనున్న దాదాపు రెండు దశాబ్దాల కాలంలోనూ కూడా సాధారణ సంక్షోభం కొనసాగిందని గుర్తించుకోవాలి.

ఈ రెండవ దశ యుద్ధానంతర విప్లవాల వెల్లువ ముగిసి పెట్టుబడిదారీ విధానం తిరిగి కోలుకుని సాపేక్షిక స్థిరత్వాన్ని సాధించేంతవరకూ కొనసాగింది. 1950ల మధ్య వరకూ ఈ రెండవ దశ కొనసాగిందని చెప్పవచ్చును.

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత సామ్రాజ్యవాదం బాగా బలహీనపడింది. సాధారణ సంక్షోభం మరింత లోతుగా విస్తరించింది. గొప్ప సామ్రాజ్యవాద శక్తులైన బ్రిటన్, జర్మనీ, జపాన్, ఫ్రాన్స్ ఇటలీ వంటి దేశాలు తీవ్రంగా దెబ్బతిని పోయాయి. ఒక్క అమెరికా మాత్రమే యుద్ధ కాలంలో బలపడగలిగింది.

సామ్రాజ్యవాద మార్కెట్టు విచ్ఛిన్నమై కుంచించుకుపోయింది. సోషలిస్టు శిబిరం ఏర్పడింది. దీని ఫలితమే అవిచ్ఛిన్నమైన సామ్రాజ్యవాద ప్రపంచ మార్కెట్టు లోని విచ్ఛిన్నత. మిగులును యిముడ్చుకోవడానికీ, ఉత్పాదక సామర్థ్యం పెంచుకోవడానికీ పెట్టుబడిదారీ దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలను సైనికీకరణ చేయడమనే ధోరణి ప్రారంభమై బలపడింది. అమెరికా యీ విషయంలో మిగతా పెట్టుబడిదారీ దేశాలకు మార్గదర్శి అయింది. మిలిటరైజేషన్ కేవలం మార్కెట్ల కోసమే కాదనీ, మిలిటరీ వ్యయం ఆర్థిక వ్యవస్థ స్థిరత్వానికి ఒక మూలస్తంభంగా మారిందనీ గుర్తించుకోవాలి. సామ్రాజ్యవాదంలోని అసమానాభివృద్ధి మరింత ప్రస్ఫుటంకాసాగింది. అమెరికా ఒక అగ్ర రాజ్యంగా ఆవిర్భవించసాగింది.

మరొకవంక వలసలు, అర్ధవలసలలో జాతీయ విముక్తి పోరాటాల వెల్లువ సామ్రాజ్యవాదాన్ని కుంగదీసింది. వలస విధానాన్ని వదిలి నయా వలసవాద పద్ధతులను అనుసరించక తప్పని స్థితికి సామ్రాజ్యవాదం నెట్టివేయబడింది. సోషలిస్టు శిబిరమూ, సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజాస్వామిక ఉద్యమాలు బలపడ్డాయి.

1955 నుండి 18 ఏళ్ళపాటు అంటే 1973 వరకు పెట్టుబడిదారీ విధానం ఆర్థిక వృద్ధిని సాధించగలిగింది.

**1955-1973 ఆర్థికవృద్ధికి తోడ్పడ్డ అంశాలు**

1. సోవియట్ బ్లాక్ దేశాలలో పెట్టుబడిదారీ విధానం పునరుద్ధరణ
2. యుద్ధంలో నాశనమైన పశ్చిమ యూరప్, జపాన్‌ల ఆర్థిక వ్యవస్థల పునర్నిర్మాణం.
3. కొరియా, ఇండో-చైనాలలో జరిగిన పెద్ద యుద్ధాలు, యింకా అనేక స్థానిక యుద్ధాలు సామ్రాజ్యవాదుల ఆయుధాలకు, పారిశ్రామిక వస్తువులు, యంత్రసామాగ్రికి నిరంతరాయమైన డిమాండును సృష్టించింది.
4. శాంతి కాలపు శాశ్వత యుద్ధ ఆర్థిక వ్యవస్థల ఆవిర్భావం.
5. మూడవ ప్రపంచ దేశాలలో నూతన మార్కెట్ల విస్తరణ.
6. పాత పరిశ్రమలలోనూ, నూతనంగా ఆవిర్భవించిన పరిశ్రమలలోనూ సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందడం.
7. మరీ ముఖ్యంగా, కొనుగోలుదారుగా వినియోగదారుగా రాజ్యం ఆర్థిక వ్యవస్థలలో జోక్యం చేసుకోవడం, అన్ని రంగాలలోనూ రుణం విపరీతంగా పెరిగిపోవడం.

మొదలైన ముఖ్యమైన అంశాలు సాధరణ సంక్షోభం మరింత తీవ్రం కాకుండా అడ్డుకుని ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థకు కొంత వెసులుబాటును కలిగించాయి.

***"అయితే యీ 18 ఏళ్ళ విరామం భ్రమాత్మకమైనది. యుద్ధాలపైనా, సైనికీకరణపైనా, ప్రభుత్వ నిధులు నియంత్రణపైనా, పెచ్చు పెరిగిపోయిన.... స్పెక్యులేషన్లపైనా ఆధారపడినది. ఈ వికాస దశ అంతటా నిరుద్యోగం, ఉత్పత్తి సామర్థ్యాన్ని తక్కువగా వినియోగించుకోవడమూ కొనసాగింది."***

మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు పెట్టుబడిదారీ విధానంలో సాధారణ సంక్షోభం తలెత్తడానికి దారితీసిన అంశాలన్నీ పనిచేస్తూనే వున్నాయి. అందువలన ఈ భ్రమాత్మక వికాసం తరువాత 1973 నుండి పెట్టుబడిదారీ విధానం మరొక బ్రహ్మాండమైన సంక్షోభంలో కూరుకు పోయింది. ఆ సంక్షోభం నుండి నేటికీ పెట్టుబడిదారీ విధానం యింకా కోలుకోలేకపోయింది. ఈ సంక్షోభం నుండి బయటపడడానికి సామ్రాజ్యవాదులు చేపట్టిన చర్యలన్నీ యిప్పటికే ప్రతికూల ఫలితాలకు దారితీసాయి. పెట్టుబడిదారీ విధానంలోని సాధారణ సంక్షోభం మరింతగా తీవ్రమవుతూనే వుంది. అందువలన నేడు పెట్టుబడిదారీ ప్రపంచం సాధారణ సంక్షోభపు మూడవ దశలో ప్రవేశించడానికి అవకాశం వున్నదని చెప్పవచ్చును.

**రాజ్యం - సామ్రాజ్యవాదం**

పెట్టుబడిదారీ విధానం ఆవిర్భవించిన నాటినుండీ పెట్టుబడిదారీ రాజ్యం





పెట్టుబడిదారీ వర్గ ప్రయోజనాల కోసం చురుగ్గా పనిచేస్తూ వచ్చింది. స్వేచ్ఛాయుత వాణిజ్య దశలో అది పెట్టుబడి సంచయనం వేగంగా జరగడానికి సహకరించింది. (ప్రాథమిక సంచయనంలో రాజ్యం ప్రధాన పాత్ర వహించిందని గుర్తుంచుకోవాలి). పెట్టుబడిదారీ రాజ్యం పెట్టుబడిదారీ విధానపు ప్రయోజనాలకనుగుణంగా తన విధానాలను మార్చుకుంటూ రావడం కనబడుతుంది.

సామ్రాజ్యవాద దశలో రాజ్యం గుత్త పెట్టుబడిదారీ ముఠాలతో అత్యంత సన్నిహిత సంబంధం కలిగి వుంటుంది. పెట్టుబడిదారీ ప్రభుత్వ విధానాలు సామ్రాజ్యవాద దశలోని పెట్టుబడిదారీ విధానం అభివృద్ధిలో కీలక పాత్ర వహించాయి. గుత్త సంస్థలు, అంతర్జాతీయ గుత్త సంస్థల ఏర్పాటులో రాజ్యం ముఖ్య పాత్ర వహించింది. అంతేగాక ప్రపంచ పునర్విభజన కోసం రెండు ప్రపంచ యుద్ధాలకు దిగింది.

మిలిటరిజం, జాతీయోన్మాదం సామ్రాజ్యవాద దశలోని పెట్టుబడిదారీ విధానపు ప్రత్యేకతలు. ఇవి నేరుగా గుత్త పెట్టుబడి ప్రపంచాధిపత్య పోటీ ప్రయోజనాలనుండే పుట్టాయి. పెట్టుబడిదారీ ప్రభుత్వం పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలను సైనికీకరించాయి. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత భారీ సైనిక వ్యయాలు పెట్టుబడిదారీ ఉత్పత్తిని విస్తరించడానికి తోడ్పడ్డాయి.

రెండవ ప్రపంచ యుద్ధానంతం కాలంలోని అభివృద్ధికి ప్రభుత్వ వ్యయం గణనీయంగా తోడ్పడింది. కెనీషియన్ ఆర్థికవిధానాలను అమలుచేయడంలో, రెండవ ప్రపంచ యుద్ధానంతర విప్లవ వెల్లువను అడ్డుకోవడం కోసం "సంక్షేమ రాజ్యం" నినాదం తీసుకోవడంలో పెట్టుబడిదారీ ప్రభుత్వాలు ముఖ్య పాత్రవహించాయి. ప్రత్యేకించి స్టేట్ కాపిటలిజం పెట్టుబడిదారీ వర్గానికి సంక్షోభాల నుండి బయట పడడానికి తాత్కాలికంగా వెసులుబాటు కల్పించింది.

రుణాలు, లోటుబడ్జెట్లతో కూడిన ఆర్థికవిధానాలతో రాజ్యం రెండవ ప్రపంచ యుద్ధానంతరకాలపు "సుదీర్ఘ మిధ్యావికాసం"లో ప్రధాన భూమిక నిర్వహించింది.

1970 ల నుండి ప్రారంభమైన అతి తీవ్ర సంక్షోభకాలంలో రాజ్యం మరోసారి కీలకపాత్రవహించసాగింది. ఈ సంక్షోభ భారాన్ని శ్రామిక ప్రజలపైన, వెనుకబడిన దేశాలపైనా నెట్టడంకోసం కెనీషియన్ విధానాలకు స్వస్తిచెప్పి స్వేచ్ఛాయుత వాణిజ్యం పేరిట రీగనిజం, థాచరిజంల వంటి పేర్లతో వచ్చిన ఆర్థికవిధానాలు ప్రైవేటైజేషన్, బడ్జెట్‌లోటువంటి విధానాలతో కార్మికవర్గంపై దాడికి దిగాయి.

మరొకవంక ప్రపంచ బాంకు, ఐ.ఎం.ఎఫ్.ల సహాయంతో వెనుకబడిన దేశాలను మరింత కొల్లగొట్టడం కోసం "వ్యవస్థీకృత సర్దుబాట్లు", "సరళీకృత ఆర్థిక విధానాలను" రుద్దుతున్నాయి. "గ్లోబలైజేషన్" పేరిట జరుగుతున్న నేటి గుత్తపెట్టుబడిదాడి వలస, అర్ధవలస దేశాల ప్రజానీకంపైనా, పెట్టుబడిదారీ దేశాల కార్మికవర్గంపైనా ఎక్కుపెట్టబడింది.

సహజంగానే తీవ్రమవుతున్న సాధారణ సంక్షోభం, గుత్త పెట్టుబడి సాగిస్తున్న

సాం[ప్రదాయక రాజకీయ అర్థశాస్త్రవేత్తలు లాభానికి మూలాన్ని (మిగులు) అర్థం చేసుకోవడంలో విఫలమయ్యారనేది స్పష్టమే. వారు తమ విశ్లేషణను కౌలు, లాభం వగైరా స్థిరమైన రూపాలలోని మిగులు [ప్రత్యేక భాగాలను పరిగణనలోకి తీసుకుంటూ [ప్రారంభించారు; వేతనం 'కనీస జీవితావసరాల' స్థాయిలో నిర్ణయం కావాలనేది సహజ నియమంగా భావించారు. అయితే వారు యీ 'కనీస జీవితావసరాలు' అంటే ఏమిటో నిర్వచించలేకపోయారు.

*"ఆడమ్ స్మిత్, రికార్డో వంటి అర్థశాస్త్రవేత్తలకు బూర్జువా ఉత్పత్తి సంబంధాలలో సంపద ఏ విధంగా ఆర్జించబడుతుందనే దానిని వివరించడం కంటే, ఆ సంబంధాలను కాటగిరీలుగా నియమాలుగా సూత్రీకరించడం కంటే, యీ నియమాలు కాటగిరీలు సంపద ఉత్పత్తికి సంబంధించి భూస్వామ్య సమాజపు నియమాలు కాటగిరీలు కంటే ఏ విధంగా ఉత్తమమైనవో వివరించడం కంటే మించిన లక్ష్యం లేకుండింది. పేదరికం వారి దృష్టిలో [ప్రతి శిశు జననంతో పాటు వుండే వేదన మాత్రమే, అది [ప్రకృతిలో ఎలానో పరి[శమలోను అలాగే."* (మార్క్స్, సెలెక్టెడ్ రైటింగ్స్, సం. డేవిడ్ మెక్ లెలాన్, పే.211)

### సంపద సంచయనం

పారి[శామిక పెట్టుబడిదారీ విధానం ఆవిర్భావం, దాని [ప్రాథమిక దశలో సైతం, మర్కెంటలిజం కారణంగా కొన్ని సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. ఆడమ్ స్మిత్ సంకుచితమైన మర్కెంటలిస్టు విధానాలను వ్యతిరేకించాడు. అవి సంపద వృద్ధికి అడ్డంకిగా భావించాడు. సాంకేతిక పురోగతికి [ప్రాతిపదిక [శమ విభజన అని, పెరిగే ఉత్పత్తిని అమ్ముకోవడానికి అవసరమయ్యే మార్కెట్టు విస్తృతి పైన ఆ [శమ విభజన ఆధారపడి వుంటుందనీ అనేది ఆయన వాదన. మార్కెట్టు వృద్ధిని పరిమితం చేసే మర్కెంటలిస్టు ఆంక్షల విధానాలపై ఆయన దాడి చేసాడు.

పనిలో నియమించిన ఒక్కో [శామికుని నుండి లభించే మిగులు పెరగడానికి గాను వేతనాలను తగ్గించవలసిన అవసరమేమీలేదనేదీ ఆడమ్ స్మిత్ అభి[ప్రాయం. అందుకు గాను నిర్దిష్ట వేతనం వద్ద పనికాలపు ఉత్పాదకతను వృద్ధి చేయడమే ఉత్తమమైనది. పెట్టుబడిదారీ ఉత్పత్తి యొక్క ఆధిక్యత ద్వారా మొత్తంగా దేశం లబ్ధి పొందుతుందని ఆయన పేర్కొన్నాడు. అయితే ఆయన, సాంకేతిక పరమైన అభివృద్ధి సంచయనం కోసం మిగులును పిండుకునే [క్రమం మీద ఆధారపడి వుంటుందని గుర్తించలేకపోయాడు. సాంకేతిక పరమైన సంబంధం దానికదే సంపదను వృద్ధి చేయజాలదు.

### పంపిణీ, ధరలు

సమాజంలోని కార్మికులు, భూస్వాములు, పెట్టుబడిదారులు అనే మూడు వర్గాల మధ్య సంపద పంపిణీని నిర్ణయించే శక్తులు ఏవి? ఆడమ్ స్మిత్‌తో సహా సాం[ప్రదాయక



67

అనుబంధం I

## సాం[ప్రదాయక రాజకీయ అర్థశాస్త్రం

*"....రాజకీయ అర్థశాస్త్రం, దాని పరిమిత అర్థంలో, ముందుగా కొందరు17వ శతాబ్దపు మేధావుల మెదళ్ళలో, ఫిజియో[క్రాట్ల పాజిటివ్ సూత్రీకరణలో రూపు దిద్దుకుంది, అయితే ఆడమ్ స్మిత్ 18వ శతాబ్దపు శిశువు, సాంస్కృతిక వికాస కాలపు [ఫెంచ్ తత్వవేత్తల విజయాల సరసన, ఆ కాలపు మంచి చెడ్డలతో సహా నిలవగలిగిన వాడు. ..... వారి దృష్టిలో యీ నూతన శాస్త్రం వారి యుగానికి సంబంధించిన పరిస్థితుల, అవసరాల వ్యక్తీకరణ కాదు, బహిర్గత హేతువు యొక్క వ్యక్తీకరణ. అది కనుగొన్న ఉత్పత్తి, మారకాల నియమాలు చారి[తకంగా నిర్ణయింపబడిన ఆ కార్యకలాపాల రూపానికి సంబంధించిన నియమాలు కావు, [ప్రకృతి యొక్క శాశ్వత నియమాలు, మానవ స్వభావం నుండి నిర్ధారింపబడినవి. అయితే మరింత సన్నిహితంగా పరిశీలించి చూస్తే, యీ మనిషి ఆనాడు బూర్జువా వర్గంగా మారుతుండిన మధ్యతరగతి బర్గర్ అని రుజువవుతుంది, అతడి స్వభావం ఆ కాలంలో చారి[తకంగా నిర్ణయమైన పరిస్థితులకు అనుగుణంగా సాగుతుండిన వస్తు తయారీ వర్తకాలకు అనుగుణమైనదని రుజువవుతున్నది."* (ఎంగెల్స్, యాంటీ డూరింగ్, పే. 192-93)

రాజకీయ అర్థశాస్త్ర చింతన ఏదైనప్పటికీ ఒక వర్గ [ప్రయోజనానికి, ఒక [ప్రత్యేక ఉత్పత్తి సంబంధానికి [ప్రాతినిధ్యం వహిస్తుంది. సాం[ప్రదాయక రాజకీయ అర్థశాస్త్రం వస్తు తయారీ కాలంలో, ఆవిర్భవించినప్పుడు పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధానికి [ప్రాతినిధ్యం వహించడం మాత్రమేగాక వస్తుతయారీ బూర్జువా వర్గపు [ప్రయోజనాల కోసం కూడా కృషి చేసింది. ఈ రాజకీయ అర్థశాస్త్ర సాం[ప్రదాయం తన ముందటి మర్కెంటలిస్టుల, ఫిజియో[క్రాట్ల పాజిటివ్ ఆర్థిక భావనలను యిముడ్చుకుని అభివృద్ధి చెందింది. దాని అభివృద్ధి [క్రమంలో సాం[ప్రదాయక ఆర్థిక శాస్త్రవేత్తలు తమ ముందటి వారి తప్పుడు భావనలను కొన్నింటిని తిరస్కరించారు.

17-18 శతాబ్దాలలో [బిటీషు విదేశీ వాణిజ్యం విస్తరణతో పాటు మర్కెంటలిస్టుల ఆర్థిక చింతన కూడా వికసించింది. మర్కెంటలిస్టులు ఆనాటి వర్తకుల, వ్యాపారుల [ప్రయోజనాలకు [ప్రాతినిధ్యం వహించారు. వాళ్ళు, బంగారాన్నే సంపదగా పొరబడి దేశం ఎగుమతుల ద్వారా సంపన్నవంతమైందని భావించారు. వాణిజ్యంలో సమతుల్యం కోసం ఆంక్షలను చేపట్టడాన్ని వారు వాంఛించారు. డబ్బుగా వుపయోగపడిన బంగారాన్ని, వెండిని వాళ్ళు విచి[తమైన సామాజిక లక్షణాలను కలిగిన సహజ వస్తువులుగా పరిగణించారు. సరుకు విలువ మారకం [క్రమంలో ఏర్పడేది కాదని వారు [గహించలేకపోయారు. సరుకుల ధరలు [శమ ధరలమీద - వేతనాల మీద ఆధారపడి వుంటాయని వారు అర్థం చేసుకున్నారు. డబ్బు రూపేణా సరుకుల సరిసమాన రూపాన్ని వారు అభివృద్ధి చేసారు. మార్క్స్ యిలా పేర్కొన్నాడు: *"మర్కెంటలిస్టులు విలువ యొక్క*

*గుణాత్మక అంశాన్ని నొక్కి చెప్పారు, తత్పర్యవసానంగా డబ్బుగా పూర్తి పరిపూర్ణత్వాన్ని సాధించిన సరుకుల సరిసమాన రూపాన్ని నొక్కి చెప్పారు."* (మార్క్స్, కాపిటల్ I, పే. 66)

ఇదే కాలంలో ఫ్రాన్స్‌లో ఫిజియోక్రాట్ల ఆర్థిక చింతన ప్రారంభమయింది. వాళ్ళు ఉత్పత్తిని ఒక దేశం యొక్క మొత్తం సంపద, చలామణీలను భావనీకరించారు. ఆ మొత్తం క్రమాన్ని వివరిస్తూ వారు తమ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అది వ్యవసాయ ఉత్పత్తి పైన ఆధారపడిన సిద్ధాంతమే అయినప్పటికీ, కౌలు, వేతనాలు మొదలైన యితర అంశాలకు వ్యవసాయ రంగంలో ఉత్పత్తి అయిన మిగులు(విలువ)తో వారి దృష్టిలో మిగులు విలువ అంటే కౌలు తప్ప మరేమీ కాదు, వ్యవసాయక శ్రమ మాత్రమే మిగులు(విలువ)ను యిస్తుంది కాబట్టి అది మాత్రమే ఉత్పాదక శ్రమ. అయితే ఫిజియోక్రాట్లు యీ మిగులును సహజమైన మిగులుగా, సమాజం నుండి కాక భూమి నుండి లభించేదిగా భావించారు.

ఈ కాలంలోనే ఆధునిక రాజకీయ అర్థశాస్త్ర పితామహుడైన విలియం పెట్టి రాజకీయ అర్థశాస్త్రంలోని వివిధ అంశాలకు సంబంధించిన తన సిద్ధాంతాలను, భావనలను ముందుకు తెచ్చాడు. ఆయన దృష్టిలో పాదార్థిక సంపదకు శ్రమ తండ్రి కాగా తల్లి భూమి; శ్రామికుని సగటు దినసరి వేతనాల విలువ శ్రామికుని అవసరాలను బట్టి అంటే జీవించడానికి, శ్రమ చేయడానికి, పునరుత్పత్తి చేయడానికి కావలసిన అవసరాలను బట్టి నిర్ణయించవలసి వుంటుంది. ఆయన ప్రతిపాదించిన వాటిలోకెల్లా అతి ముఖ్యమైనది విలువ అన్న భావన. ఎంగెల్స్ యిలా వివరించాడు: ***"పెట్టీ సరుకుల విలువ పరిమాణానికి సంబంధించి పరిపూర్ణంగా స్పష్టమైన, సరియైన విశ్లేషణను యిస్తాడు."*** (ఎంగెల్స్, యాంటీ డూరింగ్, పే. 295-96)

ఆడమ్ స్మిత్ ఫిజియోక్రాట్ల తార్కిక ఆర్థిక విశ్లేషణను స్వీకరించాడు. ఆ భావనపై ఆధారపడి ఆయన నూతన పారిశ్రామిక సమాజ విశ్లేషణను అందించాడు. డేవిడ్ రికార్డో యీ భావాలను ఒక విశ్లేషణా చట్రంలో అభివృద్ధి పరచాడు. కొన్ని అభిప్రాయ బేధాలున్నప్పటికీ యీ ఆలోచనా ధోరణికి చెందిన ఆర్థికవేత్తలందరికీ సామాన్య భావ చట్రం వున్నది.

ఆ సాధారణ భావాలు ఏవి?

1. సామాజిక వర్గాల ఆర్థిక లక్షణాలను విశ్లేషించడమనేది సాంప్రదాయక ఆర్థికవేత్తల మౌలిక భావన. వారి దృష్టిలో సామాజిక నిర్మాణం కార్మికులు, పెట్టుబడిదారులు, భూస్వాములతో కూడి వుంటుంది. కార్మికుల వేతనాలు కనీస జీవితావసరాల స్థాయిలో వుంటాయి, మిగులును సంచయనం చేయడం పెట్టుబడిదారుల విధి, భూస్వాముల వినియోగం యీ మిగులులో నుండి తీసివేత. మొత్తం ఉత్పత్తి మూడు భాగాలుగా అంటే భూమికి కౌలు, శ్రమకు వేతనం, పెట్టుబడికి లాభంగా విభజితమౌతాయి. ఈ మూడు భాగాలను యీ మూడు వర్గాలు భిన్నమైన రీతులలో వుపయోగించుకుంటాయి.





అందువలన మొత్తం ఉత్పత్తి యొక్క యీ విభజన ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిని నియంత్రిస్తుంది. ఆడమ్ స్మిత్ దృష్టిలో యిది సమాజం యొక్క "మూడు గొప్ప అంతస్తులు."

అదేవిధమైన అభిప్రాయాన్ని ఆమోదిస్తూ రికార్డో "యీ పంపిణీని నియంత్రించే నియమాలను నిర్ధారించడమనేదే రాజకీయ అర్థశాస్త్రంలోని ప్రధానమైన సమస్య" అని పేర్కొన్నాడు. అయితే ఆడమ్ స్మిత్, రికార్డోలు ఆనాడు వృద్ధి చెందుతుండిన బూర్జువా వర్గం పక్షం వహించారు. రికార్డో, స్వీయ ప్రయోజనం స్వేచ్ఛగా పనిచేయకుండా అడ్డగించే అన్ని ఆంక్షలను వుపసంహరించాలని కోరాడు. అయితే అవి ఎవరి స్వీయ ప్రయోజనం? అది వర్తకుల, శ్రమ యజమానుల ప్రయోజనం, కార్మికుల ప్రయోజనం కాదు. ఉత్పత్తి వ్యయం పోగా వుండే మిగులు, అది నిరంతరం విశాలంగా విస్తరించేందుకుగాను తిరిగి మదుపు పెట్టబడగలుగుతుంది. కాబట్టి ఉత్పత్తిలోని మిగులును మాత్రమే దేశ సంపదలో చేర్చాలని, కార్మికుల వినియోగాన్ని కాదని ఆడమ్ స్మిత్ భావించాడు.

2. సాంప్రదాయక అర్థశాస్త్రవేత్తలు శ్రమను లేదా మరింత ఖచ్చితంగా చెప్పాలంటే పనిని మాత్రమే ఉత్పత్తికి సంబంధించిన మౌలికమైన కారకంగా భావించారు. "ప్రకృతి యొక్క ఉచిత కానుక"కు తోడుగా మానవ పని మాత్రమే సంపదను సృష్టిస్తుంది. పెట్టుబడి అంటే వనరుల పైన ఆధిపత్యం. పెట్టుబడిదారుడు దీనిని శ్రమను శాసించడానికి వుపయోగిస్తాడు.

ఉత్పత్తి క్రమాన్ని కొనసాగించడానికి గాను వేతనాలను ఉత్పత్తి పూర్తికావడానికి ముందుగానే కార్మికులకు చెల్లించడం అవసరం. అందువలన పెట్టుబడి అంటే వేతన నిధి. యంత్రం అంటే యీ వేతన నిధి నుండి రూపొందివున్న గత వ్యయంగా పరిగణించాలి.

3. రికార్డో దృష్టిలో మిగులు అంటే కార్మికుల జీవనానికి సరిపడా చెల్లించిన తరువాత మిగిలిన సరుకుల పరిమాణం. వేతన స్థాయి సాంకేతికంగా నిర్ణయమయ్యే ఉత్పత్తిని బట్టి నిర్ణయమవుతుంది అనేది ఆయన వాదన. అందువల్ల అధిక వేతనం అంటే మిగులులోని తరుగుదలే. అయితే ఆయన కనీస భౌతికావసరాలు అంటే ఏవో ఖచ్చితంగా సూత్రీకరించలేదు.

4. సాంప్రదాయక అర్థశాస్త్రవేత్తలు పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థల "చలన నియమాలను" కనిపెట్టడం కోసం ప్రయత్నించారు. వారి విశ్లేషణ ఆవశ్యకంగా చలనశీలమైనది. ఎందువలనంటే మరింత ఎక్కువగా శ్రమను వినియోగించి మరింత ఎక్కువగా యంత్రాలను ఉత్పత్తి చేయగల పెట్టుబడి యొక్క నిరంతరాయమైన సంచయన వృద్ధి పట్ల వారు బాగా ఆసక్తిని కనబరిచేవారు. పునరుత్పత్తి చేయజాలని వనరులు, ప్రత్యేకించి భూమి వృద్ధి చెందే ఆర్థిక వ్యవస్థలో ఒక సమస్యని కూడా వారు భావించారు.

విలువ సిద్ధాంతాన్ని" గురించిన తమ భావనలను ప్రవేశపెట్టారు. ఇది కొంత ప్రగతిశీలమైన అభివృద్దే అయినప్పటికీ యీ ప్రయత్నాలు సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యాయి. కారణమేమంటే వారు అసలు సమస్య పట్ల, అంటే పెట్టుబడిదారీ ఆర్ధిక విధానంలో అదనపు విలువను పిండుకునే పద్ధతి ఉపరితల దృగంశాలు అయిన వేతనాల మాటున, మార్కెట్లో స్వేచ్ఛగా జరిగే బేరసారాల ద్వారా నిర్ణయమయ్యే ధరల మాటున కప్పబడి వుంటుందనే విషయం పట్ల వారు శ్రద్ధ చూపలేదు.

మార్క్స్ సాంప్రదాయక రాజకీయ అర్ధశాస్త్రంలోని పలు భావనలను సిద్ధాంతాలను స్వీకరించాడు, వాటిని విమర్శనాత్మకంగా విశ్లేషించి ఉపరితల దృగంశాలను ఛేదించుకొనిపోయి మార్క్సిస్టు రాజకీయ అర్ధశాస్త్రాన్ని అభివృద్ధి చేసాడు. సరుకుల మారకపు విలువలు వాటిని ఉత్పత్తి చేయడానికి అవసరమయిన శ్రమకాలం చేత నిర్ణయమవుతాయన్న సాంప్రదాయక సిద్ధాంతాన్ని తీసుకుని మార్క్స్ శ్రమ (శ్రమ శక్తి) అనే సరుకు మారకం కూడా అదే ప్రాతిపదికపైన జరిగి తీరాలని నిర్ధారించాడు. దానిని అనుసరించి శ్రమ శక్తి యొక్క శ్రమ విలువ అంటే కార్మికుల కనీస జీవితావసరాల కోసం వారికి అందించిన సరుకుల ఉత్పత్తికి అవసరమయ్యే శ్రమకాలం అన్న నిర్ధారణ వచ్చింది. ఇది తన విలువకు మించిన విలువను ఉత్పత్తి చేయడం అన్న శ్రమ యొక్క విశిష్ట లక్షణాన్ని వెల్లడి చేస్తుంది. అందువలన పెట్టుబడిదారులు శ్రామికులు ఉత్పత్తి చేసిన విలువలో నుండి ఒక భాగాన్ని సొంతం చేసుకుని వారిని దోపిడీ చేస్తారు. ఈ విశ్లేషణ ఉపరితల దృగంశాలను ఛేదించుకొనిపోయి అదనపు విలువ మూలాన్ని బట్టబయలు చేస్తుంది. ఇది మార్క్సిస్టు రాజకీయ అర్ధశాస్త్రం అన్న నూతనమైన అభివృద్ధికి దారి తీసింది.





అర్ధశాస్త్రవేత్తలందరూ యీ సమస్యను ఆర్ధిక ప్రవర్తనను అర్ధం చేసుకోవడానికి సంబంధించిన మౌలికమైన అంశంగా పరిగణించి వారంతా యీ ప్రశ్నను లేవనెత్తారు. అయితే యీ విషయాన్ని గుర్తించినప్పటికీ ఆడమ్ స్మిత్ మిగులు లాభం, కౌలులుగా పంపిణీ కావడానికి సంబంధించి సుస్థిరమైన సిద్ధాంతాన్ని ప్రతిపాదించలేక పోయాడు. మొట్టమొదటిసారిగా రికార్డో అలాంటి సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు.

భూస్వామి భూమి వాటా అయిన కౌలును ఖర్చు చేసేస్తాడని కాగా పెట్టుబడిదారుడు లాభంలో అత్యధిక భాగాన్ని తిరిగి మదుపు పెట్టడం కోసం ఆదా చేస్తాడని భావించాడు. ఇది మరింతగా ఉద్యోగిత వృద్ధి చెందడానికి, ఉత్పత్తి విస్తరించడానికి దారి తీస్తుంది.

ఈ నమూనా ఆనాటి ఇంగ్లండ్ పరిస్థితిపైన ఆధారపడింది. భూ యజమానులు తమ భూములను యితరులకు సాగుకు యిచ్చేవారు; పెట్టుబడిదారీ రైతు కౌలు చెల్లించడానికి ఒప్పందంతో వేతన శ్రమను పనిలో పెట్టుకునేవాడు. వేతనాలు చెల్లించగా వుండే మిగులు భూస్వామి, పెట్టుబడిదారుల మధ్య కౌలు, లాభాలుగా పంచుకోబడేది. ఈ నమూనాలో రికార్డో పెట్టుబడిపైన వచ్చే లాభం రేటు నిర్ణయాన్ని చూపించాడు. ఒక మనిషి పైన ఏడాదికి లభించే లాభం ఒక ధాన్యం పరిమాణం, ఒక మనిషిని పనిలో పెట్టుకోవడానికి అవసరమయ్యే మదుపు మరొక ధాన్యపు పరిమాణము. ధాన్య లాభానికి, ధాన్య పెట్టుబడికి మధ్య వుండే నిష్పత్తే మదుపుగా పెట్టిన పెట్టుబడిపైన వచ్చే లాభం రేటు.

ఈ నమూనా కౌలు నిర్వహించే పాత్రను బహిర్గతం చేస్తుంది. భూస్వాములు కౌలుగా లభించే ధాన్యాన్ని మొత్తంగా వినియోగిస్తారు; రైతు పెట్టుబడిదారుడైనందువలన గత ఏడాది తాను ముందుగా పెట్టిన మదుపే గాక తన పంట నుండి మరికొంత భాగాన్ని కూడా దాచుకుంటాడు. తద్వారా మరుసటి ఏడాది అతడు మరింత ఎక్కువ శ్రమను పనికి పెట్టుకోగలుగుతాడు. మొత్తంగా ఉద్యోగిత పెరుగుదల వల్ల మెరుగైన భూమికి వుండే తారతమ్యపరమైన సానుకూలతలు వృద్ధి చెందుతాయి. పోటీ పర్యవసానంగా కౌలు వృద్ధి చెందుతుంది. వేతనం కనీస జీవితావసరాల స్థాయిలో వుండడం వల్ల దాన్ని తగ్గించజాలరు, ఒక్కో మనిషికి ఉత్పత్తి, నికర కౌలు తగ్గుతాయి, లాభం రేటు పడిపోతుంది.

## ధరలు

మాల్థస్ ఒక ముఖ్యమైన లొసుగును ఎత్తి చూపాడు. ఆర్ధిక వ్యవస్థలోని ప్రతి రంగంలోను ఉత్పత్తయ్యే ఉత్పాదితం, ఉత్పత్తి కారకాలు వివిధ రకాలైన సరుకులతో కూడి వుంటాయి. వేతనాలు కూడా వివిధ రకాలైన సరుకులతో కూడి వుంటాయి. అందువలన లాభం రేటును కనుగొనడం కోసం గాను వేతనాలుగా, ఉత్పాదితంగా, మొత్తం మదుపులుగా వుండే రకరకాల సరుకుల సముదాయాలను సరిపోల్చడం అవసరం. ఈ సమస్యను పరిష్కరించాలంటే యీ రకరకాల సరుకుల సముదాయాలను ఒకే పరిమాణంగా కొలవడానికి ఒక ప్రామాణిక విలువను కనుగొనడం అవసరమవుతుంది.

మరో విధంగా చెప్పాలంటే రకరకాల సరుకుల సముదాయాలు వాటి సాపేక్షిక ధరల రూపేణా (వాటి మారకపు నిష్పత్తులు) ఒకే విధమైన కొలతగా కుదించబడగలుగుతాయి. అయినప్పటికీ కూడా పెట్టుబడిదారుల లాభాన్ని నిర్ణయించడం అవసరం అవుతుంది. అందువలన సరుకులు ఒకదానితో ఒకటి, శ్రమతో జరిపే మారకంలో ఏర్పడే సాపేక్షిక మారకపు విలువలు ఏ విలువ సిద్ధాంతంలోనైనా భాగంగా వుండాలి. పెట్టుబడిదారుడు పెట్టిన మదుపు పైన వచ్చే రాబడిగా వుండే లాభం ఉత్పత్తి అయిన వస్తువుల వ్యయంలో భాగంగా వుంటుంది. కాబట్టి సరుకుల ధరలు లాభం రేటుపైన కూడా ఆధారపడి వుంటాయి.

ఇక్కడ ధరలు, లాభం రేటుల మధ్య వున్న పరస్పరాధీనత కారణంగా మరొక చిక్కు తల ఎత్తుతుంది.

ఆడమ్ స్మిత్ కూడా ఇలాంటి సమస్యనే ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ సమస్యకు పరిష్కారంగా ఆయన ఒక శ్రమజన్య విలువ సిద్ధాంతాన్ని రూపొందించాడు. ఈ సిద్ధాంతం "న్యాయమైన ధర్మ అనే భావనను ప్రవేశపెట్టింది. శ్రమే గనుక ఒకే ఒక్క వ్యయం అయినట్లైతే సరుకులు వాటిలో యిమిడి వున్న శ్రమకాలానికి అనుగుణంగా మారకం కావాల్సి వుంటుందని యీ సిద్ధాంతం చెపుతుంది.

అయితే యింతకూ పెట్టుబడిదారుడు ఎందుకు ఉత్పత్తి చేస్తాడు? అతడికి లాభం - అంటే ఉత్పత్తి క్రమంలో వుపయోగించే పదార్ధాలకు సంబంధించిన ఖర్చులు, శ్రమకు వేతనాలు పోగా మొత్తంగా తయారైన ఉత్పత్తిలో మిగిలే భాగం - కావాలి కాబట్టి. శ్రామికులు పదార్ధాలకు జోడించే విలువ రెండు భాగాలతో కూడి వుంటుంది - ఒకటి వారికి వేతనాలను చెల్లిస్తుంది, మరొకటి వారి యజమానికి అతడు పదార్ధాల పైన పెట్టిన మదుపు, వేతనాల మొత్తం పైన లాభాన్ని అందిస్తుంది.

మార్క్స్ యీ సూత్రీకరణ ప్రాధాన్యతను గురించి యిలా వ్యాఖ్యానించాడు: ***"అయితే ఆడమ్ స్మిత్ అప్పటికే సరియైన సూత్రాన్ని పేర్కొన్నాడు. విలువను శ్రమగా పరిష్కరించడం ఎలా ప్రాధాన్యత గలిగినదో అదనపు విలువను అదనపు శ్రమగా పరిష్కరించడం కూడా అంతే ప్రాధాన్యతను కలిగినది, పైగా దానిని సుస్పష్టమైన మాటలలో వెల్లడి చేయడం."*** (మార్క్స్, అదే పుస్తకం, పే. 400)

ఆడమ్ స్మిత్ యొక్క యీ సిద్ధాంతం లాభం రేటుకు ధరలతో వున్న సంబంధాన్ని గానీ, లాభం రేటు నిర్ణయాన్ని గానీ పరిష్కరించలేక పోయింది.

రికార్డో అన్ని సరుకులను రెండు సముదాయాలుగా - ఉత్పత్తయిన సరుకులు, కొరతగా వుండే సరుకులుగా విభజించడం ద్వారా యీ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించాడు. ప్రయోజనాన్ని కలిగివున్న సరుకులు, వాటిని సంపాదించడానికి అవసరమయిన శ్రమ పరిమాణం అనే రెండు వనరుల నుండి మారకపు విలువను పొందుతాయి. కొరతగా వుండే సరుకుల సరఫరా వృద్ధి చెందజాలదు కనుక వాటి



విలువ తగ్గజాలదు. ఈ సరుకుల విలువ వాటిని వాస్తవంగా ఉత్పత్తి చేయడానికి అవసరమయిన శ్రమ పరిమాణం నుండి పూర్తిగా స్వతంత్రంగా వుండి, వాటి డిమాండుకు అనుగుణంగా మారుతుంటాయి. అయితే యీ సముదాయపు సరుకులు మార్కెట్టులో మారకమయ్యే మొత్తం సరుకులలో ఒక చిన్న భాగంగా వుంటాయి. మిగతా భాగం సరుకులు శ్రమ ద్వారా లభిస్తాయి; శ్రమను ఎక్కువగా పనిలో పెట్టుకుని దానిని యితర ఉత్పత్తయిన సరుకులతో పాటుగా (యంత్రాల వంటివి) వుపయోగించడం ద్వారా వాటి పరిమాణాలను పెంచవచ్చు. అందువలన యీ సరుకుల సరఫరా పరిమితమైనది కాదు. ఉత్పత్తయిన సరుకుల ధరలు లాభం రేటుపైన ఆధారపడి వుంటాయని రికార్డో భావించాడు. యజమాని వేతనాలకు చెల్లించిన మొత్తాన్ని, పెట్టుబడికి అవసరమైన లాభాన్ని సరుకుల ధరల నుండి తప్పక తిరిగి పొందవలసి వుంటుంది. రికార్డో యీ అంశాలను పేర్కొన్నాడు - 1. సాంకేతిక కారణాల మూలంగా భిన్నమైన సరుకులకు భిన్నమైన శ్రమకాలాలు అవసరమౌతాయి, వాటికి గాను చెల్లింపులు చేయవలసి వుంటుంది ; 2. పెట్టుబడిదారుల మధ్య పోటీ కారణంగా ఉత్పత్తిలోని అన్ని శాఖల మధ్య ఒకేవిధమైన లాభం రేటు నెలకొనవచ్చు; 3. ఏడాదికి లాభం రేటు అంటే ఏడాదికి వచ్చే లాభం మొత్తాన్ని ఉత్పత్తి కోసం పెట్టిన మదుపు విలువతో భాగించాలి. ఉత్పత్తి విలువలోని లాభం వాటా భిన్నమైన సరుకులకు వాటిని ఉత్పత్తి చేయడం కోసం పనిలో పెట్టుకునే ఒక్కొక్క మనిషిపైన పెట్టవలసిన పెట్టుబడి మదుపు విలువను బట్టి మారుతుంటుంది. అందువలన లాభం రేటు ఒకేవిధంగా వుండినా, ఒక్కొక మనిషికి గాను పెట్టవలసిన పెట్టుబడి మదుపు రేటు ఎక్కువగా వుండే సరుకుల విషయంలో లాభం వాటా ఎక్కువగా వుంటుంది. అందువలన సాపేక్షిక ధరల అమరిక (pattern) లాభం రేటు పైన ఆధారపడి వుంటుంది. మార్క్స్ యిలా అన్నాడు: ***"సాంప్రదాయక రాజకీయ అర్ధశాస్త్రం యించుమించుగా వస్తువుల నిజ సంబంధాన్ని స్పృశించింది. అయితే అది చైతన్యయుతంగా సూత్రీకరించి మాత్రం ఆ పని చేయలేదు. అది బూర్జువా అవతారంలో వున్నంతకాలం పాటు అది ఆ పనిని చేయజాలదు." (మార్క్స్, పెట్టుబడి I, పే. 507)***

సాంప్రదాయక రాజకీయ అర్ధశాస్త్రం విలువలను సృష్టించేది శ్రమేననీ, కౌలు, లాభం వగైరా శ్రమ ఉత్పాదకత నుండి లభిస్తాయనీ, సరుకులు శ్రమ పరిమాణంచే నిర్ణయించబడే విలువలకు మారకం అవుతాయని, సరుకులను ఉత్పత్తి చేసే కార్మికులకు అవసరమైన జీవనాధారాన్ని చెల్లించగా మిగిలిన సరుకుల విలువే మిగులనీ సరిగ్గానే అర్ధం చేసుకుంది. కొంత గందరగోళం అపరిపూర్ణత వుండినప్పటికీ రికార్డో శ్రమ విలువను (సగటు వేతనాన్ని) సరిగ్గానే నిర్వచించాడని మార్క్స్ పేర్కొన్నాడు.

అయితే వారు అదనపు విలువను మూలాన్ని అర్ధం చేసుకోవడంలో విఫలమయ్యారు. అదనపు విలువకు మూలాన్ని గురించిన విశ్లేషణ, అదనపు విలువను ఉత్పత్తి క్రమం నుండి పిండుకునే పద్ధతిని గురించిన విశ్లేషణ లేకుంటే పెట్టుబడిదారీ విధానపు విలక్షణ స్వభావం వెల్లడి కాజాలదు. ఆడమ్ స్మిత్, రికార్డోలు యిరువురు, "శ్రమజన్య

మొదటి ప్రపంచ యుద్ధకాలం నుండీ ప్రభుత్వాలు కాగితం డబ్బును బంగారు లేదా వెండి నాణేలుగా మార్చుకునే అవకాశాన్ని రద్దు చేస్తూ వచ్చాయి. అయితే అనేక సంవత్సరాలుగా ప్రజలు పదే పదే కాగితం డబ్బును ఉపయోగించే క్రమంలో కాగితం డబ్బు విలువకు "సంకేతం" మాత్రమేననే విషయాన్ని మరచిపోయారు. కాగితం డబ్బుకే విలువ వున్నట్లుగా భ్రమించసాగారు. ఈ పరిస్థితిని ఆసరా చేసుకొని ప్రభుత్వాలు విచక్షణా రహితంగా డబ్బును ప్రవేశపెడుతూ ద్రవ్యోల్బణాన్ని సృష్టించసాగాయి.

నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలన్నీ లోటు బడ్జెట్ విధానాలను అనుసరిస్తున్నాయి. అంటే ఆదాయానికి మించి అవి ఖర్చు చేస్తున్నాయి. ఇలా ఆదాయానికి మించి చేసే ఖర్చు లేదా లోటును అదనంగా డబ్బును చెలామణిలోకి తేవడం ద్వారా అవి సమకూర్చుకుంటాయి. కాగితం డబ్బు పెరిగినంత మాత్రాన సరుకుల పరిమాణం విలువ పెరగదని మనకు తెలుసును. కాగితం డబ్బు విలువ పడిపోతుంది. అంటే ప్రజల చేతుల్లో వున్న డబ్బు విలువ పడిపోతుంది. అలా జనం కోల్పోయిన విలువ లేదా కొనుగోలు శక్తి ప్రభుత్వానికి సమకూరుతుంది. ఈ విషయం అర్థం కావాలంటే,

డబ్బు లేదా రూపాయి విలువ పడిపోవడం లేదా రూపాయి కొనుగోలు శక్తి తగ్గిపోవడం వివిధ వర్గాలపైన ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందో చూడవలసి వుంటుంది. రూపాయి విలువ పడిపోయి ధరలన్నీ పెరుగుతాయి. అంటే ఉత్పత్తి సాధనాలన్నింటి ధరలు పెరుగుతాయి. అంటే పెట్టుబడిదారుల ఉత్పత్తి వ్యయాలు పెరుగుతాయి. అయితే వారు ఉత్పత్తి చేసే ధరలు కూడా అదే మేరకు పెరుగుతాయి. కాబట్టి ద్రవ్యోల్బణం వలన పెట్టుబడిదారీ వర్గానికి సాధారణంగా ఎలాంటి నష్టమూ వుండదు.

ఇకపోతే, కార్మికవర్గం, మధ్య తరగతి ఉద్యోగుల వేతనాలు లేదా జీతాలు సాపేక్షికంగా జడత్వ ధోరణిని కలిగివుంటాయి. ధరలు పెరిగినప్పుడు కార్మికుల వేతనాలు పెరుగవనేది అందరికీ తెలిసిన విషయమే. కార్మికులు గుమస్తాలు, ఉద్యోగులు వంటి స్థిర ఆదాయ వర్గాల ప్రజలకు లభించే నామమాత్రపు వేతనాలు(కాగితం డబ్బు రూపేణా వేతనాలు) తగ్గకుండానే వారి నిజ వేతనాలు పడిపోతాయి.

కార్మికుని దిన వేతనం 10 రూపాయలని బియ్యం ధర కిలో 5 రూపాయలని అనుకుందాం.

అప్పుడు,

**నామమాత్ర వేతనం = 10 రూపాయలు**

**నిజవేతనం = 2 కిలోల బియ్యం**

చెలామణిలోని డబ్బు రెట్టింపయి రూపాయి కొనుగోలు శక్తి సగానికి పడిపోయిందనుకుందాం. అప్పుడు

కార్మికుని **నామమాత్ర వేతనం = 10 రూపాయలు**





అనుబంధం - II

# ద్రవ్యోల్బణం

ఆర్థిక వ్యవస్థలోని మొత్తం సరుకుల ధరలన్ని పెరగడాన్ని లేదా సార్వత్రికమైన ధరల పెరుగుదలను ద్రవ్యోల్బణం అంటారు. స్వేచ్ఛాయుత వ్యాపార దశలోని వికాస దశలో మొత్తంగా ఆర్థిక వ్యవస్థ విస్తరిస్తున్న పరిస్థితులలో ఉత్పత్తి సాధనాలకు శ్రమశక్తికి డిమాండ్ వేగంగా విస్తరిస్తూ వుండేది. రిజర్వు సైన్యం శ్రేణులు పలచబడిపోయి నిరుద్యోగం దాదాపు అంతరించిపోయే పరిస్థితి ఏర్పడేది. ఫలితంగా అందుకు ముందటి మాంద్యకాలంతో పోలిస్తే వేతనాలలో గణనీయమైన పెరుగుదల వుండేది. మొత్తంగా జీవితావసర వస్తువుల గిరాకీ కూడా బాగా పెరిగేది. ఇలా ఆర్థిక వ్యవస్థ సర్వతోముఖమైన విస్తరణ వలన అన్ని సరుకుల ధరలు వేతనాలతో సహా పెరిగేవి. ఇలా ధరలు సార్వత్రికంగా పెరిగే పరిస్థితిని వర్ణించడానికి ఆనాటి బూర్జువా ఆర్థిక శాస్త్రవేత్తలు "ద్రవ్యోల్బణం" అనే పదాన్ని వుపయోగించారు. వారి ఆనాటి నిర్వచనాన్ని దృష్టిలో వుంచుకొని చూస్తే ద్రవ్యోల్బణం (Inflation) ఆర్థిక వికాసం, విస్తరణ (expansion)లతో పాటు వచ్చే పరిస్థితిగా వుండేది. ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో పడినప్పుడు, మాంద్య దశలో వున్నప్పుడు వికాసానికి సరిగ్గా వ్యతిరేక పరిణామాలు జరుగుతాయి. కాబట్టి మొత్తంగా ధరలు సార్వత్రికంగా పడిపోయే ధోరణి కనపడేది. ఆ పరిస్థితిని ప్రతి ద్రవ్యోల్బణం (Deflation) అని అన్నారు.

అయితే నేడు మనం నిత్యం చూస్తున్న ద్రవ్యోల్బణ పరిస్థితి ఆర్థిక వికాసంతో, విస్తరణతో ముడిపడినది కాదు. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలన్నీ నేడు చలామణిలో వుండ వలసిన డబ్బుకన్నా ఎక్కువగా డబ్బును జారీ చేస్తున్నాయి. ఫలితంగా సమాజంలో చలామణీ కావలసి వున్న సరుకుల విలువను మించిపోయి డబ్బు చలామణీలో వుంటున్నది. కాగితం డబ్బు విలువ పడిపోయి ధరల సార్వత్రికమైన పెరుగుదల లేదా ద్రవ్యోల్బణం ఏర్పడుతున్నది. అందువలన నేడు మనం చూస్తున్న ద్రవ్యోల్బణం ప్రధానంగా పాలక వర్గాల ద్రవ్య విధానాల సృష్టేనని చెప్పుకోవచ్చును.

సామ్రాజ్యవాద దశలో పెట్టుబడిదారీ విధానం సాధారణ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న నేటి కాలంలో, ఆర్థిక మాంద్యం, ఆర్థిక ప్రతిష్టంభన పెట్టుబడిదారీ విధానపు సాధారణ స్థితిగా వుంటున్నది. ప్రత్యేకించి 1970ల ప్రారంభం నుండి తీవ్ర మాంద్య పరిస్థితి, ఆర్థిక ప్రతిష్టంభన ప్రారంభమై కొనసాగుతున్నది. ఆర్థిక విస్తరణతో ముడిపడిన లక్షణంగా చెప్పుకుంటూ వస్తున్న ద్రవ్యోల్బణం, 1970 దశకం మొదటి నుండి ప్రారంభమై కొనసాగుతున్న ఆర్థిక మాంద్య పరిస్థితుల్లో ప్రతిష్టంభన పరిస్థితుల్లో కొనసాగుతుండడమన్న ఈ కొత్త ఫినామినాని స్టాగ్ఫ్లేషన్ (Stagnation with Inflation)గా వర్ణిస్తున్నారు. నేటి ద్రవ్యోల్బణం ప్రధానంగా పెట్టుబడిదారీ ప్రభుత్వాలు చలామణిలో వుండవలసిన డబ్బు పరిమాణం కన్నా ఎక్కువ పరిమాణంలో డబ్బును

జారీ చేయడం వలన ఏర్పడుతున్నది.

విచక్షణా రహితంగా అంటే చలామణిలో వుండవలసిన దానికన్నా ఎక్కువగా డబ్బును జారీచేయడం వలన ద్రవ్యోల్బణం ఏర్పడడం లేదా ధరలు పెరగడం అనే అంశాన్ని పరిశీలిద్దాం.

మొదట్లో కాగితం డబ్బును ప్రవేశపెట్టినప్పుడు, స్వయంగా విలువ కలిగిన అసలు డబ్బు (బంగారం లేదా వెండి నాణెములు)కు అవి సంకేతాలు మాత్రమేననే విషయం స్పష్టంగా వెల్లడయ్యేది. ఎప్పుడు కావాలంటే అప్పుడు కాగితం డబ్బును అసలు డబ్బుగా లేదా విలువ కలిగిన డబ్బుగా అంటే బంగారు లేదా వెండి నాణేలుగా మార్చుకునే అవకాశం వుండేది. నిజానికి అలాంటి హామీ ఇవ్వడం వల్లనే కాగితం డబ్బు డబ్బుగా జనామోదం పొందింది.

ఉదాహరణకు

**1 బంగారు రూపాయి = 1 కాగితం రూపాయి = 10 బస్తాల ధాన్యం**

ఈ మారకంలో 1 బంగారు రూపాయి నాణెంలో వున్న బంగారం విలువ 10 బస్తాల ధాన్యం విలువ సమానమని అర్థం. అంటే పది బస్తాల ధాన్యం పండించడానికి సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలం, ఒక బంగారు నాణెంలో వుండే లోహాన్ని ఉత్పత్తి చేయడానికి సామాజికంగా అవసరమయ్యే శ్రమకాలం సమానమని అర్థం. సమాన విలువల మధ్య మారకం జరుగుతున్నది. అయితే ఈ మారకంలోకి కాగితం డబ్బు బంగారు నాణేనికి ప్రతినిధిగా లేక సంకేతంగా ప్రవేశించింది. బంగారు నాణెం చేస్తున్న పనినే దాని తరుపున కాగితం రూపాయి యిప్పుడు నిర్వహిస్తున్నది. 10 బస్తాల ధాన్యం అమ్మి రైతు 1 కాగితం రూపాయిని తీసుకుంటాడు. ఒక కాగితం రూపాయితో తనకవసరమైన ఇతర సరుకులు కొనుక్కుంటాడు. అంటే ఒక కాగితం రూపాయి ఒక బంగారు రూపాయి చేసే పనినే చేస్తున్నది. అయితే కాగితం రూపాయికి స్వయంగా ఎలాంటి విలువా లేదు. అది కేవలం బంగారు రూపాయి విలువకు సంకేతం మాత్రమేనని గుర్తుంచుకోవాలి.

ఇలా బంగారు నాణేలకు బదులుగా కాగితం రూపాయిని మారకం సాధనంగా ఉపయోగించడం వలన ధాన్యం అమ్మే రైతు ఏమైన నష్టపోయాడా? లేదు. మొత్తంగా సమాజంలోని అందరూ కాగితం రూపాయిని బంగారు రూపాయంత విలువైనదిగానే గుర్తిస్తున్నారు. కాబట్టి, కాగితం రూపాయిని వుపయోగించడం వలన ఎలాంటి నష్టమూ లేదు.

10 బస్తాల ధాన్యం ధర ఎంతంటే 1 బంగారు నాణెమని యింతకు ముందు చెప్పేవాళ్లం. ఇప్పుడు ఒక కాగితం రూపాయి అని చెబుతాం.





పైన చెప్పిన ఉదాహరణలో ఒక బంగారు రూపాయికి బదులుగా ఒక కాగితం రూపాయి ప్రవేశపెట్టబడిందని ఊహించాం. అంటే అంతవరకు సరుకుల చెలామణి, లావాదేవీలకు ఎంత బంగారు డబ్బు చలామణిలో వుండేదో అంతే కాగితం డబ్బు ప్రవేశపెట్టడం వలన ఏం జరుగుతుందో పరిశీలించాం.

ఇప్పుడిక ఒక బంగారు రూపాయికి బదులుగా రెండు కాగితపు రూపాయలను ప్రవేశపెడితే ఏం జరుగుతుందో చూద్దాం. (లేదా చెలామణిలో వుండవలసిన బంగారు డబ్బు పరిమాణానికి రెట్టింపు కాగితం డబ్బును ప్రవేశపెడితే ఏం జరుగుతుందో చూద్దాం). బంగారం విలువగానీ, ధాన్యం విలువగానీ ఏమీ మారలేదు. కాబట్టి,

**1 బంగారు రూపాయి = 10 బస్తాల ధాన్యం**

**అయితే, 1 బంగారు రూపాయి = 2 కాగితం రూపాయలు, కాబట్టి,**

**1 బంగారు రూపాయి = 2 కాగితం రూపాయలు = 10 బస్తాల ధాన్యం అవుతుంది.**

ఇప్పుడు కాగితం డబ్బు రూపేణా పది బస్తాల ధాన్యం ధర రెండు రూపాయలవుతుంది. అంటే చెలామణికి అవసరమైన బంగారు పరిమాణం కన్నాఎన్నిరెట్లు కాగితం డబ్బు పెరిగితే అన్నిరెట్లు ధరలు (కాగితం డబ్బు రూపేణా) పెరుగుతాయని అర్థం.

మరో విధంగా చెప్పాలంటే, చెలామణిలో వుండవలసిన పరిమాణంకన్నా ఏ మేరకు కాగితపు డబ్బు ఎక్కువగా జారీ చేస్తే ఆ మేరకు కాగితం డబ్బు విలువ పడిపోతుంది.

**మొదట 1 కాగితం రూపాయి = 10 బస్తాల ధాన్యంగా వుండేది**

**కాగితం డబ్బు రెట్టింపయ్యాక**

**2 కాగితం రూపాయలు = 10 బస్తాల ధాన్యం**

లేదా

**1 కాగితం రూపాయి = 5 బస్తాల ధాన్యం**

అంటే

కాగితపు రూపాయి విలువ లేదా కొనుగోలు శక్తి సగానికి పడిపోయింది. మరి యింతకూ ప్రభుత్వాలు కాగితపు రూపాయి విలువ లేదా కొనుగోలు శక్తి సగానికి పడిపోయింది. మరి యింతకూ ప్రభుత్వాలు ఇలా చెలామణికి అవసరమైనదానికన్నా ఎక్కువగా కాగితం డబ్బును ఎందుకు జారీ చేస్తున్నాయి?

5. సామాజిక, రాజకీయ "సంబంధాలను" పెంపొందించు కోవడం కోసం ఈ నిధులను వాడుకోవచ్చును.

ఈ విధంగా అతి కొద్దిపాటి పెట్టుబడితో అతి పెద్ద పెట్టుబడిపైన అదుపును సాధించడానికి జాయింట్ స్టాక్ కంపెనీ అనువైన రూపంగా వుంటుంది. లెనిన్ తన కాలంలో సంస్థపై కంట్రోల్ సాధించడానికి 25% స్వంత పెట్టుబడి సరిపోతుందని చెప్పాడు. నేడు మన దేశంలోని అది పెద్ద కార్పొరేట్ సంస్థల యాజమాన్యాలు ప్రధానంగా 5% నుండి 15% స్వంత పెట్టుబడి కలిగిన బడా పెట్టుబడిదారుల చేతుల్లోనే వున్నాయి.

ఇంటర్ కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్ అంటే ఒక కార్పొరేట్ సంస్థలో పెట్టుబడి పెట్టడం (షేర్లను కొనడం) ద్వారా ఒక గుత్తసంస్థ తన ప్రాబల్యాన్ని ఇతర సంస్థలకు ఇతర రంగాలకు విస్తరింపజేయగలుగుతుంది.

జాయింట్ స్టాక్ కంపెనీ, గుత్తపెట్టుబడికి అపారమైన పెట్టుబడి వనరులపైన ఆధిపత్యాన్ని కల్పించడం మాత్రమే కాదు, తన ఆధిపత్యానికి, తన ప్రయోజనాలకు లోబడిన లక్షలాది షేర్ హోల్డర్లపైన ఆధిపత్యాన్ని కూడా కల్పిస్తుంది. మన దేశంలో 4 కోట్ల మంది షేర్ హోల్డర్స్ వున్నారని అంచనా. తమకున్న కొద్దిపాటి పొదుపులను గుత్తపెట్టుబడికి అర్పించుకుని, ఆ కార్పొరేట్ సంస్థల బాగోగులతోనే తమ భవితవ్యాన్ని ముడిపెట్టుకున్న ఈ సాధారణ షేర్ హోల్డర్లు గుత్త పెట్టుబడికి సామాజిక ఆసరాగా వుపయోగపడడంలో ఆశ్చర్యం లేదు.

జాయింట్ స్టాక్ కంపెనీలో యాజమాన్యం, నిర్వహణ విడివడి పోయాయని చెప్పుకున్నాం. అంటే కేవలం డబ్బు పెట్టడం ద్వారానే (షేరు కొనడం ద్వారా) సంస్థపైన యాజమాన్యం లభిస్తుంది. ఇలా షేర్లను కొని యజమానులుగా సోమరిపోతు జీవనం గడిపే, నేటి ద్రవ్య పెట్టుబడిదారులను లెనిన్ "కూపన్లు కత్తిరించుకుని బతికే వర్గం"గా పేర్కొన్నాడు. షేర్లు అమ్మడం కొనడమనేదే ద్రవ్యపెట్టుబడిదారుల ప్రధాన కార్యకలాపంగా మారిపోతుంది. స్టాక్ ఎక్ఛేంజ్ నేటి ద్రవ్య పెట్టుబడిదారుల ప్రధాన కార్యక్షేత్రంగా మారిపోయింది.

**(స్టాక్: షేర్లు, డిబెంచర్లు, సెక్యూరిటీలు లేదా బాండ్లన్నింటినీ కలిపి "స్టాక్" అంటారు)**

కార్పొరేట్ సంస్థలు మొదట విడుదల చేసే షేర్లు, డిబెంచర్లు, ప్రభుత్వం విడుదల చేసే సెక్యూరిటీలు లేదా బాండ్లు అమ్మకం కొనుగోళ్లను ప్రాథమిక మార్కెట్ (Primary Market) అంటారు. వీటిని నేరుగా నిర్ణీత బ్యాంకుల నుండి, ఏజంట్ల నుండి పబ్లిక్ కొనుక్కోవచ్చును. షేర్లు రకరకాలుగా వుంటాయి. ప్రిఫరెన్స్ షేరు అంటే, వాటిపైన ముందుగా నిర్ణయించిన కనీస లాభాలను చెల్లించ వలసి వుంటుంది. అలా చెల్లించిన తరువాతనే సాధారణ వాటాలపైన లాభాలను చెల్లిస్తారు. సాధారణ షేర్ హోల్డర్లకు మాత్రమే ఓటింగ్ హక్కు వుంటుంది.





**నిజవేతనం = 1 కిలో బియ్యం**

అంటే ద్రవ్యోల్బణం కార్మికులు తదితర స్థిర ఆదాయ వర్గాల నిజ ఆదాయాలు పడిపోవడానికి దారితీస్తుంది. అంటే ప్రజల ఆదాయాలను లేదా కొనుగోలు శక్తిని కొల్లగొట్టడానికి ప్రభుత్వం చేతుల్లో ఉన్న ఆయుధమే ద్రవ్యోల్బణం. భారతదేశం వంటి దేశాలలో వ్యవసాయోత్పత్తుల మార్కెట్లోని పరిస్థితులు, వ్యవసాయోత్పత్తుల ధరలు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా పెరగకుండా అడ్డుపడతాయి. ఫలితంగా రైతాంగం తమ ఉత్పత్తులను విలువకన్నా తక్కువ ధరలకు అమ్ముకోవలసి వుంటుంది.

ద్రవ్యోల్బణం వలన నిజ వేతనాలు పడిపోయి జీవన ప్రమాణాలు పడిపోతాయి. కాబట్టి, కార్మికవర్గంలో ఒక భాగం ప్రభుత్వోద్యోగులు వంటి సెక్షన్ల ప్రజలు డి.ఎ.ను పోరాడి సాధించుకున్నారు. అయితే ద్రవ్యోల్బణం అనే ప్రజల జేబులు కత్తిరించే సాధనాన్ని పాలకవర్గాల ప్రభుత్వాలు వదులుకోవు. కాబట్టి వినియోగవస్తు ధరల సూచికను నిర్మించడంలో పలు అవకతవకలకు పాల్పడడం ద్వారా అవి డి.ఎ.ను కేవలం కంటి తుడుపు చర్యగా మార్చేస్తాయి. అందువలన డి.ఎ. అందుకునే కార్మికుల, ఉద్యోగుల జీవన ప్రమాణాలు కూడా ద్రవ్యోల్బణం వలన పడిపోతుంటాయి.

## అనుబంధం - III

# స్పెక్యులేషన్ - షేర్ మార్కెట్

## స్పెక్యులేషన్ (Speculation)

భవిష్యత్‌లో ఏదైనా ఒక వస్తువు ధర పెరుగుతుందనో లేక తగ్గుతుందనో అనే అంచనాలపై ఆధారపడి చేసే వ్యాపారాన్ని స్పెక్యులేషన్ లేదా సట్టా వ్యాపారం అని అంటారు. పంటల సీజన్‌లో రైతుల నుండి వ్యాపారస్తులు వ్యవసాయోత్పత్తులను తక్కువ ధరలకు కొని ఆ తరువాత ఎక్కువ ధరలకు అమ్ముకోవడం మనం నిత్యమూ చూస్తున్నదే. ఇది కూడా ఒక రకమైన స్పెక్యులేషనే. స్పెక్యులేషన్ కార్యకలాపాలు భవిష్యత్‌లో ధరల ప్రవర్తన గురించిన అంచనాలపైన ఆధారపడి జరుగుతాయి. అందువలన వివిధ రంగాలలోని బడా స్పెక్యులేటర్లు లేదా వ్యాపారస్తులు తమ అంచనాలను "నిజం చేయడానికి" శతవిధాల కృషి చేస్తారు. వ్యవసాయ మార్కెట్లలోని బడా వ్యాపారస్థులు, కమీషన్ ఏజంట్లు కలిసి రైతాంగం పంటలను అమ్ముకునే సమయంలో ధరలను పడగొట్టడం మనం నిత్యమూ చూస్తూనే వున్నాం. అలాగే బడా, నల్ల వ్యాపారులు నిత్యజీవితావసర వస్తువులకు కృత్రిమంగా కొరతను సృష్టించి ధరలను విపరీతంగా పెంచడం కూడా మనం నిత్యమూ చూస్తున్నదే. అందువలన స్పెక్యులేషన్ అంటే కేవలం అంచనాలపై ఆధారపడి జరిగే వ్యాపారం మాత్రమే కాదు. బడా స్పెక్యులేటర్లు తమ అంచనాలకనుగుణంగా ధరలను పడగొట్టడం పెంచేయడం కూడానని అర్థం.

వ్యాపారులు స్పెక్యులేటివ్ కార్యకలాపాలు సాగించడమనేదే చాలా కాలం నుండీ వున్నదే. కానీ పెట్టుబడిదారీ విధానంలో, ప్రత్యేకించి గుత్త పెట్టుబడిదారీ దశలో స్పెక్యులేటివ్ కార్యకలాపాలు విపరీతంగా పెరిగిపోయాయి. సామ్రాజ్యవాదం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న నేటి పరిస్థితులలో పెట్టుబడిని మదుపులుగా పెట్టడానికి లాభసాటియైన రంగాలు కరువయ్యాయి. ఫలితంగా నేడు పెట్టుబడిని స్పెక్యులేటివ్ కార్యకలాపాల ద్వారా లాభాలనార్జించాలని తాపత్రయపడుతోంది. ఫలితంగా నిత్య జీవితావసర వస్తువులు, వ్యవసాయోత్పత్తులు మొదలుకుని షేర్‌లు, ప్రభుత్వ సెక్యూరిటీలు, రియల్ ఎస్టేట్, అంతర్జాతీయ ద్రవ్యం వరకు స్పెక్యులేషన్ విపరీతంగా విస్తరించిపోయింది. స్పెక్యులేషన్ గుత్తపెట్టుబడి యొక్క ఒక ప్రధాన కార్య క్షేత్రంగా మారిపోయింది.

## *షేర్ మార్కెట్ - స్పెక్యులేషన్*

జాయింట్ స్టాక్ కంపెనీ గుత్త సంస్థల సాధారణ నిర్మాణ రూపంగా మారిపోవడంతో నేటి పెట్టుబడిదారీ వ్యవస్థలో స్టాక్ ఎక్ఛేంజ్ లేదా షేర్ మార్కెట్ లావాదేవీలు ప్రముఖ పాత్ర నిర్వహిస్తున్నాయి. జాయింట్ స్టాక్ కంపెనీ పెట్టుబడి యాజమాన్యాన్ని సంస్థ నిర్వహణను వేరు చేయడం ద్వారా స్పెక్యులేషన్‌ను బడా గుత్త పెట్టుబడికి





అతి లాభదాయకమైన మార్గంగా మార్చింది. మొత్తంగా పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థను స్పెక్యులేటివ్ కార్యకలాపాలపై ఆధారపడి అస్థిరత్వంలో కొట్టుమిట్టాడే పరిస్థితికి నెట్టివేసింది.

జాయింట్ స్టాక్ కంపెనీని స్థాపించే "ప్రమోటర్లు" విడుదల చేసే వాటాలను లేదా షేర్లను పబ్లిక్ ఎవరైనా కొనుక్కోవచ్చు. ఇలా షేర్లను కొనుక్కున్న వాళ్లంతా ఆ సంస్థలో భాగస్వాములవుతారు. అంటే జాయింట్ స్టాక్ కంపెనీ ఆ సంస్థ షేర్లను కొన్న వారందరి ఉమ్మడి యాజమాన్యం క్రింద వుండినట్లు లెక్క. అందువలనే దీన్ని "ప్రజా పెట్టుబడిదారీ విధానం"గా కూడా వర్ణిస్తారు. అయితే మొదట ఈ సంస్థ నిర్మాణానికి పూనుకున్న ప్రమోటర్లే పెద్ద మొత్తంలో షేర్లను కలిగివుంటారు. ఆ కంపెనీ మొత్తం పెట్టుబడిలో భాగంగా చూస్తే ప్రమోటర్ల పెట్టుబడి ఒక చిన్న భాగంగానే వుంటుంది. షేరు హోల్డరు ఎన్నుకున్న బోర్డ్‌ఆఫ్ డైరెక్టర్ల చేతుల్లో సంస్థ నిర్వహణ వుంటుంది. ప్రమోటర్లే బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా ఎన్నికై సంస్థ యాజమాన్యాన్ని తమ చేతుల్లో వుంచుకుంటారు.

ఈ కార్పొరేట్ సంస్థల నిర్వహణ అంతా వున్నత స్థాయి బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌లే సంస్థకు సంబంధించిన అన్ని నిర్ణయాలు చేస్తారు. రోజువారి కార్యకలాపాలన్నీ వీరి అజమాయిషీలోనే జరుగుతాయి. అంటే, పెట్టుబడి లేదా యాజమాన్యం మొత్తం షేర్ హోల్డర్లందరివీ కాగా నిర్వహణ మాత్రం ఎగ్జిక్యూటివ్ చేతుల్లోనే వుంటుంది.

మొత్తం షేర్లలో ఎవరికి ఎక్కువ షేర్లు వుంటే ఆ పెట్టుబడిదారుడు లేదా పెట్టుబడిదారుల ముఠా మొత్తం షేర్ హోల్డర్లందరి తరపున సంస్థ పైన యాజమాన్యం వహిస్తుంటుంది. అయితే వాస్తవానికి మొత్తం పెట్టుబడిలో అత్యధిక పెట్టుబడికి యాజమానులైన అసంఖ్యాకంగా వుండే చిన్న చిన్న షేర్ హోల్డర్లకు సంస్థపైన వుండే యాజమాన్యం కేవలం నామమాత్రమేనని గుర్తుంచుకోవాలి. సంస్థకు సంబంధించిన ఏ నిర్ణయాలలోనూ వీరి ప్రమేయం వుండదు సరికదా, సంస్థ ఆర్జించిన లాభాలను మొత్తం షేర్ హోల్డర్లకు పంచడం కూడా జరగదు. సాధారణంగా సంస్థ లాభాలలో 50% లేదా అంతకన్నా తక్కువ మాత్రమే షేర్ హోల్డర్లకు డివిడెండ్లుగా చెల్లిస్తారు (డివిడెండ్లు అంటే షేర్ హోల్డర్లకు పంచే లాభాలు) సంస్థ ఆర్జించే లాభాల రేటు పెరిగే కొద్దీ పంచే లాభాల శాతం సాధారణంగా తగ్గుతుంటుంది. ఎందువల్లనంటే సంస్థపై ఆధిపత్యం వహించే గుత్త పెట్టుబడి ప్రయోజనాలు సాధారణ షేర్ హోల్డర్ల ప్రయోజనాలకన్నా భిన్నమైనవి. పెద్ద ఎత్తున పంచని లాభాలు వుండడం పలు విధాలుగా గుత్తపెట్టుబడిదారీ యాజమాన్యానికి వుపయోగ పడుతుంది: 1. కార్పొరేట్ లాభాలపైన వుండే పన్నులను కనిష్టం చేసుకోవచ్చు. 2. పంచని లాభాలను సంచయనానికి వుపయోగించి, మరింత ఎక్కువ పెట్టుబడిని తన ఆధిపత్యం క్రింద వుంచుకోవచ్చు. 3. ఈ సంస్థ రిజర్వు నిధులను వేరొక సంస్థను స్థాపించడానికిగాని లేదా వేరొక సంస్థను స్వాధీనం చేసుకోవడానికి (టేకోవర్ లేదా ఆక్విజిషన్)గానీ వుపయోగించుకోవచ్చు. 4. బోర్డ్ ఆఫ్ డైరక్టర్స్‌గా, అత్యున్నత స్థాయి ఎగ్జిక్యూటివ్‌లుగా అత్యంత విలాసవంతమైన జల్సా జీవితాన్ని గడపవచ్చు. అతి పెద్ద మొత్తంలో జీతభత్యాలను పుచ్చుకోవచ్చు.

భూపేన్ దలాల్‌లు నేరస్తులుగా బోనెక్కింది ఈ స్పెక్యులేటివ్ కార్యకలాపాలు సాగించి చిన్న చిన్న షేర్ హోల్డర్లను నిలువు దోపిడీ చేసినందుకు కాదని; లేని సెక్యూరిటీలను వున్నట్లుగా చూపి బ్యాంక్ అధికారులతో కుమ్మక్కై బ్యాంకు డబ్బును వాడుకున్నందుకు).

## ఇంటర్నల్ ట్రేడింగ్

ఒక కార్పొరేట్ సంస్థ తీసుకునే ముఖ్యమైన నిర్ణయాలన్నీ ఆ సంస్థ, షేర్ల ధరలపై ప్రభావాన్నిచూపుతాయి. ఈ నిర్ణయాలు తీసుకునే కార్పొరేట్ యాజమాన్యం ఆ పీరియడ్‌లో ఆ షేర్ల లావాదేవీలు జరుపరాదనేది SEBI నిబంధన. అయితే అన్ని కార్పోరేట్ సంస్థల అధిపతులూ బినామీ షేర్లతో ఈ ఇంటర్నల్ ట్రేడింగ్ చేస్తూనే వుంటారు. ఇటీవలి కాలంలో రిలయన్స్ సంస్థ అధిపతులైన అంబానీలు తమ ఫ్యామిలీ డాక్టర్ పేరిట యిలాంటి ఇంటర్నల్ ట్రేడింగ్ జరిపి కోట్ల రూపాయలు లాభం పొందిన విషయం బట్టబయలైంది. ఈ సందర్భంగా అంబానీలు ఇంటర్నల్ ట్రేడింగ్ చేయని సంస్థేదని బహిరంగంగానే ప్రశ్నించారు కూడా.

స్టాక్ మార్కెట్ ఎక్ఛేంజ్ లావాదేవీలలో జరిగే మోసాలకు అంతంటూ వుండదు. సాధారణ షేర్ హోల్డర్ జేబులు కత్తిరించడానికి రోజు రోజుకు సరికొత్త పద్ధతులు పుట్టుకొస్తుంటాయి.

రిలయన్స్ ఇటీవల షేర్ ట్రాన్స్‌ఫర్స్ విషయమై కూడా వార్తలకెక్కింది. రిలయన్స్ షేర్లను సెకండరీ మార్కెట్‌లో UTI కొనగా, అది ఆ షేర్లను UTI పేరిట ట్రాన్స్‌ఫర్ చేయక అవే షేర్లను వేరొకరికి అమ్మేసింది. ఇలా షేర్లు కొన్నవారి పేరిట ట్రాన్స్‌ఫర్ అయ్యేలోగా అవే షేర్లను యిలా అమ్మేసుకొని లాభాలు చేసుకోవడం, డూప్లికేట్ షేర్లను అమ్మడం సర్వసాధారణంగా మారిపోయింది.

**అధిక డివిడెండ్లు చెల్లించడం:** కొన్ని సందర్భాలలో కార్పొరేట్ సంస్థలు కొత్తగా షేర్లను విడుదల చేయడానికి ముందుగా పెద్ద ఎత్తున డివిడెండ్లు చెల్లిస్తుంటారు. లాభాలకు మించి యిలా డివిడెండ్లు ప్రకటించడం ద్వారా తాను కొత్తగా విడుదల చేయబోయే షేర్లకు గిరాకిని సృష్టిస్తాయి.

**గ్లోబల్ డిపాజిటరీ రిసీట్స్:** ఇటీవలి లిబరలైజేషన్ విధానాల తరువాత అంతర్జాతీయ మార్కెట్లో కార్పొరేట్ సంస్థల షేర్లను అమ్మడం (యూరో ఇష్యూ) మొదలైంది. వాటిని GDRs (Global Despository Receipts) అని అంటారు. ఈ GDRల ధర దేశంలో షేర్ల ధరకన్నా ఎప్పుడూ 20% తక్కువగా వుంటుంది. అంతర్జాతీయ గుత్త సంస్థలు, ద్రవ్య సంస్థలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని పెద్ద ఎత్తున లాభాలు ఆర్జిస్తున్నాయి.

మొదటగా సామ్రాజ్యవాద సంస్థలు తాము ఏ కంపెనీ GDRలను కొనదలుచుకున్నాయో ఆ సంస్థ షేర్లను భారత మార్కెట్‌లో కొంటున్నాయి. గత ఏడాది షేర్ మార్కెట్‌లో ధరలు యిలా ఫారిన్ ఇన్‌వెస్టర్ల కొనుగోళ్ల వల్ల బాగా





కార్పొరేట్ సంస్థలు విడుదల చేసే రుణ పత్రాలను డిబెంచర్లు అంటారు. అంటే, నిర్ణీత వడ్డీ రేటు ప్రకారం వీటిపైన వడ్డీని చెల్లిస్తారు. నిర్ణీత కాల వ్యవధి ముగిసిన తరువాత అసలును చెల్లిస్తారు. కన్వర్టబుల్ డిబెంచర్లను నిర్ణీత కాలవ్యవధి ముగిసిన తర్వాత షేర్లుగా మార్చుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం విడుదల చేసే బాండ్లు లేదా సెక్యూరిటీలు కూడా రుణపత్రాలే. నిర్ణీత వడ్డీని, నిర్ణీత కాలవ్యవధి తర్వాత అసలును చెల్లిస్తారు.

**స్టాక్ ఎక్ఛేంజ్ (Secondary Market):** కొనుక్కున్న షేర్లు, డిబెంచర్లు, బాండ్లు, సెక్యూరిటీలను తిరిగి ఎన్నిసార్లైనా అమ్మడం కొనడం చేయవచ్చు. ఇలా జరిగే లావాదేవీలను (Secondary Market) కార్యకలాపాలని అంటారు. స్టాక్ ఎక్ఛేంజ్ అంటే యిలా సెకండరీ మార్కెట్ లావా దేవీలు జరిపే మార్కెట్ అని అర్థం. స్టాక్ ఎక్ఛేంజ్‌లో జరిగే లావాదేవీలన్నీ అధికృత బ్రోకర్ల ద్వారానే జరగవలసి వుంటుంది. అందువలన స్టాక్ ఎక్ఛేంజ్ కార్యకలాపాల్లో బ్రోకర్లు కీలకమైన పాత్ర వహిస్తుంటారు.

భూస్వామి లేదా ధన పెట్టుబడిదారుడు లేదా మధ్యతరగతి ఉద్యోగస్థుడు ఎవరైనప్పటికీ షేర్లను కొనడం అంటే అదనపు విలువ దోపిడీకిగానూ పెట్టుబడిని సమకూరుస్తున్నారనీ, అదనపు విలువ దోపిడీ ద్వారా వచ్చే లాభాన్ని డివిడెండ్‌గా పొందుతారని అర్థం.

అధికంగా లాభాలార్జించే సంస్థల షేర్లపై డివిడెండ్లు ఎక్కువగా వస్తుంటాయి. అందువలన ఆ సంస్థ షేర్ల ధర వాటి అసలు విలువ (Par Value) కన్నా పెరుగుతుంది. అంటే, విడుదల చేసినప్పుడు షేర్ విలువ 100 రూపాయలు అనుకుంటే సెకండరీ మార్కెట్‌లో దాని ధర 150 లేదా 200 రూపాయలుగా ఉండవచ్చు. సెకండరీ మార్కెట్‌లో షేర్ ధర ఎలా నిర్ణయమౌతుంది? ఆ సంస్థ చెల్లించే డివిడెండ్‌కు సమానమైన బ్యాంకు వడ్డీని పొందాలంటే ఎంత పెట్టుబడి అవసరమవుతుందో యించుమించు అదే ఆ షేర్ ధర అవుతుంది.

అంటే షేర్ మార్కెట్‌లో ఒక షేర్ ధర పెరుగుతుందా తగ్గుతుందా అనేది ఆ సంస్థ (పారిశ్రామిక సంస్థ అనుకుంటే) ఉత్పత్తి రంగంలో, మార్కెటింగ్‌లో ఎంత సమర్థవంతంగా ఎంత లాభసాటిగా పని చేస్తుందనే దానిపైన ఆధారపడి వుంటుంది. అంటే అదనపు విలువ దోపిడీ, అదనపు విలువను సొమ్ము చేసుకోవడం అనే పరిస్థితులు షేర్ ధరలు నిర్ణయించేవిగా వుంటాయి. ఈ పరిస్థితులనే షేర్ మార్కెట్ పరిభాషలో "ఫండమెంటల్స్" అని అంటారు. "ఫండమెంటల్స్" బలంగా వుండే సంస్థల షేర్ల ధరలు పెరుగుతాయి. "ఫండమెంటల్స్" బలహీనంగా వుండే సంస్థల షేర్ల ధరలు తగ్గుతాయి. సూత్రరీత్యా చెప్పాలంటే సంస్థ షేర్ల ధర ఆ సంస్థ బాగోగుల మీదనే ఆధారపడి వుంటుంది.

అయితే, స్టాక్ ఎక్ఛేంజ్ ఒక మాయా జూద గృహం లాంటిది. షేర్ల ధరల

హెచ్చు తగ్గుల ధోరణులు ఏ ఆర్థిక నియమాలకు లొంగేవి కావు. "ఫండమెంటల్స్" షేర్ల ధరలను నిర్ణయిస్తాయనడం ఆచరణలో వట్టి భ్రమ మాత్రమే. 1992 "సెక్యూరిటీల కుంభకోణం" బయటపడేనాటికి స్టాక్ ఎక్ఛేంజ్ కార్యకలాపాలు మన దేశంలో మునుపెన్నడూ ఎరుగనంత వేగంగా విస్తరించిన విషయం గుర్తించుకోవాలి. దేశవ్యాప్తంగా స్టాక్ ఎక్ఛేంజ్‌లు విస్తరించాయి. చిన్న పట్టణాలకే గాక గ్రామాలకు కూడా షేర్ మార్కెట్ కబంధ హస్తాలు విస్తరించాయి. మునుపెన్నడూ ఎరుగనంతగా షేర్ల ధరలు విపరీతంగా పెరిగాయి.

ఈ షేర్ మార్కెట్ విస్తరణ దేశ ఆర్థికాభివృద్ధికి సూచిక అంటూ మన్మోహన్‌సింగ్ మురిసిపోయాడు కూడా. కానీ షేర్ మార్కెట్ విస్తరణ, షేర్ల ధరలు పెరిగిన ఆ సంవత్సరమే దేశంలో పారిశ్రామిక వృద్ధి రేటు $-0.9\%$ అంటే ఆ యేడాది పారిశ్రామిక రంగంలో అతి గడ్డు పరిస్థితులు నెలకొన్నాయి. షేర్ మార్కెట్ పరిభాషలో చెప్పాలంటే "ఫండమెంటల్స్" అతి బలహీనంగా వున్నాయి. అందువలన నిజానికి షేర్లధరలు పడిపోవాలి. షేర్ మార్కెట్‌లో గడ్డు పరిస్థితి నెలకొనాలి. కాని స్థితి పూర్తి విరుద్ధంగా ఎందుకు వుండింది? షేర్ మార్కెట్‌ను శాసించేది ఉత్పత్తి రంగంలో పరిస్థితులు కావు. స్పెక్యులేటివ్ శక్తులు కాబట్టి,

స్పెక్యులేషన్ అంటే కేవలం అంచనాలపైన జరిగే వ్యాపారం మాత్రమే కాదనీ, బడా స్పెక్యులేటర్లు తమ అంచనాలను "వాస్తవాలు"గా మార్చడం కూడా అని మొదటే చెప్పుకున్నాం. కార్పొరేట్ సంస్థల అధిపతులూ, షేర్ మార్కెట్ బ్రోకర్లు, ద్రవ్య సంస్థలూ కలిసి కుమ్మక్కయి షేర్ మార్కెట్ కార్యకలాపాలను శాసిస్తారు. ఈ బడా స్పెక్యులేటర్లు తమ అంచనాలను "వాస్తవాలు"గా మారుస్తారు. అంటే "ఫండమెంటల్స్"ను బట్టిగాక, తమ యిష్టానుసారం షేర్ల ధరలను విపరీతంగా పెంచుతారు; పడగొడతారు.

**ప్రైస్ రిగ్గింగ్:** కార్పొరేట్ సంస్థల అధిపతులలో ద్రవ్య సంస్థలతో కుమ్మక్కయి స్టాక్ బ్రోకర్లు పెద్ద ఎత్తున ఆ సంస్థల షేర్లను అధిక ధరలకు కొంటారు. కొన్ని సంస్థల షేర్ల ధరలను కృత్రిమంగా పెంచేస్తారు. బినామీ పేర్లతో అసలు అమ్మకాలు జరుగకుండానే అతి ఎక్కువ ధరలకు ఆ షేర్లు అమ్ముడుపోయినట్లు చూపడం కూడా చేస్తుంటారు. ఫలానా కంపెనీ షేర్ల ధరలు నిలకడగా పెరుగుతున్నాయన్న భావనను మార్కెట్లో వ్యాపింపచేస్తారు. సాధారణ షేర్ హోల్డర్లంతా ఆ షేర్ల వెంట పోటీపడి అతి ఎక్కువ ధరకు ఆషేర్లను కొంటారు.

ఒక కంపెనీ షేర్లకు గిరాకీ పెంచడం ద్వారా ఆ కంపెనీ కొత్తగా విడుదల చేయబోయే షేర్లకు మార్కెట్‌ను సృష్టించడం కోసం ఈ ప్రైస్ రిగ్గింగ్ జరగడం సర్వసాధారణమైన విషయమే. ఇటీవల బయటపడిన M.S.Shoes షేర్ల కుంభకోణం యిలా జరిగిందే. రిలయన్స్ వంటి అతిపెద్ద కార్పొరేట్ సంస్థలన్ని తరచు యిలా ప్రైస్ రిగ్గింగ్‌కు పాల్పడుతూనే వుంటాయి.





కొన్ని సంవత్సరాలలో ప్రైస్ రిగ్గింగ్ ద్వారా బడా పెట్టుబడిదారులు, నష్టాల పాలవుతున్న లేదా అంతగా లాభసాటిగా లేని తమ సంస్థల షేర్లను అధికధరలకు అమ్మేసుకొని లాభాలు చేసుకోగలుగుతారు. అసలు యిలా ప్రైస్ రిగ్గింగ్ ద్వారా అతి త్వరగా లాభాలు ఆర్జించడం కోసమే కార్పొరేట్ సంస్థలను స్థాపించడం కూడా జరుగుతుంటుంది. 1991 నుండి లిస్టెడ్ (స్టాక్ మార్కెట్లలో నమోదయిన) కంపెనీలు తామర తంపరగా పెరిగిపోయాయనడం గమనించవచ్చు.

తమ "అంచనా" మేరకు షేర్ల ధరలను పెంచిన తరువాత బ్రోకర్లు ఇక మార్కెట్ నుంచి ఉపసంహరించుకుంటారు. అంటే అంతవరకు తాము కొన్న షేర్లను అధిక ధరల వద్ద అమ్మేసుకుంటారు. సాధారణ షేర్ హోల్డర్లు వీటిని కొనుక్కొంటారు. ఇక ఆ షేర్లకు కృత్రిమంగా ఏర్పడిన గిరాకీ తొలగిపోయి ఆ షేరు ధర తగ్గడం మొదలవుతుంది. మరింత పెరుగుతుందన్న ఆశతో ఆ షేర్లను కొన్న షేర్ హోల్డర్లు భీతావహులవుతారు. షేర్ల ధర పడిపోయే ధోరణిలో సాధ్యమైనంత తక్కువ నష్టంతో బయటపడాలని తమ షేర్లను పోటీ పడి అమ్మడం మొదలుపెడతారు. మరింత వేగంగా షేర్ల ధర పడిపోతుంటుంది. ప్రైస్ రిగ్గింగ్ చేయకముందటి ధరకన్నా కూడా క్రిందికి పడిపోతుంది. ఈ దశలో తిరిగి స్పెక్యులేటర్లు రంగంలోకి దిగుతారు. అతి తక్కువ ధరల వద్ద కారుచౌకకు ఆ షేర్లను కొనేస్తారు. (ఫండమెంటల్స్‌ననుసరించి ఆ షేర్ ధర ఎంత వుంటుందో వారికి అంచనా వుంటుంది కాబట్టి) అంటే, మొదట ఎక్కువ ధరలకు అమ్మి లాభాలు చేసుకుంటారు. ఆ తరువాత అతి తక్కువ ధరకు కొని లాభాలు సంపాదిస్తారు. ధరలను పెంచి ధరలు పెరుగుతుండగా స్పెక్యులేషన్ సాగించే స్పెక్యులేటర్లను 'బుల్స్' అని ధరలు పడి పోతుండగా మార్కెట్లో ప్రవేశించి కారుచౌకకు షేర్లనుకొనే స్పెక్యులేటర్లను 'బేర్స్' అని వ్యవహరిస్తుంటారు.

ఈ మొత్తం వ్యవహారంలో కార్పొరేట్ అధిపతులు తమ షేర్లను మొదట అత్యధిక ధరలకు అమ్ముకొని లాభాలు చేసుకుంటారు. తరువాత అవే షేర్లను అతి కారుచౌకకు కొనుక్కొని లాభపడతారు. బ్రోకర్లు కూడా పెద్ద సంఖ్యలో షేర్లను కలిగి వుంటారు. కాబట్టి, వారు కూడా ఇలాగే లాభాలు సంపాదిస్తారు. బ్రోకర్లకు లావాదేవీలన్నిటికి పైన కమీషన్ వస్తుంది.

అతి త్వరగా ధనవంతులమై పోతామన్న ఆశతో ఆకాశానికి నిచ్చెనలు వేసే మధ్యతరగతి ఉద్యోగులు తదితరులు బడా స్పెక్యులేటర్ల ట్రాప్‌లో పడి నష్టపోతారు. స్టాక్ మార్కెట్ స్పెక్యులేషన్ ద్వారా లభించే `క్విక్ మనీ' పచ్చి మోసం, దగా తప్ప వేరు కాదు. సాధారణ షేర్ హోల్డర్ల జేబులు కత్తరించడం తప్ప వేరు కాదు. 1992 నాటి "షేర్ బూమ్" సెక్యూరిటీల కుంభకోణం వెలుగులోకి రావటంతో మొదలై షేర్ల ధరలు విపరీతంగా పడిపోవడం వలన లక్షలాదిగా వున్న చిన్న చిన్న షేర్ హోల్డర్లు ఘోరంగా నష్టపోయారు. దివాళా తీశారు. వీరు నష్టపోయిన డబ్బంతా బడా కార్పొరేట్ అధిపతుల, స్టాక్ బ్రోకర్ల, ద్రవ్యసంస్థల స్పెక్యులేటివ్ ప్రాఫిట్‌గా మారింది. ఈ మొత్తం వ్యవహారమంతా చట్టబద్ధంగానే జరుగుతుందని గుర్తించుకోవాలి. (హర్షద్ మెహతా,

పెరిగాయి. ఇలాBullish Trend(షేర్ల ధరలు పెరిగే ధోరణి)ని సృష్టించిన తర్వాత పెరిగిన ధరల వద్ద ఆ షేర్లను ఫారిన్ ఇన్‌వెస్టర్లు అమ్మేస్తారు. దీంతో మార్కెట్‌లో Bearish Trend (ధరలు పడిపోయే ధోరణి) ప్రారంభమౌతుంది. ఈ ధోరణి కొనసాగి, విదేశీ ఇన్వెస్టర్ల ఈ నాటకం ప్రారంభం కావడానికి ముందున్న ధరకన్నా ఇంకా క్రిందికి ఈ షేర్ల ధర పడిపోతుంది. ఇప్పుడు ఆ సంస్థ GDRలను అంతర్జాతీయ గుత్త సంస్థలు కొంటాయి. అంటే మొదట భారత మార్కెట్‌లో Bullish Trend సృష్టించి లాభాలు చేసుకుంటారు. తరువాత Bearish Trend సృష్టించి GDRలను కారుచౌకగా కొంటారు. (GDR ధర భారత మార్కెట్‌లో ధర కన్నా సాధారణంగా 20% తక్కువగా వుంటుంది. కాబట్టి)

1996 చివర్లో VSNC 500-600 మిలియన్ డాలర్ల విలువగల GDRలను ఇష్యూ చేయవలసి వుండింది. FIIల ఈ స్పెక్యులేటివ్ కార్యకలాపాల వలన 1996 మధ్యలో దేశీయ మార్కెట్‌లో VSNC షేర్ల ధర 30% పడిపోయింది. ఫలితంగా VSNC GDRల ఇష్యూ వాయిదా వేయవలసి వచ్చింది.

ఇలా భారత షేర్ మార్కెట్‌లోకి సామ్రాజ్యవాద గుత్త సంస్థల పెట్టుబడులు ప్రవేశం అంతర్జాతీయ మార్కెట్లో భారత కంపెనీల షేర్ల ప్రవేశం అంతర్జాతీయ స్పెక్యులేటర్లకు లాభాలను పండిస్తోంది. అంతకన్నా మించి భారత ఆర్థిక వ్యవస్థ మరింత అస్థిరత్వం పాలవుతున్నది.